

కర్నాటక ప్రభుత్వం

సమాజ విజ్ఞానం
Social Science

భాగం – 2

తెలుగు మాధ్యమం

@KTBS
NOT TO BE REPUBLISHED



ఆరవ తరగతి

తెలుగు మాధ్యమం

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి.)
6వ క్రాస్, మల్లేశ్వరం, బెంగళూరు – 560 003.

విషయ సూచిక

J9H1Q9

భాగం – 2

అధ్యాయాల క్ర.సం.	అధ్యాయం పేరు	పుట సంఖ్య
	చరిత్ర	
12.	ఉత్తర భారత దేశంలోని కొన్ని రాజవంశాలు	1
13.	ఢిల్లీ సుల్తానులు	34
14.	విజయనగర సామ్రాజ్యం మరియు బహుమని సామ్రాజ్యం	44
15.	మొఘలులు మరియు మరాఠాలు	62
16.	భారతీయ సంస్కృతి మరియు భక్తి మార్గం	76
	పౌరనీతి శాస్త్రం	
17.	ప్రజాస్వామ్యం	89
18.	రాష్ట్ర నిర్దేశక సూత్రాలు	95
19.	మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు మరియు విధులు	101
20.	జాతీయ సమైక్యత	112
21.	జాతీయ చిహ్నాలు మరియు జాతీయ దినోత్సవాలు	117
	భూగోళ శాస్త్రం	
22.	ఆసియా ఖండం	126
23.	యూరోప్ ఖండం	147
24.	ఆఫ్రికా ఖండం	165

©KSEEBS NOT TO BE REPUBLISHED

చరిత్ర

అధ్యాయం-12	ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాచీన రాజవంశాలు

M8M8W8

పాఠ పరిచయం

భారతదేశ ప్రప్రథమ చారిత్రాత్మక సామ్రాజ్యం మౌర్య సామ్రాజ్యం. వేర్వేరు రంగాలకు వారు అందించిన సేవలు అపూర్వమైనవి. చంద్రగుప్త మౌర్య మరియు అశోకుడు ఈ వంశంలో పేరుపొందిన చక్రవర్తులు. వీరి జీవితం మరియు సేవలను వివరించడమైనది. కుషాణ వంశంలో ప్రసిద్ధ రాజైన కనిష్కుని సేవలను స్మరించుకుంటారు. ఆ తరువాత గుప్తులలో ప్రసిద్ధి చెందిన రాజైన సముద్రగుప్తుని ద్విగ్విజయాలు మరియు రెండవ చంద్రగుప్తుని కాలంలో వేర్వేరు రంగాలలో సాధించిన అధ్భుత ప్రతిభను వివరించడమైనది. సంకష్ట సమయంలో సామ్రాజ్యాన్ని రక్షించిన హర్షవర్ధనుడి గురించి మరియు బౌద్ధ మతాభివృద్ధికి అందించిన సేవలను పరిచయం చేయడమైనది. సా.శ. 620 నుండి సా.శ. 1200 మధ్య కాలంలో కార్కోట, అహోం మరియు రాజపుత్ర వంశాల చరిత్ర, వారి ఆర్థిక, సామాజిక, సాహిత్య సేవలను గురించి తెలుసుకొందాం. దీనితో పాటు రాజపుత్ర ప్రముఖ వంశాలైన గూర్జర ప్రతిహారులు, చౌహన్‌లు, పాల ప్రతిహారుల గురించి వివరించడమైంది.

© KSEEB NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు

1] మౌర్య సామ్రాజ్య స్థాపకుడైన చంద్రగుప్త మౌర్యుడు మరియు అతని మార్గదర్శకుడైన చాణక్యుని గురించి తెలుసుకోవడం.

2] అశోకుని జీవితం మరియు సాధనలను తెలుసుకోవడం.

3] మౌర్యుల పరిపాలన పద్ధతిని అర్థం చేసుకోగలరు.

4] కుషాణ వంశంలో ప్రసిద్ధ రాజైన కనిష్కుని సాధనలను గుర్తించగలరు.

5] మౌర్యులు, కుషాణుల, గుప్త మరియు వర్ధనల కాలంలో కళలు, సాహిత్యం, విజ్ఞానం, వాస్తుశిల్పం మొదలైన రంగాలకు చేసిన సేవలను గూర్చి తెలుసుకోగలరు.

6] గుప్తవంశంలో ప్రసిద్ధ చక్రవర్తి అయిన సముద్రగుప్త మరియు రెండవ చంద్రగుప్తుని సాధనలను గూర్చి తెలుసుకోగలరు.

7] గుప్తుల కాలాన్ని 'సువర్ణయుగం' అని పిలవడానికి కారణమైన అంశాలను గూర్చి తెలుసుకోవడం.

8] పాహియాన్ మరియు హ్యూయాన్‌త్సాంగ్ చూసిన భారత విషయాలను తెలుసుకోవడం.

9] హర్షవర్ధని సాధనలు మరియు సేవలను గూర్చి తెలుసుకోవడం.

10] కొన్ని రాజపుత్ర వంశాల ముఖ్య సేవలను తెలుసుకోవడం.

11] కార్కోట రాజవంశ సాధనలను తెలుసుకోవడం.

12] అహోం రాజవంశ చక్రవర్తుల సేవలను అభినందించడంతో పాటు వారిసేవలను అభినందిస్తారు.

@TBS NOT TO BE REPUBLISHED


మౌర్యులు

పిల్లలూ మన జాతీయ జెండా మధ్యలో ఒక చక్రంవుంది. దాని పేరు తెలుసా? అదే అశోక చక్రం. అభివృద్ధి-ప్రగతికి సంకేతమైన మన జాతీయ జెండాలో దానిని అమర్చడమైనది. అలా అయితే ఈ అశోక ఎవరు? ఏ వంశానికి చెందినవాడు? ఆ రాజవంశ చరిత్ర ఏమి? అశోకుని సేవల ఏమి? అనేదానిని గురించి తెలుసుకుందాం.



జాతీయ జెండా

భారతదేశ ప్రపథమ సామ్రాజ్యం మౌర్యసామ్రాజ్యం. ఈ సామ్రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు.



చంద్రగుప్త మౌర్యుడు

చంద్రగుప్త మౌర్యుడు ఒక ధైర్యవంతమైన యువకుడు. తక్షశిల విష్ణుగుప్త నందవంశ రాజైన ధననందుడిచే అవమానాన్ని పొందాడు. చమత్కార తంత్రంలో నిపుణుడు అయిన విష్ణుగుప్తునికి చాణక్య, కౌటిల్య అనే పేర్లూ కలవు. ఇతడు చంద్రగుప్త మౌర్యునికి సైనిక మరియు యుద్ధాలలో శిక్షణను ఇచ్చి సైన్యాన్ని తయారుచేశాడు. ఈ సందర్భంలో

@KTBS NOT TO BE REPUBLISHED

ధననందుడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం వలన అతడిని సింహాసనం నుండి తరిమి కొట్టడానికి చంద్రగుప్త మౌర్యునికి సులభతరం అయింది. ఈ విధంగా 2300 సంవత్సరాల క్రితం చంద్రగుప్త మౌర్యుడు మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించి పాటలీపుత్ర (ఇప్పటి బీహార్ రాజధాని పాట్న)ను తన రాజధానిగా చేసుకున్నాడు. ఆ తరువాత బృహత్ సైన్యంతో వాయువ్య భారతదేశం వైపు సాగించాడు. మాసిడోనియా రాజైన అలెగ్జాండర్ ఆక్రమించుకున్న ఈ ప్రదేశాలను అతని ప్రతినిధి అయిన సెల్యూకస్ పరిపాలిస్తువుండేవాడు. చంద్రగుప్త మౌర్యుని సైన్యం చేతిలో ఓడిపోయిన సెల్యూకస్ అతనితో ఒప్పందం చేసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్, బలూచిస్తాన్ మరియు సింధ్ పశ్చిమ ప్రదేశాలను చంద్రగుప్త మౌర్యునికి ఇవ్వడమే గాక తన కూతురిని ఇచ్చి వివాహం చేశాడు. దీని ప్రతిఫలంగా చంద్రగుప్త మౌర్యుడు సెల్యూకస్‌కు 500 ఏనుగులను బహుమతిగా ఇచ్చాడు. సెల్యూకస్ చంద్రగుప్త మార్యుని ఆస్థానానికి మెగస్తనీస్ అనే రాయబారిని పంపించాడు. మెగస్తనీస్ తన అనుభవాలను 'ఇండికా' అనే గ్రంథంలో రాశాడు.

విష్ణు గుప్త లేదా చాణక్యుడు చంద్రగుప్త మౌర్యుని ప్రధానమంత్రిగా వుండేవాడు. ఇతడు రాసిన 'అర్థశాస్త్ర' గ్రంథం రాజనీతికి సంబంధించిన అనేక విషయాలను తెలియచేస్తుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ గ్రంథం మైసూర్ ఓరియంటల్ గ్రంథాలయంలోని హస్త ప్రతి సంగ్రాలయంలో మొట్ట మొదటి సారిగా లభించినది. దీనిని ఆర్. శామశాస్త్రి అనే విద్వాంసుడు పరిశోధించారు.

చంద్రగుప్త మౌర్యుడు జైన ధర్మాన్ని స్వీకరించాడు. తన చివరి దశలో కుమారుడైన బిందు సారునికి సింహాసనాన్ని అప్పగించి జైన గురువులతో కలసి కర్నాటకకు వచ్చాడు. ఇప్పటి హాసన్ జిల్లాలోగల శ్రవణ బెళగోళలో సల్లేఖన అనే కఠిన వ్రతాన్ని చేసి దేహాన్ని త్యజించాడు. బిందుసారుడు సుమారు 25 సంవత్సరాల కాలం పరిపాలన చేశాడు.

అశోక చక్రవర్తి

బిందుసారుడు తరువాత అతని కుమారుడైన అశోకుడు అధికారానికి వచ్చాడు. ప్రపంచ చరిత్రలో అతనికి ప్రత్యేకమైన స్థానం కలదు. '**ప్రజలందరూ నా పిల్లలు లాగే**' అని తెలియచేస్తూ ప్రజాపాలనకు ఆద్యతను ఇచ్చిన మొదటి చక్రవర్తి.

అశోకుని శాసనాలు: భారత ఉపఖండం పొడవునా అశోకుని శాసనాలు వందల సంఖ్యలో కలవు. ఈ శాసనాలన్ని బ్రాహ్మి లిపి మరియు ప్రాకృత భాషలో కన్పిస్తాయి. **కర్ణాటకలో 9**

NOT TO BE REPUBLISHED © KTBS

ప్రదేశాలలో 17 శాసనాలు లభించాయి. వీటిలో రాయచూరు జిల్లాలోని మస్కి శాసనం ప్రముఖమైనది. ఎందుకంటే ఈ శాసనాలలో మొట్ట మొదటి సారిగా అశోకుని పేరు కన్పిస్తుంది. అంతకు ముందువున్న శాసనాలలో 'దేవనాం ప్రియ ప్రియదర్శి' అని వుండేది. మస్కి శాసనంలో 'దేవనాం ప్రియ, ప్రియదర్శి అశోక' అని రాయబడింది. అశోకుని శాసనాల ద్వారా అతని జీవితం, సాధనలు, సామ్రాజ్య విస్తరణ మొదలైన అంశాలను తెలుసుకోవచ్చు.



అశోకుని ఉబ్బుశిల్పం, కనగనహళ్ళి



అశోకుని శాసనం – సన్నతి

© KTBS NOT TO BE REPUBLISHED

మీకిది తెలిసుండనీ

❖ 180 సంవత్సరాల వెనుక **జేమ్స్ ప్రిన్సెస్** అనే బ్రిటిష్ అధికారి మొట్ట మొదటిసారిగా అశోకుని శాసనాలను చదివారు. అంతకు ముందువరకు ఎవరు కూడ చదవలేరు. ఆరు శతాబ్దాల క్రిందట ఢిల్లీ సుల్తాన్ అయిన ఫిరోజ్‌షా తుగ్లక్ అశోకుని శాసనాలను చదవటానికి ప్రయత్నించి విఫలమయ్యాడు.

కళింగ యుద్ధం: అశోకుడు అధికారానికి వచ్చిన ఎనిమిదవ సంవత్సరం కళింగ రాజ్యంపై దండెత్తాడు. ఇది అశోకుని జీవితంలో మహోన్నతమైన సంఘటన. కళింగ రాజ్యం ఇప్పటి ఒడిస్సా రాష్ట్రంలో భాగాలు, వీటి మీద యుద్ధం చేసెను. యుద్ధంలో వేలమంది ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. ఒక లక్షమంది ప్రజలకు గాయాలయ్యాయి. ఒకటిన్నర లక్షమంది శత్రుసైనికులు బంధీలయ్యారు. రణరంగంలో వేలమంది ప్రాణాలను పోగొట్టుకున్న దృశ్యాలు అశోకుని మనస్సును కలచివేసింది. ఇలాంటి మనశ్శాంతిని పోగొట్టుకున్న మరొక చక్రవర్తి ప్రపంచ చరిత్రలోనే లేదు. యుద్ధ మార్గాన్ని వదిలి ధర్మమార్గాన్ని అనుసరించిన అశోక చక్రవర్తిని మహాశయుడు అని పిలవడం ద్వారా గౌరవించవచ్చు.





శిల్పాలలో యుద్ధ సన్నివేశ దృశ్యాలు (కనగనహళ్ళి)

కార్యచరణం: అశోకుని శాసనాలు లభించిన కర్ణాటకలోని ప్రాంతాలను పట్టి చేయండి.


ధర్మ ప్రచారం: భౌద్ధ మత నియమాలకు ఆకర్షితుడైన అశోకుడు, ఆ మతాన్ని స్వీకరించాడు. ధర్మ సందేశాలను ప్రజలకు చేరవేర్చెను. గురువులు–పెద్దలు మరియు తల్లిదండ్రుల పట్ల విధేయులై వుండాలి. కరుణ, జాలి, ఔదార్యం సత్యంబంధాలను కలిగివుండాలి. హింస, కోపం, వాంఛ మొదలైన వాటిని త్యజించాలని తెలియచేశాడు. అశోకుడు పాటలీపుత్రంలో మూడవ బౌద్ధ సమ్మేళనాన్ని ఏర్పరచాడు. బౌద్ధ స్థూపాలను నిర్మించాడు. బుద్ధుని సందేశాలను ప్రచారం చేయడానికి దేశ విదేశాలకు రాయబారులను పంపించాడు.

మౌర్యుల పరిపాలనా పద్ధతి: రాజు కేంద్ర పరిపాలనా వ్యవస్థకు ముఖ్యస్థుడు. అన్ని అధికారాలు అతని అధీనంలోనే ఉండేవి. రాజుకు సలహాలిచ్చుటకు మంత్రి మండలి ఉండేది. పరిపాలనా విభాగాలను చూడడానికి ఉన్నత అధికారులుండేవారు వారిలో 'ధర్మ మహామాత్రలు' అనే ప్రత్యేకమైన అధికారులు ప్రజలకు ఉత్తమ నీతి, నడవడికలను ప్రచారం చేసేవారు. అనాథలు, వితంతువులు, వయోవృద్ధుల యోగక్షేమాన్ని చూసుకునే బాధ్యత కూడా వారిదే. పరిపాలనా సౌలభ్యం కొరకు విశాలమైన సామ్రాజ్యాన్ని కొన్ని ప్రాంతాలుగా విభజించారు.

గ్రామాలలో 'గ్రామిక' అనునతను అచ్చటి పెద్దల సహాయంతో పరిపాలన చేసేవాడు. గ్రామాలకు అనేక అధికారాలు ఇవ్వబడ్డాయి. గ్రామ వివాదాలను గ్రామసభయే పరిష్కరించేది.

వాస్తు మరియు మూర్తి శిల్పం: అశోకుని కాలంలోని కొన్ని వాస్తు మరియు మూర్తి శిల్పాలను ఇప్పటికి మనం చూడగలం. వాటిలో స్థూపాలు మరియు స్తంభాలు ముఖ్యమైనవి. అశోకుని కాలం నాటి స్థూపం మధ్యప్రదేశ్‌లోని సాంచిలో ఉంది.

@KTBS NOT TO BE REPUBLISHED



అశోకుని శిలాశాసనం (బ్రాహ్మిలిపి)



సాంచిస్తూపం, మధ్యప్రదేశ్



అశోకుని ఏకశిలా స్తంభం




మన జాతీయముద్ర

@KTBS
NOT TO BE REPUBLISHED

కుషాణులు

సుమారు 2000 సంవత్సరాల క్రితం గాంధార (ఇప్పటి ఆఫ్ఘనిస్థాన్) అనే ప్రదేశంలో కుషాణ అనే రాజవంశం పరిపాలిస్తుండేది. కాలక్రమేణ భారతదేశంలోని కొన్ని భాగాలు కుషాణుల వశం అయ్యాయి. కుషాణ వంశంలో కనిష్కుడు ప్రసిద్ధి చెందిన రాజు. తన సుధీర్ఘకాలం యుద్ధాలను చేసి తన సామ్రాజ్యాన్ని విస్తరింపచేశాడు. ఉత్తర భారతదేశంలో అతని సామ్రాజ్యం బీహార్ వరకు వ్యాపించింది.




@KIBS
NOT TO BE REPUBLISHED

కనిష్కుడు: బౌద్ధమత అనుచరుడైన కనిష్కుడు అనేక స్తూపాలను కట్టించాడు. బౌద్ధమత ప్రచారకులను దేశ విదేశాలకు పంపించాడు అంతే కాకుండా కాశ్మీర్‌లో నాల్గవ బౌద్ధమత మహాసభను జరిపించాడు. కనిష్కుడు అధికారానికి వచ్చిన సందర్భంగా శక(శాలివాహన) సంవత్సరాన్ని ప్రారంభించాడు. ఇదే ప్రస్తుత మన భారత ప్రభుత్వ అధికార క్యాలెండర్.

వాస్తు శిల్పం మరియు విగ్రహ శిల్పం: కనిష్కుడు అనేక స్తూపాలను నిర్మించాడు. పురుషపురం (ఇప్పటి పేషావర్)లో అతడు కట్టించిన స్తూపంనకు పదమూడు అంతస్తుల గోపురం, 400 అడుగుల ఎత్తు కల్గియుండి ఆ కాలంలోని ఒక గొప్పకట్టడంగావుండేది.



గాంధార శైలిలోగల బుద్ధుని విగ్రహం, పేషావర



కనిష్కుని రాతి విగ్రహం (తలభాగం నాశనం అయింది)

కనిష్కుడు కళాపోషకుడిగా ఉండేవాడు. అతడు వేర్వేరు దేశాల కళాకారులను పిలిపించుకున్నాడు. దీని పరిణామంగా వివిధ కళాశైలులు కలిసి గాంధార మరియు మథురా అనే క్రొత్త శిల్పకళలు పుట్టుకొచ్చాయి.

మధురలో కనిష్కుని రాతి విగ్రహం దొరికింది. దాని తలభాగం నాశనం అయ్యింది. దాని క్రింది భాగంలో కనిష్కుని పేరు చెక్కబడింది. కుషాణుల అనేక నాణ్యములు దొరికాయి. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బంగారు నాణ్యేములను చలామణిలోకి తీసుకువచ్చాడు.

సాహిత్యం: కనిష్కుడు విద్వాంసులు మరియు అనేక సాహిత్యవేత్తలకు ఆశ్రయం ఇచ్చాడు. అందులో అశ్వఘోషుడు ప్రముఖుడు. ఇతడు '**బుద్ధచరితం**' అనే గ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు.

నాగార్జునుడు కనిష్కుని ఆస్థానంలో ఉన్న గొప్ప తత్వజ్ఞాని మరియు విజ్ఞాని. వసుమిత్రుడు ఒక విద్వాంసుడు మరియు కాశ్మీర్‌లో జరిగిన నాల్గవ బౌద్ధ మహా సమ్మేళనానికి బౌద్ధ మహాసభకు అధ్యక్షుడు. చరకుడు కనిష్కుని సమకాలీన వైద్యుడు. అతను ''చరక సంహిత'' అనే గొప్ప ఆయుర్వేద గ్రంథాన్ని రచించాడు.

© KIBS NOT TO BE REPUBLISHED

కొత్తపదాలు

రాయభారి	–	ఒక దేశం నుండి మరొక దేశానికి పంపబడిన దౌత్యవేత్త లేదా ప్రతినిధి
సామ్రాజ్యం	–	అత్యంత విస్తృతమైన రాష్ట్రం (ప్రాంతం)
గూఢచారి	–	రహస్యంగా పరిశోధన చేసేవాడు
అవినీతి	–	లంచం తీసుకోవడం, దురాచారం
శిలాశాసనం	–	బండలపై చెక్కబడిన రాత
స్థూపం	–	బుద్ధుని శరీరం యొక్క అవశేషాలను (దంతాలు, ఎముకలు మొదలైనవి) కలశంలో సేకరించి ఆ కలశం చుట్టూ కట్టిన అర్ధగోళాకృతి నిర్మాణం.

మీకు తెలిసుండనీ

- అశోకుని శాసనాలు కర్ణాటకలోని రాయచూరు, కొప్పళ, చిత్రదుర్గ, బళ్ళారి మరియు గుల్బర్గా జిల్లాల్లో ఉన్నాయి. రాయచూరు జిల్లాలోని మస్కి శాసనంలో అశోకుడిని 'దేవనాంప్రియ' మరియు 'ప్రియదర్శి' అని పిలవబడినది.
- వాస్తుశిల్పం అనగా కట్టడ నిర్మాణ కళ. అశోకుని కాలంలో వాస్తుశిల్పం నిర్మాణానికి కొయ్యలు, ఇటుకలకు బదులు రాళ్ళను ఉపయోగించడం ప్రారంభమైంది. అందు వలన మౌర్యుల వాస్తుశిల్పం, మూర్తిశిల్పాలు ఇప్పటికీ ఉన్నాయి.
- అశోకుడు బౌద్ధ రాయబారులను భారతదేశంలోని వేర్వేరు రాజ్యాలకే కాకుండా బర్మా (మయన్మార్), శ్రీలంక, ఈజిప్టు, పశ్చిమ ఆసియా, తూర్పు ఐరోపా దేశాలకు కూడా పంపాడు. అశోకుని పెద్దకుమారుడు మహేంద్ర మరియు పెద్ద కుమార్తె సంఘమిత్ర శ్రీలంకకు వెళ్ళారు. కర్ణాటకలోని మైసూరుకు (అప్పటి మహిష మండలం) మహాదేవ, మరియు ఉత్తర కన్నడ జిల్లా బనవాసికి రక్షిత అనే మత ప్రచారకులు వచ్చారు.
- 2300 సంవత్సరాల వెనుకటి మౌర్యుల పాలన పద్ధతుల మూలస్వరూపాలను ప్రస్తుత భారతదేశ పరిపాలనలో చూడవచ్చు. ప్రస్తుత పరిపాలనా విభాగాలు ఇలా ఉన్నాయి; కేంద్రం, రాష్ట్రం, విభాగాలు; జిల్లాలు, తాలూకాలు, హోబలి మరియు గ్రామాలు.
- భారతదేశంలో ఆవిర్భవించిన ఆయుర్వేదం ఇప్పటికీ అత్యంత ప్రజాధరణ పొందిన వైద్యవిధానం. ఐక్యరాజ్య సమితి దీన్ని గుర్తించింది. ఇతర దేశాల్లో కూడా ఈ వైద్య విధానాన్ని ఉపయోగిస్తున్నారు.

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలచే పూర్తి చేయండి.

1. సెల్యూకస్ చంద్రగుప్త మౌర్యుని ఆస్థానానికి పంపించిన రాయబారి _____ .
2. ప్రజలందరూ కూడా నా బిడ్డలాంటివారని చెప్పిన చక్రవర్తి _____ .
3. మన జాతీయ చిహ్నం _____ .
4. కనిష్కుడు అధికారానికి వచ్చిన సందర్భంగా _____ సంవత్సరాన్ని ప్రారంభించాడు.

II. కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

5. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు ఎవరు?
6. మౌర్య సామ్రాజ్య రాజధాని ఏది?
7. కౌటిల్యుడు రాసిన గ్రంథం ఏది?
8. మెగాస్తనీస్ రాసిన గ్రంథం పేరేమి?
9. 'ధర్మమహామాత్రులు' చేసే కార్యాలు ఏవి?
10. కనిష్కుడు బౌద్ధ మహాసభను ఎక్కడ జరిపాడు?

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

11. కళింగ యుద్ధ మహత్వాన్ని గూర్చి రాయండి.

IV. కింది పట్టిక 'ఎ' మరియు పట్టిక 'బి' లోని విషయాలతో జతచేసి రాయండి.

ఎ	బి
1. అశోకుడు	(అ) కనిష్కపురం
2. కనిష్కుడు	(ఆ) బుద్ధ చరితం
3. అశ్వఘోష	(ఇ) కళాకేంద్రం
4. గాంధార	(ఈ) దేవనాంప్రియ



కార్యాచరణలు:

- మౌర్యుల వాస్తుశిల్పం మరియు మూర్తి శిల్పాల చిత్రాలను వివరాలతో పాటు సేకరించి, ఒక ఆల్బం తయారు చేయండి.
- కర్ణాటకలో అశోకుని శిలా శాసనాలు బయలు పడిన ప్రదేశాలను పట్టి చేయండి.

© KSEEBS NOT TO BE REPUBLISHED

గుప్తులు

మౌర్యుల తరువాత సామ్రాజ్యాన్ని స్థాపించినవారు గుప్తులు. గుప్త వంశం భారతదేశ గొప్ప రాజవంశం. గుప్తుల రాజధాని పాటలీపుత్రం. ఈ వంశంలో సముద్ర గుప్తుడు మరియు రెండవ చంద్రగుప్తులు సుప్రసిద్ధ చక్రవర్తులు.

సముద్రగుప్తుడు

సముద్రగుప్తుడు గొప్ప పరాక్రమమవంతుడు. అతని దిగ్విజయాల గురించి అలహాబాద్ స్తంభంపై గల ఒక శాసనం వివరిస్తుంది. ఈ శాసనాన్ని సముద్రగుప్తుని ఆస్థానకవి హరిసేన లిఖించాడు. సముద్రగుప్తుడు ఉత్తర భారతదేశపు 9 మంది రాజులను ఓడించాడు. అతని అద్భుత సైనికశక్తి తెలుసుకొని మరికొంత మంది రాజులు స్వయంగా శరణులైనారు. దూర ప్రాంతాలైన ఆఫ్ఘనిస్తాన్ కుషాణులు, గుజరాత్‌లోని సత్రపులు (శకులు) సముద్రగుప్తని ఆదిపత్యాన్ని ఒప్పుకున్నారు.

సముద్రగుప్తుని దక్షిణ భారత దండయాత్రలో 12 మంది రాజులను ఓడించాడు. వారిలో కంచిరాజును కూడా ఓడించాడు. ఈ దండయాత్ర జ్ఞాపకార్థం అతని రాజధాని అయిన పాటలీపుత్రలో అత్యంత విజయవంతమైన అశ్వమేధయాగాన్ని చేసాడు.



సముద్రగుప్తని కాలంనాటి బంగారు నాణ్యాలు

సముద్రగుప్తుడు విద్యాపోషకుడు. స్వయంగా కవి మరియు సంగీత విద్వాంసుడు. ఇతను 'కవిరాజు' అనే బిరుదును పొందాడు. అతను వీణవాయిస్తున్న చిత్రం గల నాణ్యాలు లభించాయి. వసుబంధు అనే గొప్ప బౌద్ధ విద్వాంసుడు సముద్రగుప్తుని మంత్రిగా ఉండేవాడు. సముద్రగుప్తుని కాలంలోని బంగారు నాణ్యాలు గుప్త సామ్రాజ్య శక్తి సంపదలు మరియు వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

రెండవ చంద్రగుప్తుడు

సముద్రగుప్తుని కుమారుడు మరియు ఉత్తరాధికారియైన రెండవ చంద్రగుప్తుడు యుద్ధవిద్యలో నిపుణుడు. గుజరాత్‌లో మూడు శతాబ్దాల కన్నా ఎక్కువ కాలంపాలిస్తున్న సత్రపుల (శకుల)ను చంద్రగుప్తుడు ఓడించాడు. ఇది అతని ప్రముఖ సైనిక సాధన. అతనికి ''విక్రమాదిత్యుడు'' అను బిరుదు ఉండేది. చంద్రగుప్తుడు కొత్త బంగారు నాణ్యాలను విడుదల చేశాడు. అతని ఆస్థానంలో మహాకవి కాళిదాసుతో పాటు తొమ్మిది మంది ప్రముఖ విద్వాంసలు ఉండేవారు.



రెండవ చంద్రగుప్తుని కాలంనాటి బంగారు నాణ్యాలు

సామ్రాజ్యం ఆర్థిక రంగంలో అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. సాహిత్యం, వాస్తు శిల్పం, మూర్తి శిల్పం, చిత్రకళ, విజ్ఞానం మరియు గణితరంగాలలో గతంలో ఎన్నడూ లేని ప్రగతిని సాధించింది.

ఫాహియాన్: ఫాహియాన్ చైనాదేశ బౌద్ధ బిక్షువు. బౌద్ధమత పుట్టినిల్లును చూడాలని అతను ఆత్రుతతో భారతదేశానికి చేరుకున్నాడు. ఇది రెండవ చంద్రగుప్తుడు పరిపాలిస్తున్న కాలం.

భారతదేశ అనుభవాలను ఫాహియాన్ తన ఫో-కో-కి గ్రంథంలో రాశాడు. నేరాలు అరుదుగా ఉండేవి. పరిపాలన ప్రజారంజకంగా ఉండేది, దేశ సంచారం ఇబ్బందులు లేకుండా సుఖంగా ఉండేదని తన గ్రంథంలో రాసాడు.

ఫాహియాన్ అనేక సంవత్సరాలు భారతదేశంలో పర్యటించి, బౌద్ధక్షేత్రాలను సందర్శించి, అనేక ధర్మగ్రంథాలతో, తిరిగి తమ దేశానికి ప్రయాణించి చేరుకున్నాడు. ఇక్కడి నుండి తీసుకొని వెళ్ళిన బౌద్ధమత గ్రంథాలను చైనా భాషలోకి అనువాదం చేశాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

గుప్తుల సేవలు

సంస్కృత సాహిత్యం: గుప్తలకాలంలో సంస్కృతమే పరిపాలనా భాషగా ఉండేది.సంస్కృత సాహిత్యం ముఖ్యంగా రాజ్యంలో అభివృద్ధి చెందింది. కాళిదాస్ గుప్తులకాలం నాటి గొప్పకవి. ఇతను ప్రపంచంలోని గొప్ప నాటక రచయితలలో ఒకరు. రెండవ చంద్రగుప్తుని ఆస్థానం లో 'నవరత్నములు' అని ప్రసిద్ధికెక్కిన కవులలో ఇతను ఒకడు. కాళిదాస్ నాలుగు కావ్యాలు, మూడు నాటకాలను రచించాడు. 'అభిజ్ఞాన శాకుంతలం' అతని గొప్ప నాటకం. 'కవికుల గురువు'' అని ప్రశంసించారు.


''మృచ్ఛకటికం''ను రాసిన శూద్రుకుడు మరియు ''ముద్రారాక్షసం''ను రాసిన విశాఖదత్తుడు ఆ కాలంలోని ఇతర నాటక రచయితలు. **విష్ణుశర్మగారి 'పంచతంత్రం'** అనే కథాసంపుట ఇదే కాలానికి చెందినది.అమరసింహుని **'అమరకోశం'** అనే నిఘంటువు ఒక అపరూపమైన గ్రంథం. అది ఇప్పటికీ వాడుకలో ఉంది.

దేవాలయాల వాస్తు శిల్పం: గుప్తుల కాలంలోనే మన దేశంలో ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. మధ్య ప్రదేశ్‌లోని సాంచి దేవాలయం భారతదేశంలోనే పురాతనమైనది. గుప్తుల గొప్ప గొప్ప దేవాలయాలు మధ్యప్రదేశ్‌లోని భితర్‌గాంవ్ మరియు దేవగఢ్‌లో ఉన్నాయి. దేవగఢ్‌లోని దశావతార దేవాలయంలోని విష్ణుమూర్తి శిల్పం సుందరమైనది.


స్థూపాలు మరియు చైత్యాలయం: వారణాసి సమీపంలోని సారానాథ్‌లో గల 128 అడుగుల ఎత్తు ఉన్న ధమేఖ్ స్థూపం గుప్తులకాలంలోని అద్భుత నిర్మాణం.

చిత్రకళలు: గుప్తుల కాలంలో బండలను చెక్కి నిర్మించిన బౌద్ధ విహారాలు మరియు గుహాలయాలు అజంతా మరియు ఎల్లోరాలో ఉన్నాయి. అజంతా గుహాలయాలలో గోడల పైన మరియు పైకప్పులో గీచిన కుడ్యచిత్రాలు జగత్ ప్రసిద్ధి చెందాయి.

@KVSS NOT TO BE REPUBLISHED



సాంచి-దేవాలయం



ధమేఖ్ స్థూపం,



అజంతా గుహలు,

విజ్ఞానం, గణితం, ఖగోళశాస్త్రం:



ఆర్యభట్ట

గుప్తుల కాలంలో విజ్ఞానం మరియు సాంకేతిక తంత్రజ్ఞానం అపారమైన ప్రగతిని సాధించింది. పాటలీపుత్రంలోని ఆర్యభట్ట గుప్తయుగంలో గొప్ప గణితశాస్త్రజ్ఞుడు. అతను రాసిన గ్రంథం 'ఆర్యభట్టీయం'. ఆర్యభట్టు గ్రహణాలకు గల కారణాలను తెలుసుకోవడంతో పాటు, బీజగణితం మరియు త్రికోణమితికి గొప్ప సాధన చేశాడు. అతను కేవలం ఇరవై మూడు సంవత్సరాల వయస్సులోనే ఈ సాధనలను చేశాడు. బ్రహ్మగుప్తుడు ఆ కాలంలోని మరొక గణిత శాస్త్రజ్ఞుడు. గొప్ప ఖగోళ శాస్త్రజ్ఞుడైన వరాహమిహిర కూడా ఇదే కాలంవాడు.

లోహ విజ్ఞానం:



మెహరౌలి ఇనుప స్తంభం

గుప్తుల కాలంలో లోహ విజ్ఞానం గణనీయమైన ప్రగతిని సాధించింది. ఢిల్లీకి సమీపంలోగల మెహరౌలిలో ప్రాంతంలోఉన్న ఇనుపు స్తంభాన్ని దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ స్తంభం సుమారు 1500 సంవత్సరాల పాతదైనను దీనికి త్రుప్పుపట్టలేదు మరియు అరగలేదు. ఇదే కాలానికి చెందిన ఎనిమిది అడుగుల ఎత్తైన రాగి బుద్ధ విగ్రహం నలందలో ఉంది.

ఆయుర్వేదం:

గుప్తుల కాలపు వాగ్భటుడు ''**చరకసంహిత**'' సారాన్ని సిద్ధం చేశాడు. అదే ''అష్టాంగ హృదయ సంహిత''. ఇది ఆయుర్వేద శాస్త్ర గ్రంథాలలో ప్రముఖమైనది మరియు ఇప్పటికీ వాడుకలో ఉంది. ప్రాచీన భారతదేశంలో శస్త్ర చికిత్స కూడా ప్రగతిని సాధించింది. శస్త్ర చికిత్సకులు 127 రకాల శస్త్రచికిత్సా ఉపకరణాలను ఉపయోగించేవారు. శరీరంలోనికి చేరిన ఇనుము, రాళ్లను బయటకు తీసేవారు. పాదరసాన్ని ఔషధంగా మొదటి సారి వాడుకలోనికి తెచ్చిన కీర్తి భారతీయ వైద్యులకే దక్కుతుంది.

కొత్తపదం:

ఖగోళశాస్త్రం – గ్రహాలు, నక్షత్రాలు మొదలైన ఆకాశ వస్తువుల గురించి అధ్యయన చేసే విజ్ఞానం.

SCERT NOT TO BE REPUBLISHED

మీకు తెలిసుండనీ

- ❖ గుప్తుల వంశం సుమారు 1600 సంవత్సరాలకు పూర్వం స్థాపించబడి 2 శతాబ్దాల కంటే ఎక్కువ కాలం పరిపాలన చేసింది.
- ❖ కాళిదాస నాటకాలు – అభిజ్ఞాన శాకుంతలం, మాళవికాగ్నిమిత్ర, విక్రమోర్వశీయం. కావ్యాలు – రఘువంశం, కుమారసంభవం, ఋతుసంహారం మరియు మేఘదూతం.
- ❖ గుప్తుల కాలపు దేవాలయాలు ప్రారంభకాలంలో చతురస్రాకారపు పునాదులపై నిర్మించేవారు. గర్భగృహం, ముఖమండపాలు మాత్రమే ఉండేవి.
- ❖ కుడ్యం అంటే గోడ. గోడ మీద గీచిన చిత్రాలనే కుడ్య చిత్రాలు అంటారు. ఈ కుడ్యచిత్రాలు అజంతాలోని బౌద్ధ గుహాలయాలలో ఉన్నాయి. సామాన్య కుంచెతో స్థానికంగా లభించే రంగులతో చిత్రాలు గీయబడ్డాయి. అనేక శతాబ్దాలవరకు ఈ గుహాల ఉనికి తెలియలేదు. సా.శ. 1819లో వీటిని కనుగొనడమైంది.
- ❖ మెహరౌలిలోని ఇనుపస్తంభం బరువు ఆరు టన్నులు. ఎత్తు 23 అడుగులు 19వ శతాబ్దం ప్రారంభం వరకూ ఐరోపాలోని ఏ కమ్మరికి అటువంటి స్తంభాన్ని అచ్చు వేయుటకు సాధ్యపడలేదు.

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. గుప్తుల రాజధాని _____ .
2. 'కవిరాజ' బిరుదు గల గుప్తుల రాజు _____ .
3. ముద్ర రాక్షసంను రాసిన వారు _____ .
4. 'కవి కుల గురువు' అనే బిరుదును పొందిన మహాకవి _____ .

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

5. అలహాబాద్ స్తంభశాసనంలో ఏ చక్రవర్తి యొక్క వివరాలున్నాయి?
6. గుప్తుల కాలంలో భారతదేశానికి వచ్చిన చైనా యాత్రికుడు ఎవరు?

7. కాళిదాస్ రాసిన ఏదైనా ఒక నాటకం పేర్కొనండి?

8. మృచ్ఛకటికంను ఎవరు రాసిన గ్రంథం?

9. అమరసింహుడు రచించిన నిఘంటువు ఏది?

10. గుప్తుల కాలంలో ప్రసిద్ధ గణితశాస్త్రజ్ఞుని పేరేమి?

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

11. సముద్రగుప్తుని సాధనలను రాయండి.

12. సంస్కృత సాహిత్యానికి గుప్తులు చేసిన సేవలను వివరించండి.

IV. కింది పట్టిక 'ఎ' మరియు పట్టిక 'బి' లోని విషయాలతో జతచేసి రాయండి.

ఎ	బి
1. కవిరాజ	(అ) సో-కో-కి
2. విక్రమాదిత్య	(ఆ) ఖగోళ శాస్త్రవేత్త
3. ఫాహియాన్	(ఇ) సముద్ర గుప్తుడు
4. మెహరౌలి	(ఈ) రెండవ చంద్రగుప్త
5. వరాహమి హిర	(ఉ) ఇనుప స్తంబం



కార్యాచరణలు:

- భారతదేశపు ప్రాచీన వాస్తుశిల్పం మరియు మూర్తి శిల్పాల చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.
- సముద్రగుప్తుడు, రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడు, కాళిదాసు, ఆర్యభట్టు, వరాహమిహిరుడు మరియు వాగ్భటుడు వీరి జీవిత చరిత్రలను చదవండి.

© IITBS NOT TO BE REPUBLISHED


వర్ధనులు

గుప్త సామ్రాజ్యం పతనమైన తరువాత ఉత్తర భారతదేశంలో అనేక స్వతంత్ర్య రాజవంశాలు పుట్టుకొచ్చాయి. వాటిలో పుష్యభూతి వంశం ప్రముఖమైనది. ఈ వంశాన్ని పాలించిన రాజులలో ప్రభాకర వర్ధనుడు, రాజ్యవర్ధనుడు మరియు హర్షవర్ధనుడు ప్రసిద్ధులు. హర్షవర్ధనుడి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

హర్షవర్ధనుడు

హర్షవర్ధనుడు సింహాసనానికి అధిష్టించే సమయానికి కేవలం పదహారు సంవత్సరాల యువకుడు. ఈ సమయంలో అతని జీవితంలో అనేక దుర్ఘటనలు సంభవించాయి. హర్షవర్ధన్ తండ్రి ప్రభాకర్ వర్ధన్ చనిపోయిన తరువాత తన అన్న రాజవర్ధనుడు అధికారానికి వచ్చాడు. చెల్లెలైన రాజశ్రీని మౌఖరి వంశానికి చెందిన గృహవర్మకు ఇచ్చి వివాహం చేశారు. మాళ్వ దుష్టరాజు ఒకడు గృహవర్మను చంపి రాజశ్రీని కనౌజ్‌లో బంధించాడు. ఆ సమయం లో రాజ్యవర్ధన్ కనౌజ్ పై దండెత్తి మాళ్వ సైన్యాన్ని ఓడించినప్పటికి, గౌడ దేశానికి చెందిన శశాంకచే హత్యగావించబడ్డాడు. ఇలాంటి సంకష్టమైన సమయంలో హర్షవర్ధన్ అధికారానికి వచ్చెను.

@KTEB NOT TO BE REPUBLISHED



ఈ సమయంలో నిర్బంధంనుండి తప్పించుకొని వింధ్యాపర్వత అరణ్యాలలో సంచరిస్తువున్న విధవ అయిన చెల్లెలు రాజశ్రీ ని కనుగొన్నాడు. ఆ తరువాత బావ అయిన గృహవర్మ యొక్క మౌఖరి రాజ్యం కూడా హర్షవర్షన పరిపాలనలోకి వచ్చింది. మౌఖరిలు కనౌజ్ నగరాన్ని తన రాజధానిగా చేసుకున్నారు. ఆ తరువాత అన్న రాజ్యవర్ధనుడి మరణానికి కారణమైన శశాంక్‌పై యుద్ధం చేశాడు. ఆ తరువాత సైన్యాన్ని బలపర్చుకొని కాశ్మీర, సింధ్ ప్రదేశాలను గెలుచుకొన్నాడు. దక్షిణ భారతదేశం దండయాత్ర చేశాడు. దక్షిణాన నర్మదా నది తీరం వరకు వచ్చిన హర్షవర్ధన్‌ని కర్ణాటక రాజైన చాళుక్య వంశానికి చెందిన ఇమ్మడి పులకేశి ఓడించారు. మొత్తానికి ఉత్తర భారతదేశంలో అధికారంలోవున్న హర్షవర్ధనుడు సుమారు 40 సంవత్సరాల కాలం పరిపాలించాడు. చైనా యాత్రికుడు హ్యుయాన్‌త్యాంగ్ హర్షవర్ధనుడికి ఆప్త మిత్రుడు.

సాహిత్యం: హర్షవర్ధనుడు యుద్ధవీరుడేకాక స్వయంగా కవి. హర్షవర్ధనుడు అనేక మంది పండితులకు ఆశ్రయం ఇచ్చాడు. వారిలో బాణభట్టు ప్రముఖుడు. బాణభట్టు హర్షవర్ధనుని గురించి ''**హర్షచరిత**'' అనుగ్రంథం రాశాడు. హర్షవర్ధనుడు స్వయంగా సంస్కృతంలో '**ప్రియదర్శికా**', '**రత్నావళి**' మరియు 'నాగానంద' అను మూడు నాటకాలను రచించాడు. విద్యా ప్రేమికుడైన హర్షవర్ధనుడు ప్రాచీన నలందా విశ్వవిద్యాలయానికి ఉదారంగా కానుకలను అందించాడు.

ధర్మ సమ్మేళనాలు: హర్షవర్ధనుడు సర్వధర్మ పరిపాలకుడు. అనగా అన్ని మతాల వారిని గౌరవించేవాడు. మూలతః సర్వధర్మ అయినకుడా బౌద్ధమతం పై అపారప్రేమవుండేది. హర్షవర్ధనుడు తన రాజధాని అయిన కనౌజ్ మరియు ప్రయాగలో ఐదు సంవత్సరాలకొకసారి సర్వమత సమ్మేళనాలను జరిపించేవాడు.

NOT TO BE REPUBLISHED @KSRB

హ్యుయన్‌త్సాంగ్


హుయన్ త్సాంగ్

హ్యుయన్‌త్సాంగ్ (Hiuen Tsang) చైనాదేశపు ప్రసిద్ధ యాత్రికుడు. ఇతను సుమారు 1400 సంవత్సరాల కింద భారతదేశానికి వచ్చాడు. 15 సంవత్సరాల కాలం భారతదేశంలో సంచరించి బౌద్ధ సాహిత్యాలను చదివాడు. నలందా విశ్వవిద్యాలయంలో కూడా చదువుకున్నాడు. హర్షవర్ధను కాలంలో ఆస్థానంలో అనేక సంవత్సరాలు వుండెను. భారతదేశ అనుభవాలను సి-యు-కి (పశ్చిమ దేశాల నివేదిక Record of Western Kingdom) అనే ప్రవాస పుస్తకంలో నమోదు చేశాడు.

నలందా విశ్వవిద్యాలయం: ఇప్పటి బీహార్ రాష్ట్రంలోఉన్న నలందా విద్యాలయం గుప్తుల కాలం నుండి6 శతాబ్దాల కన్నా ఎక్కువ కాలం జగత్ ప్రసిద్ధి పొందియుంది. ఇది ప్రాచీన భారతదేశపు ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయం. జపాన్, చైనా మొదలైన విదేశాల నుండి వేల మంది విద్యార్థులు ఇక్కడ అధ్యయనం చేయడానికి వచ్చేవారు. ఇక్కడ ఎనిమిది పెద్ద పాఠశాలలు, మూడు పెద్ద గ్రంథాలయాలు ఉండేవి. బౌద్ధ మతం ఇక్కడ ప్రముఖ అధ్యయన విషయం అయినా వేదాలు, యోగా, వైద్యం వంటి ఇతర విషయాలను కూడా బోధించేవారు. హ్యూయన్త్సాంగ్ ఈ విశ్వవిద్యాలయంలో చాలా సంవత్సరాలు గడిపాడు.



నలందా విశ్వవిద్యాలయం

తర్వాత, విదేశీ ఆక్రమణకారులు ఈ విశ్వవిద్యాలయాన్ని ధ్వంసంచేశారు. దీని వలన గ్రంథాలయాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. పండితులు ప్రాణాలను కోల్పోయారు. నలందా నాశనమైంది.

మీకు తెలిసుండనీ

❖ నలందా విశ్వవిదాలయంలో విద్యకోసంగాని, భోజనం, వసతి కోసం శుల్కం వుండేవి కాదు. అన్ని ఖర్చులు నిర్వహించడానికి వంద గ్రామాల ఆదాయం కేటాయించబడింది. హర్షవర్ధన చక్రవర్తి ఈ విశ్వవిద్యాలయ పోషకులలో ఒకడు. విద్యార్థి జీవనం క్రమశిక్షణతో ఉండేది. గొప్ప పండితులు అధ్యాపకులుగా ఉండేవారు.

NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. హర్ష వర్ధనుడి ఆప్తమిత్రుడైన చైనా యాత్రికుడు _____ .
2. హ్యుయాన్‌త్సాంగ్ యొక్క ప్రవాస వివరాల గ్రంథం _____.
3. నలంద విశ్వవిద్యాలయం ప్రస్తుతం _____ జిల్లాలోవుంది.
4. హర్షవర్ధనుడిని నర్మదా నది తీరంలో ఓడించిన కన్నడ రాజు _____

II. కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. హర్షవర్ధనుడి అన్న మరియు చెల్లెల పేర్లేమి?
6. హర్షవర్ధనుడి రాజధాని ఏది?
7. 'హర్షచరిత' అను గ్రంథంను ఎవరు రాశారు?
8. హర్షవర్ధనుడు రాసిన రెండు నాటకాలను పేర్కొనండి.
9. ప్రాచీన భారతదేశపు ప్రసిద్ధ విశ్వ విద్యాలయం ఏది? అది ఎక్కడ కలదు?

@KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

కాశ్మీరులో కార్కోటక సామ్రాజ్యం



లలితాదిత్య

ప్రపంచం ఆశ్చర్యపడే విధంగా పరిపాలించిన, ఆదర్శరాజ్యాన్ని నిర్మించిన మరియు అసాధ్యమైన దానిని సాధించిన భారత రాజవంశస్థులలో కాశ్మీర్ కార్కోటక వంశస్థులు ఒకరు. సా.శ. 625లో రాజ దుర్లభవర్ధనుని చే స్థాపించిన కార్కోటక వంశం ఆకాలంలో భారత దేశంలో పటిష్టమైన సంస్థానాలలో ఒకటి. 230 సంవత్సరాల (సా.శ. 625–సా.శ. 855) పరిపాలన చేసిన కార్కోటక సామ్రాజ్యం హిమాలయాలలోనూ మరియు దాని పర్వత ప్రాంతాలలో తమ ప్రభావాన్ని చూపించడమేకాక మధ్య ఆసియా వరకు వ్యాపించి వుండేది. పారస్పోర్ లేదా పరిహాసపురంను రాజధానిగా చేసుకొని పరిపాలించిన కార్కోటకులు సూర్యభగవానుని ఆరాధన చేసేవారు. కాశ్మీర్ గతవైభవాన్ని తెలిపే ప్రముఖ మార్తాండ సూర్య దేవాలయం వీరు స్థాపించినదే (కట్టించినది).

కార్కోటక వంశంలో గమనించదగ్గ మరియు అత్యంత ప్రముఖ రాజు అనగా సా.శ. 724 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన లలితాదిత్య. అతను 36 సంవత్సరాల పరిపాలనలో సామ్రాజ్యం ఇప్పటి ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖ్ండ మరియు బీహార్ వరకు వ్యాపించివుండేది. ఇతని కాలాన్ని కార్కాట్ వంశస్థుల స్వర్ణయుగం అనవచ్చు. ఎందుకంటే లలితాదిత్య కళలు, సంస్కృతులను ఎంతగానో ప్రోత్సహించాడు.

కాశ్మీరులో శైవ సిద్ధాంతం అత్యంత వైభవమైనకాలంగా కార్కోటకుల కాలాన్ని పిలుస్తారు. వసుగుప్తుని శైవ సూత్రం ఈ కాలంలోనే రచించబడినది. ప్రఖ్యాత త్వత్వశాస్త్రవేత్త, కవి అభినవగుపుడు ఈ కాలం వాడే. శివసూత్రాలలో త్రికం మరియు కౌల సాంప్రదాయాలు ఈ అవధిలోనే ఉన్నతస్థితికి చేరుకున్నాయి. ప్రముఖ కవి కల్హణుడు లలితాధిత్యని ఆస్థానంలో వుండేవాడు.

రాజపుత్రులు

రాజపుత్రులు సాహసం, పరాక్రమాలలో పేరుగాంచినవారు. వాళ్ళు తమను క్షత్రియులు, సూర్యవంశం మరియు చంద్రవంశం అని చెప్పుకున్నారు. రాజపుత్రుల వంశాలు ఉత్తర భారతదేశం లో సుమారు 500సంవత్సరాల కాలం పరిపాలించారు. అది ఒక అద్భుత కాలం. దండయాత్ర చేస్తూ భారతదేశానికి వచ్చిన అరబ్బులు, టర్కీలు, ఆఫ్ఘన్‌లు మరియు మొగలులను ఎదిరించి, వారితో పోరాడినది వీరే.

NOT TO BE REPUBLISHED © QCTRS

రాజపుత్రులు గుణలక్షణాలు

భారత చరిత్రలో రాజపుత్రులకు విశిష్ట స్థానం వుంది. గోవులు, అనాధలు, వికలాంగులు మరియు స్త్రీల రక్షణ చేయడమే తమ ధర్మం అని వాళ్లు భావించారు. శరణ కోరి వచ్చిన వాళ్ళను రక్షించేవారు. తమ పూర్వీకుల పరాక్రమాల గురించి కవితలను పాడుతూ స్ఫూర్తి పొందేవారు.

రాజపుత్ర స్త్రీలు చాలా ధైర్యవంతులు. తమ భర్తలు యుద్ధంలో మరణిస్తే అవమానంతో బ్రతకడం కంటే మరణమే శరణం అని భావించి సామూహిక ఆత్మార్పణం చేసుకునేవారు. ఇలా చేసుకోవడాన్ని 'జోహర్' అనేవారు.

కళలు మరియు వాస్తు శిల్పాలు

రాజపుత్రుల కాలంలో వాస్తుశిల్పాలు, సాహిత్యం మరియు కళలకు పెట్టింది పేరు. వారి కళాత్మక దేవాలయాలు, సుందరమైన రాజభవనాలు మరియు పటిష్టమైన కోటలను ఇప్పటికీ చూడవచ్చు. అలాంటి వాస్తుకళాకృతులు ఇక్కడ వున్నాయి.

ఖజరహో (మధ్యప్రదేశ్): ఖజురాహో అనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఖండరాయ మహాదేవ మందిరం. ఇక్కడ 85 మందిరాలుండేవి. వాటిలో ఇప్పుడు 22 మిగిలినవి.

దిలావారా (రాజస్థాన్): అబు పర్వతంపై దిల్వారా అనునది అమృత శిలా మందిరం. ఇక్కడ చెక్కిన కళానైపుణ్యం, ఆకర్షణీయమైన శిల్ప సంపద ప్రపంచ ప్రసిద్ధిగాంచినవి.

@KSEBS NOT TO BE REPUBLISHED




ఖండరాయ మహాదేవ ఆలయం, ఖజరహో



దిల్వారా మందిరం, అబు పర్వతం

కోనార్క్ (ఒరిస్సా): కోనార్క్‌లోగల ఒక అద్భుత సూర్యుని దేవస్థానంలో సూర్యరథాన్ని పోలిన ఆలయం భారత దేశంలో అత్యంత గొప్ప దేవాలయాలలో ఒకటి. రథంలో 24 చక్రాలను సుందరమైన ఆకారంలో చెక్క బడినది.

భువనేశ్వర్ (ఒరిస్సా): భువనేశ్వర్ లోగల లింగరాజు దేవాలయం. వెయ్యి సంవత్స రాల పురాతన దేవాలయం దీని గోపురం 180 అడుగుల ఎత్తువుంటుంది.



సూర్యదేవాలయం, కోనార్క్




లింగరాజు దేవాలయం భువనేశ్వర్


NOT TO BE REPUBLISHED © ©CERT

గ్వాలియర్ (మధ్యప్రదేశ్): అద్భుతమైన గ్వాలియర్ కోటను 'భారతదేశం యొక్క కోటల ముత్యపు కంఠహారం' అని అంటారు. ఇది రాజామాన సింగ్ తనకు ఇష్టమైన రాణి మృగనయని కోసం కట్టించిన రెండంతస్తుల రాజభవనం. కోట వెలుపలి భాగంలో బండ గోడలకు చెక్కిన ఎన్నో శిల్పాలలో జైనమతానికి చెందిన ప్రథమ తీర్థంకరుడైన వృషభ (ఆదినాథ్) మూర్తి చాలా ఎత్తైనది.

జైపూర్ (రాజస్థాన్): జైపూర్‌ని ''గులాబీ నగరం'' అని అంటారు. ఎందుకంటే ఇక్కడ గల కట్టడాలు గులాబి రంగులో వుంటాయి. ప్రపంచంలోని సుందరమైన నగరాలలో జైపూర్ ఒకటి అని పేరుగాంచినది. ఐదు అంతస్తులున్న హవామహల్ జైపూర్ లోని ఒక ఆకర్షణీయమైన కట్టడం.



గ్వాలియర్ కోట



హవామహల్, జైపూర్

ఉదయపూర్ (రాజస్థాన్): భారతదేశంలోని రమణీమైన నగరం ఉదయ్‌పూర్‌లోగల రాజభవనం రాజస్థాన్ లో అతిపెద్దది.

చికిణి చిత్రాలు: రాజపుత్రులు గోడ మరియు చికిణి వర్ణమైన చిత్రాలను ప్రోత్సహించారు. (చికిణి చిత్రం అంటే నేర్పుతో గీసిన చిన్న చిత్రాలు). దేవాలయం, రాజభవనం, గోడల మీద మరియు పుస్తకాల మీద అలంకారమైన చిత్రాలను కళాకారులు గీచినారు.




రాజభవనం ఉదయపూర్



రాజపుత్రుల చికిణి చిత్రం

సాహిత్యం: రాజపుత్రుల కాలంలో సంస్కృత సాహిత్యాలు ఎక్కువ ప్రాధ్యానతతో అభివృద్ధి చెందాయి. గుజరాతి, హిందీ, రాజస్థానీ భాషలు అభివృద్ధి చెందినవి. **చాంద్ బర్దాయ్** రాసిన 'పృథ్వీరాజ రాసో' ఈ కాలంలోని ప్రసిద్ధ పుస్తకం. రాజ పుత్ర రాజులలో అనేకమంది స్వతః విద్వాంసులు. కవులకు ఆశ్రయం ఇచ్చేవారు. **'గీతాగోవిందం'**ను రాసిన జయదేవుడు' కవిసేనుల ఆస్థానంలో వుండేవాడు. నలందా, కాశి, విక్రమశీల, ఉజ్జయిని మొదలైన ప్రాచీన విద్యాకేంద్రాలకు రాజపుత్రులు మద్దతు ఇచ్చేవారు.

WWW.KTRS.IN @KTRS NOT FOR RE PUBLISHED



రాజపుత్రులు మరియు సమకాలీకుల రాజ్యాలు (సా.శ. 975–1200)

కార్యాచరణం: భారతదేశంలోని ప్రాచీన విద్యాకేంద్రాలను గురించి అధిక సమాచారాన్ని అంతర్జాలం (ఇంటర్‌నెట్) ద్వారా సంగ్రహించి ఒక నివేదికను తయారు చేయండి.

© KSEEB NOT TO BE REPUBLISHED

రాజపుత్రుల వంశస్థులు

భారతదేశ చరిత్రలో అనేక రాజపుత్ర వంశస్తులు ప్రముఖ పాత్ర పోషించారు. వారిలో

- ❖ గుర్జర ప్రతీహారులు
- ❖ పాలరు
- ❖ చౌహానులు
- ❖ గుహిలులు– వీరు సాధించిన విజయాలు కింద ఇవ్వబడినవి.

- **గుర్జర ప్రతీహారులు:** గుర్జర ప్రతీహారులు రాజులు మధ్యప్రదేశ్ లోని అవంతి (ఉజ్జయిని) నుండి పరిపాలన చేశారు. **నాగభట్టు** ఈ వంశంలోని ప్రసిద్ధ రాజు. అరబ్బుల దండయాత్ర నుండి భారతదేశాన్ని రక్షించిన కీర్తి ఇతనికి చెందుతుంది. ఇతను సువిశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించారు.

  ఇదే వంశంకు చెందిన **భోజు** ఒక విశిష్టమైన రాజు మరియు సాహిత్యవేత్త. ఆకాలంలో భారతదేశంలోగలప్రఖ్యాతకనౌజునగరాన్నిఇతనువశపరచుకున్నాడు.బెంగాలు రాజులను ఓడించాడు. ఇతని కాలంలో రాజ్యాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు సులేమాన్, ''ఇతడు గొప్పరాజు, అరబ్బుల శత్రువు, అశ్వదళ సైన్యం కలిగిన వారని'' అన్నారు.

- **పాలరు:** పాలురులు సుమారు నాలుగు శతాబ్దాలకాలం పరిపాలించారు. ధర్మపాలుడు ఈ వంశంలో గొప్పవాడు. ఇతని కాలంలో పాల రాజ్యం ఉత్తర భారతదేశంలోని అగ్రరాజ్యాలలో ఒకటిగా ఉండేది. ప్రసిద్ధ కనౌజ నగరాన్ని గెలవడం ఇతడు సాధించిన ఘనతలలో ప్రసిద్ధమైనది. కర్ణాటకకు చెందిన విజయసేన అనే రాజు పాల రాజులను ఓడించి సేన వంశ పరిపాలన ప్రారంబించినాడు.

  పాలురులు బౌద్ధమతానుచరులు. హిందూ ధర్మాన్ని ప్రోత్సహించారు. విద్యాప్రచార కార్యక్రమాల్లో ఆసక్తి చూపించేవారు. ఉద్దండ పురం, విక్రమశిల విద్యాకేంద్రాలు వీరికాలంలోనే స్థాపించబడ్డాయి.

- **చౌహానులు:** చౌహానులలో మూడవ పృథ్వీరాజు గొప్పవాడు. అతని రాజధాని ఢిల్లీ.

@KTBS NOT TO BE REPUBLISHED

పృథ్వీరాజచౌహాను కనౌజ్ రాజు జయచంద్ర కుమార్తె సంయుక్తను వరించిన సాహస ఘటనల గూర్చి ఎన్నో గ్రంథాలలో వివరించబడింది. సంయుక్త మృధు స్వభావం కలది. జయచంద్ర మరియు అతని బంధువు పృథ్వీరాజు మధ్య శత్రుత్వం వుండేది. కుమార్తె స్వయంవరానికి పృథ్వీరాజుకు ఆహ్వానం పంపలేదు. పైగా అతన్ని అవమానించాలని విగ్రహాన్ని తయారు చేయించి కాపలా దారుడిగా ఇంటి గుమ్మం ముందు నిలబెట్టాడు.

పృథ్వీరాజుపై ఆసక్తి కలిగిన సంయుక్త అక్కడ వున్న రాజపుత్రులును వదిలి పృథ్వీరాజ్ విగ్రహానికి దండ వేసింది. అక్కడ దగ్గరలో దాగివున్న పృథ్వీరాజ్ సంయుక్తను వెంటనే గుర్రం పై తీసుకొని పోయి తన రాజ భవనంలో పెళ్ళి చేసుకున్నాడు. ఈ ఘటన తరువాత రెండు కుటుంబాల మధ్య వున్న శత్రుత్వం ఇంకా పెరిగింది.

పృథ్వీరాజు మహ్మద్ ఘోరీ దాడులను వ్యతిరేకించాడు. అనేక రాజ పుత్రరాజులందరిని ఏకం చేశాడు. అయితే కనౌజ్ రాజైన జయ చంద్ర మాత్రం ఇతనితో చేరలేదు. పృథ్వీరాజ్ మహ్మద్ ఘోరీని ఓడించిన కూడా క్షమాబిక్ష పెట్టాడు. ఆ తరువాత ఒక సంవత్సరానికే వీరి మధ్య జరిగిన యుద్ధంలో పృథ్వీరాజు ఓడి పోయాడు. ఆపద సమయంలో పృద్వీరాజు గుర్రం ఎక్కి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పుడు శత్రుసైన్యానికి చిక్కాడు. మహ్మద్ ఘోరీ చే చంపబడ్డాడు. ఢిల్లీ కూడా మహ్మద్ ఘోరీ వశమైంది. ఇదే ఢిల్లీసుల్తాను పరిపాలన కు నాంది పలికింది.

@KTBS NOT TO BE REPUBLISHED

పృథ్వీరాజ్ వీరుడు మరియు శూరత్వంకు పేరుగాంచినవాడు 'పృథ్వీరాజ్ రాసో' అనే హింది గ్రంథంలో చాంద్ బర్దాయి అనే కవి పృథ్వీరాజ్ పరాక్రమాన్ని గురించి వర్ణించాడు.

- **గుహిలులు:** రాజపుత్రులలో గుహిలులు (గుహిలోహిలు) వీర పరంపర వంశం వారు. ఈ వంశపురాజైన ఖొమ్మాణ్‌డు అరబ్బుల దాడి నుండి తన రాజ్యాన్ని రక్షించి బప్పారావ ల్ అనే బిరుదును పొందాడు. ఈ కుటుంబానికి చెందిన రాణా కుంభ ఢిల్లీ సుల్తానులకు వ్యతిరేఖంగా పోరాడి రాజ్యాన్ని రక్షించిన పరాక్రముడు. రాజ్య భద్రత కోసం 32 కోటలను కట్టించాడు. చిత్తోడ గడ్‌లో ప్రఖ్యాత విజయస్థంభం నిర్మించాడు.



విజయస్థంభం, చిత్తోడగడ్

రాణాసంగ లేదా రాణా సంగ్రామసింహుడు గుహిల వంశంలో మరొక ప్రఖ్యాత రాజు. వంద యుద్ధాలు చేసిన వీరుడు. ఇతని దేహంపై ఎనభై యుద్ధ గాయాలుండేవి. ఢిల్లీ సుల్తానులకు వ్యతిరేఖంగా నిరంతరం పోరాడినారు.

ఆర్థిక స్థితి

- గుప్తులకాలంనుండి ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారికి భూమిని ఆధాయంగా ఇచ్చేవారు. ఇది జమీందారీ పద్దతిగా పరివర్తించినది. ఈ పద్ధతి సామాన్యరైతులకు కష్టంగావుండేది.
- పట్టణాలలో వ్యాపారస్థులు, కార్మికులువుండేవారు. వైశ్యులు వ్యాపారం, డబ్బు లావాదేవీలు చేసేవారు.
- విదేశీ వ్యాపారం జరిగేది. అరబ్ వర్తకులు ఎక్కువగా భారత దేశంతో వ్యాపార సంబంధాలుండేవి. సాంబార్ పదార్థాలు, పత్తి, పట్టు వస్త్రాలు, సుగంధద్రవ్యాలు వజ్రాలు మొదలైనవి భారతదేశంనుండి ఎగుమతి చేసేవారు. గుర్రాలను మధ్య ఆసియా, అరేబియా నుండి దిగుమతి చేసుకొనేవారు.
- రాజపుత్రులు ఆదాయపు పన్నులో ఎక్కువ ధనాన్ని కోటలు, దేవాలయాలు నిర్మాణానికి ఉపయోగించేవారు. దీనివల్ల ప్రజలకు ఉద్యోగం లభించేది.

సామాజిక స్థితి


- రాజపుత్రుల కాలంలో వృత్తులకు అనుగుణంగా వివిధ వర్గాలు ఉండేవి.
- సమాజంలో స్త్రీలకు గౌరవస్థానం ఉండేది. స్త్రీలు సాహిత్యం, నృత్యం, సంగీతం, చిత్రకళ, అల్లికలలో నైపుణ్యం పొందేవారు.
- రాజపుత్రులు– పుణ్యక్షేత్రాలలో స్నానం చేయడం పవిత్రం అని భావించేవారు. బ్రహ్మ నివాసం అనిపించుకున్న పుష్కరం (అజ్మీర్ వద్ద) సుప్రసిద్ధ యాత్రాస్థలం ఉండేది. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే ఒంటెల జాతర ఇప్పటికీ చాలా ప్రసిద్ధి.

©KSEBS NOT TO BE REPUBLISHED



ఒంటె జాతర, పుష్కర్

అహోమ్ రాజవంశం



అహోమ్ రాజ చిహ్నం

అహోమ్ రాజవంశం భారతదేశంలో ప్రస్తుతంవున్న అస్సాం ప్రాంతంలో సుమారు 598 సంవత్సరాల కాలం (సా.శ. 1228– సా.శ. 1826 మధ్య) పరిపాలించింది. ఈ రాజవంశాన్ని ప్రారంభించిన వాడు రాజకుమార సుకాపా. ఇతని పూర్వీకులు పట్కాయా కొండలను దాటి అస్సాం భాగంలోకి వచ్చి స్థిరపడిపోయారు. రాజును అస్సాం రాజు అని ప్రజలను కవోప అని పిలువబడ్డారు. రాజు వివిధ రకాల మంత్రుల (మంత్రి మండలిలో గల వివిధ శాఖలు–బుర్హగోహన్, బోర్గహోన్, బోర్చరువా, బోర్ఫ కాన్ మరియు బోర్పా ప్రోగోహెన్) సమ్మతితో నియమించబడ్డారు. రాజును తొలగించే అధికారం కూడా మంత్రిమండలికివుండేది.

@KTBS NOT TO BE REPUBLISHED


సుకాపా

600 సంవత్సరాల అహోం పరిపాలనలో ముగ్గురిని ప్రముఖంగా గుర్తించవచ్చు. సుకాషా– అహోం రాజస్థాపకుడు, సుహలింగ్ మూంగ్ రాజ్యాన్ని విస్తరించిన వాడు మరియు సుఫాత్పా – రాజ్యాన్ని ఉన్నత స్థానానికి తీసుకొచ్చినవాడు. వీరేకాకుండా అహోం సామ్రాజ్యం యొక్క ప్రసిద్ధమైన సేనాధిపతియైన లసిత్ బోర్ఫుకాన్, మహా పరాక్రమవంతుడని పేరు.

అహోమ్ రాణులు: అహోం రాజులు మాదరిగా, వారి రాణులు కూడా రాజ్య భారాన్ని మోయడంలో ప్రముఖ పాత్ర వహించే వారు. మహారాణిని బోర్ కువరి, ఇతర రాణులను పార్వతియా కువరి, చెలికత్తెలను కువరి, తములి కువరి అని పిలిచేవారు. సామాన్యంగా రాణులు ఉన్నత కుటుంబానికి, రాజ్యానికి చెందినవారు. రాజు మరణాంతరం రాజ్యభారాన్ని మోయాల్సి వచ్చేది. నాణ్యముల రెండు వైపులలో క్రమంగా రాజు మరియు రాణుల పేర్లు ముద్రించబడేది.

మొఘలులతో యుద్ధం: మొఘల్ చక్రవర్తులు భారతదేశంలో శక్తివంతులైనప్పటికీ ఈశాన్య భాగంలో తమ ప్రాబల్యాన్ని విస్తరించ పోవడానికి కారణం అహోమ్ రాజ్యం. అడ్డుపడిందని చరిత్ర కారులు గుర్తించారు.

సా.శ. 1615 నుండి సా.శ. 1682 వరకు మొఘలు అహోం రాజ్యం మీద అనేక సార్లు దండెత్తారు. గౌహతిని (ప్రాగ్జ్యోతిషాపుల్) వశపరచుకొన్నారు. రాజు చక్రధ్వజ సింహ లసిత్ బోర్ఫుకాన్ నాయకత్వంలో మొఘలులపై దండెత్తి గౌహతిని మళ్ళీ వశపర్చుకొన్నాడు.

అహోమ్ రాజుల నౌకాబలం: అహోం రాజులు యుద్ధంలో తమ నౌకా వ్యవస్థను బ్రహ్మపుత్ర నది పశ్చిమ దిక్కు వరకు వుంచి శత్రువులను వెంబడించేవారు. నదీ నౌకా యుద్ధంలో వీరు ప్రతిభను కలిగివుండేవారు. యుద్ధనౌకల తయారీలో నిష్ణాతులైనారు. గెరెల్లా యుద్ధ తంత్రాలు వీరికి తెలుసు. అందువలన మొఘల్ రాజులు వీరిని ఓడించడానికి సాధ్యం కాలేదు.

© KTBS NOT TO BE REPUBLISHED

కాలక్రమేణం (సా.శ.)

కార్కోటక రాజవంశం – సా.శ. 625 – 855

రాజపుత్రుల కాలం – సా.శ. 650 – 1200

అహోమ్ రాజవంశం – సా.శ. 1228 – 1826

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థానాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. కార్కోట వంశంపు ప్రసిద్ధి చెందిన రాజు _____.
2. గీతాగోవిందం గ్రంథంను రాసిన కవి _____.
3. అహోమ్ సామ్రాజ్యం _____ ప్రదేశంలో పరిపాలన చేసేది.
4. గూర్జర ప్రతిహారుల రాజైన భోజరాజ ఆ స్థానాన్ని సందర్శించిన అరబ్ యాత్రికుడు _____.

II. కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. రాజపుత్రుల లక్షణాలు ఏవి?
6. రాజపుత్రుల మూడు ప్రసిద్ధ వాస్తుశిల్పాలను పేర్కొనండి? అవి ఎక్కడ వున్నాయి.
7. పృథ్వీరాజ్ చౌహాన్ గురించి క్లుప్తంగా రాయండి.
8. బప్పారావల్ అంటే ఎవరు?
9. రాణా సంగ్రామ సింహుని గురించి క్లుప్తంగా రాయండి.
10. రాజపుత్రుల కాలంలో సామాజిక స్థితి గురించి వ్యాఖ్యానం రాయండి?

© KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణలు:

- రాజపుత్రులచే నిర్మించబడ్డ దేవాలయం, రాజభవనాలు మరియు కోటల చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.
- రాజపుత్రులకాలంలో ప్రముఖ వాస్తు శిల్పకేంద్రాలను భూపటంలో గుర్తించండి.
- ప్రాచీన కాశ్మీర కవులు, విద్వాంసులు మరియు గ్రంథాలను పట్టి చేయండి.
- లసిత్ బోర్ఫూకాన్ జీవిత చరిత్రను చదవండి.

✧✧✧✧

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-13	ఢిల్లీ సుల్తానులు

H3T8C2

పాఠం పరిచయం:

11-12వ శతాబ్దంలో టర్కులు భారతదేశం పై అనేకసార్లు దండెత్తి అంతిమంగా ఢిల్లీ సుల్తానుల పరిపాలనకు (1206-1524) కారణమైంది. ఈ పాఠంలో ఢిల్లీ సుల్తానుల వైఖరి, పరిపాలన, వారి కాలంలోని సామాజిక ఆర్థిక స్థితిగతులు మరియు వాస్తు శిల్పం, సాహిత్య రంగాలకు వారు చేసిన సేవల గురించి తెలుసుకోగలరు.

సామర్థ్యాలు:

1] 11-12 వ శతాబ్దంలో చారిత్రకంగా జరిగిన పరిణామాల వలన అంతిమంగా ఢిల్లీ సుల్తానుల పరిపాలన స్థాపనకు ఏవిధంగా దారి తీసాయో అనేదానిని తెలుసుకోగలరు.

2] సుల్తానుల విధానాలు మరియు పరిపాలన వైఖరులు-భారతీయ సమాజం, ఆర్థిక మరియు సంస్కృతిపై జరిగిన ప్రభావాన్ని తెలుసుకోగలరు.

3] ఢిల్లీ సుల్తానుల కాలం నాటి చారిత్రక స్థలాలను భూపటంలో గుర్తించగలరు.

©KTRS NOT TO BE REPUBLISHED

మన దేశంపై ఎనిమిదవ శతాబ్దం ప్రారంభం నుండే విదేశీ ఆక్రమణలు జరిగాయి. ఆక్రమణలు ఎక్కువుగా వాయువ్య సరిహద్దునుండి జరిగాయి. సంపద దోపిడి, రాజ్య విస్తరణ మరియు ఇస్లాం మతం ప్రచారం అనునవి ఆక్రమణల ముఖ్య ఉద్దేశాలు.

- **అరబ్బుల దాడి:** భారత దేశంపై దండెత్తిన మొదటి వారు ఎవరనగా అరబ్బులు సా.శ.712లో సింధు మరియు ముల్తాన్ ప్రాంతాలను వశపరచుకొన్నారు. ఈ విధంగా ముస్లిం రాజ్యస్థాపన జరిగింది. అయితే అల్పకాలంలోనే అరబ్బుల దాడులు తగ్గాయి.
- **టర్కుల దాడి:** అరబ్బుల దండయాత్ర జరిగిన సుమారు మూడు శతాబ్దాల తరువాత టర్కీకి చెందిన మహమ్మద్ ఘజని భారతదేశం పై దాడి చేసాడు. అఫ్ఘనిస్తాన్‌లోని ఘజనీ అనే చిన్న రాజ్యానికి రాజైన ఈయన పదిహేడు సార్లు దండెత్తాడు. దీని పరిణామంగా భారతదేశంలో అనేక సంస్కృత భరితమైన నగరాలు ధ్వంసం అయ్యాయి. ధార్మిక కేంద్రాలు నాశనమయ్యాయి. వీటిలో మధురలో శ్రీ కృష్ణ దేవాలయం మరియు గుజరాత్‌లోని పవిత్రమైన సోమనాథ్ దేవాలయాలు కలవు.



ఘజనీ మహమ్మద్

భారతదేశ స్వాతంత్ర్యం తరువాత ధ్వంసమైన సోమనాథ్ దేవాలయాన్ని అద్భుతంగా పునర్మించడం జరిగింది (1951). దీనిని భారతదేశ ప్రథమ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు.



సోమనాథ్ దేవాలయం, గుజరాత్

NOT TO BE REPUBLISHED

- **మహమ్మద్ ఘోరి:** సా.శ. 12వ శతాబ్దం చివరి దశలో అఫ్ఘనిస్తాన్ రాజైన మహమ్మద్ ఘోరి భారత దేశం పై దాడి చేసి సింధు మరియు పంజాబ్ ప్రాంతాలను వశపరచుకున్నాడు. దాడిని కొనసాగిస్తూ ఢిల్లీ రాజైన పృథ్వీరాజ్ చౌహన్ చేతిలో ఘోరంగా ఓడిపోయాడు. అయితే ఆ తరువాత సంవత్సరం మళ్ళీ దండెత్తి వచ్చిన మహమ్మద్ ఘోరి రెండవ తరైన్ యుద్ధంలో పృథ్వీరాజున ఎ చంపారు. ఢిల్లీ మహమ్మద్ వశమయింది. మహమ్మద్ గెలిచిన ప్రదేశాలను తనసేనాని అయిన కుతుబుద్దీన్ ఐబక్ అనే వానికి అప్పగించాడు. ఇక్కడి నుండి కుతుబుద్దీన్ ఢిల్లీ సుల్తాన్‌గా పరిపాలన కొనసాగించాడు.



ఘోరి మహమ్మద్

బానిస వంశం

మహమ్మద్ ఘోరి గెలుచుకొన్న ప్రదేశాలను తన సేనాని అయిన కుతుబుద్దీన్ ఐబక్ అనే వాడికి అప్పగించెను. ఘోరి మరణాంతరం కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీ సుల్తానుగా స్వతంత్ర పరిపాలనను కొన సాగించాడు.

ఢిల్లీని 5 వంశస్థులు పరిపాలించారు. అవి ఏమనగా:

- ❖ బానిస వంశం
- ❖ ఖిల్జీ వంశం
- ❖ తుగ్లక్ వంశం
- ❖ సయ్యద్ వంశం
- ❖ లోఢి వంశం

కుతుబుదీన్ ఐబక్: కుతుబుద్దీన్ ప్రారంభంలో మహమ్మద్ ఘోరి బానిస. ఈ కారణం చేతనే వీరిని 'బానిస' వంశం అని పిలువ బడింది. శత్రువులను ఓడించి టర్కీల పరిపాలనను భద్రపరచాడు. తన విజయాలకు చిహ్నంగా ఢిల్లీ సమీపంలో వున్న మెహరౌలి ప్రాంతంలో కుతుబ్ మినార్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. ఇల్‌తుష్ మిస్ కాలంలో ఇది పూర్తైంది.



కుతుబుద్దీన్ ఐబక్



రజియా సుల్తానా

ఢిల్లీ సుల్తానుల కాలంలో అధికారం చేపట్టిన ఏకైక మహిళ రజియా సుల్తానా. తన ఆస్థానంలో న్యాయాన్ని కల్పించింది. అబ్బాయిగా తనకు తానుగా భావించి రణరంగంలో పోరాడేది. ఆస్థానంలోని శత్రువులు మహిళా పరిపాలనను వ్యతిరేఖించి ఆమెను చంపారు.



కుతుబ్ మినార్, ఢిల్లీ

@KTBS NOT TO BE REPUBLISHED

ఖిల్జీ వంశం



అల్లావుద్దీన్ ఖిల్జీ

బానిస వంశం తరువాత ఖిల్జీ వంశస్థులు అధికారం చేపట్టారు. అల్లావుద్దీన్ ఢిల్లీ సుల్తానులలో అతి పరాక్రమవంతుడు. ఇతనిది సైనిక పరిపాలన.

వైఖరులు: అల్లా వుద్దీన్ పరిపాలన, సైన్యం మరియు ఆర్థిక రం గాలలో అనేక మార్పులను తీసుకువచ్చాడు. అవసరమైన వస్తువులపై పన్నును సామాన్యీకరించాడు. మాదకద్రవ్యాల సేవనం, దోపిడీలను నిషేదించాడు. తప్పు చేసిన వారిని క్రూరంగా శిక్షించాడు.

దండయాత్రలు: భారతదేశాన్ని పూర్తిగా గెలవాలనే ఆకాంక్ష అల్లావుద్దీనుకు వుండేది. ప్రారంభంలో తన సైనిక శక్తితో ఉత్తర భారతాన్ని గెలిచాడు. దక్షిణ భారతదేశాన్ని వశపరచుకోవడానికి తన ఆప్తమిత్రుడైన మల్లిక్ కాఫర్ అనే సేనానిని భారీసైన్యంతో పంపించాడు. మల్లికాపర్ దక్షిణ భారతదేశంలోని నాలుగు ప్రముఖ రాజ్యాల రాజధానులను ధ్వంసం చేశాడు.

కాఫర్ ఆక్రమించిన రాజ్యాలేవనగా: మహారాష్ట్రలోని యాదవ (రాజధాని దేవగిరి), తెలంగాణలోని కాకతీయ (వరంగల్), కర్నాటకలోని హొయ్సళ (ద్వారసముద్రం) వ ఎరియు తమిళనాడులోని పాండ్య (మదురై)

ఆ తరువాత కాఫర్ దండయాత్రను రామేశ్వరం వరకు కొనసాగించాడు. అక్కడ అనేక దేవాలయాలను ధ్వంసం చేశాడు. అధిక పరిమాణంలో ధనాన్ని కొల్లగొట్టాడు. దక్షిణ భారతదేశం నుండి ఢిల్లీకి ఇంత భారీ పరిమాణంలో ధనసంపదను తీసుకొనిపోవడానికి వీలుకాలేదు.



అలై దర్వాజా, ఢిల్లీ

అల్లావుద్దీన్ అమిర్ ఖుస్రు, అమిర్ హసన్ మొదలైన పర్షియన్ కవులను ప్రోత్సాహించాడు. ఢిల్లీలో సిరి అనే కోటను కట్టించాడు. ఇతని కాలంలో నిర్మించిన అద్భుతమైన కట్టడం అలై దర్వాజ.

అల్లావుద్దీన్ యొక్క చివరి కాలం చాలా హీనంగా మారిపోయింది. రాజభవనంలో అనేక మంది తిరుగుబాటు చేశారు. చివరకు అధికార దాహంతో మాలిక్ కాపర్ అల్లావుద్దీన్ను

©KTBS NOT TO BE REPUBLISHED

హత్యచేసి రాజ్యాన్ని చేజిక్కుంచుకున్నాడు. అయితే అతను కూడా హత్య గావించబడ్డాడు. అల్పకాలంలో ఖిల్జీ సుల్తానుల పరిపాలన అంత్యమై తుగ్లక్‌లు అధికారానికి వచ్చారు.

తుగ్లక్ వంశం


మహమ్మద్ బిన్ తుగ్లక్

తుగ్లక్ సుల్తానులలో మహమ్మద్ బిన్ తుగ్లక్ ప్రముఖుడు. ఇతను ఒక విద్యాంసుడు. అయితే ఒక ప్రయోగ కారుడు, కోపం, ఎక్కువ, వ్యవహారి నైపుణ్యం తక్కువ మరియు విచిత్రమైన స్వభావం కలవాడు.

పరిపాలనా ప్రయోగాలు: పరిపాలనా మార్పులకోసం అనేక రకాల ప్రయోగాలను చేశాడు. వాటిలో ముఖ్యమైనది రాజధాని మార్పు. రాజధాని ఢిల్లీకి బదులుగా భారతదేశంలో మధ్యభాగంలోవున్న దేవగిరి చేస్తే అది సామ్రాజ్యానికి కేంద్రభాగంలో వుంటుందని మహమ్మద్ బిన్ తుగ్లక్ భావించాడు. అంతేగాకుండా రాజధానిని దక్షిణ భాగంలో వుంటే దక్షిణ ప్రాంత రాజ్యాల నుండి ఎదురయ్యే దాడిని ఎదుర్కొనవచ్చు అనే ఆలోచన కూడా అతనికి వుండేది. ఢిల్లీకి 700 మైళ్ళ దూరంలో వుండే దేవగిరికి దౌలతాబాద్ అనే పేరు పెట్టి, ఢిల్లీలోని ప్రజలను అక్కడికి వెళ్ళాలనే ఆజ్ఞ విధించాడు. అయితే వలస వెళ్ళిన ప్రజలు అనుభవించిన కష్టాలు వర్ణనాతీతం. ఎంతో మంది దారిలోనే మరణించారు. తాను తీసుకున్న నిర్ణయం ప్రమాదమని తెలుసుకొన్న ఇతను ప్రజలను మరలా ఢిల్లీకి వెనక్కు వెళ్ళాలని ఆజ్ఞాపించాడు. బతికి ఢిల్లీకి చేరుకున్న వారు కొంతమంది మాత్రమే.

మహమ్మద్ బిన్ తుగ్లక్ చేసిన మరొక ప్రయోగం ఏమనగా వెండి నాణ్యముల బదులుగా అంతే విలువ గల రాగి నాణ్యములను చలామణిలోకి తీసుకువచ్చాడు. అయితే రాగి నాణెములను ముద్రించే అధికారం ప్రభుత్వానికి మాత్రమే చెందినది అనే విషయాన్ని ఆజ్ఞాపించలేదు. దీనివలన దొరికినవారందరూ రాగి నాణెములను తయారు చేసుకున్నారు. వాటిని వినిమయం చేసుకోవడానికి సరిపడే వెండి నాణ్యములు ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. తప్పును తెలుసుకొన్న మహమ్మద్ మళ్ళీ వెనుకటి వెండి నాణ్యములనే చలామణి అవుతాయని ఆజ్ఞాపించాడు. మొత్తంగా ఈ ప్రయోగం ద్వారా రాజ్య ఆర్థిక పరిస్థితి దిగజారింది.

(UKTBS NOT TO BE REPUBLISHED)

మహమ్మద్ పరిపాలనను విసుగు చెందిన ప్రజలు తిరుగుబాటు చేశారు. సింధూ ప్రదేశంలో తిరుగుబాటుదారులను అడిచి వేస్తుండగా జ్వరం వచ్చి మహమ్మద్ బిన్ తుగ్లక్ మరణించాడు.

బానిస వంశం, ఖల్జీ మరియు తుగ్లకుల పరిపాలనా తరువాత సయ్యద్ మరియు లోడి వంశస్థులు కొద్ది కాలం ఢిల్లీ నుండి పరిపాలన చేశారు. లోఢి వంశస్థుడైన ఇబ్రహీంను మొఘల్ చక్రవర్తి బాబర్ పానిపట్టు యుద్ధంలో ఓడించి మొగల్ సామ్రాజ్యానికి నాంది పలికాడు.

ఢిల్లీ సుల్తానుల సేవలు

పరిపాలన: ఢిల్లీ సూల్తానుల కాలంలో హిందువులు అధిక సంఖ్యలో వున్నప్పటికి పరిపాలనా విధానం అంతా టర్కీ పద్ధతిలో జరిగేది. రాజ్యానికి మిలిటరి వ్యవస్థ వెన్నెముక. సుల్తాన్‌లు నిరంకుశ ప్రభువులై వుండేవారు. బాల్బన్ అనే సుల్తాను నేను అల్లా ప్రతినిధి అని, అల్లా తప్ప మరెవ్వరికి జవాబుదారి కాను అని చెప్పుకొచ్చేవాడు. ఢిల్లీ సుల్తానులకు ప్రాంతీయ రాజులనుండి వ్యతిరేఖత ఎదురయ్యేది. అధికారాన్ని కోల్పోతామనే భీతి సుల్తానులలోవుండేది.

ఆర్థిక పరిస్థితి: రైతులపై భూమి శిస్తు పన్ను విపరీతంగావుండేది. మహమ్మద్ బిన్ తుగ్లక్ భూమి శిస్తును రెట్టింపు చేయడమేగాక ఆ శిస్తును దయలేకుండా వసూలు చేసేవాడు. దీని పరిణామంగా రైతులు తిరుగు బాటు చేసేవారు.

నేయడం ఆ కాలపు ప్రముఖ వృత్తిగా వుండేది. నగర ప్రదేశాలలో కట్టడ నిర్మాణ పనులు జరిగేవి. ఇది అధిక ప్రమాణంలో ఉద్యోగాలను కల్పించేవి.

సుల్తానులు యుద్దాలకోసం ప్రముఖంగా అశ్వాలను (గుర్రాలను) దిగుమతి చేసుకొనేవారు.

అల్లావుద్దీన్ ఖల్జీ బానిసల వెలను కూడా నిర్ణయించేవాడు. బానిసలను మార్కెట్లలలో బహిరంగంగా అమ్మేవారు. సుల్తానుల దగ్గర వున్న బానిసల సంఖ్య ఆధారంగా తిరుగు బాటు జరిగేది. అల్లావుద్దీన్ దగ్గర 50,000 మంది బానిసలు వుంటే ఫిరోజ్‌షాతుగ్లక్ ఆధీనంలో 1,80,000 మంది బానిసలు వుండేవారు.

@KTBS NOT TO BE REPUBLISHED


వాస్తు శిల్పం మరియు సాహిత్యం: ఢిల్లీ సుల్తానుల కాలం నాటి ప్రముఖ వాస్తు శిల్పాలేవన గా ప్రసిద్ధమైన కుతుబ్ మినార్ (ఎత్తు 71 మీ), అలై దర్వాజా అనే సుందరమైన ద్వారం, కన్వాత్-ఉల్ ఇస్లాం మసీది మరియు సిరికోట.



అమిర్‌కుస్రు

@CBSE NOT TO BE REPUBLISHED

ఈ కాలంలో ఉర్దూ భాష రూపు దిద్దుకొంది. అమిర్ ఖుస్రు మరియు అమిర్ హసన్ అనే పర్షియన్ భాషకు చెందిన కవులు వుండేవారు. ఖుస్రు గొప్ప సంగీత విద్వాంసుడై తబలా, సితార్ మొదలైన వాయిద్యాలను రూపొందించాడు. జయసి అనే కవి ఉర్దులో 'పద్మావత్' అనే కావ్యాన్ని రాశాడు. రామానంద, కబీర్, రాయిదాస, మీరాబాయి మొదలైన వారు ఈ కాలానికి చెందిన భక్తులు.



కబీర్ దాస్



మీరా బాయి

కాలక్రమేణం (సా.శ.)

సింధూ ప్రాంతంపై అరబ్బుల దాడి	– సా.శ. 712
మహమ్మద్ ఘజని దండయాత్రలు	– సా.శ. 1000 – 1026
తరైన్ యుద్ధం (మహమ్మద్ ఘోరి మరియు పృథ్వీరాజ్ చౌహన్ లమధ్య జరిగినది)	– సా.శ. 1191 – 1192
ఢిల్లీ సుల్తానుల పరిపాలన	– సా.శ. 1206 – 1526
కుతుబుద్దీన్ ఐబక్	– సా.శ. 1206 – 1210
రజియా సుల్తానా	– సా.శ. 1236 – 1240
అల్లావుద్దీన్ ఖిల్జి	– సా.శ. 1296 – 1316
మహమ్మద్ బిన్ తుగ్లక్	– సా.శ. 1325 – 1351
పానిపట్ యుద్ధం మరియు మొఘల్ పరిపాలన ప్రారంభం	– సా.శ. 1526

కొత్తపదాలు:

మినార్	– ఎత్తైన స్తంభాలు గల గోపురం.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. మొదటి తరైన్ యుద్ధంలో పృథ్వీరాజ్ చౌహన్ చేతిలో _____ ఓడిపోయాడు.
2. అల్లావుద్దీన్ ఖిల్జి ఢిల్లీలో _____ అనే కోటను కట్టించాడు.
3. మొదటి పానిపట్ యుద్ధంలో ఇబ్రహిం లోఢిని ఓడించినది _____
4. బానిస వంశ స్థాపకుడు _____

II. ఈ కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. మహమ్మద్ ఘోరి రెండవ తరైన్ యుద్ధంలో ఎవరిపై విజయం సాధించాడు.
6. కుతుబ్ మినార్‌ను కట్టించినది ఎవరు?
7. ఢిల్లీ సుల్తానుల కాలంలో పరిపాలన చేసిన ఏకైక మహిళ ఎవరు?
8. దక్షిణ భారతదేశం పై దండయాత్ర చేసిన అల్లావుద్దీన్ ఖిల్జీ సైనిక అధ్యక్షుడు ఎవరు?
9. మహమ్మద్ బిన్ తుగ్లక్ రాజధానిని ఎక్కడినుండి ఎక్కడికి మార్పు చేశాడు?
10. 'నేను దేవుడి ప్రతినిధి' అని చెప్పుకొన్న ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

11. మహమ్మద్ ఘజని దండయాత్ర పరిణామాలేవి?
12. కుతుబద్దీన్ ఐబక్ సాధనలను తెలపండి.
13. అల్లావుద్దీన్ ఖిల్జి విధానాలు మరియు వాటి పరిణామాలను చెప్పండి.
14. మహమ్మద్ బిన్ తుగ్లక్ విధానాలు ఎందుకు విఫలమయ్యాయి?

@KTDS NOT TO BE REPUBLISHED

15. ఢిల్లీ సుల్తానుల కాలంలో రాజ్యాల సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులు ఏవిధంగా వుండేవి?

16. వాస్తుశిల్పం మరియు సాహిత్యారంగాలలో ఢిల్లీ సుల్తానులు చేపట్టిన సేవలు ఏవి?

IV. కింది పట్టిక 'ఎ' మరియు పట్టిక 'బి' లోని విషయాలతో జతచేసి రాయండి.

ఎ	బి
1. జైసి	(అ) అలై దర్వాజ
2. దౌలతా బాద్	(ఆ) సితార్
3. అల్లావుద్దీన్ ఖిల్జీ	(ఇ) పద్మావత్
4. అమీర్‌ఖుస్రు	(ఈ) దేవగిరి



కార్యాచరణలు:

- ఢిల్లీ సుల్తానుల కాలం నాటి వాస్తు శిల్పాల భావ చిత్రాలను వివరణలతో సంగ్రహించండి.
- భూపటంలో ఢిల్లీ సుల్తానుల కాలం నాటి చారిత్రక స్థలాలను గుర్తించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-14	విజయనగర సామ్రాజ్యం మరియు బహమని సామ్రాజ్యం

S9A4P2

విజయనగర సామ్రాజ్యం

పాఠం పరిచయం:

ఢిల్లీ సుల్తానుల సైనిక పరిపాలన కార్యచరణాల ద్వారా దక్షిణ భారతదేశంలో సేవుణ (మహారాష్ట్ర), హొయ్సళ(కర్ణాటక), కాకతీయులు (తెలంగాణ) మరియు పాండ్య (తమిళనాడు) రాజ్యాలు పరిపాలించాయి. బలిష్టమైన రాజులు లేనందున జనజీవనం, సంస్కృతి ఆటంకం మైనది. ఇలాంటి సందిగ్ధ సమయంలో దక్షిణ భారతదేశ రక్షణ కొరకు విజయనగర సామ్రాజ్యం ఉదయించి హిందు ధర్మం మరియు సంస్కృతికి రక్షణ కల్పించింది. ఈ సామ్రాజ్యం మూడు శతాబ్దాల కాలం(1336-1646) వైభవంగా వెలిగింది.

ఈ పాఠంలో విజయనగర సామ్రాజ్యం యొక్క ప్రముఖ రాజుల సాధనాలు మరియు సామ్రాజ్య పతనానికి కారణమైన రాక్షస తంగడి యుద్ధం (1565) మరియు దాని పరిణామాలను తెలియ చేస్తుంది. దీనితో పాటు సామ్రాజ్యం సాహిత్యం, కళలకు, ఇచ్చిన సేవలను వివరించడమైది.

విజయనగర సామ్రాజ్యం స్థాపించిన కొన్ని సంవత్సరాలలోనే బహమనీ రాజ్యం ఆవిర్భవించింది (1347). కృష్ణానది ఈ రెండు రాజ్యాల ఉమ్మడి సరిహద్దు. కృష్ణానది ఉత్తర భాగంలో బహమని సామ్రాజ్యల వుంటే దక్షిణంలో విజయనగర సామ్రాజ్యం వుండేది. ఉత్తరంలో కృష్ణ మరియు దక్షిణ భాగంలోని తుంగ భద్రా నదుల మధ్యగల ప్రదేశమే సారవంతమైన రాయచూర్ దో అబ్. ఈ దో అబ్ కోసం రెండు సామ్రాజ్యాలు నిరంతరంగా యుద్ధాలను జరిపేవి. కాలక్రమేణ అధికారం కోసం నిరంతర యుద్ధాలు బహమని రాజ్యంలో అంత: కలహాలు ఏర్పడి అది విభజించబడింది (1489). అదే ప్రదేశం లో ఐదు షాహి వంశస్థుల రాజ్యాలతో విభజించబడ్డాయి. వీటిలో విజయపుర ఆదిల్ షాహీలు ప్రముఖమైనవారు.

ఈ పాఠంలో బహమని రాజ్యం యొక్కసుల్తాన్ ఫిరోజ్ షా మరియు అతని ప్రసిద్ధ మంత్రి మహమ్మద్ గవాన్ సాధనలను వివరించడమైంది. దీనితో పాటు బహమని సామ్రాజ్యం మరియు ఆదిల్ షాహిల అద్భుతమైన సేవలను వర్ణించడమైంది.

© TSCERT NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు:

1] సామ్రాజ్యంలోని రాజులు చేసిన సాధనలను అర్థం చేసుకోగలరు

2] విజయనగర కాలలో సాహిత్య రచనలు, సంగీతం, వాస్తు శిల్పం గొప్పతనాలను ప్రశంసించగలరు వాటి రక్షణకు చేపట్టుటకు తోడ్పడుతారు.


3] విజయనగర సామ్రాజ్యం ధర్మం మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి చేపట్టిన మహత్వపూర్ణ అంశాలను అభినందించగలరు.

4] భూపటంలో సామ్రాజ్యంలోని ముఖ్య స్థళాలను గుర్తించగలరు.

5] పిరోజ్‌షా మరియు మహమ్మద్ గవాన్‌ల సేవలను తెలుసుకోగలరు.

6] బహమని మరియు విజయపుర సుల్తానులు సాహిత్యం, చిత్రకళ మరియు వాస్తుశిల్పానికి చేసిన అమోఘమైన సాధనలను ప్రశంసించగలరు.

7] భూ పటంలో బహమని సామ్రాజ్యానికి సంబందించిన ముఖ్యమైన చారిత్రక స్థళాలను గుర్తించగలరు.




విజయ నగర సామ్రాజ్య చిహ్నం–వరాహం

© TSBSE NOT TO BE REPUBLISHED

విజయనగర సామ్రాజ్య భూపటాన్ని చూడండి. సామ్రాజ్యం ఎంత విశాలంగావుంది? ఆ కాలంలో అతి పెద్ద సామ్రాజ్యాలలో కెల్లా ఇది ఒకటి.

ఢిల్లీ సుల్తానుల సైనిక ఆక్రమణల పరిణామంగా దక్షిణ భారత దేశ గణతంత్ర రాజ్యాలు క్షీణించాయి. ఇక్కడ ధార్మిక, ఆర్థిక మరియు సామాజిక జీవనం క్షీణించివుంది. ఇలాంటి సంక్షోభ సమయంలో విజయ నగర సామ్రాజ్యం స్థాపించబడి హిందూ ధర్మం మరియు సంస్కృతిని ప్రోత్సాహించింది. సర్వధర్మ భావన తో సుమారు మూడు శతాబ్దాల కాలం పరిపాలించింది. విజయనగర జిల్లాలో గల హంపి విజయనగర సామ్రాజ్య రాజధానిగా వుండేది. ఇది సా.శ. 1336లో తుంగభద్రా నదికి దక్షిణ వైపున స్థాపించబడింది.


శ్రీ కృష్ణదేవరాయ కాలం నాటి విజయనగర సామ్రాజ్యం
(క్రీ.శ. 16వ శతాబ్దం)
అహమద్ నగర్
దాభోల్
బీదర్
వరంగల్లు
కళ్యాణి
విజయపుర్
కలబురగి
కొండవల్లి
తంగడిగి
తళ్ళికోట
రాయచూర్
బెళగావి
రక్షినిగా
గోవా
విజయనగర
అంకోలు
తాడిపత్రి
కెళది
లేపాక్షి
శృంగేరి
తిరుపతి
మంగళూర్
బెంగళూరు
వేలూరు
శ్రీరంగపట్టణ
పాండిచేరి
అరేబియా సముద్రం
బంగాళాఖాతం
మధురై
ఉ
SKETCH MAP NOT TO SCALE
హిందూ మహాసముద్రం

హరిహర మరియు బుక్క రాయలు

సంగమ పుత్రులు తుంగభద్ర నది దక్షిణ భాగంలో సామ్రాజ్యాన్ని స్థాపించారు.

హరిహర, బుక్క, కంపణ, మారప్ప మరియు ముద్దప్ప ఈ నలుగురే సంగమ సోదరులు. సామ్రాజ్యాన్ని సంగమ, సాళువ, తుళువ మరియు అరవీడు అనే రాజవంశాల వారు పరిపాలించారు. వరాహం విజయనగర సామ్రాజ్య చిహ్నం. శ్రీ విరూపాక్ష వీరికులదైవం 'హిందూ రాయ సురత్రణ' అనేది రాజుల బిరుదు.

హరిహర మరియు బుక్కరాయలు విజయనగర సామ్రాజ్యానికి మొదటి ఇద్దరు రాజులు. హరిహర హంపిలో కొత్త రాజధానిని నిర్మించడం ప్రారంభించాడు.

హరిహర కాలంలోనే బహమని సామ్రాజ్యం స్థాపించబడింది. అప్పటి నుండి విజయనగర సామ్రాజ్యం మరియు బహమని సుల్తానుల మధ్య అనేక యుద్ధాలు జరిగాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రౌఢ దేవరాయలు (రెండవ దేవ రాయలు సా.శ. 1424–1446)

సంగమ వంశంలో ప్రసిద్ధ రాజైన ప్రౌడదేవ రాయుని పరిపాలనలో విజయనగర సామ్రాజ్యం మహోత్వపూర్వమైన కాలం. సామ్రాజ్యం యొక్క కీర్తిప్రతిష్టలు రాజ్య అంతటా వ్యాపించాయి. అంతర్గత శాంతి, అభివృద్ధి చెందాయి. వాణిజ్యం అభివృద్ధి చెందింది.

ప్రౌఢ దేవరాయలు సరిహద్దులలో తిరుగుబాటు దారులను అణచి వేశాడు. సుల్తానులకు వ్యతిరేఖంగా పోరాడి సామ్రాజ్యాన్ని విస్తరించాడు. తన సామ్రాజ్యంలో ముస్లింలను చేర్చుకున్నాడు. పర్షియా దేశపు రాయబారి అబ్దుల్ రజాక్ 'భారతదేశం మొత్తం మీద దేవరాయ వంటి రాజు లేడు' అని చెప్పటమే కాక 'రాయల సైన్యం లక్షల సంఖ్యలోవున్నదని' చెప్పాడు.

రెండవ దేవరాయలు సమర్థవంతమైన పరిపాలనాదక్షుడు, ధీరుడు మరియు విద్వాంసుడు. హంపిలో మనోహరమైన హజార రామస్వామి ఆలయాన్ని నిర్మించాడు. సర్వమత ధర్మాన్ని పాటించేవాడు. ఈయన తన రాజధానిలో మసీదును నిర్మించాడు. ఇతని కాలంలో జైన మరియు వైష్ణవ దేవాలయాల నిర్మాణం జరిగింది. వీరశైవ మార్గం అభివృద్ధి పొందింది. కన్నడ మరియు సంస్కృత భాషలలో నిపుణులైన వారిచే సాహిత్య రచనలు జరిగేవి.

సాళువ వంశం (సా.శ. 1485–1505)

సా.శ. 1485లో అధికారానికి వచ్చిన సాళువ నరసింహ బలవంతుడు. సంగమ వంశానికి చెందిన 3వ విరూపాక్ష నుండి రాజధానిని వశపరుచుకొని 6 సంవత్సరాల కాలం పరిపాలించాడు.

తుళువ వంశం (సా.శ. 1505–1567)

సాళువ నరసింహ నాయకుని కుమారులు బంధీలుగా వున్నందున సేనాని తుళువ నరసనాయకుడి వశమైంది. ఇతను సా.శ. 1509లో మరణించిన తరువాత అతని సోదరుడైన కృష్ణదేవరాయలు అధికారానికి వచ్చాడు.

శ్రీకృష్ణదేవరావరాయలు (సా.శ. 1509–1529)

తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు గొప్ప చక్రవర్తి మరియు మహా శూర్యుడు. ఈయన కాలంలోనే సామ్రాజ్యం ఉత్తర భాగంలో కృష్ణానది వరకు, సముద్ర తీరాల వరకు విస్తరించింది.



తన భార్యలతో
శ్రీకృష్ణదేవరాయలు-కంచుశిల్పం

విజయాలు: శ్రీకృష్ణదేవరాయలు ఉత్తమ పరిపాలనా దక్షుడు. ప్రభుత్వ ఆదాయంలో పాతిక భాగాన్ని దాన ధర్మాలకు మరియు సమాజ కార్యకలాపాలకు ఉపయోగించేవారు. ఇతని కాలంలో వ్యవసాయం మరియు వ్యాపారం అభివృద్ధి చెందినది మరియు వస్తువులు చౌకగా వుండేవి.

NOT TO BE REPUBLISHED @KTBS

శ్రీకృష్ణదేవరాయలు సంస్కృత మరియు తెలుగు భాషలలో ప్రావీణ్యం వుండేది. ఈయన తెలుగులో 'ఆముక్త మాల్యద' మరియు సంస్కృతంలో 'జాంబవతి కళ్యాణం' అనే రచనలను చేశారు. 'కన్నడ రాజ్య రమా రమణ' అనే బిరుదు వుండేది.

రామరాయలు

దీర్ఘకాలం వైభవంతో విరజల్లిన విజయ నగర సామ్రాజ్యం కృష్ణదేవరాయల పరిపాలన తరువాత బలహీనమైంది. సామ్రాజ్యాన్ని మరొకసారి విస్తరించిన కీర్తి శ్రీకృష్ణదేవరాయల అల్లుడైన రామరాయలకు చెందుతుంది. ఇతను సమర్థవంతమైన సేనాని మరియు ఉత్తమ పరిపాలనాధికారి.

రక్కస తంగడి యుద్ధం

కారణం: ఈ మధ్యకాలంలో బహమని సామ్రాజ్యం బలహీనపడి అయిదు రాజ్యాలుగా విభజన చెందాయి. ఈ రాజ్యాల సుల్తానులు తమ అంతర్గత కలహాలలో పాల్గొనమని రామరాయున్ని ఆశ్రయించారు. దీని ప్రయోజనం పొందిన రామరాయలు సామ్రాజ్యాన్ని కృష్ణానది ఉత్తరం వరకు విస్తరించాడు. ఇదియుద్ధానికి దారి తీసింది. దీనితో పాటు షాహీ సుల్తానులు విజయ నగరం యొక్క శ్రేయస్సు, సమృద్ధికి ముగ్ధలైనారు. తమ రాజకీయ విభేదాలను మరిచి ఏకమయ్యారు. సుల్తానులు ఏకమై విజయ నగర సామ్రాజ్యంపై సమరంను ప్రకటిం చారు. దీనినే 'రక్కస తంగడి' యుద్ధం అని పిలుస్తారు. దక్షిణ భారతదేశ చరిత్రలోనే అతి భయంకరమైన యుద్ధం ఇది. ఈ యుద్ధ ప్రదేశం కృష్ణా తీరంలో గల రక్కసికి మరియు తంగడిగి అనే గ్రామాల మధ్య జరిగింది.

వయస్సు ఎనభైసంవత్సరాలు అయిన కూడా రామరాయలు ఆత్మవిశ్వాసంతో శత్రువులతో పోరాడారు. యుద్ధం ప్రారంభంలో విజయనగరమే గెలిచింది. అయితే శత్రువులందరు ఐకమత్యంతో విజయ నగర సేనలను ధ్వంసం చేశారు. దీనితో పాటు రామరాయుని దగ్గర గల ముస్లిం సేనాధిపతులు ఇద్దరు తమ సైన్యానికి వ్యతిరేఖమైన వారితో చేతులు కలిపి రామరాయలుకు వెన్నుపోటు పోశారు. రామరాయున్ని హత్య గావింపచేశారు. విజయ నగర సైనికులు రణరంగం నుండి పారిపోయారు.

రామరాయుని తమ్ముడైన తిరుమల రాజధానిని వదిలి అపారమైన ధన సంపదతో ఏనుగులపై తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో గల పెనుకొండకు పారిపోయాడు. రక్షకులు లేని రాజధాని శత్రువుల వశమైంది. సుల్తానులు విజయనగర సామ్రాజ్యాన్ని ధ్వంసం చేశారు. ఆ తరువాత పెనుకొండ, చంద్రగిరి, చివరకు వేలూరులను రాజధానిగా చేసుకొని అరవీడు వంశం 1646 వరకు పరిపాలనను కొనసాగించారు.

పరిణామాలు: విజయనగర సామ్రాజ్యపతనాంతరం దక్షిణ భారతదేశంలో అనేక రకాలైన రాజకీయ పరిణామాలు జరిగాయి. సామ్రాజ్యంలోని ఉత్తరభాగం విజయపుర మరియు గోల్కొండ రాజ్యాల వశమైనవి. కర్ణాటకలో కెళది, మైసూరు, చిత్రదుర్గ మొదలైన సామంతరాజులు స్వతంత్రులైనారు.

©KTBS NOT TO BE REPUBLISHED

పర్యాటకులను ఆకర్షించే రాజధాని వైభవం:

విజయనగర రాజధాని హంపికి వచ్చిన అనేక మంది విదేశి యాత్రికులు అక్కడ గల వైభవాలను మరియు ఆర్థిక సమృద్ధిని మనస్ఫూర్తిగా కొనియాడారు.

- రాజధాని గురించి పోర్చుగీసు యాత్రికుడైన డొమింగ్ ఫేజ్ 'సకల వనరులు కల్గిన సమర్థమైన ఇలాంటి నగరం భూమండలం మీద మరొకటి లేదు' అన్నాడు. అన్ని రకాలైన ముత్యాలు, మాణిక్య రత్నాలు, ఇంద్రనీలాలు, విలువైన దుస్తులు మొదలైనవి ఇక్కడ దొరికేవి అని రాశాడు.
- రాజధానిని సందర్శించిన పర్షియన్ (ఇరాన్) దేశ రాయబారి అబ్దుల్ రజాక్ దేవరాయల ఘనతలను కొనియాడాడు. 'భూమండలం పై విజయనగరం లాంటి నగరాన్ని మరొక నగరాన్ని కళ్ళతో చూడలేదు, చెవులతో వినలేదు' అని తెలియ చేశాడు.

సమాజం, ఆర్థికస్థితి మరియు సంస్కృతి:

సమాజం: గ్రామ సభలలో అన్ని రకాల వారికి ప్రాతినిధ్యంవుండేది. పట్టణాలలో 'హంజమాన' (హంజమాన అనునది మధ్యకాలయుగంలో కర్ణాటకలోగల వ్యాపారుల గుంపు) అనే ముస్లింల సంస్థ వుండేది. వారి సభ్యులకు నగరాలలోని ప్రముఖుల సభలలో స్థానం వుండేది.

స్త్రీలు రాణివాసంలో లెక్కలు రాయడం, కాపలా, రాజు రాణుల సేవ మొదలైన వాటిని చేసేవారు. ప్రభుత్వ ప్రదర్శనలలో మహిళా మల్లు యోధులు వుండేవారు. ప్రసిద్ధి చెందిన నవరాత్రి ఉత్సవాలను హంపిలోని మహానవమి దిబ్బలలో గొప్పగా ఆచరించేవారు.

ఆర్థికస్థితి: వ్యవసాయం ప్రధాన ఆదాయపు వనరు. అంతర్జాతీయ వ్యాపారాలకు విజయనగర సామ్రాజ్యం కేంద్ర బిందువుగా వుండేది. ప్రపంచంలో గల అనేక రకాల వ్యాపారులు ఇక్కడికి వచ్చేవారు. అంగళ్ళలో ముత్యాలు-రత్నాలను రాశులుగా అమ్మేవారని విదేశీ యాత్రికులు వర్ణించారు. సామ్రాజ్యం తూర్పు మరియు పడమర దిక్కులలో గల ఓడరేవుల ద్వారా సరుకులను ఎగుమతి మరియు దిగుమతి చేసేవారు.

మతం: అన్నిరకాలైన మతాలు సామ్రాజ్యంలోవుండి దాన ధర్మాలను పొందేవారు. ఎవరికైనా సరి తమ మతాన్ని కించపరచకుండా ఆచరించే స్వాతంత్ర్యాన్ని చక్రవర్తులు ఇచ్చారు. విజయనగరంలో ముస్లింల కొరకు మసీదులను నిర్మించారు. వారిని సైన్యంలో చేర్చుకున్నారు. పోర్చుగీసులతో వ్యాపారాన్ని వృద్ధి చేసుకున్న తర్వాత క్రైస్తవ మతాన్ని కూడా ప్రోత్సహించారు.

@KVBS NOT TO BE REPUBLISHED

సాహిత్యం: విజయనగర కాలంలో సంస్కృతం, కన్నడం మరియు తెలుగు సాహిత్యం సమృద్ధిగా అభివృద్ధి చెందింది. కన్నడలో గొప్ప కవులైన కుమార వ్యాస, చామరస మరియు రత్నాకరవర్ణి మొదలైన వారు ఈ కాలానికి చెందినవారు. విజయనగర కాలంలో తెలుగు సాహిత్యం 'సువర్ణయుగం'గా విరజిల్లింది.

కుమార వ్యాస (నారయణప్ప) రసస్వాదంతో కూడిన కవి. 'కర్నాట భారత కథామంజరి' ఈయన రాసిన గ్రంథం. చామరాసుని 'ప్రభులింగ లీల' అల్లమప్రభువుని చరిత్ర అయినది. ఇదొక గొప్ప గ్రంథం. రత్నా కర వర్ణి యొక్క 'భరతేశ వైభవం' మనోహర శైలిలోగల గ్రంథం.

సంగీతం: విజయనగర రాజులు నృత్యకళ, చిత్ర కళ మరియు సంగీతంను విశేషంగా ప్రోత్సహించారు. ఆ కాలంనుండే కర్ణాటక సంగీతం అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. సాధువులు సంగీతాన్ని ఉపయోగించి భక్తిమార్గాన్ని బోధించారు. ఈ మార్గాలను 'దాస పంథ' అనేవారు. దాసులలో పురందరదాసు మరియు కనకదాసు ప్రముఖులు.

లక్షల కీర్తనలను రాసిన పురందరదాసును 'కర్ణాటక సంగీత పితామహుడు' అని పిలిచేవారు. కనకదాసు సామాన్య మానవుల నుండి వచ్చిన కవి. 'మోహన తరంగిణి', 'రామధాన్యచరిత', 'నళచరిత్ర' మరియు 'హరిభక్త సార' ఇతని రచనలు.

కార్యచరణం: కర్ణాటకలో భక్తిమార్గాలను ప్రతిపాదించిన హరిదాసులు గురించి సమాచారాన్ని సంగ్రహి ంచి ఒక పుట వ్యాసాన్ని రాయండి.

శిల్పకళ: విజయనగర కాలంలోని కట్టడ నిర్మాణాలను రాతి (గ్రానైట్)తో నిర్మించేవారు. దక్షిణభారతదేశంలోని దేవాలయాలకు ఎత్తైన గాలిగోపురం, సుందరమైన కళ్యాణమంటపాలు కలిగివుండేవి. ఈ విధంగా ఇలాంటి నిర్మాణాలు అనేక ప్రాంతాలలో వేలమందికి ఉపాధిని కల్పించాయి.

హంపి: హజార రామాలయం, విజయ విఠల స్వామి, కృష్ణస్వామి, అచ్యుతారాయ మొదలైన అద్భుతమైన దేవాలయాలు హంపిలో కలవు. విఠల స్వామి దేవాలయంలో గల చిన్న స్తంభాలను కొడితే సప్తస్వరాలు వినిపిస్తాయి.

© SCERT, DKTBS NOT TO BE REPUBLISHED



హజార రామదేవాలయం, హంపి

- శృంగేరిలోనివిద్యాశంకరదేవాలయం,హజార్‌రామస్వామిదేవాలయంలోనివేయిస్తంభాల మండపం మరియు మూడబిదరిలోని వేయిస్తంభాల బసది (త్రిభువన తిలక చూడామణి) విజయనగరకాలం నాటివి.



విద్యాశంకర దేవాలయం, శృంగేరి

ఏకశిలా విగ్రహాలు: ఈ కాలంలో భారీ ప్రమాణంలో గల ఏకశిలా విగ్రహాలను తొలిచే(చెక్కే) శైలి అమలులోకి వచ్చింది. హంపిలో గల అలాంటి శిల్పాలేవనగా– సాసువేకాళు గణేశ, వేరుశనగ గణేశ మరియు లక్ష్మీనరసింహం, విఠలస్వామి దేవాలయం ముందు భాగంలోవుండే ఏకశిలా రథం అత్యంత సుందరమైనవి. ఇది గరుడి గుడి. కార్కళ మరియు వేణూరిలో గల బాహుబలి ఏకశిలా విగ్రహాలు శిల్ప నైపుణ్యానికి సాక్షిగా నిలచినాయి.

@KTBS NOT TO BE REPUBLISHED



సాసువేకాళు వినాయకుడు, హంపి



లక్ష్మీనరసింహ, హంపి




రాతిరథం, హంపి

బహమని సామ్రాజ్యం

విజయనగర సామ్రాజ్యం సమకాలీనమైన బహమని సామ్రాజ్యం 1347లో స్థాపించడమైంది. కృష్ణానది సామ్రాజ్యపు యొక్క దక్షిణ సరిహద్దు. ప్రారంభంలో కలబురగి ఆ తరువాత బీదర్ వీరి రాజధాని. దీని స్థాపకుడు అల్లావుద్దీన్ హసన్ గంగు బహుమన్‌షా.

బీదర్ నగరం కర్ణాటక ఉత్తర భాగంలో చిట్ట చివరన వున్న ఒక చారిత్రక ప్రదేశం. ఇది ఒక శతాబ్దం వరకు బహమని సుల్తానుల రాజధానిగా వుండేది. ఈ పుటలో అక్కడ గల అద్భుతమైన నిర్మాణాన్ని చూడండి.

@KTBS DO NOT REPUBLISH



కోట, బీదర్


బహమని సామ్రాజ్యపు భూ పటాన్ని చూడండి. ఈ సామ్రాజ్యం ప్రస్తుత కర్ణాటక, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ లోని భాగాలను కలిగివుండేది.

బహమని మరియు విజయనగరాలు ప్రక్కప్రక్కనగల రాజ్యాలు. వాటికి ఎల్లప్పుడూ సంఘర్షణాలు జరుగుతూ వుండేవి.

ఫిరోజ్‌షా

ఫిరోజ్‌షా బహమని వంశంలో అతి గొప్ప రాజు. ఇతను న్యాయపరమైన, ఉదార స్వభావం మరియు దైవభక్తి కలవాడు.

రచయిత, బహుభాషాకోవిధుడు అయిన ఫిరోజాషాకు రేఖాగణితం మరియు ధర్మశాస్త్రాలలో పరిణితి చెందినవాడు. ఇతడు దౌలతాబాద్‌లో (మహారాష్ట్ర) ఆకాశ వీక్షణాలయన్ని స్థాపించాడు. ఈయన రాజధాని కలబురిగి సౌందర్యాన్ని వృద్ధిచేయకుండా భీమానది చివరన పిరోజాబాద్ అనే కొత్త నగరాన్ని కట్టించాడు. ఇతని కాలంలో రాజ్యానికి వచ్చిన సూఫీల గురువైన బందేనవాజుకు అనేక గ్రామాలను దత్తతగా ఇచ్చాడు. ఓడరేవుల అభివృద్ధికి ప్రత్యేకమైన ఆకర్షణ వుండేది. దీని ద్వారా విదేశీ వ్యాపారానికి ప్రోత్సాహం జరిగేది.



@KTBS NOT TO BE REPUBLISHED

మహమ్మద్ గవాన్

బహమని సామ్రాజ్య చరిత్రలో పరిపాలించిన సుల్తానుల కంటే ఎక్కువ ఖ్యాతి పొందినవారు మహమ్మద్ గవాన్. పర్షియన్ మూల ప్రాంతానికి చెందిన వాడైన ఇతను మూడవ ముహమ్మద్ సుల్తాన్ ప్రధానమంత్రిగా నిస్వార్థమైన సేవ చేశారు.

సాధనలు:

- గవాన్ యుద్ధ విద్యలో నిపుణుడు, సామ్రాజ్యాన్ని విస్తరణ చేశాడు.
- ఇస్లాం నియమాలకనుగుణంగా పరిపాలన చేశాడు.
- రెవెన్యూ మరియు తపాలా వ్యవస్థను పటిష్టం చేశాడు.
- భూమి సారవంతం, నీటి పారుదల సౌలభ్యాలకు అనుగునంగా భూమి పన్ను నిర్ణయించాడు.
- ప్రజలను వేధించే పన్నులను రద్దు చేశారు.
- స్వయంగా పండితుడు అయిన గవాన్ బీదర్‌లో మదరసా(మహా విద్యాలయం) స్థాపించాడు. ఇది ఇస్లాం మరియు న్యాయ విద్యను ప్రోత్సహించేది.
- ఇక్కడ ఖగోళశాస్త్రం, గణితం, చరిత్ర మొదలైన వాటిని కూడా అధ్యయనం జరిగేది.
- విద్యార్థులకు ఉచిత విద్య మరియు విద్యార్థి నిలయాల లాంటి సౌకర్యాలు వుండేవి.
- మదరస గ్రంథాలయంలో సుమారు 3000 హస్త ప్రతులుండేవి.

@KTBS NOT TO BE REPUBLISHED

మొత్తానికి బహుమనీ సామ్రాజ్య అభివృద్ధికి మహమ్మద్ గవాన్ అమూల్యమైన సేవలు చేశాడు. ఇంత చేసినప్పటికి రాజ్యంలోని వారు గవాన్ యొక్క సాధనలను చూసి కుతంత్రాలు చేసేవారు. కుతంత్రాలు చేసి చంపేశారు. గవాన్ సమాధి పై ' అమాయక గవాన్ హత్యగావించ బడ్డాడు' అని రాసి వుంది.

గవాన్ తరువాత అధికారం కోసం అంతఃకలహాలు జరిగి సామ్రాజ్యం ఐదు కొత్త రాజ్యాలుగా అవతరించింది.

ఈ ఐదు సామ్రాజ్యలేవనగా:-

- బీజాపూర్ ఆదిల్ షాహి
- బీదర్‌లో బరీద్‌షాహి
- గోల్కండ కుతుబ్‌షాహి
- అహ్మద్ నగర్ నిజాషాహి
- బీరర్‌లో ఇమాద్‌షాహి. ఈ రాజ్యాలలో మొదటి రెండు కర్ణాటకలో రాజధానులను కలిగివుండేవి.

సమాజం: బహమని సామ్రాజ్య పరిపాలన ఇస్లాం నియమాలకు అనుగుణంగా జరిగేది. సుల్తాను పరిపాలనా అధ్యక్షుడే కాక ఉత్తమ న్యాయాధిపతి, ఉన్నత సేనాధికారి మరియు ధార్మిక ప్రముఖులుగా వుండేవారు. అతడిని భూమిపై వున్న అల్లా ప్రతినిధి అని నమ్మేవారు.

పరిపాలనలో ఉన్నత పదవులలో ఎక్కువ సంఖ్యలో ముస్లింలను నియమించేవారు. అధికారులకు జహగీర్ (భూధానం) ఇచ్చేవారు. హిందూ జహగీర్ దారుల సంఖ్య తక్కువుగా వుండేది.

వారసత్వంగా వస్తున్న హిందూ పద్ధతి ప్రకారం పండించిన పంటలో ఆరవ వంతు భాగాన్ని భూశిస్తుగా సుల్తానులు సంగ్రహించే వారు. వరి, గోధుమ, జొన్న మరియు తృణధాన్యాలు మొదలైనవి దిన నిత్య వస్తువులుగా వుండేవి.

రాజకుటుంబంలోని వారు మరియు పెద్దలు విలాసవంతమైన జీవితాన్ని గడిపేవారు. సామాన్య ప్రజల స్థితులు ఉత్తమంగా వుండేవి కావు. జైన మరియు క్రైస్త సముదాయాలు సామ్రాజ్యంలోవుండేవి. సూపీ మార్గం వ్యాపించి వుండేది.

బహుమనీ సుల్తానుల సాంస్కృతిక సేవలు

సాహిత్యం: బహమని సుల్తానులు విదేశీ పండితులకు ఆశ్రయం ఇచ్చేవారు. అరబ్బి మరియు ఫార్సీ సాహిత్యం ఈ విధంగానే ప్రోత్సాహం పొందాయి. బందేనవాజ్ అనే ప్రఖ్యాత సూఫీ మరియు రచన కారుడు ఈ కాలంలోని వాడు. ఈయన మరియు మరికొంత మంది విదేశీ విద్వాంసులు ఉపయోగించిన భాషే 'దఖని' అని ప్రసిద్ధి చెందినది. తరువాత ఈ భాషే ఉర్దూగా రూపాంతరం చెందింది.

@KTBS NOT TO BE REPUBLISHED

వాస్తు శిల్పం: బహుమనుల చరిత్ర వాస్తుశిల్పానికి పేరు. వీరు కలబురిగి, బీదర్ మరియు ఇతర స్థళాలలో గల వదిలివేయబడిన నిర్మాణాలను పరిశీలిస్తే అవి ఇండో–ఇస్లామిక్ శైలిలో వుంటాయి. ఇది దఖని శైలియని పరిచయమైంది. బహుమనులు మొదటి నిర్మాణం ఏమనగా కలబురిగిలోని జామామసీది. ఇది మహమ్మద్‌షా నిర్మించాడు. ఇక్కడ చిన్న చిన్న గుమ్మటాలతో నిర్మించిన సభాంగణం ఆకర్షణీయంగా వుంటుంది. కలబురిగి దగ్గర సుల్తానుల సమాధులు కలవు. అవి బృహత్ పరిమాణపు గుమ్మటం గల నిర్మాణాలు. బందే నవాజ్ సమాధి కలబురిగిలో గల మరొక అద్భుత నిర్మాణం. బీదర్లోని సోలాఖాంబ్ మసిది మరియు కోటలోపల సుందరమైన రాజభవనాలు ప్రసిద్ధి చెందాయి. ఈ నిర్మాణాలన్నీ అలంకారం, చెక్కడం, చెక్కతో చేసిన అద్భుతమైన నిర్మాణాలను కలిగివున్నాయి. బీదర్‌లోని అస్పూరు దగ్గర సుమారు 12 సొగసైన సమాధులు వున్నాయి. బహమని కాలపు కట్టణాలలో అత్యంత ప్రముఖమైన నిర్మాణం ఏమనగా గవాన్ నిర్మించిన మదరసా . ఇది 76 మీ (250 అడుగులు) పొడవైనది మరియు మూడు అంతస్థులగల నిర్మాణం. మదరసా లోపలవున్న మసీదు ఇంకా భద్రంగా ఉంటుంది. అయిదు వందల సంవత్సరాల కిందట కట్టించిన నిర్మాణం అయినప్పటికి ఇప్పుడూ కూడా చెక్కచెదరలేదు.



గవాన్ యొక్క మదరసా, బీదర్

© KTBS NOT TO BE REPUBLISHED

విజయపుర ఆదిల్‌షాహిలు

షాహిల అందరిలోకెల్లా విజయపుర ఆదిల్ షాహి ప్రముఖులు. ఆదిల్ షాహిలు కర్ణాటకలో రెండు శతాబ్దాల కాలం పరిపాలన చేశారు.



ఇబ్రహీం రోజా, విజయపుర

రెండవ ఇబ్రహీం: రెండవ ఇబ్రహీం విజయపుర సుల్తానులలో గొప్పవాడు. ఇతని కాలంలోనే రాజ్యాన్ని విస్తరించడంతో పాటు జరిగింది. వ్యాపారం, వాణిజ్యం అభివృద్ధి చెందాయి. ఇబ్రహీం ధర్మసహితంగా రాజుగావుండి అనేక హిందూ పండితులు, కవులు మరియు సంగీతకారులకు ఆశ్రయం ఇచ్చాడు. తన రాజభవనంలోగల దత్తదేవాలయాన్ని పునర్ నిర్మించి పూజలకు ఏర్పాటు చేశాడు. హిందూ-ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు ఇబ్రహీం శ్రమించాడు. ఉర్దూ భాషలో 'కితాబ్ - ఇ-నవరస్' అనే పుస్తకాన్ని రాసి హిందూ సంగీతాన్ని ముస్లింలలో ఆనందపరచుటకు ప్రయత్నించాడు. ఈ రచన హిందుదేతలైన సరస్వతి, గణపతి, భైరవ మొదలైన వారి శృతించడంలో ఆరంభం అవుతుంది. ఇతను స్వయంగా ప్రముఖ సంగీతకారుడు. అద్భుతమైన నిర్మాణం అయిన **ఇబ్రహీం రోజా** ఇతను కట్టించినదే.

ఇబ్రహీం యొక్క ఉత్తరాధికారియైన మహమ్మద్ విజయపుర **గోల్ గుంబజ్** అనే అద్భుతమైన కట్టడాన్ని నిర్మించాడు. **అసార్ మహల్** అనునది మరొక సుందరమైన నిర్మాణం.



గోల్‌గుంబజ్, విజయపుర్

మహమ్మద్ అనంతరం విజయపుర సామ్రాజ్యం బలహీన పడింది. దక్షిణ భారతదేశంలో మొఘలుల ఆక్రమణలు మరియు విజయపుర సామ్రాజ్యానికి మరాఠులు చేస్తున్న దాడులు దీనికి కారణం. ఔరంగజేబు విజయపురను కైవసం చేసుకోవడంతో ఆదిల్ షాహి పరిపాలన అంత్యమయింది.

వాస్తుశిల్పం

కర్ణాటకలోని వాస్తుశిల్ప చరిత్రలో ఆదిల్ షాహిల నిర్మాణాలకు ముఖ్యమైన స్థానం కలదు. వారి నిర్మాణాలేవనగా - రాజభవనాలు, కోటలు, మసీదులు మరియు సమాధులు.

@KTRS NOT TO BE REPUBLISHED

- **విజయపురలోని కోట** భారీ నిర్మాణం కలిగి 96 బురుజులు మరియు ఆరు మహాద్వారాలను కలిగి వుంది. రాజభవనాలలో **గగన్ మహల్** అద్భుతమైన కట్టడం. **అసార్ మహల్** లో వర్ణరంజితమైన చిత్రాలు గల గదులు కలవు.
- విజయపురలోని **జుమా మసీదు** కూడా అద్భుతమైన కట్టడం.

ఆదిల్‌షాహిల నిర్మాణాలలో సమాధి కట్టడాలే ఎక్కువ అధ్భుతమైన నిర్మాణాలు. జంట కవల నిర్మాణాలైన **ఇబ్రహిం రోజాలో** ఒక నిర్మాణం మసీది అయితే మరొకటి సమాధి అయినది. రోజాను దక్షిన్ తాజ్‌మహల్ అని పిలుస్తారు. రోజాను తలదన్నేలా కట్టడాన్ని నిర్మించాలని మహమ్మద్ **గోల్‌గుంబజ్** అనే సమాధి మందిరాన్ని నిర్మించాడు. దీని మధ్య భాగంలో విశాలమైన గుమ్మటం వుంది. గుమ్మటం లోపలి భాగం 'గుసుగుసలాడే' గ్యాలరి వుంది. ఇక్కడ గల 'గుసగుసలాడే' విశిష్టత శిల్పకళా నిపుణులకు ఆశ్చర్యం కల్గించేలా వుంది. గోల్ గుంబజ్ ప్రపంచంలోనే నాల్గవ అతి పెద్ద గుమ్మటం, భారతదేశంలో అతి పెద్దది. ఇది ప్రపంచంలోనే అద్భుతమైన వాస్తుశిల్పం.

కాలక్రమేణం (సా.శ.)

విజయనగర సామ్రాజ్యం

విజయనగర సామ్రాజ్య స్థాపన	– సా.శ. 1336
సామ్రాజ్య పరిపాలన కాలం	– సా.శ. 1336 – 1646
కృష్ణదేవరాయుని పరిపాలన కాలం	– సా.శ. 1509 – 1529
రక్కస తంగడి యుద్ధం	– సా.శ. జనవరి, 23 – 1565

బహమని సామ్రాజ్యం

బహమని సామ్రాజ్య పరిపాలన కాలం	– సా.శ. 1347 – 1489
బీదర్‌లో మదరసా స్థాపన	– సా.శ. 1461
ఆదిల్‌షాహిల పరిపాలన కాలం	– సా.శ. 1489 – 1686
ఇబ్రహీం రోజా నిర్మాణం	– సా.శ. 1626
గోల్‌గుంబజ్ నిర్మాణం	– సా.శ. సుమారు 1650

@KTBS NOT TO BE REPUBLISHED

కొత్తపదాలు:

ఫకీర్ - మహమ్మదీయుల సాధువు

బురుజు - కోట ప్రాకారాల పైన నిర్మించే గుమ్మటం

ఫార్సీ - పర్షియ దేశం యొక్క భాష

దబ్బన్ - దక్షిణ భారత ప్రదేశం

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం _____.
2. బహమని సుల్తాన్‌ల రాజ్య స్థాపకుడు _____.
3. కర్ణాటక సంగీత పితామహుడు అని _____ ను పిలుస్తారు.
4. గోల్‌గుంబజ్ _____ నగరంలో కలదు.

II. కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. ఆదిల్ షాహి రాజులలో ప్రముఖుడు ఎవరు?
6. గోలగుంబజ్ ఏవిధంగా ప్రఖ్యాతి చెందినది?
7. విజయనగర రాజులలో అత్యంత ప్రసిద్ధ రాజు ఎవరు?
8. హంపిలో గల ముఖ్యమైన దేవాలయాలు ఏవి?
9. కుమార వ్యాసుని గ్రంథం ఏది?
10. శ్రీకృష్ణ దేవరాయుని రచనలను తెలుపండి.
11. విజయనగరాన్ని సందర్శించిన విదేశీ యాత్రికులను పేర్కొనండి.

@KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణలు:

- బహమని షాహి మరియు ఆదిల్‌షాహిల వాస్తుశిల్పాల చిత్రాలను వివరణలతో సంగ్రహించి ఆల్బం తయారు చేయండి.
- భారతదేశంలో గల హిందూ, క్రైస్తవ మరియు ముస్లింల సంస్కృతి చిహ్నాలైన దేవ స్థానాలు, చర్చిలు మరియు మసీదులు మరియు ఇతర స్మారకాల చిత్రాలను సంగ్రహించి ఒక ఆల్బం తయారు చేయండి.
- విజయనగర కాలం నాటి వాస్తుశిల్పం మరియు విగ్రహాల శిల్పాల చిత్రాలను వివరణలతో సంగ్రహించండి.
- పురందర దాసు మరియు కనకదాసుల ఒకటి రెండు కీర్తనలుమరియుభారతంలోనినాలుగైదుపద్యాలనుసంగ్రహించి గుంపులో పాడండి.
- కర్ణాటకలోని భక్తి మార్గంలో హరిదాసుల విషయాలను సంగ్రహించి, వారి గురించి ఒకపుట వ్యాసాన్ని రాయండి.
- విజయనగర సామ్రాజ్యపు ప్రముఖమైన స్మారకాల భావ చిత్రాలను సంగ్రహించండి.
- హంపికి విహారయాత్రకు వెళ్ళండి విహారయాత్ర తరువాత మీ అనుభవాలను వ్యాసం రూపంలో రాయండి.

© KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-15	మొఘలులు మరియు మరాఠాలు

N5S1D2

పాఠం పరిచయం:

సా.శ. 1526లో బాబర్ భారతదేశంపై దండెత్తి వచ్చి, ఢిల్లీ సుల్తానుల పరిపాలనను అంత్యం చేసి మొఘలాయిల సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈ పాఠంలో అక్బర్ మరియు ఔరంగజేబు పరిపాలనను పరిచయం చేయడమైంది. వీటితోపాటు మొఘలాయిల పరిపాలన మరియు సాంస్కృతిక సేవలను వివరించడమైంది. చివరగా సామ్రాజ్య పతనానికి కారణమైన అంశాలను వివరించడమైంది. మొత్తంగా ఇది రెండు శతాబ్దాల కాలం ప్రముఖ రాజకీయ శక్తిగా వెలసి సాహిత్యం, కళలకు విశేషమైన సేవలందించిన మొఘలాయిల సామ్రాజ్యం ఆవిర్భావం, పతనానికి సంబందించిన చరిత్ర.

శివాజీ బాల్యం, ఆదర్శాలు, అద్భుత వ్యక్తిత్వాల మొఘల్ సామ్రాజ్యం మరియు విజయపుర రాజ్యాలను వెనక్కి పంపిన సాహసియొక్క కథా చరిత్ర, మరాఠా సామ్రాజ్య స్థాపనా, పరిపాలన క్రమం గురించి వివరించడమైనది.

©KTBS NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు:

1] అక్బర్ యొక్క విశాలమైన ఉదార స్వభావం మరియు సాధనలను తెలుసుకోగలరు.

2] ఔరంగజేబు సంకుచితమైన నిర్ణయాలు దేశంలో తిరుగుబాట్లు మరియు సామ్రాజ్యపతనానికి ఏవిధంగా కారణాలైనాయో అనేదానిని అర్థం చేసుకోవడం.

3] సాహిత్యం మరియు కళలను మొఘల్ సామ్రాజ్యం ఏవిధంగా వృద్ధి చేసారో అనేదానిని అభినందించగలరు.

4] మొఘలాయిల చారిత్రక ప్రదేశాలను భూపటంలో గుర్తించగలరు.

5] శివాజీ యొక్క జీవితం, సాహసాలు, గుణాలు మరియు విజయాలను అర్థం చేసుకోగలరు.

6] భూపటంలో శివాజీకి సంబందించిన చారిత్రక స్థళాలను గుర్తించగలరు.

ఈ స్మారకాన్ని గుర్తించగలరా?



తాజ్‌మహల్, ఆగ్రా

ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందిన తాజ్‌మహల్. పాలరాతితో నిర్మించిన ఈ అద్భుత నిర్మాణం మొఘలాయిల కాలం నాటి అద్భుతమైన నిర్మాణం.

బాబర్ మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు. ఈయన ప్రారంభంలో ఆఫ్ఘనిస్తాన్ లోని కాబుల్ అనే చిన్న ప్రదేశాన్ని పరిపాలిస్తూ వుండేవాడు. సంపద భరితమైన భారతదేశంపై దాడి చేసి ఆక్రమించే సమయం కోసం వేచి చూస్తుండే వాడు.

బాబర్ మంగోలియ సంతతివాడు. 'మొఘల్' అనే పదం యొక్క మూలం 'మంగోల్: బాబర్ భారతదేశానికి గులాబీలను పరిచయం చేసాడు.

ఢిల్లీ సుల్తానులు బలహీనమైనప్పుడు బాబర్ ఢిల్లీపై దండెత్తి వారి పరిపాలనను అంత్యం చేశాడు. అయితే అంత వరకు సంతృప్తి చెందలేదు. ఎందుకంటే ఇక్కడ గల రాజపుత్రులు ఆఫ్ఘన్‌లు అతడిని విరోధించారు. వీర యోధుడైన బాబర్ తన ఉత్తమ శస్త్రాలతో శత్రువులను ధైర్యంతో ఎదురించి ఓడింపచేశాడు.

బాబర్ ఢిల్లీ, ఆగ్రా మరియు చుట్టుప్రక్కల గల ప్రదేశాలను మూడు యుద్ధాలలో వశపరచుకొని సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అయితే అల్పకాలంలోనే బాబర్ చనిపోయాడు. ఆ తరువాత అతని కొడుకైన హుమాయూన్ రాజయ్యాడు.

హుమాయూన్: ఆరంభంలో హుమాయూన్ శత్రువులను యుద్ధంలో ఓడింపజేసినప్పటికి ఆఫ్ఘన్ పాలకుడైన షేర్షా సూరి చేతిలో ఓడి పోయాడు. రాజ్యాన్ని కోల్పోయి పర్షియాకు వెళ్ళి అక్కడ పదిహేను సంవత్సరాల కాలం వుండెను. ఆఫ్ఘన్ల పాలన క్షీణిస్తున్న సమయంలో హుమాయూన్ భారతదేశంపై దండెత్తి తిరిగి ఢిల్లీని వశపరచుకొన్నాడు. అయితే అల్పకాలంలోనే హుమాయున్ చనిపోయాడు.

© TSCERT NOT TO BE REPUBLISHED

అక్బర్: హుమాయున్ కొడుకైన అక్బర్ భారతదేశంలో సామ్రాజ్యాన్ని విస్తరించాలనే ఆకాంక్ష వుండేది. ఈ విధంగా స్నేహానికి మారుపేరైనా రాజపుత్ర రాజులను తన పక్షంలో వుండేందుకు ప్రయత్నించాడు. వారిలో కొంతమంది అక్బర్ వైపు వచ్చారు. అయితే మేవాడ్ రాజైన రాణా ప్రతాపసింహ అక్బరుకు వ్యతిరేఖంగా అయ్యాడు. అతను గొప్ప మహశూర్యుడు. వీరిద్దరి మధ్య హల్దీఘాట్ (రాజస్థాన్) అనేప్రదేశంలో భీకరమైన యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో రాణా ప్రతాపసింహ ఓడిపోయినా కూడా చివరివరకు అక్బర్‌కు శిరస్సును దించలేదు.



అక్బర్

యుద్ధరంగంలో తనకు నచ్చిన చేతక్ అనే పేరుగల గుర్రంపై నుండే పోరాడే ఈ వీరుడి యొక్క అతి పెద్ద కంచు విగ్రహాన్ని భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హల్దీఘాట్‌లో స్థాపించారు. స్వదేశాభిమానియైన రాణా ప్రతాప్ సింహ భారతీయుల యొక్క అద్భుతమైన వ్యక్తి.



రాణా ప్రతాప సింహ

©KTBS NOT TO BE REPUBLISHED


ఆ తరువాత అక్బర్ అనేక సంవత్సరాల పాటు సైనిక వ్యవస్థతో సక్రియాత్మకంగా అలవర్చుకొన్నాడు. పరిణామంగా గుజరాత్, బెంగాల్, కాశ్మీర్, కాబూల్ మొదలైన ప్రదేశాలను గెలిచి సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

అక్బర్ సాధనలు

పరిపాలన: ఉత్తమ పరిపాలకుడైన అక్బర్ విశాల మనోభావాల్ని కలిగివుండేవాడు. ఉత్తమమైన రాజుకు వుండాల్సిన అనేక లక్షణాలు అతనిలో వుండేవి. అతడు నిరంకుశ పాలకుడు కాలేదు. బహుసంఖ్యకులైన హిందూ ప్రజల విశ్వాసాన్ని గెలిచిన వీరుడు. హిందువులకు తన ఆస్థానంలో ఉన్నతమైన పదవులను ఇచ్చాడు. వెనుకటి ముస్లిం పాలకులు హిందువుల పై విధించిన 'జెసియా (జిజియా)' అనే పన్ను మరియు తీర్థయాత్రల పన్నును రద్దు చేశాడు. అక్బర్ గోహత్యా మరియు సతీ సహగమన పద్ధతిని రద్దు చేశాడు. బాల్య వివాహాలను వ్యతిరేఖించాడు. అక్బర్ భూ రెవెన్యూ పద్ధతి ద్వారా ప్రజలలో అభినందనలను పొందాడు. భూమి శిస్తును రూపొందించిన వాడు అక్బర్ మంత్రి అయిన రాజా తోడర్ మల్.

ధార్మిక నీతి: అక్బర్ మత సర్వమత పాలకుడు. తన కొత్త రాజధాని యైన ఫతేపూర్ సిక్రిలో ఇబాదత్ ఖనా అనే ప్రార్థనా మందిరాన్ని నిర్మించాడు. ఇక్కడ ఇస్లాం పెద్దలతో మతసామరస్య విషయాల గురించి చర్చించేవారు. హిందూ, జైన, బౌద్ధ, పార్సి, క్రైస్తవ మొదలైన మతాల గణ్యులను పిలిపించి వారి బోధనలను తెలుసుకొనేవాడు. ఈ ఆలోచనల ఫలమే అక్బర్ **'దీన్-ఎ- ఇలాహి'** అనే తన కొత్త మతాన్ని స్థాపించాడు. అది అన్ని మతాల వారి ఉత్తమమైన అంశాలను కల్గివుండేది. అయితే కొంతమంది మంది మాత్రమే దానిని అనుసరించారు.

కార్యాచరణం: దీన్-ఇ-ఇలాహి మతం పుట్టినప్పటి నుండి ప్రజలలో వృద్ధి చెందలేదు. ఒక చర్చ ఏర్పాటు చేసి విషయాలను సంగ్రహించండి.



@KTP NOT TO BE REPUBLISHED

కళాపోషణ: అక్బర్ సాహిత్యకళలకు విశేషమైన ప్రోత్సాహాన్ని ఇచ్చాడు. ఫైజి, అబుల్ ఫజల్ మరియు బీర్బల్ మొదలైన వారు ఇతని ఆస్థానంలో గల గొప్పకవులు. అమర సంగీత కారుడైన తాన్‌సేన్ అతని ఆస్థానం యొక్క వైభవాన్ని పెంచాడు. వాస్తుశిల్పం మరియు చిత్రకళలకు అక్బర్ ఇచ్చిన ప్రోత్సాహం అభినందించాల్సిన విషయం.

అక్బర్ తరువాత సింహాసనానికి వచ్చిన జహంగీర్ మరియు షాజహాన్ ఇద్దరూ కూడా అక్బర్ నియమాలను యథావిధంగా అనుసరించారు. షాజహాన్ ఆగ్రాలో ప్రఖ్యాతగాంచిన తాజమహల్, ఢిల్లీలో ఎర్రకోట మరియు అద్భుతమైన రాజభవనాలను నిర్మాణం చేసి ప్రసిద్ధి చెందాడు.

ఔరంగజేబు: షాజహాన్ కొడుకైన ఔరంగజేబు మొఘలుల చివరి చక్రవర్తి. ఇతను సుమారు యాభై సంవత్సరాల సుదీర్ఘంగా పరిపాలన చేశారు. సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించాడు. అయితే చివరగా అది వేగంగానే క్షీణించినది.

ధార్మిక నియమాలు: ఔరంగజేబు సాంప్రదాయకంగానే ముస్లిం. మధ్యపానం, జూదం, వినోదం మరియు సంగీతాలకు దూరంగా వుండే వాడు.

ఔరంగజేబు, అక్బర్ యొక్క ఉదారమైన నియమాలను వదిలివేశాడు. జిజియా పన్నును తిరిగి తీసుకు వచ్చాడు. హిందూ జాతరలు, బోధనలు మరియు ఆచరణలను నిషేధించాడు. అతని రాజాజ్ఞ ప్రకారం అనేక మందిరాలు నాశనమయ్యాయి. ఈ విధానాలన్ని రాజకీయ ఘర్షణలకు దారితీసాయి.

సిఖ్‌ల తిరుగుబాటు: ఔరంగజేబు అనుసరించే మత విధానాలు సిఖ్‌లు, మరాఠాలు మరియు జాట్లకు విసుగు తెప్పించాయి. సిఖ్ గురువు అయిన తేజ్ బహదూర్‌ను ఢిల్లీలో బహిరంగంగా ఉరితీశారు. అతని కొడుకైన గురుగోవింద్ సింహ సిఖ్‌ల సముదాయ కోసం వీర దీక్ష నిర్వహించాడు. దీక్ష చేసిన వారికి సింగ్ (సింహం) అనే పేరును ఇవ్వడమైంది. వారు పంచ 'క' కాలను, అనగా కేశాలు (పొడవైన జుట్ట), కంగా (దువ్వెన), కృపాని (చిన్న కత్తి), కచ్చ (చిన్న తుండుగుడ్డ) మరియు కంకణ (ఇనుప గాజు)లను ధరించాలి. ఈ ఆచరణ సిఖ్‌లలో ఇప్పటికి ఉంది.

తిరుగుబాట్లు: ఉత్తర భారతదేశంలో సిఖ్‌లు మరియు రాజపూత్రులు ఔరంగజేబును తీవ్రంగా వ్యతిరేఖించారు. దక్ఖన్‌లో శివాజీ తిరుగుబాటు చేశాడు. తిరుగు బాటుదారులు దీర్ఘకాలం జరగడం వలన ఔరంగజేబు యొక్క భారీ సంపద, సైనికులు మరియు

© KTBS NOT TO BE REPUBLISHED

అన్నింటికి మించి ఎక్కువ ప్రతిష్టను కోల్పోయాడు. సామ్రాజ్యంలోని అనేక ప్రదేశాలు స్వతంత్రం చెందాయి. దఖన్ యుద్ధాల వలన ఆర్థికంగా, మానసికంగా చాలా కుంగిపోయిన ఔరంగజేబ్ దఖన్‌లోనే మరణించాడు. దీనితో మొఘలుల ప్రాబల్యం తీవ్రంగా క్షీణించింది.



గురుగోవింద సింహ



స్వర్ణదేవాలయం, అమృత్ సర్

మొఘలుల పరిపాలన: మొఘలుల ఛక్రవర్తి ప్రజల మరియు సైనిక అధికారిగా వుండేవారు. న్యాయ నిర్దేశనంలో ఇతనిదే అంతిమ నిర్ణయం.

సామ్రాజ్యాన్ని ప్రాంత (సుబ్బా), జిల్లా (సర్కార) మరియు తాలుకాలు (పరిగణ) గా విభజించడమైనది. నగరాలలో కొత్వాల్ అనే అధికారి న్యాయం మరియు వ్యవస్థను కాపాడేవాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

రెవెన్యూ వ్యవస్థ

అక్బర్ మంత్రి అయిన రాజా తోడర్ మల్ భూమి శిస్తును రూపొందించాడు. భూమి సారవంతం ఆధారంగా పన్నును నిర్ణయించారు.

సాంస్కృతిక సేవలు

సాహిత్యం: మొఘలులు పర్షియన్ సాహిత్యానికి విశేషణమైన ప్రోత్సాహం ఇచ్చారు. అక్బర్ ఆస్థానంలో అబుల్ ఫజల్, నిజాముద్దీన్ మరియు బదోని అనే ప్రసిద్ధి చెందిన చరిత్ర కారులుండేవారు. **'అక్బరానామా'** అబుల్ ఫజిల్ యొక్క ప్రముఖ గ్రంథం. మొఘల్ రాజ కుమారుడైన దారాషుకో గొప్ప పండితుడు. **భగవద్గీతను** అనువాదం చేశాడు. హింది సాహిత్యం కుడా రాజుల ఆశ్రయం పొందారు, సూఫీల ద్వారా అభివృద్ధి చెందినది. రామచరిత మానస్ అనే కావ్యాన్ని రాసిన తులసిదాస్ ఇదే కాలానికి చెందిన వాడు.

వాస్తుశిల్పం: ఢిల్లీలో గల **హుమాయున్ యొక్క సమాది** అక్బర్ ప్రారంభ కాలంలో నిర్మించబడింది. అతడు ఫతేపూర్ సిఖ్రిలో (ఆగ్రా సమీపంలో) నూతన రాజధానిని నిర్మించాడు. రాజధానిలోగల అద్భుతమైన భవనాలు, మసీధులు మరియు మంటపాలు దేశ విదేశాల యాత్రికులను ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ గల జామి మసీదు యొక్క ప్రవేశ ద్వారం **(బులంద్ దర్వాజా)** భారతశంలో అత్యున్నతమైనది. దీని ఎత్తు 40మీ.



హుమాయున్ సమాధి, ఢిల్లీ

షాజహాన్ ఆగ్రా కోటలోపల నిర్మించిన భవనాలు, మోతిమహల్ అమోఘమైనవి. ఇతను ఆగ్రాలో తన ప్రియమైన భార్య ముమ్తాజ్ మహల్ జ్ఞాపకార్థం కోసం నిర్మించిన తాజ్ మహల్ మొఘల్ వాస్తు శిల్పానికి ప్రత్యేకమైంది. ఢిల్లీలోని సుప్రసిద్ధ ఎర్రకోట కూడా షాజహాన్ నిర్మించాడు.



ఆగ్రాకోట, ఆగ్రా



ఎర్రకోట, ఢిల్లీ

@KTBS NOT TO BE REPUBLISHED

చిత్రకళ: మొఘలుల కాలంలో నూతన చిత్రకళా సాంప్రదాయం ఉద్భవించింది. దీనిని 'చికిణి' కళ అని పిలుస్తారు. అక్బర్ ఆస్థానంలో వందకంటే ఎక్కువ మంది చిత్రకారులుం డేవారు. జహంగీర్ కాలంలో కూడా చిత్రకళ పరిపక్వం చెందింది. సనాతన ధర్మానికి వ్యతిరేఖి అయిన ఔరంగజేబు చిత్రకళకు ప్రోత్సాహం ఇవ్వలేదు.

సంగీతం: అక్బర్ కాలంలో సంగీత కళకు ప్రోత్సాహం ఇచ్చాడు. ఆస్థానంలోని సంగీతకారులను ఏడు సమూహాలుగా విభజించడమైంది. ప్రతిరోజు ఒక్కొక్క సమూహం చే సంగీత కచేరిని నిర్వహించే వారు. తాన్‌సెన్ అక్బర్ యొక్క ఆస్థాన సంగీత విద్వాంసుడు. జహంగీర్ మరియు షాజహన్ కాలంలో కూడా సంగీతం కు ప్రోత్సాహం ఇచ్చారు. అయితే ఔరంగజేబు సంగీతాన్ని నిషేదించాడు. అయితే సంగీతం ప్రజల నుండి విముక్తి కాలేదు.

మొఘల్ సామ్రాజ్య పతనం

ఔరంగజేబు కాలంలో సామ్రాజ్యం క్షీణించింది. దీనికి కారణాలు కింది విధంగా వున్నాయి.

- అధికారులు అవినీతిపరులయ్యారు.
- సింహసనం ఉత్తరాధికారం కోసం భీకరమైన అంతఃకలపాలు జరిగాయి.
- ప్రాంతాధికారులు వీటి లాభాన్ని పొంది స్వతంత్రంగా పాలనను కొనసాగించారు.
- అన్నింటికి మించి ముఖ్యంగా భారతదేశాన్ని ఒక ముస్లిం మత సామ్రజ్యంగా పరివ ర్తించే ఔరంగజేబు నిర్ణయాలకు అంతటా విరోధం వ్యక్తమైంది.
- సిఖ్‌లు, రాజపుత్రులు మరియు మరాఠాలతో దీర్ఘకాలం సంఘర్షణలు సామ్రాజ్య శక్తిని పూర్తిగా కుంగిపోయాయి.
- ఈ మధ్యలో నాదిర్‌షా అనే పర్షియ తిరుగుబాటు దారుడు ఢిల్లీమీద ఆక్రమణచేసెను, మొఘలులురెండువందలసంవత్సరాలకాలంలో ధనం,సంగ్రహించినసంపదలన్నీదోపిడి అయ్యాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూర్ వజ్రం మరియు షాజహన్ మయూర సింహాసనం అతను ఎత్తుకొని పోయాడు. మొఘలుల ఖజానా ఖాళీ అయింది.

మరాఠాలు

ఛత్రపతి శివాజీ

ఉత్తర భారతదేశంలో మొఘలుల హీనస్థితిలోవున్నప్పుడు దక్ఖన్ ప్రాంతంలో మొఘలులను ఎదురించి అధికారానికి వచ్చినవారు మరాఠాలు. మరాఠ సామ్రాజ్య స్థాపకుడు శివాజీ.

@KBSS NOT TO BE REPUBLISHED

శివాజీ బాల్యం


ఛత్రపతి శివాజీ

శివాజీ పూణె దగ్గర గల శివనేరి దుర్గలో జన్మించాడు. ఇతని తండ్రి ఫాజి భోంస్లే. ఇతను విజయపుర (బిజాపూర్) సుల్తాన్ దగ్గర ఉన్నత పదవిలోవున్నందున తల్లి అయిన జీజాబాయే శివాజీ భవిష్యత్ నిర్మించింది. ఆమె రామాయణం, మహా భారతం మొదలైన కావ్యాలలోని పురాణాల వీర గాథలను తన కుమారునికి చెబుతూ అతనిలో ధర్మరక్షణ, దేశాభిమానం లాంటి మనోభావాలను ప్రభోదించింది. గురువైన దాదాజి కొండదేవ్ మరియు తానాజి మాలసురే శివాజీకి శస్త్రాస్త్ర విద్యలు నేర్పించి, కుమారునిలో వీరుని మనస్సుగా మేల్కొల్పారు. ప్రారంభంలో శివాజీ తెగలను, మరాఠా నాయకులు మరియు పశ్చిమ – కనుమలలోని మావళి అనే దృఢమైన తెగలను చేర్చుకొని తన బలాన్ని పెంచుకొన్నాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

శివాజీ ప్రారంభ సాహసాలు: శివాజీ తన 19వ ఏటనే విజయపుర ఆదిల్షా ఆధీనంలోవున్న తోరణదుర్గను వశపరచు కొన్నాడు. తరువాత రాయగఢ్, సింహగడ్ ప్రతాప్ గడ్ మొదలైన కోటలను ఒక్కొక్కటిగా గెలిచాడు. దీన్ని జీర్ణించుకోలేని విజయపుర సుల్తాన్ శివాజీని బంధించడానికి తన సేనాని అయిన అఫ్జల్ఖాన్ పంపించాడు. అఫ్జల్ఖాన్ శివాజీతో ఒప్పందం చేసుకోవడానికి మాట్లాడటానికి పిలిచి మోసంతో అతనిని చంపడానికి ప్రయత్నించాడు. అయితే శివాజీ తెలివితో అఫ్జల్ఖాన్ను చంపాడు.

> శివాజీ మరియు అఫ్జల్ఖాన్ కలసినపుడు పరస్పర ఆలింగనం వేళ ఖాన్ తన కత్తితో శివాజీని వెన్నుపోటు చేసేలోపల శివాజీ రహస్యంగా ధరించిన పులిగోర్లతో అతని దేహన్ని పొడిచెన్.

మొఘల్ సేనాని అపజయం: శివాజీ రోజురోజుకు బలపడుతున్నాడనే విషయం ఔరంగజేబుకు తెలిసినది. ఔరంగజేబు దక్షిన్ ప్రదేశంలో తన అధికారియైన షయిస్తాఖాన్ను శివాజీని అణచివేయడానికి పంపించాడు. అయితే శివాజు తెలివితో షయిస్తాఖాన్ను ఓడించాడు.

షయిస్తాఖాన్ పూణె రాజభవనంలోనే వున్నాడు. రెండు సంవత్సరాలైన శివాజీ పట్టుకోవడానికి సాధ్యం కాలేదు. శివాజీ తన సైనికులతో వేషం మార్చి ఖాన్ వుండే స్థావరాన్ని అర్ధరాత్రి వేళ ప్రవేశించి అతనిపై హఠాత్తుగా దాడి చేసెను. ఖాన్ ఎలాగో ఒక విధంగా తప్పించుకున్నప్పటికి తన బొటనవ్రేలు పోగొట్టుకొన్నాడు. షయిస్తాఖాన్ భయంతో పూణె నుండి పారిపోయాడు.

దక్ఖన్‌కు రాజా జయసింహ: ఇది జరిగిన సంవత్సరమే శివాజీ మొఘలులకు విరుద్ధంగా సూరత్ నగరాన్ని దండెత్తి అపారమైన ధనాన్ని వశపరచుకొన్నాడు. కోపగించిన ఔరంగజేబు ఎలాగైనా శివాజీని ఓడించాలని ఉపాయం చేసి రాజా జయసింహ అనే ఉన్నతాధికారిని పంపించాడు. వారిద్దరి మధ్య యుద్ధం జరిగి శివాజీ ఓడిపోకుండా తన దగ్గర వున్న అనేక కోటలను మొఘలులకు అప్పగించాలని వచ్చాడు. ఒప్పందం చేసుకోవడానికి రావాలని పిలిచాడు. అయితే ఔరంగజేబ్ శివాజీని ఆగ్రాలోని జైలులో పెట్టాడు. అయితే ఉపాయంతో జైలు నుండి తప్పించుకొని తన రాజధానికి చేరాడు.



వ్యాఘ్రూపంలోగల ఆయుధం

ఆ తరువాత రెండు సంవత్సరాల కాలం శివాజీ తన అధికారాన్ని మరింతగా బలపర్చుకున్నాడు. కోల్పోయిన కోటలన్నింటిని మొఘలుల నుండి గెలచి సూరత్ నగరాన్ని ముట్టడించి అపారమైన సంపదను సంగ్రహించారు.

శివాజీ పట్టాభిషేకం: అల్పకాలంలోనే శివాజీ పట్టాభిషేకం రాజధాని అయిన రాయగఢ్ లో అత్యంత వైభవంగా జరిగింది. అతను 'ఛత్రపతి' అనే బిరుదు ధరించి తన రాజ్యాన్ని 'హిందవి స్వరాజ్యం' అని పిలుచుకొన్నాడు. ఆ తరువాత జింజి, వేలూరు, మైసూర్ ప్రాంతం లోని సువిశాలమైన భాగాలను గెలిచి అపారమైన సంపదను కూడా సంపాదించాడు. అయితే మరాఠాల వైభవాన్ని చూడటానికి శివాజీ ఎక్కువకాలం జీవించలేదు.

శివాజీ పరిపాలనా విధానం

పరిపాలనలో సహకరించడానికి **అష్టప్రధానులు** అనే ఎనిమిది మంత్రులుండేవారు. ప్రధాన మంత్రిని **పేశ్వ** అని పిలువబడేది.

- **భూ రెవెన్యూ పరిపాలన:** రైతులకు విత్తనాలను విత్తుటకు మరియు రాశులను కొనుగోలు చేయుటకు అనుకూలంగా ప్రభుత్వం వారికి రుణాలను ఇచ్చేది. వ్యవసాయ భూమిలోకి నీటిపారుదల సౌలభ్యాన్ని కల్పించడమయ్యేది, ఉత్పత్తి చేసిన మూడు భాగాలలో ఒకభాగాన్ని శిస్తురూపంలో సంగ్రహించేవారు.

NOT TO BE REPUBLISHED © KTBS

- **సైన్యపరిపాలన:** శివాజీ సైన్య పరిపాలనకు విశేషమైన స్థానాన్ని కల్పించాడు. సైన్యంలో కాల్బలం, అశ్వదళం, నౌకాదళం మరియు ఫిరంగిదళాలు వుండేవి. శివాజీ సైన్యం క్రమశిక్షణకు మారు పేరు. బ్రాహ్మణులను మరియు పశువులను దోపిడీ చేసేవారు కాదు.
- **కోటలు:** శివాజీ గెరెల్లా యుద్ధ తంత్రాన్ని ఉపయోగించేవాడు. గెరిల్లా యుద్ధయోధులకు రక్షణ పొందెందుకు కోటలు అత్యుత్తమ స్థలాలుగా ఉండేవి. అతని ఆధీనంలో గల 240 కోటలలో 111 కోటలు శివాజీ కట్టించాడు.



శివాజీ కోట, రాయగడ్


చిన్న చిన్న గుంపులలో శత్రువులపై హఠాత్తుగా దాడి చేసి శత్రువులకు ఇబ్బంది పెట్టడమే గెరెల్లా యుద్ధ తంత్రం. యుద్ధకాలంలో చేతులకు దొరికిన స్త్రీలను వారి పోషకులకు అప్పగించడమైంది. యుద్ధకాలంలో సైనికులు మసీదులను నాశనం చేయకూడదు. పవిత్ర ఖురాన్ ప్రతులు చేతులకు దొరికితే వాటిని మర్యాదపూర్వకంగా సంబంధించిన వారికి తిరిగి ఇవ్వాలి.

NOT TO BE RE @KTBS

శివాజీ వ్యక్తిత్వం మరియు సాధనలు

- తన జీవితంలోనే అత్యున్నతమైన గుణస్వభావాన్ని పొందిన రాజు శివాజీ. అతను పరమ ధర్మంను పాటించేవాడు.
- శివాజీ బాల్యం నుండే ఉత్తమ నాయకుడిగా వుండేవాడు. శక్తిని శక్తితో, మోసాన్ని మోసంతో ఎదుర్కొనే నైపుణ్యం అతనికి వుండేది.
- శివాజీ యొక్క సైన్య వ్యవస్థ అద్భుతమైనది, గెరిల్ల యుద్ధ తంత్రం అతని ప్రతిభకు సాక్షి. మొత్తానికి శివాజీ ఒక ఆదర్శ పురుషుడు.

శివాజీ యొక్క గురువైన సమర్థ రామదాసు ఒకసారి శివాజీ దగ్గరకు వచ్చి భిక్ష పాత్రను చాచినపుడు తన రాజ్యాన్ని అప్పగించాడు. రాముదాసు దీనిని స్వీకరించి మరలా శివాజీకే తిరిగి ఇచ్చాడు. 'నా పరంగా నీవు రాజ్యంను పరిపాలించు' అని అన్నారు. రామదాసు ప్రేరణలతో మహారాష్ట్రలో సుమారు 1200 వ్యాయామ శాలలను స్థాపించాడు.



© @KTBS NOT TO BE REPUBLISHED

కాల క్రమేణం (సా.శ.)

బాబరు – సా.శ. 1526–1530

అక్బర్ – సా.శ. 1556–1605

ఔరంగజేబు – సా.శ. 1659–1707

శివాజీ – సా.శ. 1627–1680

కొత్త పదాలు

వీరత్వం – శౌర్యం

ప్రతిమ – విగ్రహం

కొత్వాల్ – కోట మరియు నగర రక్షకుడు

జిజియా – ముస్లిం సుల్తానులు ప్రతి హిందువుపై విధించిన పన్ను

సరదార్ – ముఖ్య అధికారి

హిందవి స్వరాజ్యం – హిందూ స్వరాజ్యం

ఛత్రపతి – మహారాజు

@KTRS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. అక్బర్‌ను ఎదురించిన మేవాడ్ రాజు _____.
2. ఫతేపుర్ సిక్రిని _____ రాజు నిర్మించెను.
3. రామచరిత మానస్ _____ రాసిన గ్రంథం.
4. శివాజీ _____ లో జన్మించాడు.
5. షాజహాన్ కుమారుడి పేరు _____.

II. కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

6. మొఘలాయిల కాలం నాటి సాంస్కృతిక సేవలను పేర్కొనండి?
7. అక్బర్ పరిపాలన గురించి రాయండి.
8. మొఘల్ సామ్రాజ్య పతనానికి గల కారణాలను తెలపండి?
9. తల్లి జీజాబాయి శివాజీ యొక్క భవిష్యత్తును ఎలా రూపొందించింది?
10. విజయపుర సుల్తానులు శివాజీని ఎందుకు విరోధించేవాడు?
11. షయిస్తాఖాన్ ఎవరు? శివాజీతో అతను చేసిన సంఘర్షణల పరిణామమేమి?
12. శివాజీ పట్టాభిషేకం ఎక్కడ జరిగింది? ఆ సందర్భంలో అతను ఏ బిరుదును ధరించాడు?
13. మీరు శివాజీ యొక్క ఏ గుణాలను అభినందిస్తారు? ఎందుకు?



కార్యాచరణలు:

- మొఘల్‌ల వాస్తుశిల్పాల చిత్రాలను వివరణలతో సంగ్రహించండి?
- మొఘల్‌ల కాలంనాటి చారిత్రక స్థళాలను భూపటంలో గుర్తించండి?
- అక్బర్ మరియు ఔరంగజేబుల ధోరణిలోగల విరోధ భావాలను చర్చించి ఒక వరదిని తయారు చేయండి?
- భూపటంలో శివాజీకి సంబంధించిన చారిత్రక స్థలాలను గుర్తించండి?

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-16	భారతీయ సంస్కృతి మరియు భక్తి మార్గం

E6R3J9

ధార్మిక – సామాజిక ఉద్యమాలు

పాఠం పరిచయం:

- క్రీ.శ 8వ శతాబ్దం నుండి 16 వ శతాబ్దం వరకూ అనేక మంది ధార్మిక సాధువులు జన్మించారు. వారు ఆలోచనాకారులై, ఆచారవిచారాలు, మతం మరియు సాంఘిక పునరుత్థానం (పునరుజీవనం) చేశారు.
- ఈ పాఠంలో ధార్మిక సంస్కరణలకు కారకులైన శ్రీ శంకరాచార్యులు, శ్రీరామాను జాచార్యులు, బసవేశ్వరులు మరియు మధ్వాచార్యుల జీవితం మరియు సంస్కరణలను సంక్షిప్తంగా వివరించబడినది.
- మీకు పురందరదాసు, కనకదాసుల గురించి తెలుసు కదా? వారు సమాజానికి ఎలాంటి సంస్కరణలు చేశారు? వారి మాదిరిగానే ఉత్తర భారతదేశంలో సాధువులు (మత బోధకులు) తమ బోధనలతో సమాజాన్ని జాగృతి పరిచారు.
- భక్తి మార్గపు ఆశయాలు, అర్థం మరియు లక్షణాలను చెప్పడమైనది. శ్రీచైతన్య, గురునానక్, మీరాబాయి మరియు సూఫీ సన్యాసులను పరిచయం చేయడమైనది. దీనితోపాటు భక్తి మార్గం విభిన్న మార్గాల ద్వారా సాధించిన సామరస్యాలను మరియు ప్రాంతీయ భాషల అభివృద్ధికి వారు చేసిన సేవలను వివరించడమైనది.

@KTBS NOT TO BE REPUBLISHED

సామర్థ్యాలు:

1] ధార్మిక సంస్కర్తల సంస్కరణలను మరియు ఆలోచనలను అర్థం చేసుకోవడం.

2] వారి ఆలోచనలు ఎంతవరకు నిజమయ్యాయో అనేదానిని గురించి తెలుసుకోవడం.

3] భక్తి సంస్కర్తల (ప్రభోధకుల) బోధనలు సామజిక సామరస్యంకు చేసిన సేవలు లేదా విలువలనుగూర్చి అర్థం చేసుకోవడం.

4] సాధువుల బోధనలను గూర్చి ఉదారమైన భావనలను తెలుసుకోవడం.

భారతదేశంలో అనేక మంది మహాపురుషులు జన్మించారు. వీరు బోధకులు మాత్రమే కాక సక్రియ సంస్కరణలను చేసారు. వీరి సంస్కరణలు ప్రజలలో వున్న అజ్ఞానం మరియు చెడు సాంప్రదాయాలను దూరం చేశాయి. వీరి ప్రభావం ఇప్పటికీ వ్యాపించివుంది.

శ్రీ శంకరాచార్యులు

శంకరాచార్యులు కేరళలోని కాలడి అనే గ్రామంలో జన్మించారు. ప్రతిభావంతులైన వీరు ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే నాలుగు వేదాలను తెలుసుకొన్నారు. శివగురు మరియు ఆర్యాంబే శంకరాచార్యుల తల్లిదండ్రులు. శంకరాచార్యులు ప్రతిపాదించిన తత్వంను అద్వైతం అనేవారు.

శంకరాచార్యుల సంస్కరణలు (బోధనలు):



శ్రీ శంకరాచార్యులు

- శంకరాచార్యులు ఆ కాలంలో హిందూ సమాజంలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి ప్రజలను జ్ఞానమార్గంలో నడిపించారు.
- అద్వైత సిద్ధాంతం ద్వారా మానవులందరూ కూడా సమానమే, ఇక్కడ అందరూ సమానమే అనే తత్వాన్ని తెలియచేశారు.
- జాతుల పేర్లు చెప్పుకుంటూ వారి మధ్య ఏర్పడే ఘర్షణలను నివారించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందును.
- శంకరాచార్యులు బదరినాథ్ (ఉత్తరాఖండ్) ద్వారక (గుజరాత్), పూరి (ఒడిస్సా) మరియు శృంగేరి కర్ణాటకలో పీఠాలను స్థాపించారు. ఈ పీఠాలు భారతీయులను భావ నాత్మకంగా మరియు ధార్మికంగా ఐక్యం చేసే కేంద్రాలయ్యాయి.
- శంకరాచార్యులు అనేక శాస్త్ర గ్రంధాలను రాశారు. వారి గ్రంథమే 'భజగోవిందం' ఇప్పటికి జనప్రియమైనది. శంకరాచార్యులు తమ 32 సంవత్సరాల జీవితకాలంలో ఇదంతా సాధించారనడంలో ఆశ్చర్యకరమైన సంగతి.

© SCERT TS NOT TO BE REPUBLISHED

శ్రీరామానుజాచార్యులు



శ్రీ రామానుజాచార్య

రామానుజాచార్యులు చెన్నై సమీపంలోని శ్రీపెరంబ దూర్‌లో జన్మించారు. కంచి నగరంలో శాస్త్రాధ్యయనం చేశారు.

రామానుజా చార్యుల తండ్రి కేశవ దీక్షితులు, తల్లి కాంతిమతి. ఈయన ప్రతిపాదించిన సిద్ధాంతంను విశిష్టాద్వైతం అని పిలుస్తారు.

రామాజాచార్యులు గారు దేశంలోని నాలుగు దిక్కులలో సంచరించి శ్రీవైష్ణవ మతాన్ని ప్రచారం చేశారు. మోక్షమునకు భక్తి మరియు శరణాగతి వ ముఖ్యమని చాటి చెప్పారు. కర్ణాటక లోని హొయ్సళ రాజు విష్ణువర్ధనుడు ఇతడిని ఆహ్వానించారు.

©KTBS NOT TO BE REPUBLISHED

రామానుజాచార్యుని సంస్కరణలు (బోధనలు):



చెలువ నారాయణ స్వామి దేవాలయం, మేలుకోటె

- రామానుజాచార్యులుజాతిసామరస్యమును ప్రోత్సహించాడు.
- కులతత్వాన్ని ఖండించడం ద్వారా భక్తి మార్గాన్ని అన్నికులాలవారికి ఉపదేశించారు.
- ఎలాంటి కోరికలు లేకుండా భగవంతునికి శరణు కావాలని తెలియ చేశారు.
- భక్తి మార్గం ద్వారా మోక్షం పొందవచ్చు అని ప్రతి పాదించారు.
- ముక్తికి భక్తి మరియు శరణాగతి అతిముఖ్యమని తెలియచేశారు.
- రామానుజాచార్యులు మేలుకోటె మరియు దక్షిణ భారతదేశం లో గల అనేక గొప్ప దేవాలయాల నిర్మాణానికి కారణమయ్యారు.

శ్రీ బసవేశ్వరుడు



శ్రీ బసవేశ్వరుడు

కర్ణాటకలో సామాజిక మరియు ధార్మిక ఉద్యమాలలో బసవేశ్వరుడు అత్యంత విప్లవాత్మకమైన పాత్ర వహించాడు. బసవేశ్వరుడు విజయపుర (బిజాపూర్) జిల్లా బసవన బాగేవాడికి చెందిన వారు. బాల్యంలో ఉపనయన సంస్కారాన్ని తిరస్కరించి లింగదీక్ష పొందారు. వీరి విద్యాభ్యాసం కూడల సంగంలో జరిగింది.

బసవేశ్వరుని తల్లిదండ్రులు మాదరస మరియు మాదలాంబిక బసవన బాగేవాడి ఆగ్రహారపు శైవ బ్రాహ్మణులు. బసవేశ్వరుడి తత్వాన్ని శక్తి విశిష్టాద్వైతం అని పిలిస్తారు.

కళ్యాణం నుండి పరిపాలన చేస్తున్న కలచూరి వంశంకు చెందిన బిజ్జల రాజు బసవేశ్వరున్ని భండాగార అధికారిగా నియమించాడు. కళ్యాణలో బసవేశ్వరుడు విప్లవాత్మక ధోరణిలను ప్రచారం చేయడం ప్రారంభించారు. సంప్రదాయ వాదులు ఈ ధోరణిలను విరోధించారు. దీనివల్ల మనస్తాపం చెందిన శ్రీ బసవేశ్వరడు కళ్యాణాన్ని వదిలి కూడల సంగమంకు వెళ్ళారు. తరువాత కూడలసంగమంలోనే శివైక్యమయ్యారని సమ్మడమైంది.

@KTBS NOT TO BE REPUBLISHED

బసవేశ్వరుని సంస్కరణలు:

- బసవేశ్వరుడు జాతిరహిత మరియు కులరహిత సమాజ నిర్మాణానికి పిలుపు నిచ్చారు.
- 'పనే దైవం' అనే బోధన వీరి ముఖ్య బోధనలో ఒకటి.
- బసవేశ్వరుడు జాతీయత, విగ్రహపూజ, యజ్ఞయాగాలను ఖండించారు. 'దేహమే దేవాలయం' అని చెప్పారు.
- 'స్త్రీ తల్లి, ఆమే సర్వస్వం' అనే వీరి మాటలు ధైర్యం కోల్పోయిన స్త్రీలకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయి.
- ఈయన బసవకళ్యాణంలో 'అనుభవ మంటపాన్ని' స్థాపించారు. ఇది వచనకారుల వేదిక.
- బసవేశ్వరుడు అనేక వేల ప్రవచనాలను రాశారు. ఇవన్నీ 'కూడల సంగమదేవ' అనే మకుటంతో అంత్యమవుతాయి.

- వచన ఉద్యమ నాయకుడైన శ్రీ బసవేశ్వరుడు మానవాళి సంక్షేమం కోసం చేసిన సందేశం సర్వకాలం నిలిచివున్నది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 13.02.2024 తేదిన విశ్వగురువు బసవేశ్వరుడిని కర్ణాటక యొక్క సంస్కృతిక నాయకుడు అని ప్రకటించింది.

కార్యాచరణం: మీకు ముఖ్యమైనవనిపించిన బసవేశ్వరుని మూడు ప్రవచనాలను సంగ్రహించండి. వాటిలో కనిపించే ఆధ్యాత్మిక తత్వాలను అర్థం చేసుకొని, ఆ విషయాల గురించి పది వాక్యాలను రాయండి.

కాయకవే అనగా భక్తితో చేసే సంపాదన. భక్తితో చేసే ఫలాన్ని స్వీకరించడమే 'దాసోహం' అవుతుంది. బసవేశ్వరుని లక్ష్యం ప్రజలలో పనిచేసే సంస్కృతిని పెంపొందించడం.

వచన సాహిత్యం: 'వచనం' అనేది ఒక విశిష్టమైన సాహిత్యవిధానం. వచనాలు గద్య మాదరిగా చదవడం, పద్యం లాగా పాడుటకు వీలయిన సాహిత్యం. జేడర దాసయ్య, అల్లమ ప్రభు, చెన్నబసవణ్ణ, అక్కమహాదేవి మొదలైన వచన కారులు వుండేవారు. వీరు అన్ని వర్గాలకు చెందిన వారై వుండేవారు. వచనలలో ప్రకటించిన బోధనలు, ఆలోచనలు ఇప్పటికి ప్రచారంలో వున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

శ్రీమధ్వాచార్యులు



శ్రీ మధ్వాచార్యులు

మధ్వాచార్యులు ఉడిపికి దగ్గరవున్న పాజక (బెళ్ళె) గ్రామంలో జన్మించారు.

సన్యాసంను స్వీకరించిన తరువాత మధ్వాచార్యులు తన బోధనల ప్రచారం కోసం భారతదేశమంతటా రెండుసార్లు సంచరించాడు. విష్ణువు వీరి ఆరాధ్యదేవుడు.

తుళు బ్రాహ్మణులైన మధ్యగేహ భట్టు మరియు వేదావతి వీరి తల్లిదండ్రులు. వీరు ద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

మధ్వాచార్యుని సంస్కరణలు:



శ్రీ కృష్ణదేవస్థానం, ఉడిపి

- మధ్వాచార్యులు ద్వైత సిద్ధాంతంకు సంబందించిన అనేక రచనలను సంస్కృతంలో రాశారు.
- ఉడిపిలో శ్రీకృష్ణని పూజ కోసం అష్టయతులను స్థాపించాడు.
- వీరు సరళమైన భక్తిమార్గాన్ని ఉపదేశించాడు.

కృష్ణని పూజను అష్టయతులు రెండునెలలకొకసారి చేయాలని మధ్వాచార్యులు తెలియ చేసారు. ఈ కాలవకాశాన్ని వాదిరాజు రెండు సంవత్సరాలకు విస్తరించాడు.

అష్టమఠాలతో పాటు ఉత్తరాది, వ్యాసరాజ మరియు రాఘవేంద్ర మఠాలు మధ్వతత్వపు అనుచరుల ముఖ్య ధార్మిక కేంద్రాలయ్యాయి.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు మహారాష్ట్రలలోని ప్రజలు మధ్వాచార్యుల ఉపదేశాల నుండి ప్రభావితం అయ్యారు.

© KTBS NOT TO BE REPUBLISHED

భక్తి మార్గం

మనదేశం సాధువుల ప్రదేశం, అనేక మంది సాధువులు ఈ నేలమీద జన్మించారు. వీరు సమాజంలో సామరస్యాన్ని విఘాతం కలిగించే వారిని సన్మార్గంలో నడిపించారు. సామాజిక లోపదోషాలను కూడా ఎత్తి చూపారు.

సాధువులు (సన్యాసులు) భక్తి మార్గాన్ని బోధించారు. దేవుని దయను పొందటానికి భక్తియే ఒక మార్గం అని నమ్మినారు. ఈ సంప్రదాయాలను భక్తి మార్గం అని పిలిచారు.

భక్తిమార్గపు సారాంశం (లక్షణాలు):

- భక్తిమార్గం మంచి–చెడు అనే భేదా భావాలను ఖండిస్తుంది. సమానత్వాన్ని సాధిస్తుంది.
- సాధువుల ఆచారాలను విరోధించి దానిని ఖండించారు.
- సూఫీ ల ధర్మమేనగా ప్రేమ మరియు మానవసేవే అనే ప్రచారం చేశారు. దేవుడు ఒక్కడే అని ప్రచారం చేశారు.
- సూఫీలు ప్రజల హృదయాలను ప్రక్షాళన చేసే విధానాలను ప్రచారం చేశారు.

భక్తి బోధకులు


శ్రీ చైతన్య

శ్రీ చైతన్య: వీరు పశ్చిమ బెంగాలలో జన్మించాడు. చైతన్యుడు జాతి భేదాలు లేకుండా మోక్షమునకు భక్తి ఒకటే మార్గమన్నారు.

ప్రేమ, సహోదర భావం మరియు దానశీలత మొదలైనవి చైతన్యుడి బోధనలోని సంస్కరణ అంశాలు. వీరు భారత దేశమంతటా తిరిగి తీర్థయాత్రలు చేసి ప్రేమ సందేశాన్ని అందించారు.


గురునానక్

గురునానక్: సిఖ్ మత స్థాపకుడు. ప్రస్తుతం పాకిసాన్‌లో వున్న పంజాబ్‌లో ఈయన జన్మించాడు. ఈయన హిందూ-ముస్లింల మతాలు సమానమని ఒత్తి తెలియచేశాడు. పవిత్ర గ్రంథమైన 'గురుగ్రంథ సాహెబ్' అనేగ్రంధంలో వీరి జష్టిలు అని పిలువబడే పాటలు కలవు. దేవుని నామాన్ని జపిస్తూ మరియు మంచి పనులను చేయడం సిఖ్‌మార్గం మహత్యం ఇచ్చింది. స్త్రీ-పురుషులు సమానమని చెప్పారు. ''మహరాజులకు దేవమాత లకు జన్మనిచ్చే స్త్రీలు పురుషులకంటే ఏవిధంగా తక్కువ? అని నానాక్ ప్రశ్నించారు. నాకు ఒక లక్ష నాలుకలు వున్నప్పటికి నాలుకలు అన్ని ఒక్కడే దేవుడు స్మరిస్తాయి'' అని నానక్ చెప్పాడు. తనదేశ సంచారంలో భాగంగా కర్ణాటకకు వచ్చాడు. గురునానక్ బీదర్‌లో సేద తీరిన ప్రాంతాన్నినానక్ ఝరా అని పిలువ బడింది.


మీరాబాయి

మీరాబాయి: 'కలియుగపు రాధ' అని పిలువబడే మీరాబాయి భారతదేశంలో ఒక మహా గొప్ప కీర్తనకారులు. ఈమే రాజస్థాన్ లోని రాజపుత్రుల వంశంలో జన్మించింది. తాత ఇచ్చిన కృష్ణుని విగ్రహంతో ప్రతిదినం గడపడం అంటే ఈమెకు అత్యంత ఇష్టం. ఈమె ఆరాధ్యదైవం కృష్ణుడు. ఈమె చేస్తున్న కృష్ణుని

© KTDS NOT TO BE REPUBLISHED

ఆరాధనలను అత్త కర్కటంగా విరోదించేది. దీనిని అడ్డుకోలేని మీరాబాయి రాజమందిరాన్ని వదిలి శ్రీకృష్ణుని క్షేత్రమైన బృందావనంకు వెళ్ళింది. ఆమె రాసిన కీర్తనలలో భక్తి, ప్రేమాభిమానాలు వుండేవి. మీరాబాయి పూజించే దేవునికి పేరు 'గిరిధర గోపాల'. తన వందలాది భజన కీర్తనల ద్వారా ప్రజలలో శాశ్వత స్థానాన్ని పొందింది.

ఇతర ప్రముఖమైన భక్తులు

- **కబీర్‌దాస్:** కబీర్ జాతి వ్యవస్థలో గల అన్యాయం, విగ్రహ పూజ, తీర్థయాత్ర, ఉపవాసం, మొక్కబడులు మరియు మత ఆచారాలను ఖండించాడు. తాను 'అల్లా మరియు రాముని 'బిడ్డ' అని చెప్పాడు.
- **తులసిదాస్:** తులసి దాస్ యొక్క ప్రసిద్ధి కావ్యం 'రామచరిత మానస్'.
- **సూర్‌దాస్:** ఒక భక్తి బోధకుడు. పుట్టుకతో అంధుడు. "సూర్ సాగర్" వీరి ప్రముఖ గ్రంథం.

@KTBS NOT TO BE REPUBLISHED

సూఫీ మార్గం: సూఫీ మతం అరేబియలో ఉదయించి భారతదేశంలో ప్రవేశించినది. పేదరికానికి ప్రతీకంగా సూఫీ మతస్థులు ఉన్ని బట్టలను (సూఫ్) ధరించేవారు. అందువలన వీరిని సూఫీలని పిలువడమైంది. కాలక్రమేణంగా యోగా, వేదాంతం మరియు బౌద్ధమతాల విలువలతో సూఫీలు ప్రభావితులైనారు. అనేక మంది సూఫీలు (ఉదాహరణకు బాబా బుడన్) దత్తాత్రేయను ఆరాధించారు. బుడాన్ అల్– దీన్‌రంథ అనే వారు విజయపురలోని శ్రీకృష్ణుని గురించి తమ పాటలతో స్తుతించేవారు.

మతం అనగా ప్రేమ, మానవసేవ అనే సిద్ధాంతాన్ని పాటించారు. కీర్తనలు, నర్తించడం వీరి భక్తి మార్గ విధానాలు. ఈ రెండింటిని సంప్రదాయవాదులు బహిష్కరించారు. సూఫీలలో మహిళలు కూడా వుండేవారు. సూఫీ అనుచరురాలైన రబిహ అనే మహిళ ఇప్పటికీ సేవాభావనతో కన్పిస్తుంది.



నిజాముద్దీన్ ఔలియ

నిజాముద్దీన్ ఔలియ: భారతదేశ ప్రముఖ సూఫీ సన్యాసి. ఈయన ఢిల్లీలో జన్మించి వెనుకబడిన జీవితాన్ని గడిపాడు. గడ్డితో కప్పుడిన మసీది వీరి కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా వుండేది. ఢిల్లీ సుల్తాన్ నిజాముద్దీన్ ఔలియకు దానంగా ఇచ్చిన గ్రామాన్ని తిరస్కరించాడు. రాజకారణాలతో అవమానాలను ఎదుర్కొన్నారు. తనను చూడటానికి వచ్చే భక్తులకు సద్గుణం, కరుణ లాంటి సందేశాలను ఇచ్చేవాడు.

బందేనవాజ్: కర్ణాటకలోని ప్రముఖ సుఫీ సన్యాసి. ఇతని యొక్క ఆకర్షణీయమైన దర్గా కలబుర్గిలో కలదు. బందేనవాజును హిందువులు కేశవ చైతన్య అని భావించి ఆరాధిస్తారు.

చిస్తీ: సూఫీ మార్గంలో చిస్తీ వర్గం ప్రముఖమైనది. దీని స్థాపకుడు మొయినుద్దీన్ చిస్తి అజ్మీర్కు వచ్చి అక్కడ తన కేంద్రాన్ని స్థాపించాడు. దైవభక్తి, గురుసేవ, సన్మార్గంలో నడవడం మొదలైనవి చిస్తి సన్యాసుల లక్షణం. చిస్తీలకు హిందూ-ముస్లిం సామరస్యల గురించి ఆసక్తి వుండేది. వీరు స్థానిక భాషలలో రచనలు రాశారు. ఆగ్రాలోని ఫతేపూర్ లో గల సలీమ్ చిస్తిలలో ప్రసిద్ధుడు.



సలీం చిస్తీ సమాధి, ఆగ్రా

© KSBS NOT TO BE REPUBLISHED

భక్తిమార్గపు పరిణామాలు:

- భక్తి సన్యాసులు హిందూ-ముస్లింల సామరస్యాన్ని సాధించుటలో కారణమైనారు.
- భక్తి సన్యాసులు ప్రజలు మాట్లాడే భాషలలోనే సాహిత్య రచనలు చేశారు. దీని వలన భారతీయ భాషలు వృద్ధిచెందాయి.

కాల క్రమేణం (సా.శ.)

శంకరాచార్యులు	– సా.శ. 8–9వ శతాబ్దం
రామానుజాచార్యులు	– సా.శ. 11–12 వ శతాబ్దం
బసవేశ్వరుడు	– సా.శ. 12 వ శతాబ్దం
నిజాముద్దీన్ ఔలియ	– సా.శ. 1238 – 1325
మధ్వాచార్యులు	– సా.శ. 13–14 వశతాబ్ధం
మొయినుద్దీన్ చిస్తీ	– సా.శ. 13వ శతాబ్దం
శ్రీ చైతన్య	– సా.శ. 1486 – 1534
గురునానక్	– సా.శ. 1469 – 1538
మీరాబాయి	– సా.శ. 1498 – 1546
బందే నవాజ్	– సా.శ. 15 వశతాబ్దం
సలీమ్ చిస్తి	– సా.శ. 16వశతాబ్దం

కొత్తపదాలు:

దీక్ష	– మంత్రోపదేశం
భండార	– ఖజాన
కందాచార	– కట్టుబాట్లు,–సంప్రదాయాలు,–పురాతనంనుండి వచ్చిన ఆచార వ్యవహారాలు
ఝరా	– త్రాగునీటి బుగ్గ.

మీకిది తెలుసుండనీ

❖ శ్రీ చైతన్యని జన్మస్థలం – పశ్చిమ బెంగాల్ లోని నవద్వీపం (నదియా). గురునానక్ జన్మస్థలం – పాకిస్తా న్‌లోని తలవండి. మీరాబాయి – జోద్‌పూర్ లోని రాథోడ్ రాజవంశానికి చెందిన రతాన్ సింగ్ యొక్క ఏకైక కూతురు.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. గురునానక్ యొక్క పాటలను _____ అని పిలుస్తారు.
2. సిఖ్‌ల పవిత్ర గ్రంథం _____.
3. రామానుజాచార్యులు _____లో జన్మించారు.
4. కలియుగ రాధ అని _____ను పిలుస్తారు.

II. కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. శంకరాచార్యుల చేసిన సంస్కరణలు ఏవి?
6. బసవేశ్వరుని బోధనలేవి?
7. వచన సాహిత్యం మహత్యం ఏమి? కొంతమంది వచనకారుల పేర్లను పేర్కొనండి.
8. భక్తి సన్యాసులు వేటిని బోధించారు?
9. భారత దేశంలోని ప్రముఖ సూఫీ సన్యాసి ఎవరు?
10. భక్తి మార్గపు పరిణామాలను పేర్కొనండి.
11. బందేనవాజ్ దర్గా ఎక్కడ కలదు?
12. తులసీదాస్ రాసిన ప్రసిద్ధ కావ్యం ఏది?
13. గురునానక్, గారి ప్రసిద్ధ సూక్తి ఏది?
14. భక్తి మార్గపు సారాంశం ఏమి?

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

15. భక్తి సన్యాసుల బోధనల ప్రస్తుతాలు (ఔచిత్యం).
16. సమాజ సేవకుల ఉద్యమకారులు: ద్వారా ఏర్పడిన పరిణామాలను గూర్చి గుంపులలో చర్చించండి.

© KSEBS NOT TO BE REPUBLISHED

ఉత్తర భారతదేశ ప్రముఖ రాజవంశాలు

క్ర.సం.	రాజవంశం	స్థాపకుడు	ప్రసిద్ధ చక్రవర్తి / రాజు	రాజధాని
1.	మౌర్యులు	చంద్రగుప్త మౌర్య	అశోకుడు	పాటలీపుత్రం
2.	కుషానులు	కుజల్‌కడ్ ఫీసబ్	కనిష్కుడు	పురుషాపుర
3.	గుప్త	శ్రీగుప్త	సముద్ర గుప్త/2వ చంద్రగుప్త	పాటలీపుత్రం
4.	వర్ధన	పుష్యభూతి	హర్షవర్ధనుడు	కనౌజ్
5.	కార్కోట	దుర్లభవర్ధన	లలితాధిత్య	హరిహోసపుర
6.	**రాజపుత్రులు**			
(a)	గూర్జర ప్రతి హారులు	హరి చంద్ర	నాగభటు/మహిరభోజ	ఉజ్జయిని
(b)	చౌహాన్‌లు	వాసుదేవ చౌహాన్	3వ పృథ్వీరాజ్ చౌహాన్	ఢిల్లీ
(c)	పాలరులు	సింహరాజ	ధర్మపాల	ముడగాగిరి
(d)	గుహిలరు	బప్పరావల్	రాణా కుంభ/రాణాసంగ	మేవాడ్
(e)	పారమారలు	ఉపేంద్ర కృష్ణరాజ	సియాఖా	ధార
(f)	సోలంకిలు	1వ మూలరాజు	1వ భీమరాయ	అనిహిలవాడ
(g)	చందేలురు	నన్నుక	డంగ	ఖజరహో

7.	అహోం	సుకాపా	సుపాత్ఫా	చిరాయ్‌డాయ్
8.	**ఢిల్లీ సుల్తానులు**			
(a)	గులామి/బానిస	కుత్బుద్దీన్ ఐబక్	ఇల్తుష్	ఢిల్లీ
(b)	ఖిల్జీ	జలాలుద్దీన్ ఖిల్జీ	అల్లావుద్దీన్ ఖిల్జీ	ఢిల్లీ
(c)	తుగ్లక్	ఘియాసుద్దీన్	మహమ్మద్ బిన్‌తుగ్లక్	ఢిల్లీ
(d)	సయ్యద్	బిజర్‌ఖాన్	బిజర్‌ఖాన్	ఢిల్లీ
(e)	లోఢి	బహలోల్ లోఢి	సికందర్ లోఢి	ఢిల్లీ

9.	మొఘలాయిలు	బాబర్	అక్బర్	ఢిల్లీ
10.	మరాఠాలు	శివాజీ	శివాజీ	రాయగడ్

@KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణలు:

- శంకరాచార్యులు, రామానుజాచార్యులు, బసవేశ్వరుడు మరియు మధ్వాచారుల జీవన చరిత్రను చదవండి.
- బసవేశ్వరుని పది వచనలను సంగ్రహించండి.
- కొంతమంది వచనకారులను మరియు వారి అంకిత నామాలను సంగ్ర హించండి.
- పాఠశాలా కార్యక్రమాలలో ఆచార్యులను, సన్యాసులు మరియు శరణార్థుల వేషభూషలను ధరించి వారి బోధనలను తెలపండి.
- దొంగతనం చేయవద్దు, హత్యచేయవద్దు, అసత్యం మాట్లాడ వద్దు ఇతరులను ద్వేషించవద్దు, మిమ్మల్ని మీరు గొప్పలు చెప్పుకోవద్దు, మోసం చేయవద్దు. ఎదుటి వారి పట్ల అగౌరవం గా నడుచుకోవద్దు. ఇదే అంతరాత్మ శుద్ధి, ఇదే బహిరంగ శుదది ఇదేమన కూడల సంగమ దేవుణ్ణి మెప్పించే విధానం. ఈ వచనం లో కనిపించే జీవిత విలువలేవి? ప్రస్తుత మన సమాజంలో ఈ విలువలు కనిపిస్తాయా? కాలేకపోతే కారణాలను సంగ్రహించి చర్చించండి.
- శంకరాచార్యులు, రామానుజాచార్యులు మరియు మధ్వాచార్యులు బోధించిన తత్వాలను సేకరించి రాయండి.
- భక్తి సన్యాసుల భావచిత్రాలను వివరణలతో సహ సంగ్రహించిం.
- శ్రీచైతన్య, గురు నానక్, మీరా బాయి, తులసిదాస్, కబీర్, మరియు సూఫీ సన్యాసుల జీవన చరిత్రలను చదివించండి.
- మీరాబాయి భజనలను వినండి.
- అంతర్జాలం సహాయంతో సూఫీ మార్గపు విచారాలను (వివరాలను) మరికొన్నింటిని సేకరించి, భారతదేశ బహుమత సమాజంపై వారి ప్రభావం మరియు ప్రస్తుత సందర్భాలలో వారి ప్రస్తుత విచారాలను చర్చించి ఒక పుట వరదిని తయారు చేయండి.

© KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

పౌరనీతి శాస్త్రం

అధ్యాయం-17	ప్రజాస్వామ్యం

U2I5F4

పాఠం పరిచయం

పూర్వం మనదేశాన్ని రాజులు పరిపాలిస్తూవుండేవారు. కాల క్రమేణ రాచరిక ప్రభుత్వం క్షీణించింది. ప్రజాప్రభుత్వం ఆచరణలోకి వచ్చింది. ఈ మార్పులకు కారణాలను తెలియ చేస్తూ ప్రజాస్వామ్యం యొక్క మహత్వం, ఎన్నికల పాత్ర మరియు ఎన్నికల ప్రక్రియల గురించి ఈ పాఠంలో వివరించడమైంది.

సామర్థ్యాలు

1] రాచరిక ప్రభుత్వం మరియు ప్రజాస్వామ్యం యొక్క అర్థం మరియు వ్యత్యాసాన్ని తెలుసుకోవడం.


2] ప్రజాస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.

3] ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర మరియు ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.

4] ఎన్నికల ప్రక్రియలను తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠ ప్రవేశం:



1. ఎడమవైపు ఉన్న చిత్రాన్ని చూడండి. సింహాసనం పై ఎవరు కూర్చున్నారు?

2. అతని పక్కన ఎవరు కూర్చున్నారు?

3. కుడివైపు ఉన్న చిత్రంలో గల వ్యక్తి ఏమి చేస్తున్నాడు?

4. మీరు ఎప్పడైన ఓటు వేశారా?

ఒకానొక కాలంలో రత్నపురం పట్టణాన్ని చంద్రశయనుడు అనే రాజు పరిపాలిస్తూ వుండేవాడు. అతని రాణి ఒకమగబిడ్డకు జన్మనిచ్చింది. కొంతకాలంతర్వాత రాజు ఆస్థాన నర్తకిని వివాహం చేసుకొన్నాడు. ఆమెకూ ఒక కుమారుడు జన్నించాడు. అన్నదమ్ములిద్దరూ గురుకులలో వెళ్ళి బుద్ధిమంతులయ్యారు. వయస్సు మళ్ళిన రాజు తన పెద్దకుమారునికి రాచరికాన్ని అప్పగించాడు. దీని వలన తన కుమారుడికే ముందు రాజుగా పట్టాభిషేకం చేయించాలని రాజనర్తకి వాదోపవాదులు చేయడం మొదలైనది. ఆమె కొడుకు మనసులో దురాలోచనాలు మొదలయ్యాయి. అధికారం కోసం అన్నదమ్ముల మధ్య తగాధాలు ప్రారంభమయ్యాయి. బాధతో రాజు మరణించెను.

అన్నదమ్ముల మధ్య అంతరాష్ట్ర పరిపాలన దిగజారింది. ప్రజల సమస్యలు వినే నాథుడులేడు. హత్యలు, దోపిడీలు పెరిగాయి. ప్రజలు విసుగు చెందారు. అందరూ కలిసి తమ సొంతరాష్ట్రాన్ని పాలించాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందుకు అవసరమైన చట్టాలను రూపొందించుకున్నారు. ఆ విధంగా రత్నాపురం రాజరిక ప్రభుత్వం (రాజప్రభుత్వం) అంతరించి పోయి ప్రజలపాలన (ప్రజాప్రభుత్వం) వచ్చినది.

1. రాజు ఎవరికి రాజ్యాన్ని అప్పగించాడు?

2. సాధారణంగా రాజు మరణం తర్వాత సింహాసనం యొక్క అధికారం ఎవరికి అందుతుంది?

3. రాచరిక ప్రభుత్వంలో అధికారం కోసం తిరుగుబాటు జరిగితే పరిణామాలు ఎలా ఉంటాయి?

4. రాజరిక ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయమేమి?

@RTBS NOT TO BE REPUBLISHED

రాచరికం: పై కథలో మనం రెండు రకాల పాలనను గుర్తించవచ్చు. అదే రాచరిక ప్రభుత్వం మరియు ప్రజాస్వామ్యం.

ప్రభుత్వ అధికారాలన్ని ఒక వ్యక్తి చేతిలో ఉంటే, దానిని 'రాచరిక పరిపాలన' అంటారు. ఇక్కడ అన్నీ రాజు ఇష్టానుసారంగా పరిపాలన జరుగుతుంది. అతని పరిపాలనా అవధికి నిర్బంధం వుండదు. తెలివిగల మరియు ధైర్యవంతులైన రాజుద్వారా రాజ్యం దృఢంగా ఉంటుంది. పౌరులు సంతోషంగా ఉంటారు. కానీ తెలివి తక్కువ మరియు బలహీనమైన రాజు పాలనలో రాజ్యం క్షీణిస్తుంది.

ప్రజాప్రభుత్వం అర్థం: ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నిక ప్రక్రియ ద్వారా ఎన్నుకొని వారిద్వారా జరిగే రాజకీయ వ్యవస్థను ''ప్రజాప్రభుత్వం'' అని పిలువబడుతుంది. ఇది ప్రజల ప్రభుత్వమై, ప్రజల శ్రేయస్సుయే దీని ముఖ్య లక్ష్యం.

ప్రాముఖ్యత: ప్రజాస్వామ్యం అనేది ఒక ప్రముఖ రాజకీయ వ్యవస్థ. అందులో కొన్ని ఉత్తమ గుణాలు కలవు.

1. ప్రభుత్వాలు పౌరుల ప్రతినిధుగా వుంటాయి.
2. ఇక్కడ అందరికీ సమానత్వానికి అవకాశం ఉంది.
3. సాధారణ ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులు అధికారంను నిర్వహిస్తారు.
4. విషయాలను గురించి చర్చ జరిగి ప్రజల శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.
5. ప్రజాస్వామ్యంలో ప్రజలు తెలివైన నిర్ణయాలు తీసుకొనే ఆవశ్యకత వుంది.

ప్రజాస్వామ్యం సమస్యలు:


1. కొన్ని సందర్భాలలో ఓటుహక్కు వినియోగంపై డబ్బు ప్రభావం మరియు బలాక్రమాలను ఉపయోగించబడుతుంది..
2. ఎన్నికలలో కులం, మతం, భాష ప్రభావం చూపుతున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED


3. ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసం పార్టీని వీడి మరొక పార్టీలో చేరుతున్నారు. ఇలాంటి ఫిరాయింపుల వలన ప్రభుత్వం అస్థిరమవుతుంది.

4. ఈ విధానంలో, దోషులు మరియు నిర్దోషులు ఇద్దరూ ఎన్నుకోబడే అవకాశం వుంది.

ఎన్నిక



ఎన్నికల పోలింగ్ కేంద్రం



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం

1. ప్రజలు ఎందుకు వరుసగా వెళుతున్నారు?

2. ఇలాంటి సన్నివేశాన్ని మీరు ఎప్పుడైన చూశారా?

3. ఎన్నికల పత్రాలు లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై చిహ్నాలు ఎందుకు వుంటాయి?

ప్రజాస్వామ్యంలో ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు. ఎన్నికల వ్యవస్థలో ఓటింగ్ ఒకముఖ్యమైన భాగం. భారతదేశంలో పద్దెనిమిది సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ఓటు హక్కు ఉంది. వయోజనులు రహస్య బ్యాలెట్ ఎన్నిక ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అభ్యర్థులకు ఎన్నికల సంకేతాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ చిహ్నాలు చూసి నిరక్షరాస్యులు కూడా ఓటు వేయవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఎన్నిక విధానం యొక్క ప్రాముఖ్యత: పౌరులు తమకు ఇష్టమైన ప్రజాప్రతినిధిని ఎన్నికలలో ఎన్నుకోవడం ద్వారా అభిప్రాయాన్ని తెలియ జేయడానికి సహాయపడుతుంది. ఇది అన్ని వ ర్గాల ప్రజలకు పోటీలలో పాల్గొనటానికి అవకాశం కల్పిస్తుంది.

ఎన్నికల ప్రక్రియలు: ఎన్నికలను ఒక అవధి ప్రకారం నిర్వహిస్తారు.

1. ఎన్నికల ప్రకటన వెలువడుట.
2. ప్రారంభంలో అభ్యర్థుల నుండి నామినేషన్ సమర్పణ.
3. అధికారులుచే నామమాత్రపు ధృవీకరణ.
4. పోటి నుండి ఉపసంహరణ చేసే అభ్యర్థులనుండి నామపత్రాల ఉపసంహరణ.
5. అభ్యర్థులు మరియు పార్టీ నాయకుల ప్రచారం.
6. నిర్దేశించిన రోజు ఓటింగ్.
7. అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు.
8. ఫలితాల ప్రకటన – గెలిచిన అభ్యర్థులను ప్రకటించడం.

కొత్తపదాలు:-

ఓటు వేయడం: ఎన్నికలలో తమకు నచ్చిన వారిని ఎంపిక చేసుకొని ఓటు వేయడం.

వంశ పారంపర్య పరిపాలన: ఒకే రాజ కుటుంబం పరిపాలన చేయడం.

బ్యాలెట్ పేపర్: అభ్యర్థుల పేరు మరియు చిహ్నాలను ముద్రించిన ఓటు చీటి.

రహస్య ఓటు: ఏ పార్టీ లేదా అభ్యర్థికి ఓటు వేశారో తెలియ చేయకుండా ఒక పౌరుడు రహస్యంగా వేసే ఓటు వ్యవస్థ.

పోలింగ్ కేంద్రం: ఓటు వేసే స్థళం.

@KTBS NOT TO BE REPUBLISHED

మీకిది తెసుండడనీ

1. ఓటింగ్ కోసం ఎలక్ట్రానిక్ యంత్రాల వినియోగం ఇటీవల ప్రారంభమైంది.
2. భారత దేశంలో ఎన్నికల విధులను నిర్వహించే అధికారం ఎన్నికల కమీషన్‌కు ఉంది. ఎన్నికల కమీషన్ స్వతంత్రంగా పని చేస్తుంది.

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. అధికారాలన్ని ఒకరి వద్దే వుంటే అది _____ ప్రభుత్వం.
2. ఎన్నికలలో ఓటు వేయడానికి _____ సంవత్సరాలు నిండివుండాలి.
3. ఓటు వేసే స్థళాన్ని _____ అంటారు.

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

4. ప్రజాప్రభుత్వం అంటే ఏమిటి?
5. ప్రజాప్రభుత్వం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?
6. భారత దేశంలో ఓటు వేయడానికి పౌరునికి ఎంత వయస్సు వుండాలి?
7. ఓటు యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

1. అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించే విధానాలు.
2. ప్రజాస్వామ్య విజయంలో మనపాత్ర.



కార్యాచరణం:

❋ భారత రాజకీయ పార్టీల ఎన్నికల సంకేతాలను సేకరించండి. అల్బం తయారుచేయండి.

NOT TO BE REPUBLISHED @KSEBS

అధ్యాయం-18	రాష్ట్ర నిర్దేశక సూత్రాలు

W5B8A7

పాఠం పరిచయం

మన రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో 36 నుండి 51వ ఆర్టికల్ వరకు రాష్ట్ర విధానాలకు సంబంధించిన ఆదేశిక సూత్రాలను వివరిస్తాయి. రాజ్యాంగం యొక్క ఆశయాలను అమలు చేయడానికి కొత్తగా ఎన్నుకొన్న ప్రభుత్వానికి ఇవి మార్గదర్శకాలు. ఈ పాఠం వాటి వివరణలను మరియు మహత్వపూర్వమైన చర్చను కలిగివుంటుంది.

సామర్థ్యాలు

1] రాష్ట్ర నిర్దేశక సూత్రాల ఉద్దేశాలను తెలుసుకోగలరు.


2] రాష్ట్ర నిర్దేశక సూత్రాలు సార్వభౌమ రాష్ట్ర స్థాపనకు ఏవిధంగా ప్రేరణ ఇస్తాయో అనేదానిని అర్థం చేసుకోవడం.

© KTBS NOT TO BE REPUBLISHED

శ్రేయోరాజ్య స్థాపనకోసం లక్ష్యాన్ని సాధించుటకోసం మన రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో గాంధేయవాది, సమాజవాది మరియు ఉదారవాద భౌతిక నియమాల అమలుకోసం రాష్ట్రాలకు ఇచ్చిన మార్గదర్శక సూత్రాలను రాష్ట్రనిర్దేశన సూత్రాలని పిలుస్తారు. ఏ ప్రభుత్వం అధికారంలోవున్న ఈ సూత్రాలను అనుసరించాలని రాజ్యాంగం నిర్దేశించింది. భారతదేశ సమగ్ర అభివృద్ధికి ఇవి దిక్సూచిగా పనిచేస్తాయి.

రాష్ట్రనిర్దేశక సూత్రాల ప్రాముఖ్యత:

రాష్ట్రనిర్దేశక సూత్రాలు అనేవి కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఇచ్చే నిర్దేశనా సూత్రాలు. చట్టాలను రూపొందించేటపుడు, విధానాలను రూపొందించేటపుడు అమలు చేయునపుడు ఈ సూత్రాలను పాటించడం అవసరం. స్వేచ, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధించుటకు మరియు శ్రేయోరాజ్య స్థాపనకు రాష్ట్రనిర్దేశక సూత్రాలు ముఖ్యమైనవి. భారత గణతంత్ర దేశం అనుసరించాల్సిన ఈ కింది సూత్రాలు రాష్ట్ర నిర్దేశక సూత్రాలలో కలవు.



బలహీన వర్గాలవారికి సామాజిక న్యాయం

1. **సామాజిక న్యాయం:** ప్రజలకు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని కల్పించి ప్రజా శ్రేయస్సును కాపాడుటం.
2. **బలహీన వర్గాలకు సామాజిక న్యాయం:** బడుగు బలహీన వర్గాల వారికి జీవనాధారం కల్పించడం; వారిని ఆర్థిక శోషణ నుండి నివారణ, విద్య మరియు ఆర్థికాభివృద్ధి మరియు వారికి న్యాయ పరంగా ఉచిత న్యాయ సహాయం అందించడం.
3. **మహిళా మరియు శిశుసంక్షేమం:** ఒకేరకమైన పనికి పురుషులకు సమానంగా స్త్రీలకు కూడా సమానవేతనం; మహిళలకు ప్రసవ సౌలభ్యం; పిల్లల శోషణను తగ్గించడం; పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరగటానికి సౌకర్యాలు మరియు వారికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించడం.



మహిళా మరియు శిశు సంక్షేమం



ఉచిత నిర్బంధ విద్య

@KTBS NOT TO BE REPUBLISHED

4. **కార్మిక సంక్షేమం:** కార్మికుల యోగక్షేమాలను చూసుకోవడం; కష్టపడి సంపాదించే హక్కు; సంపాదనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం; కార్మికులకు కనీస వేతనం కల్పించడం; మరియు వారిని పరిపాలనలో భాగస్వాములు చేయడం.



కార్మిక సంక్షేమం



అసహాయకులకు సహాయం


5. **నిస్సహాయులకు ఆశ్రయం:** వృద్ధులు, రోగులు మరియు నిరుద్యోగులకు జీవించడానికి ప్రభుత్వంనుండి సహాయం.

6. **అందరికీ సమాన న్యాయం:** భారతదేశ పౌరులందరికి సమానమైన చట్టాలను అమలుచేయడం.

7. **మధ్యపాన నిషేధం:** మధ్యపానం నుండి ఆరోగ్యం చెడిపోతుంది; కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారుతుంది. స్త్రీలపై శోషణ పెరుగుతుంది; మన రాజ్యాంగం మధ్యపానంను నిషేధించాలని రాష్ట్రప్రభుత్వాలకే మార్గ నిర్దేశనలు చేసింది.




మధ్యపాన నిషేధం



పశువులు–మనదేశ సంపద

8. **వ్యవసాయం మరియు పశుసంరక్షణ:** 'దేశం వ్యవసాయం మరియు పశు సంరక్షణను ఆధునిక మరియు వైజ్ఞానిక పద్ధతులలో సంరక్షించాలని తెలిపినది. ప్రత్యేకంగా ఆవులను సంరక్షించి మరియు ఉత్తమమైన ఆవులు మరియు దూడలు మరియు ఇతర పాలు ఇచ్చే మరియు భారమును మోసే పశువులను వధించుటను నిషేధించుటకు చర్యలు చేపట్టాలి' అని రాజ్యాంగంలో నిర్దేశించబడింది. ఈ విషయంలో కర్ణాటకలో కర్ణాటక గోహత్య నిషేధ చట్టం మరియు పశు సంరక్షణా చట్టం – 2020 [The Karnataka Prevention of Salutes and Preservation of Cattle Act-2020] అమలులోకి తీసుకు వచ్చింది.

NOT TO BE REPUBLISHED © KSBS



వ్యవసాయాభివృద్ధి



ఆధునిక వ్యవసాయం

9. **పరిసరాలు:** పరిసర సంరక్షణ మరియు అభివృద్ధి ఉదా: గనులనుండి, పరిశ్రమలనుండి వచ్చే కాలుష్యాలనుండి పరిసరాలను సంరక్షించడం.




పరిసరాల సంరక్షణా

10. **చారిత్రాత్మక స్మారకాల రక్షణ:** చారిత్రాత్మక స్థలాల సంరక్షణ ప్రభుత్వం యొక్క ముఖ్య కర్తవ్యం. ఉదా: బాదామి, బీదర్, బేళూరు, హళేబీడు, శ్రవణ బెళగోళ, సన్నతి, మైసూరు, హంపి, పట్టదకల్లు, విజయపుర మొదలైనవి.

11. **అంతర్జాతీయ శాంతి:** శాంతి భద్రతలను కాపాడుటలో దేశం కూడా భాగస్వామికావడం.

సామాజిక న్యాయం అంటే ఏమిటి? కులం, మతం, లింగ, భాష, వర్ణ, ప్రాంతీయత మరియు అంతస్థుల భేద భావం లేకుండా పౌరుందరికి రక్షణ కల్పించడం మరియు అందరిని సమాన దృష్టితో చూడటమే సామాజిక న్యాయం. వెనుకబడిన వర్గాల యోగక్షేమాలు, కనీస వేతనం, జీతపద్ధతి నిర్మూలన, పిల్లలపై శోషణ నిర్మూలన, స్త్రీలకు సమాన హక్కు మరియు గౌరవం మొదలైనవి సామాజిక న్యాయం కిందకు వస్తాయి.

© KTRS NOT TO BE REPUBLISHED



శోషణం

రాజ్యాంగం అనేక రకాలైన సలహాలు మరియు సూచనలను దేశానికి ఇచ్చింది. అయితే వాటిని ఉల్లంగిస్తే ప్రజలెవ్వరూ కూడా న్యాయాలయాలలో ఫిర్యుధులు చేయరాదు. (ఉదా: ఏడు దశాబ్దాలు గడిచిన కూడా కేంద్రప్రభుత్వం మధ్యపాన నిషేధం చట్టం తీసుకురాలేదు. ఈ సంధర్భంగా న్యాయస్థానాలలో ఫిర్యాదు చేయరాదు).

కార్యచరణం: రాష్ట్ర నిర్దేశక సూత్రాలు మనదేశంలో ఎంతవరకు అమలులోకి వచ్చాయి? ప్రస్తుతం వేర్వేరు రకాలైన శోషణలు జరుగుతూనే వున్నాయి. ఈ విచారణలో ఒక చర్చపోటిని ఏర్పాటు చేసి అందులో వచ్చిన అభిప్రాయాలను సంగ్రహించి జాబితా చేయండి.

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. రాష్ట్ర నిర్దేశన సూత్రాలు అనగానేమి?
2. మహిళా మరియు శిశు సంరక్షణకోసం రాజ్యాంగం రూపొందించిన నిర్దేశన సూత్రాలేవి.
3. రాష్ట్రనిర్దేశక సూత్రాలు వ్యవసాయం మరియు పశుసంరక్షణకు ఎక్కువ ఆవశ్యకతను ఇవ్వడం ఉద్దేశం ఏమి?
4. మధ్యపాన నిషేధం అమలు చేయుటకు రాష్ట్రాలకు మార్గదర్శనాన్ని ఎందుకు ఇవ్వడమైంది?

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

5. బలహీనవర్గాల వారికి సామాజిక న్యాయం.
6. మధ్యపాన నిషేధం.
7. చారిత్రక స్మారకాల సంరక్షణ.
8. పిల్లల విద్యా హక్కు మరింత పరిణామకారిగా చేయుటకు ఏమి చేయవచ్చు?

@KTBS NOT TO BE REPUBLISHED



కార్యాచరణలు:

- మీ చుట్టు ప్రక్కల సముదాయాలలో కనిపించే సామాజిక మరియు ఆర్థికంగా వెనుకబడిన వారిని గమనించండి. వాళ్ళెందుకు వెనకబడ్డారో అనే దాని గురించి సహవిద్యార్థులలో ఆలోచించండి.
- మధ్యపాన సేవనం మరియు మాదక పదార్థాల వాడకం వలన యువకుల మీద పడే దుష్పరిణామాలేవి? ఈ విషయాన్ని గురించి చర్చను ఏర్పచి అభిప్రాయాలను సంగ్రహించండి.
- పిల్లల హక్కులు పిల్లల సర్వతోముఖ్యాభివృద్ధికి అవసరమైనవి. వాటిని ఉల్లంఘిస్తే పిల్లల సహాయవాణి 1098 అనే సంఖ్యకు ఉచితంగా ఫోను చేయవచ్చు అని మీకు తెలిసిందే. ఈ విషయం గూర్చి ఒక చర్చాపోటిని ఏర్పాటు చేసి అభిప్రాయాలను సంగ్రహించండి.

@KIBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-19	మానవ హక్కులు, ప్రాథమిక హక్కులు మరియు విధులు

B4Q5U6

పాఠం పరిచయం

ఈ పాఠంలో మానవ హక్కుల అర్థం మరియు మహత్వాన్ని పరిచయం చేయడమైనది మరియు మనం రాజ్యాంగం భారతదేశ పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కులను మరియు విధులను ఈ పాఠంలో వివరించడమైనది.

సామర్థ్యాలు

1] మానవ హక్కులు అర్థం మరియు గొప్పతనాన్ని అర్థం చేసుకోగలరు.

2] స్వాభావిక హక్కులు మరియు ప్రాథమిక హక్కులకు గల వ్యత్యాసాన్ని తెలుసుకోగలరు.

3] పిల్లల హక్కుల మహత్వాన్ని తెలుసుకోగలరు.

4] భారతదేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అర్థం చేసుకోగలరు.

5] రాజ్యాంగంలో చెప్పబడిన పదకొండు ప్రాథమిక విధులను తెలుసుకొని, తమ జీవితంలో వాటిని సమర్థవంతంగా పాటించగలరు.

6] తమకున్న హక్కులను అనుభవించడానికి ఆటంకం కల్గితే, వాటిని తిరిగి అనుభవించడానికి పొందే మార్గం తెలుసుకోగలరు.

NOT TO BE REPUBLISHED © KTRSP

హక్కులు అనగానేమి?

'హక్కులు' అనగా పౌరులకు ఇవ్వాల్సిన అధికారం. అవి స్వాభావిక హక్కుల్లైనా కావచ్చు (ఉదా: జీవించే హక్కు, జీవ రక్షణ హక్కు). ఇది కాకపోతే 'న్యాయ సమ్మతమైన' హక్కుల్లైనా కావచ్చు. ఉదా: సమానత్వపు హక్కు, విద్యాహక్కు

మానవ హక్కులు

ప్రతియొక్క మనిషికి పుట్టినప్పటి నుండే సహజంగా కొన్ని హక్కులు అంతర్గతంగా ప్రాప్తిస్తాయి. జాతి, కులం, భాష, లింగం లేదా మరే ఇతర గుణం, స్వభావాలలో ఎన్నోరకాలైన భిన్నత్వం వున్నప్పటికి ఈ హక్కులనుండి ఎవరిని మినహాయించలేదు. మానవ ఉనికిలో భాగంగా ఈ హక్కులు మన జీవితాల్లో ఇమిడివున్నాయి. అటువంటి హక్కులు మరియు అవకాశాలను మానవ హక్కులు అని పిలువడం ద్వారా మానవ హక్కులకు సార్వత్రిక గుర్తింపు ఇవ్వబడింది.

మానవ హక్కుల పరికల్పనల ఆధారం:

ప్రపంచంలోని అన్ని తాత్విక దర్శనాలు మనిషి యొక్క ఔన్నత్యాన్ని ప్రకటించాయి. మానవుడు ప్రకృతి బిడ్డ. ప్రపంచంలోని అన్ని ఆచార వ్యవహారాలతో జీవిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవన విధానాన్ని రూపొందించుకున్నాడు. 'తనవలె ఇతరుల పట్ల కూడా ఉన్నతంగా నడుచుకుంటే కైలాసం అక్కడే కనపడుతుంది' అని సర్వజ్ఞుడు చెప్పిన మాటల వెనుక మానవ హక్కుల ప్రతిపాదన దాగి వుందని గమనించవచ్చు. అయితే మానవులు పరిణామం (వికాసం) చెందుతూ కొత్త కొత్త ఆవిష్కరణలను చేయడంతో స్వార్థం పెరగడం మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రతి మనిషి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం దోపిడీ, వివక్ష లేకుండా స్వేచ్ఛగా జీవించాలనే ఆకాంక్షను నెరవేర్చే మానవహక్కుల ప్రకటన వెలువడింది. హెరాల్డ్ జెలాస్కి ప్రకారం 'న్యాయపరమైన మానవీయ సామాజిక పరిస్థితులే మానవహక్కులు.

అంతర్జాతీయ మానవహక్కుల సార్వత్రిక ఉద్దేశం:

మానవ చరిత్రలో గతంలో వివిధ జాతులు మరియు మతాల మధ్య జరిగిన సంఘర్షణలతో అనేక సంఖ్యలలో మనుష్యులు బలయ్యారు. 20వ శతాబ్దంలో జరిగిన రెండు ప్రపంచయుద్దాలలో లక్షల మంది బూడిదయ్యారు. దాని కంటే ఎక్కువ సంఖ్యలలో ప్రాణాలు జీవనాన్ని కోల్పోవడం చరిత్ర యొక్క విపర్యాసం. ఇలాంటి సంఘర్షణలు, హింస, తారతమ్యాలను తొలగించాలనే లక్ష్యంతో స్థాపించబడిన ప్రపంచ (విశ్వ) సంస్థ ప్రపంచంలోని ప్రజలకు జీవించాలనే అవకాశాలను, మానవతా ప్రాతిపదికన జీవించేందుకు అవకాశాలను కల్పించడం కోసం 1948 డిసెంబర్ 10న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన రూపొందించ బడింది.

© KTDS NOT TO BE REPUBLISHED

మానవ హక్కుల మహత్వం:

1. వ్యక్తి యొక్క సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసానికి పూరకంగా ఉంటాయి.
2. గౌరవ ప్రదమైన జీవినానికి పునాది వంటివి.
3. మానవీయ మరియు న్యాయపరమైన సమాజ నిర్మాణానికి ప్రేరణగావున్నాయి.
4. అవి వ్యక్తి మరియు రాష్ట్రం మధ్య సామరస్య సంబంధాలకు మధ్యలో వారధిగావుంటాయి.
5. ప్రపంచ జీవితానికి జీవనాధారం.

మానవ హక్కులు

మానవ హక్కులలో పిల్లల హక్కులకూ అవకాశం కల్పించడమైంది. ప్రతియొక్క పిల్లవాడు నైసర్గికంగా కొన్ని సౌకర్యాలను పొందగలరు. ప్రతి పిల్లవాడు తన బాల్యజీవనాన్ని తల్లిదండ్రులతో గడపటం, శారీరక రక్షణ, ఆహారం, విద్య, ఆరోగ్యంలాంటి సౌలభ్యాలను పొందే హక్కును పొందుగలడు. అంతేగాక జాతి, కులం, మతం, వర్ణం మరియు వికలచేతన ఆధారంగా తారతమ్యం లేకుండా పిల్లలకు పౌరహక్కులను పొందివుంటారు. భారత రాజ్యాంగం 14 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తుంది. పిల్లలు చదువుకు దూరంగా వుండటం, సంపాదనలో పాల్గొనటం బాలల హక్కులకు భంగం కలుగుతుంది. బాలకార్మిక పద్ధతి కూడా మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. పిల్లలచే పని చేయటం వేతనం లేదా వేతనేతర పనులలో వుండటం అనునది బాల కార్మిక వ్యవస్థగా పరిగణించబడును. బాల కార్మిక పద్ధతి బాలల హక్కులకు వ్యతిరేఖం. అందువల్ల సా.శ. 1986లో బాల కార్మిక నిర్మూలన చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు 3నెలల నుండి సంవత్సరం వరకు జైలు శిక్ష, జరినామా లేదా రెండింటిని కూడా విధించవచ్చు.




మానవ హక్కుల సంరక్షణ

ఈ విధంగా మానవ హక్కులు మరియు పిల్లల హక్కుల రక్షణా ఉద్దేశాల కోసం స్థానిక లేదా ప్రాంతీయ స్థాయినుండి ప్రపంచస్థాయి వరకు కూడా మానవ రక్షణ హక్కులు కమీషన్‌లు స్థాపించబడి కార్య నిర్వహిస్తున్నాయి. పిల్లల హక్కుల సంరక్షణ కోసం 1098 అనే ఉచిత సహాయవాణి కలదు.

దీనితో పాటు జీవులన్ని ఉత్తమ జీవనాన్ని గడపటానికి మరియు సుస్థిరమైన పరిసరం అవసరం మరియు ఉత్తమమైన ఆరోగ్యం, నివాసం, ఆహారం, నీరు మరియు పారిశుద్ధం యొక్క భద్రతతో పాటు సమగ్రమైన పర్యావరణాన్ని సంరక్షించడం కూడా మానవహక్కుల పరిరక్షణ అని ఐక్యరాజ్యసమితి 2012లో ప్రకటించి, దానిని అమలు చేయడం కూడా ప్రపంచదేశాల ప్రముఖ జవాబుదారితనం మరియు బాధ్యత అని ప్రకటించింది.

NOT TO BE REPUBLISHED

ప్రాథమిక హక్కులు

ప్రాథమిక హక్కులు అనగా రాజ్యాంగంలో పేర్కొనబడిన మరియు రక్షించదగిన హక్కులు. ఇవి పౌరులకు కల్పించబడిన రాజ్యాంగ హక్కులైనాయి. వీటిని ఎవరూ కూడా ఉల్లంఘించరాదు.

వ్యక్తి వికాసానికి మరియు దేశ అభ్యుదయానికి కొన్ని స్వాతంత్ర్యాలు మరియు ప్రాథమిక హక్కులు అనివార్యం. అందువలన రాజ్యాంగం పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులను కల్పించింది.

కర్ణాటక ప్రభుత్వం లింగబేధంలేని అల్పసంఖ్యాతర సూత్రాన్ని అములలోకి తెచ్చాయి.

భారతదేశ రాజ్యాంగం పౌరులందరికి ఆరు ప్రాథమిక హక్కులు కల్పించడమైంది. అవి

1. సమానత్వపు హక్కు
2. స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కు
3. పీడనాన్ని నిరోధించే హక్కు
4. మత స్వాతంత్రపు హక్కు
5. సాంస్కృతిక మరియు విద్యావిషయపు హక్కు
6. రాజ్యాంగ పరిహారపు హక్కు

1. సమానత్వపు హక్కు:

రాజ్యాంగం ముందు అందరూ సమానులే, ఎవరూ కూడా రాజ్యాంగం ముందు అతీతులు కారు; మరియు సమానమైన రక్షణ లభించాలనే అంశాలు సమానత్వపు హక్కులో కలవు.



చట్టం ముందు అందరు సమానులే

NOT TO BE REPUBLISHED @KTBS

కుల, మత, ధర్మం, లింగ బేధం, పుట్టిన స్థళం మొదలైన వాటి ఆధారంగా ప్రభుత్వం పక్షపాతం చూపించరాదు. అంగడి, హోటల్ మరియు వినోదభరితమైన స్థళాలలో ప్రవేశానికి ఎవ్వరిని నిరోధించే అధికారం లేదు; ప్రభుత్వ స్థళాలోని బావులు, చెరువులు, రహదారులు మరియు విరామ స్థళాలను ఉపయోగించుటలో ఎలాంటి నిర్భందం లేదు. ప్రభుత్వ ఉద్యోగం లో చేరుటకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉంది. ప్రభుత్వ పూజా స్థలాలలో ఆయా మతధర్మాల వ్యక్తులు వెళ్ళి ప్రార్థనను చేయుటలో అడ్డుకోవడం చేయరాదు. సమానత్వపు హక్కులో భాగంగా లింగబేధం లేకుండా అల్ప సంఖ్యాతర హక్కులను గౌరవించే చట్టాలను అమలులోకి తెచ్చింది. ఉదాహరణక్కు భారత ప్రభుత్వం 2019లో లింగబేధం లేని అల్ప సంఖ్యాతర సంరక్షణ చట్టం మరియు కర్ణాటక ప్రభుత్వం లింగభేధంలేని అల్పసంఖ్యాతర చట్టం –2017లో అమలు చేశాయి.

2. స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కు:

రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ హక్కు ఈ విధంగా ఉన్నది.

1. వాక్ స్వాతంత్ర్యం మరియు భావ ప్రకటన చేసే స్వేచ్ఛ.
2. శాంతియుతంగా సభా సమావేశ మయ్యే స్వేచ్ఛ.
3. సంఘాలను స్థాపించే స్వేచ్ఛ స్వాతంత్ర్యం.
4. పరిమితులు లేకుండా దేశమంతటా తిరిగే స్వాతంత్ర్యం.
5. భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే స్వాతంత్ర్యం.
6. ఏదైనా ఉద్యోగం, వృత్తి, వ్యాపారం, వ్యవహారం చేసే స్వేచ్ఛ.



వాక్ స్వాతంత్ర్యం

© DIKTRS NOT TO BE REPUBLISHED

కార్యాచరణం: ప్రజా ప్రభుత్వ వ్యవస్థలో వాక్ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమైనది అనే అంశంపై సెమినార్ నిర్వహించి అభిప్రాయాన్ని సేకరించండి.

స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అయినప్పటికీ దానిని మనసుకు నచ్చినట్లు వినియోగించుకో కూడదు. కొన్ని సంధర్భాల్లో వ్యక్తి స్వేచ్ఛ పై ఆంక్షలు విధించవచ్చని రాజ్యాంగం పేర్కొంది. ఉదా: మీరు వాక్ స్వాతంత్ర్యం ఉందని ఇతరుల గురించి ఇష్టానుసారం మాట్లాడకూడదు.

3. పీడనాన్ని నిరోధించే హక్కు:


పేదలు మహిళలు మరియు బలహీనులను పీడించరాదని మరియు దోపిడీ చేయరాదని ఈ హక్కు యొక్క ఉద్దేశ్యం. వీటిని నిరోధించెందుకు కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు అనేక చట్టాలను రూపొందించాయి. ఉదాహరణకు – బానిస పద్ధతి నిషేదించ బడింది. మైనింగ్, బీడి తయారి, బాణసంచా వంటి ప్రమాదకరమైనపనులలో బాల కార్మికులను నిషేధించబడింది. ప్రభుత్వం బాల కార్మికులను నిషేదించింది. పిల్లలకు పద్నాలుగు సంవత్సరాల వరకు నిర్భంధ ఉచిత విద్య జరగాలి. మహిళలు మరియు పిల్లల దొంగరవాణాను నిషేధించబడింది.

@KTBS NOT TO BE PUBLISHED



బాల కార్మికులను ప్రభుత్వం నిషేదించింది

4. **మత స్వాతంత్ర్యపు హక్కు:** భారత ప్రజలు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు, అనుసరించే స్వాతంత్రాన్ని కల్గి ఉంటుది. క్రమ శిక్షణ, నీతి మరియు పరిశుభ్రత మరియు ఇతర నియమాలకు అనుగుణంగా మతాన్ని ఆచరించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. బలవంతంగా, మోసపోయి మరియు ఆవేశంతో మతం మారకూడదని రాజ్యాంగం పేర్కొన్నారు.



మతస్వాతంత్ర్యం

5. **సాంస్కృతిక మరియు విద్యావిషయపు హక్కు:**

మతం మరియు భాషా అల్పసంఖ్యాకుల ప్రయోజనాలను రక్షించడం ఈ ప్రాథమిక హక్కు యొక్క ఉద్దేశం. ఎవరైనా ప్రజలు తమ భాష, లిపి మరియు సంస్కృతిని రక్షించే హక్కును కల్గిఉంటారు. అల్పసంఖ్యాకులకు విద్యాసంస్థలను స్థాపించి పరిపాలించే హక్కుకలదు. అయితే భాషా మరియు ధార్మిక అల్ప సంఖ్యాకుల విద్యా సంస్థలు దేశ నియమాలకు అనుగుణంగా ఉండాలి.



సాంస్కృతిక మరియు విద్యా హక్కు

© @KTBS NOT TO BE REPUBLISHED

6. రాజ్యాంగ పరిహారపు హక్కు:

ప్రాథమిక హక్కులకు భంగం కల్గినపుడు ప్రజలు (పౌరులు) న్యాయస్థానాలకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ హక్కును 'రాజ్యాంగ పరిహారపు హక్కు' అంటారు.

ప్రాథమిక హక్కులకు ఉల్లంఘన జరిగినపుడు అన్యాయానికి లోనైన వ్యక్తి నేరుగా హైకోర్టులకు లేదా సుప్రీం కోర్ట్‌లలో పరిహారం కోసం ఫిర్యాదు చేయవచ్చు. ప్రాథమిక హక్కులకు సంబంధించి హైకోర్టు లేదా సుప్రీం కోర్టులలో వేసే అర్జిలను **'రిట్ అర్జి'** అంటారు.

ప్రాథమిక విధులు

ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకే నాణేనికి రెండు ముఖాల లాంటవి. 'కర్తవ్యం' అనేది తన దేశం పట్ల వ్యక్తి చేయాల్సిన బాధ్యత. ప్రజలు తమ ప్రాథమిక విధులను స్వయం స్ఫూర్తితో నిర్వహిస్తే దేశం అభివృద్ధి చెందడం సులభం.

రాజ్యాంగంలో పదకొండు ప్రాథమిక విధులను పొందుపరిచారు. అవి విధంగా ఉన్నాయి.

1. రాజ్యాంగం, జాతీయ జెండా మరియు జాతీయ గీతాన్ని గౌరవించడం.
2. స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ఉన్నత అదర్శాలను పాటించడం.
3. భారత దేశ ఐక్యతను కాపాడటం
4. మాతృ భూమిని రక్షించడం.
5. మన మందరం సోదరులమనే (అన్న దమ్ములు) అభిప్రాయాన్ని పెంపొందించుకోవడం.
6. మన సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్యం మరియు చారిత్రక కట్టడాలను పరిక్షించడం.
7. సహజ పర్యవరణాన్ని రక్షించడం మరియు అభివృద్ధి చేయటం.
8. శాస్త్రియ వైఖరీ మరియు సంస్కృతిని అభివృద్ధి చేయడం.
9. ప్రజా ఆస్తులను పరిరక్షించడం మరియు హింసను త్యజించడం.
10. వ్యక్తిగతంగా మరియు సామూహికంగా అభివృద్ధి కార్యక్రమాలలో ప్రావీణ్యతను పొంది దేశ ప్రగతికి శ్రమించడం.
11. 6 నుండి 14 సంవత్సరాల మధ్యగల పిల్లలకు విద్యను అందించడానికి తల్లిదండ్రులు లేదా మార్గదర్శకులు విద్యను కల్పించుటకు అవకాశం కల్పించాలి.



రాజ్యాంగం, జాతీయ జెండా మరియు జాతీయ గీతాన్ని గౌరవించడం



దేశ రక్షణ

WALK TO BE REPUBLISHED @KTBS



పర్యావరణ పరిరక్షణ



మనమందరం భారతీయులు

కార్యచరణం: 'పర్యావరణ పరిరక్షణలో నేటి విద్యార్థుల పాత్ర' అనే పేరుతో ఒక చర్చను నిర్వహించండి అభిప్రాయాలను సేకరించండి.

ప్రజలు తన విధులను నిర్వర్తించపోతే, ప్రభుత్వం దానిని కోర్టులో ప్రశ్నించదు. అయితే దేశంలోని పౌరులందరూ స్వయం స్ఫూర్తితో ప్రాథమిక విధులు నిర్వర్తించాలి.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. హక్కు అనగా _____.
2. ప్రాథమిక హక్కులు _____ కలవు.
3. _____ లో బాల కార్మిక నిషేధ చట్టం అమలులోకి వచ్చింది.
4. మన భాష-సంస్కృతిని రక్షించుటకు మనకు _____ హక్కు అవకాశం ఇచ్చింది.

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

5. మానవ హక్కులు అనగానేమి?
6. బాలల హక్కులను పట్టి చేయండి.

7. ప్రాథమిక హక్కులు అంటే ఏమిటి? అవి ఏవి?

8. మనం ప్రాథమిక విధులను స్వయం స్ఫూర్తితో ఎందుకు నిర్వర్తించాలి?

9. సమానత్వపు హక్కు ఏమిటి?

10. సామాజిక మరియు ఆర్థిక దోపిడీ ఎలా జరుగుతుంది? ఉదాహరణలు ఇవ్వండి.

11. ఏవైన మూడు ప్రాథమిక విధులను పేర్కొనండి.

III. గుంపులలో చర్చించి సమాధానమివ్వండి.

12. ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యత.

13. పాఠశాలలో ఆవరణంలో విద్యార్థుల చేయాల్సిన విధులు.

14. మానవ హక్కుల మహత్వం.

15. సమాచార హక్కు.



కార్యాచరణలు:

- ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధుల గురించి విద్యార్థలచే. ఒక ట్రెండు నిమిషాల ప్రసంగం చేయించండి.
- ప్రజలు ప్రాథమిక విధులను పాటించకపోవడం గురించి విద్యార్థులనుండి మాట్లాడించండి. (గ్రామాలలోగల చెరువులలోని వ్యర్థాలను విసిరేయటం; ప్రాచీన కోటలలోని రాళ్ళను ఒక్కొక్కటే తొలగించడం, ఓటు హక్కును వినియోగించుకోక పోవడం.)

© KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-20	జాతీయ సమైక్యత

M6J6I2

పాఠం పరిచయం

ఈ పాఠంలో జాతీయ సమైక్యత, భారతదేశ వైవిధ్యత, భిన్నత్వంలో ఏకత్వం మరియు జాతీయ సమైక్యత గురించి పరిచయం చేయడమైంది మరియు జాతీయ సమైక్యతను వృద్ధిచేసే అంశాలు, అవరోధాల గురించి చర్చించడమైనది.

సామర్థ్యాలు

1] జాతీయ సమైక్యతను ఆర్థం చేసుకోగలరు.
2] జాతీయ సమైక్యత ప్రాముఖ్యతను అభినందించగలరు.
3] భారతదేశ వైవిధ్యతను తెలుసుకొని గర్వపడగలరు.
4] భిన్నత్వంలో ఏకత్వం యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకోగలరు.
5] జాతీయ సమైకత్య మరియు వృద్ధి చేసే అంశాలను గుర్తించగలరు.

© KTBS NOT TO BE REPUBLISHED

జాతీయ సమైక్యత అర్థం: జాతీయ సమైక్యత అనగా ఒకరు మరొకరి గురించి లేదా ఒక జాతివారు మరొక జాతి గురించి ద్వేషం, అసూయ మరియు పక్షపాతం చూపించకుండా దేశంలోని ప్రజలందరూ ఒకటే అనే భావనను కలిగివుండటం.

మరొకరిని గౌరవించడం మరియు ఒకరికొకరు సౌహార్దత (సౌదర భావం)తో వుండటం. మనమందరం ఒక దేశ కుటుంబ సభ్యులనే భావనను కల్గివుండటం. కులం, మతం, జాతి, లింగ, తెగలు మొదలైన తారతమ్యం లేకుండా ఒకదేశంలోని ప్రజలందరూ ఒకటే అనే భావనను ఏర్పర్చడమే జాతీయ సమైక్యత.

ఒక పటిష్టమైన దేశ నిర్మాణానికి ఇలాంటి భావనలన్నింటిని అందరిలో కల్పించడం అవసరం. భారతీయులందరూ ఒకటే అనే భావనను బలపరచడమే జాతీయ సమైక్యత.

ప్రాముఖ్యత: ఒక దేశంలోని ప్రజలలో ఐక్యతను ఏర్పర్చటానికి సమైక్యత అవసరం. దేశ ప్రయోజనాలను సాధించుటకు, అభివృద్ధి చేయుటకు దేశంలోని ప్రజలందరూ ఒకటే అనే భావనను వృద్ధి చేయుటకు సమైక్యత అవసరం ఉన్నది. సమైక్యత దేశ సమగ్రత, సోదర భావం మరియు సమానతకు ప్రముఖంగా ప్రేరణ అగును.

భారతీయ వైవిధ్యం: భారతదేశం వేర్వేరు విభిన్నలతో కూడిన దేశం. వివిధ రకాల సహజ వైవిధ్యం, జీవవైవిధ్యం మరియు ప్రజల జీవనవైవిద్యంలో కూడివుంది.

భౌగోళిక వైవిధ్యం: భారతదేశంలో పలు ఎత్తైన పర్వతశ్రేణులు, అతిపొడవైన నదులు మరియు విశాలమైన మైదానాలు కలవు. అంతేగాక అత్యంత చలి మరియు వేడి ప్రదేశాలు కలవు. మండే ఎడారి భూమివుంది. అరణ్యాలు, చల్లని సరోవరాలు, పైనుండి కిందకు దూకే జలపాతాలు, మనస్సును ఆహ్లాదపరిచే తీరప్రాంతాలు, వందల చిన్న చిన్న ద్వీపాలు ఇవి మనకు ప్రకృతి ప్రసాదించిన అద్భుతాలు.

జీవ వైవిద్యం: భారతదేశంలో అపారమైన జీవవైవిధ్యం కలదు. ప్రపంచంలో ఇలాంటి జీవవైవిద్యాలు గల దేశాలు కొన్ని మాత్రమే కలవు.

ఇప్పటివరకు 47,000 కంటె ఎక్కువుగా సస్యరకాలను గుర్తించి వర్ణించడమైంది. దేశంలో సుమారు 90,000 రకాలైన వన్యప్రాణులు గలవు. వాటిలో 1232 రకాలైన పక్షి జాతులు మరియు 2,546 రకాలైన చేపజాతులు కలవు. వర్ణమైన జీవ వైవిధ్యం భారతదేశ అమూల్యమైన ఆస్థి.

ప్రజల వైవిద్యం: విశాలమైన భారతదేశంలో వివిధ రకాలైన సముదాయానికి చెందిన ప్రజలున్నారు. వారి రూపం, శరీరాకృతి, భాష, వేషభూషణ, ఆహారం, పద్ధతులు, ఆచార వ్యవహారాలు, మత ధర్మాలు రకరకాలుగా వున్నాయి. మన జనజీవన సౌందర్యాన్ని కళ్ళారా చూడాలంటే భారతదేశాన్ని చుట్టి తిరగిరావాలి.

భిన్నత్వంలో ఏకత్వం: విభిన్న భాషలు, సంస్కృతులు, మతాలను విశ్వసించే వ్యక్తుల సమ్మిళిత సమాజం జీవన విధానాన్ని బహు సంస్కృతి లేదా భిన్నత్వం అని పిలువబడుతుంది. భారతదేశం వైవిధ్యభరితమైన దేశంగా, 2023 ఏప్రిల్ 21న ప్రకటించబడిన United Nations Population Fund ఐక్యరాజ్య సమితి జనాభా నిధి నివేదిక ప్రకారం 2023 మధ్యభాగంలో అతి ఎక్కువ జనాభా కలిగిన దేశంగా చైనాను వెనకు నెట్టి ప్రపంచ జనాభాలో మొదటి స్థానాన్ని ఆక్రమించింది. భౌగోళికంగా కూడా భిన్నత్వాన్ని పొందిన దేశం. ప్రతి యొక్కరూ కూడా తమ ఇష్టమైన మతాన్ని అనుసరించవచ్చు. ప్రాంతీయ భాషలలో, సామాజిక జీవనంలో వ్యత్యాసం వుండవచ్చు. ఆవిధంగా భారతదేశంలో ఈ విధమైన వైవిధ్యాలతో నివసించే

NOT TO BE REPUBLISHED @KTBS

ప్రజలందరూ కూడా ఐకమత్యంతో వుండటం వలన భిన్నత్వంలో ఏకత్వాన్ని కనబరచవచ్చు. వివిధ భాష, సంస్కృతి, మతాలలో విశ్వాసం వుంచుకొని బహు సంస్కృతి గల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. వేర్వేరు మతాలు గల మనదేశంలో ప్రతి పౌరుడు తనకు ఇష్టమైన మతాన్ని అనుసరించవచ్చు. ఈ అనేక వైవిధ్యాలతో ఒక దేశంలో నివసించే ప్రజలు ఐకమత్యంలో వుండటం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడవచ్చు. భిన్నత్వం అనునది మన రాజ్యాంగం ద్వారా ఆమోదించబడింది. భిన్నత్వం ఐక్యతకూ ఏనాడూ ప్రాణాంతం కాదు, పరిపూరకమైనది.

భారతదేశంలో ఏకత్వాన్ని ప్రోత్సాహించే అంశాలు:

1. **లౌకికత్వం:** భారతదేశం ఒక లౌకిక రాజ్యంగా, సర్వధర్మ సమానత్వాన్ని కలిగివుంది. అందువలన ఇది దేశ ఐక్యతను ప్రోత్సాహిస్తుంది.
2. **ప్రజాప్రభుత్వం:** భారతదేశం ఒక ప్రజాప్రభుత్వ దేశం. ఇక్కడ జాతి, ధర్మం, మతం –ఆచరణలలో భేద–భావం చేయరాదు మరియు స్త్రీ–పురుషులు అనే భేదం లేకుండా అందరికి ఓటుహక్కు కల్పించాలనే తత్వాన్ని రాజ్యాంగం అంగీకరించినది. ఈ అంశం దేశ ఐక్యతకు పూరకమైనది.
3. **జాతీయ పండుగలు:** మన జాతీయ పండుగలను భారతీయులైన మనమందరం కూడా కలసిమెలిసి ఆచరించడం వలన ఇది జాతీయ సమైక్యతను తోడ్పడుతుంది.
4. **మన జాతీయచిహ్నాలు:** మన జాతీయ చిహ్నాలైన జాతీయ చిహ్నం, జాతీయ గీతం, జాతీయ జెండా, జాతీయ పుష్పం, జాతీయ పక్షి మరియు జాతీయ జంతువు మొదలైన వాటన్నింటిని మనమందరం ఒకటే అని గుర్తించుటకు సహాయపడును.
5. **పరస్పర సహకారం:** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఉమ్మడి లక్ష్యాల ద్వారా పనిచేస్తాయి. దేశంలోని ప్రతిభాగం కూడా మరొక భాగం మీద ఆధారపడును. ఈ అంశం కూడా మన మందరం ఒకే దేశంనకు చెందిన వారని సూచిస్తుంది.

ఇవేకాకుండా ఇతర అంశాలైన నైసర్గిక అంశాలు, రవాణా సదుపాయం, సమూహ మాధ్యమాలు, వేర్వేరు రకాల సంస్కృతి, ప్రాంతీయత, మతం, భాషలు మొదలైనవన్ని వేర్వేరుగా వున్నప్పటికి దేశంలోని ప్రజలందరూ సమానమని ఒకే ఐకమత్యంతో వుంటారని చెప్పవచ్చు.

@KTPS NOT TO BE REPUBLISHED

జాతీయ సమైక్యత అవరోదాలు:

1. **కులతత్వం:** కులతత్వం అనగా ఇతర మతాల విరుద్ధంగా తమ మతంను గర్వంగా చెప్పడం. తమ కులమే ఇతర కులాల కన్నా శ్రేష్టమని చెప్పడం కులతత్వం. కులతత్వం ఐక్యతకు అవరోధం. నేడు కులతత్వం అన్ని రంగాలలోను ఆవరించింది కులతత్వం వలన సంకుచిత భావన పెరుగుతుంది. ఆ విధంగా దేశ ఐక్యతకు తత్వం ఒక అవరోధం.

2. **మతతత్వం:** మత ఆధిపత్యం కోసం సంఘర్షణలకు దిగడం, హింసాచారులలో పాల్గొనడం మతత్వం.. మతతత్వం శాంతి యుతన్ని తగ్గిస్తుంది. దీని వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతుంది. అంతేగాక ఇది వ్యక్తుల మధ్య స్నేహన్ని కూడా నాశనం చేస్తుంది. వివిధ మతాల ప్రజల మధ్య అనుకూలతలను లేకుండాచేసి దేశ ప్రగతికి ఆటంకం కలిగిస్తుంది.

3. **ప్రాంతీయవాదం:** జాతీయవాద అవరోధమైన మరో అంశం ప్రాంతీయవాదం. ఒక వ్యక్తి తన సొంత ప్రాంతం పట్ల విదేయుత మరియు సంకుచిత భావాలు కల్గివుండటమే ప్రాంతీయ వాదం. రాజ్యాంగం ప్రకారం మనది వివిధ రాష్ట్రాల సమాఖ్య వ్యవస్థ. అందువలన ప్రాంతీయ భాష, సంస్కృతి పరిపాలనల ఉనికి ముఖ్యం. అందువలన దేశ సమైక్యతకు ఆటంకం కల్గించే ప్రాంతీయవాదం ఆరోగ్యకరమైనవి కావు. మనమందరం భారతీయులం, తరువాత ఒక రాష్ట్రానికి లేదా భూభాగానికి చెందినవారని మనం మొదట తెలుసుకోవాలి. ప్రాంతీయవాదం ప్రత్యేకం గావుండరాదు. అపుడు అది జాతీయ సమైక్యతకు తీవ్ర అవరోధం అవుతుంది. ప్రాంతీయ అసమానతలను అధికమించే అవకాశాలు రాజ్యాంగంలో కలవు. ఈ నేపథ్యంలో మన ప్రాంతీయ అసమానతల నివారణ కోసం కళ్యాణ కర్ణాటక 371(జె) కు గుర్తింపును, తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించారనే విషయాన్ని గుర్తించదగినది.

జాతీయ సమైక్యతను అవరోధంగావున్న కులతత్వం, మతతత్వం, మరియు ప్రాంతీయ వాదాలను అధికమించడం ద్వారా జాతీయ సమైక్యతను వృద్ధిచేయవచ్చు.

NOT TO BE REPUBLISHED © KTBS

అభ్యాసాలు

I. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

1. జాతీయ సమైక్యత అనగానేమి?
2. బహు సంస్కృతి అనగానేమి?
3. భారతదేశంలో ఐక్యతకు దోహదపడే అంశాలు ఏమిటి?
4. కులతత్వం అనేది జాతీయ సమైక్యతకు అవరోధం చర్చించండి.

II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.

5. జాతీయ సమైక్యతను సాధించడానికి ఏఏ నిర్ధిష్టమైన చర్యలు తీసుకోవచ్చు?



కార్యాచరణం:

❋ ప్రస్తుతం నేటి భారతదేశంలో సమైక్యత పరంగా చాలా సమస్యలు ఉన్నాయి. దానికి గల కారణాలు ఏమి? దాన్ని ఎలా పరిష్కరించాలి? దేశంలో సమైక్య తను ఏ విధంగా పెంపొందిచగలం? ఒక చర్చను నిర్వహించి సూచనల జాబితాను తయారు రాయండి.

©SCERT
NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-21	జాతీయ చిహ్నాలు మరియు జాతీయ దినోత్సవాలు

D7I8P9

పాఠం పరిచయం

ఈ పాఠంలో జాతీయ చిహ్నాలు, మన జాతీయ జెండా, జాతీయ జెండా ప్రత్యేకత, జాతీయ జెండా నిబంధనలు, జాతీయ చిహ్నం, జాతీయ గీతం, జాతీయ ముద్ర, జాతీయ జంతువు, పక్షి మరియు పుష్పం, జాతీయ పండుగలు మరియు దినోత్సవాల గురించి పరిచయం చేయడమైంది.

సామర్థ్యాలు

1] జాతీయ జెండా యొక్క ప్రత్యేకతను అర్థం చేసుకోవడం.

2] జాతీయ చిహ్నం యొక్క వివరాలను మరియు ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మరియు ప్రశంసించడం.

3] జాతీయ గీతం యొక్క నేపథ్యం మరియు ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

4] జాతీయ పండుగలు మరియు దినోత్సవాల ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

జాతీయ చిహ్నాలు:

సాధారణంగా ఒక దేశం సంస్కృతి మరియు వారసత్వం ప్రత్యేకతను ప్రతిబింబించే కొన్ని చిహ్నాలను ఉపయోగిస్తుంది. వాటిని జాతీయ చిహ్నాలు అంటారు.

ముఖ్యంగా జాతీయ జెండా మరియు జాతీయ చిహ్నం ఒక దేశం యొక్క జాతీయ చిహ్నాలు ప్రతి దేశానికి ఒక జాతీయగీతం వుంటుంది. ఆ విధంగా భారతదేశానికి కూడా తనదే అయిన జాతీయ గీతం కలదు. భారతదేశానికి జాతీయ జంతువు, జాతీయ పక్షి మరియు జాతీయ పుష్పం ఉన్నాయి. ఇవి పౌరులలో దేశభక్తి మరియు సమైక్యతను పెంపొందించుటకు సహాయపడతాయి.

మన జాతీయ జెండా:

జెండా అనేది దేశ చిహ్నం. జాతీయ జెండా స్వాతంత్ర్యం, దేశభక్తి ఐక్యత మరియు విధేయతకు చిహ్నం. సంభంపై జెండా ఎగిరినప్పుడు ప్రతి పౌరుడి హృదయం ఉప్పొంగిపోతుంది.

స్వతంత్ర భారత త్రివర్ణ పతాకం వర్ణన:

మన జాతీయ జెండా మూడు రంగులతో కూడిన ఉంది. పైన కాషాయం రంగు, మధ్యలో తెలుపు మరియు దిగువన ముదురు ఆకుపచ్చ రంగులు వున్నాయి. తెలుపు రంగు మధ్యలో నీలం రంగులో చక్రంవుంది. చక్రంలో ఇరువైనాలుగు గీతలు ఉన్నాయి. చక్రం వ్యాసం తెల్లటి పట్టి వెడల్పు అంతా మాత్రమే ఉంటుంది.

జాతీయ జెండా దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. దీని పొడవు వెడల్పుల నిష్పత్తులు 3:2 గా ఉంటాయి. మూడు రంగుల వెడల్పులు సమాన ప్రమాణం కలిగి ఉంటాయి. జెండా యొక్క వస్త్రం నూలు లేదా పట్టులలో ఏదైనా ఒకటి ఉండాలి మరియు అది చేతితో పట్టుకోనే విధంగా వుండాలి. దాని దారం చేతితోనే తయారు చేయబడి ఉండాలి.

జాతీయ జెండా ప్రత్యేకత:

మన జెండా రంగులు వేటిని చెబుతున్నాయి? కాషాయరంగు నిస్వార్థత మరియు త్యాగాన్ని సూచిస్తే, తెలుపు సత్యం, శాంతి మరియు స్వచ్ఛతను సూచిస్తే, ఆకు పచ్చని రంగు సస్యశ్యామలమైన భూమి యొక్క సంకేతం; వ్యవసాయ, పరిశ్రమల శ్రేయస్సుకు చిహ్నం. చక్రం సార్‌నాథ్‌లోని అశోక ధర్మ స్తంభంలోగల చక్రం యొక్క ప్రతిరూపమైనది. అశోక చక్రం 'ధర్మచక్ర' మైనది. అంతేగాక ఇది నిరంతర చలనానికి మరియు ప్రగతికి కూడా ప్రతీక.



జాతీయ జెండా

© SCERT NOT TO BE REPUBLISHED

జాతీయ జెండా నిబంధనలు

- జెండా చిరిగిపోకూడదు, మలినం కాకూడదు.
- ఎల్లప్పుడూ కాషాయం రంగు పై భాగంలో వుండేటట్లు ఎగరవేయాలి.
- జాతీయ జెండా ఎత్తుకు మరే ఇతర జెండాను ఎగిరి వేయకూడదు.
- స్తంభం చివరి తుది వరకు జెండావుండాలి.
- ఎల్లప్పుడు సూర్యోదయం తర్వాత జెండాను ఎగరవేయాలి, సూర్యాస్త సమయానికి ముందు జెండాను దించి మడచి పెట్టాలి.
- జాతీయ సంతాపాన్ని జరిపే సందర్భంలో జెండాను సగం ఎత్తుకు ఎగరవేయాలి.
- జెండాను కుడి చేతితో పట్టుకొని నడవాలి.
- జెండాను నేలకు తాకించరాదు.
- ప్లాస్టిక్ జెండాను ఉపయోగించరాదు.

మన జాతీయ గీతం (Our National Anthem)

'జనగణమన' భారతదేశ జాతీయ గీతం. ఇది 1911లో బెంగాలీ భాషలో **రవీంద్రనాథ్ ఠాకూర్** రాశారు. ఇది ఐదు చరణాలలోని మొదటి చరణాన్ని మాత్రమే భారత రాజ్యాంగ సభా 24 జనవరి, 1950న జాతీయ గీతమని గుర్తించింది. పాట పాడేందుకు కావాల్సిన వ్యవధి 52 సెకన్లు. అయితే కొన్ని సందర్భాల్లో పాటలోని మొదటి మరియు చివరి నాలుగు ఫంక్తులు మాత్రమే పాడతారు. దీనికి సుమారు 20 సెకెన్లు పడుతుంది.

జాతీయ గీతాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం. దీనిని అగౌరవ పరచడం, అది పాడేటప్పుడు అడ్డగించడం చట్ట శాసనం ప్రకారం శిక్షార్హ నేరం.


జాతీయ గీతాన్ని ఆలపించేటప్పుడు విదేయతో నేరుగా నిలబడాలి.

ఉచ్చారణలో తప్పులు లేకుండా పాడాలి.

మన జాతీయ గేయం (Our National Song)

రాజ్యాంగంలో జాతీయ గీతంకు సమానమైన స్థానంగా మారిన గేయంగా 'వందేమాతరం' స్థానం పొందినది. 'వందేమాతరం' పాటను ప్రముఖ గేయ రచయిత **'బంకిం చంద్ర చటర్జీ'** రాశారు. ఆయన రాసిన 'ఆనందమఠ్' నవలలోని ఈ పాట స్వాతంత్ర్య పూర్వమే జాతీయ గీతం తరువాతి స్థానాన్ని పొందినది. ఇది భరతఖండంలో మాతృభూమి ప్రేమను, దేశ రక్షణకోసం ప్రజలు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, తమ చివరి శ్వాసవరకు 'వందేమాతరం' అని పాడారు.

మన జాతీయ చిహ్నం



జాతీయ చిహ్నం

మన జాతీయ చిహ్నాన్ని ఒక్కసారి చూడండి. ఇది సార్‌నాథ్ అశోకుని శిలా స్తంభం యొక్క బోధి (పైభాగం) యొక్క రూపాంతరం. ఉపరితలంలో సింహాలు వున్నందు వల్ల 'సింహం బోధి' అని పిలుస్తారు. సార్‌నాథ్‌లోని సింహం బోధి మన చిహ్నం లేదా ముద్ర. మూల శిల్పంలో, నాలుగు సింహాలు నాలుగు దిక్కులలో ఒక దానికొకటి వెనుకకు వీపువుంచి మరియు ఒక పీఠం పై నిలబడి నట్లు ఉన్నాయి. పీఠం గుండ్రంగా ఉంటుంది. దాని నాలుగు దిక్కులలో ప్రతి దానికి ఒక చక్రం ఉంటుంది. ఆ చక్రాల మధ్య ఏనుగు, ఎద్దు, గుర్రం మరియు సింహాల చిత్రం ఉంటుంది. పీఠం లోని చక్రాన్ని, 'ధర్మ చక్రం' అని కూడా అంటారు. మన జెండా యొక్క తెల్లటి పట్టీ మధ్యలో ఇదే చక్రం చిహ్నం ఉంటుంది.

© KTPS NOT TO BE REPUBLISHED

భారత ప్రభుత్వం మన జాతీయ చిహ్నాన్ని, జనవరి 26, 1950న ఆమోదించింది. చిత్రంలో మూడు సింహాలు మాత్రమే కనిపిస్తుంటాయి. పీఠం క్రింద ఉపనిషత్తు వాక్యమైన 'సత్యమేవ జయతే' (సత్యమే గెలుస్తుంది) అను ముండకోపనిషత్తు వాక్యం ఉంది.

జాతీయ జంతువు, పక్షి మరియు పువ్వు

పులి మన జాతీయ జంతువు. నెమలి భారతదేశపు జాతీయ పక్షి. తామర పువ్వు మన జాతీయ పుష్పం.



జాతీయ జంతువు పులి



జాతీయ పక్షి నెమలి



జాతీయ పువ్వు తామర

జాతీయ కేలండర్: భారతదేశం మొత్తం అనేక రకాల కేలండర్‌లు వాడుకలో ఉన్నాయి. మార్చి 22 1957న దేశానికి రోజువారీ ఉపయోగం కోసం దేశం మొత్తం అన్వయించే విధంగా ఏకరీతి కేలండర్ ఉండేలా భారత ప్రభుత్వం 'జాతీయ పంచాంగం' ను ఆచరణలోకి తీసుకువచ్చింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త దివంగత మేఘనాథ్ సహా ఈ క్యాలెండర్ తయారిలో కీలకపాత్ర పోషించారు. జాతీయ క్యాలండర్ శక సంవత్సరాన్ని కలిగి ఉంటుంది. శక సంవత్సరం క్రైస్తవ సంవత్సరాల కంటే 78 సంవత్సరాల తరువాత ప్రారంభమవుతుంది. జాతీయ క్యాలెండర్ సంవత్సరంలో మొదటి నెల చైత్ర మాసం. ఇది మార్చి 22న ప్రారంభమగును. అధిక సంవత్సరంలో మార్చి 21న ప్రారంభమగును. ప్రభుత్వం తన జాతీయ కేలండర్ మరియు క్రైస్తవ కేలండర్ తేదీలను రెండింటిని తన పత్ర వ్యవహారం మరియు రికార్డులలో ఉపయోగిస్తుంది.

NOT TO BE REPUBLISHED

జాతీయ పండుగలు

దేశంలోని ప్రజలందరూ కలిసి సార్వత్రికంగా ఆచరించే పండుగలే జాతీయ పండుగలు.

- **గణతంత్ర దినోత్సవం:** 1950 జనవరి 26వ తేదిన గణతంత్ర రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దాని జ్ఞాపకార్థం భారతదేశం ప్రతి సంవత్సరం జనవరి 26న, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుంది. వివిధ రంగాలలో సేవలందించిన వారికి ఆ రోజు పారితోషకాలు (పురస్కారాలను) ఇవ్వబడుతుంది. ప్రముఖమైన అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ధ్వజా రోహణం చేసిన తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. దేశ రాజధాని అయిన కొత్త ఢిల్లీలో, సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉంటాయి. ప్రతి రాష్ట్రంలోని రాజధానులలో కూడా ప్రముఖ కార్యక్రమాలు జరుగుతాయి.



గణతంత్ర దినోత్సవం, పేరేడ్

- **స్వాతంత్ర్య దినోత్సవం:** ప్రతి సంవత్సరం ఆగష్ట్ 15 వ తేదిన మన దేశంలో స్వాతంత్ర్య దినోత్సవంను జరుపుకుంటాం. ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రత్యేక సమారంభ కార్యక్రమం ఏర్పాటు జరుగుతుంది. స్వాతంత్ర్యం లభించినపుడు భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఇక్కడే ఎగరవేశారు. ప్రతి సంవత్సరం ఆగస్ట్ 15న ఉదయం మనదేశ ప్రధాన మంత్రి ఎర్రకోటపై ధ్వజారోహణం చేస్తారు. అక్కడికి వచ్చిన వారిని మరియు

జాతినుద్దేశించి మాట్లాడతారు. స్వాతంత్ర్య దినోత్సవం దేశం మొత్తం జరిగే ఉత్సవం, అన్నిచోట్ల జాతీయ జెండా ఆరోహణ, జెండావందనం జరుగుతుంది.

- **గాంధీ జయంతి:** మోహనదాస్ కరంచంద్ గాంధీజీ ని ప్రపంచంలోని అందూరూ 'మహత్మా' అని పిలిచారు. అతని నాయకత్వంలో భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం కొత్త శక్తిని పొందింది.



మహాత్మా గాంధీజి

ఇతని జ్ఞాపకార్థం గాంధీపుట్టిన అక్టోబర్ 2న దేశ వ్యాప్తంగా గాంధీ జయంతిని జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్య సమితి కూడా మహత్మాగాంధీజీ గారి జన్మదినోత్సవమైన అక్టోబర్ 2వ తేదిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించింది. అదే రోజు ఆయనతో పాటు లాల్ బహదూర్ శాస్త్రిగారి పుట్టిన రోజును కూడా జరుపుకుంటున్నాం.

దినోత్సవాలు


- **అంబేద్కర్ జయంతి:** స్వతంత్ర్య భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటికీ చైర్మెన్‌గా పనిచేసిన డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబెడ్కర్ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతిగా జరుపుకుంటారు. సామాజిక స్వేచ్ఛలేని రాజకీయ స్వేచ్ఛ అర్థరహితం అని డా.బి. ఆర్ అంబెద్కర్ అని బలంగా

NOT TO BE REPUBLISHED

నమ్మారు. వీరు కుల తారతమ్యాల గురించి అధ్యయనం చేసి వాటి వికాసానికి పోరాటాలు చేశారు. 'మహద్' మరియు 'కాలరాం' ఉద్యమాలను చేశారు. ఈయన లండన్‌లో జరిగిన మూడు రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొని, అమూల్యమైన సలహా సూచనలను ఇచ్చారు.


డా. బి.ఆర్. అంబేడ్కర్


డా. ఎస్. రాధాకృష్ణన్


పండిత్ జవహరలాల్ నెహ్రూ


స్వామి వివేకానంద

- **ఉపాధ్యాయ దినోత్సవం:** భారతదేశ రెండవ రాష్ట్రపతి డా.ఎస్. రాధాకృష్ణన్ గొప్ప విద్యా పండితుడు. ఉత్తమ ఉపాధ్యాయుడు, తత్వవేత్త అయిన డా.ఎస్. రాధాకృష్ణన్‌గారి పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5న 'ఉపాధ్యాయ దినోత్సవంగా' జరుపుకుంటారు. ఈయన కర్ణాటకలోని మైసూర్ విశ్వవిద్యాలయంలో పనిచేశారు.

- **బాలల దినోత్సవం:** భారతదేశ తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారి పుట్టినరోజు అయిన నవంబర్ 14వ తేదిన బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. నెహ్రూ నిసర్గ ప్రియుడు నెహ్రూగారికి ఎర్ర గులాబీలు అంటే ఇష్టం. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు హోంరూల్ ఉధ్యమంతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. సా.శ. 1929లో లాహోర్ సమావేశాలలో అధ్యక్షుడి స్థానంలో పాల్గొన్నారు. పారిశ్రామీకి కరణ మరియు నవభారతదేశ శిల్పిగా మన భారతదేశ ప్రథమ ప్రధానమంత్రిగా నెహ్రూ గారిని చూడవచ్చు. స్వాతంత్ర్యం తరువాత పంచవర్ష ప్రణాళికలు మరియు విదేశాంగనీతి విధానాలు మరియు పంచశీల సూత్రాలను ప్రతిపాదించారు.

© @KTBS NOT TO BE REPUBLISHED

- **స్వామి వివేకానంద: జాతీయ యువజన దినోత్సవం:** 'స్వామీ వివేకానంద (సా.శ. 1863–1902) యువకులకు అపూర్వమైన చైతన్యం కల్పించి తిరుగులేని స్ఫూర్తి కలిగించారు. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్ళారు. మతం పేరుతో విప్లవాత్మక ఆలోచనలకు ప్రచారం చేశారు. రామకృష్ణ మిషన్‌ను స్థాపించారు. సన్యాస జీవితానికి సామాజిక సేవలో కొత్త కోణాన్ని అందించాలని స్వామి వివేకానంద పిలుపునిచ్చారు. 'పేదలు, అజ్ఞానులు, నిరక్షరాస్యులు, రోగులు–మొదలైన వారే మీ దేవుళ్ళు. వీరికి సేవ చేయడమే సర్వశ్రేష్ఠ ధర్మం' అని పిలుపునిచ్చాడు. కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా (జనవరి 12)గా ప్రకటించింది. ఈ సందర్భంగా యువకులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం కొత్త ధోరణిలను ప్రకటించింది.

- **కన్నడ రాజ్యోత్సవం నవంబర్ 1:** సా.శ. 1956 న కన్నడ రాష్ట్రంగా బొంబాయి, మద్రాస్ మరియు హైదరాబాద్‌లోని కన్నడ ప్రాంతాలను, కొడుగులతో కలిపి మైసూర్ ప్రాంతంలో విలీనం చేయబడింది. దీనిని మైసూర్ రాష్ట్రం అని పిలిచేవారు. దీని గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 1న కన్నడ రాజ్యోత్సవంగా జరుపుకుంటారు. నవంబర్ 1, 1973లో అప్పటి ముఖ్యమంత్రి దేవరాజు అరసు మైసూర్ రాష్ట్రాన్ని కర్ణాటక రాష్ట్రంగా నామకరణం చేశారు.

@KSEEBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థలాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. మన జాతీయ జెండాలో గల తెలుపు వర్ణం _____ కు సంకేతం.
2. జాతీయ గేయాన్ని _____ రాశారు.
3. మైసూర్ రాష్ట్రానికి కర్ణాటక రాష్ట్రం అని _____ లో నామకరణం చేశారు.
4. ఎర్రకోట పై _____ గారు ధ్వజారోహణం చేస్తారు.

II. ఈ కింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

5. జాతీయ చిహ్నాలు ఏవి?

6. జాతీయ జెండా యొక్క నియామాలు ఏమిటి?

7. జాతీయ పండుగలు ఏవి?

8. పాఠశాలలో ఆచరించే కొన్ని జాతీయ దినోత్సవాలను పేర్కొనండి.



కార్యాచరణలు:

- వివిధ దేశాల జాతీయ జెండాలను సేకరించండి.
- ఇతర దేశాల జాతీయ గీతాలను వినండి.
- జాతీయ గేయం యొక్క పూర్తి పాఠాన్ని గుర్తించుకోండి పాడండి.
- మీ గ్రామంలో జరుపుకునే స్థానిక పండుగలను గురించి తెలుసుకోండి.

@KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

భూగోళ శాస్త్రం

అధ్యాయం-22	ఆసియా ఖండం

P9C9D5

పాఠం పరిచయం

ఆసియా ఖండం ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక ప్రదేశాలు, ప్రాంతీయ విభాగాలు, భౌగోళిక లక్షణాలు, ప్రధాన నదులు మరియు వ్యవసాయం, వాతవరణం మరియు వృక్ష సంపద, ఖనిజాలు, జానాభా పెరుగుదల, పంపిణి మరియు జన సాంద్రత గురించి ఈ పాఠంలో చర్చించగలరు.

సామర్థ్యాలు

1] ఆసియా ఖండం యొక్క ఉనికి, విస్తిర్ణం, భౌగోళిక మరియు వైవిద్యామైన లక్షణాలను తెలుసుకోవడం.

2] ప్రాంతీయ విభాగాల వర్గీకరణ మరియు వాటి మధ్యగల సారూప్యత గురించి తెలుసుకోవడం.

3] ఆసియాలోని ప్రధాన సహజ వనరుల గురించి వివరణ పొందడం.

4] నదీ వ్యవస్థలు మరియు వ్యవసాయం మధ్యగల సంబంధాన్ని తెలుసుకోవడం.

5] వాతవరణం మరియు సహజ వృక్ష సంపదల మధ్యగల సంబంధం గురించి తెలుసుకోవడం.

6] ప్రముఖ ఖనిజాలు, వాటి పంపిణీ, జనాభా పెరుగుదల మరియు జన సాంద్రత గురించి తెలుసుకోగలరు.

©KTBS NOT TO BE REPUBLISHED

1. ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక సన్నివేశాలు

పరిచయం: ప్రపంచంలోని భూఖండాలలో ఆసియా అతిపెద్దది. అందువలన ఇది ప్రకృతి లక్షణాలు, వాతావరణం, వృక్ష సంపద, వన్యప్రాణులు, నేల రకం మొదలైన వాటిలో విభిన్నంగా ఉంటుంది. ఎత్తైన పర్వతములు, పీఠభూములు, సారవంతమైన మైదానం, ఎడారి, నదీవ్యవస్థ మరియు సరస్సులు ఈ ఖండాలలో కనిపిస్తాయి. అదనంగా భాష, మతం, జనాభా మరియు జన సాంద్రతలో వైవిధాన్ని చూడవచ్చు. కాబట్టి ఆసియా ని 'వైవిధ్యం గల ఖండం' అని పిలుస్తారు.

కార్యచరణం: ఆసియా ఖండాన్ని వైవిధ్యం గల ఖండంగా అని ఎందుకు పిలుస్తారో కారణాలతో చర్చించండి. ఆసియా చిత్రపటాన్ని దగ్గర వుంచుకొని చర్చించండి.


ఉనికి: ఆసియా ఖండం 1° – 16´ ఉత్తర అక్షాంశం నుండి 77° – 41´ ఉత్తర అక్షాంశం వరకు మరియు 26° – 04´ తూర్పు రేఖాంశాలు నుండి 169° – 40´ పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది. మలేషియాకు కొంచెం దక్షిణంగా భూమధ్యరేఖ ఉంది. కర్కాటక రేఖ భారతదేశం మరియు అరేబియాల గుండా వెళ్తుంది.

విస్తీర్ణం: ఆసియా భౌగోళిక వైశాల్యం దాదాపు 44 మిలియన్ చకి. మీ. ఇది ప్రపంచ భూభాగం లో దాదాపు 33% భాగం ఉన్నది. ఆసియా ఖండం పూర్తిగా ఉత్తర అర్ధగోళంలో ఉంది.

భౌగోళిక ప్రాంతం: ఆసియా ఖండం మూడు వైపులా మహా సముద్రాలు మరియు ఒక వైపు భూమితో కూడి ఉంటుంది. చూట్టూ వున్న మహా సముద్రలేవనగా; ఉత్తరాన అర్కిటిక్, తూర్పున పసిఫిక్ మహా సముద్రం మరియు దక్షిణాన హిందూ మహాసముద్రం. పశ్చిమాన యూరోప్ ఖండం ఉన్నది.


ఆసియా మరియు యూరోప్ ఖండాల సరిహద్దున సాంప్రదాయకరమైన ఊహజనితమైన రేఖ ఉండి, అది వంకర వంకరగా వుంది మరియు యూరల్ పర్వతాలు, కాస్పిమన్ సముద్రం, కాకసన్ పర్వతాలు మరియు నల్ల సముద్రాల గుండా పోతున్నది.

@KTBS NOT TO BE REPUBLISHED



ప్రపంచంలో ఆసియా ఖండం ఉనికి

యూరోప్ మరియు ఆసియాలను కలిపి 'యురేషియా' అని పిలుస్తారు.



ఆసియా ఉనికి మరియు భౌగోళిక ప్రదేశాలు

ఆసియా మరియు ఆఫ్రికా ఖండాల సరిహద్దులను సాధారణంగా సూయజ్ కాలువ, ఆసియా మరియు ఆస్ట్రేలియాల సరిహద్దు రేఖా న్యూగినియా మరియు ఆస్ట్రేలియాల మధ్య సరిహద్దు రేఖ పోతుంది.


2. ఆసియా ప్రాంతీయ విభాగాలు

ప్రస్తుత్తం ఆసియాలో 48 దేశాలు ఉన్నాయి. వాటిని ఐదు ప్రాంతీయ ప్రదేశాలుగా విభజింపబడింది.

1. **తూర్పు ఆసియా:** ఇందులో చైనా, ఉత్తర కొరియా మరియు దక్షిణ కొరియా, జపాన్, హంకాంగ్, తైవాన్ మరియు మంగోలియా దేశాలు ఉన్నాయి. ఇవి ఉత్తర భాగంలో విశాలమైన రష్యా, దక్షిణాన దక్షిణ ఆసియా మరియు ఆగ్నేయ ఆసియాల మధ్య విస్తరించి ఉంది.
2. **అగ్నేయాసియా:** ఇందులో మయన్మార్, లావోస్, వియత్నాం, థాయ్‌లాండ్, కంబోడియా, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్, బ్రునై మరియు ఫిలిప్పైన్స్ దేశాలను

© KTBS NOT TO BE REPUBLISHED

కలిగి ఉన్నాయి. ఇది ఒక ద్వీప కల్పం. అంటే ద్వీప సమూహాలు ప్రాంతం ఉదా: సుమత్ర, జావ, సులవేశి, బోర్నియా, పపువా మొదలైనవి. దీనికి పశ్చిమన హిందూ మహాసముద్రం మరియు తూర్పున పసిఫిక్ మహాసముద్రాలు ఉన్నాయి.



ఆసియా యొక్క ప్రాంతీయ విభాగాలు

3. **దక్షిణాసియా:** ఇది భారతదేశం, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక మరియు మాల్దివులను కలిగి ఉంది. వీటిలో భారతదేశం అతిపెద్దది. ఇది దక్షిణాన హిందూ మహాసముద్రం మరియు దాని ఉప భాగాలైన బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రాలు చుట్టు ఉన్నాయి. ఉత్తరాన హిమాలయా పర్వతాలు, తూర్పున మయన్మార్ మరియు పశ్చిమాన అఫ్ఘనిస్తాన్‌లు ఉన్నాయి.

4. **నైరుతి ఆసియా:** అఫ్ఘనిస్తాన్, బహ్రెయిన్, సైప్రస్, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, జోర్డాన్, కువైట్, లెబనాన్, ఒమన్, ఖతార్, సిరియా, పాలస్తీనా, సౌది అరేబియా, అరబ్ ఏమిరెట్స్, యెమెన్ మరియు టర్కిదేశాలు కలవు. ఈ విభాగం నల్ల సముద్రానికి దక్షిణాన, పశ్చిమాన మధ్యధరా సముద్రం మరియు తూర్పున భారతదేశాల మధ్య విస్తరించి ఉంది. ఇది ఎక్కువగా ఎడారి మరియు పాక్షిక ఎడారి భూములతో ఆవరించి పెట్రోలియం మరియు సహజ వాయువులతో సమృద్ధిగా ఉంటుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

5. **మధ్య ఆసియా:** ఇది కాస్పియన్ సముద్రం నుండి చైనావరకు, కజకిస్తాన్ నుండి ఇరాన్–అఫ్ఘనిస్తాన్ వరకు విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలోని ప్రముఖ దేశాలు ఏవనగా కజకిస్థాన్, కిర్గిస్తాన్, తజకిస్తాన్, తుర్కెనిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్ మరియు సైబీరియా (రష్యా) దేశాలు.

3. సహజ లక్షణాలు

ఆసియాలోని సహజ లక్షణాలలో ఎత్తైన పర్వత శ్రేణులు ప్రముఖ భూస్వరూపాలు. అంతేగాక వివిధ రకాల పీఠభూములు, మైదానాలు మరియు ద్వీప సమూహాలను కూడా కలిగి ఉంది.

ప్రముఖ సహజ విభాగాలు: భూ నిర్మాణము మరియు ఉపరితల లక్షణాల అధారంగా ఆసియా ఖండం ఐదు ప్రధాన సహజ విభాగాలుగా విభజించబడింది.

1. వాయువ్యలోతట్టు ప్రాంతాలు
2. మధ్య ఎత్తైన ప్రాంతాలు
3. దక్షిణ పీఠభూమి
4. నదీ మైదానాలు
5. ద్వీప సమూహలు

@KTBS NOT TO BE REPUBLISHED

1. **వాయువ్యలోతట్టు ప్రాంతాలు:** ఆసియా సహజ లక్షణాలలో ఈ విభాగం ముఖ్యమైనది. బేరింగ్ జలసంధి నుండి కాస్పియన్ సముద్రం వరకు వరకు విస్తరించి ఉన్నది. మధ్యభాగంలోని ఎత్తైన భాగాలు మరియు ఆర్కిటక్ మహాసముద్రం మధ్య ఉంది. త్రికోణాకారంలో గల ఈ విశాలమైన మైదానాన్ని 'సైబీరియా మైదానం' అని పిలుస్తారు. ఉత్తరాన ఏటి వాలుగా ఉంది. ఈ మైదానాల ద్వారా కొన్ని నదులు ప్రవహిస్తున్నాయి. ఉదాహరణకు లీనా, ఓబ్ మరియు యెన్సి మొదలైనవి. ఇవి ఉత్తరం వైపు ప్రవహించి ఆర్కిటక్ మహాసముద్రంలో కలుస్తాయి.



మౌంట్ ఎవరెస్ట్


2. **మధ్య భాగంలోని ఎత్తైన భాగాలు:** ఇది ఆసియాలోని రెండవ అతి ముఖ్యమైన విభాగం

వాయువ్య తగ్గు మైదానాల దక్షిణ భాగంలో ఉన్నాయి. మధ్య ఆసియాలో ఉన్న పర్వత శ్రేణులను మధ్యభాగంలోని ఎత్తైన భాగాలు అని పిలుస్తారు. ఇది ఆసియా మైనర్ నుండి బేరింగ్ జలసంధి వరకు విస్తరించి ఉంది. ఇక్కడ అనేక పర్వతశ్రేణులు పామిర్ పీఠభూమి నుండి అంతటా విస్తరించి ఉన్నాయి. తూర్పు దిక్కులో గల హిమాలయాలు, కున్లున్, కారకోరం టియన్‌శాన్, ఆల్వాయ్, సయాన్, యబ్లోని, కింగాన్ మరియు స్టాన్‌వాయ్ పర్వతాలు ప్రముఖమైనవి. పశ్చిమ కనుమలలో హిందూకుశ్, కిర్తార్, సులైమాన్, ఎల్‌బర్జ్, జాగ్రాస్, కాకసస్, పోంటిస్ మరియు తారస్ పర్వతాలు ఉన్నాయి.

ముడత పర్వతశ్రేణులైన హిమాలయాలు పామిర్ పీఠభూమి నుండి అగ్నేయానికి విస్తరించి ఉన్నాయి. అవి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతాలు. ఇక్కడగల ఎవరెస్ట్ పర్వతం ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం.

పర్వత శ్రేణులు మధ్య అనేక పీఠభూములు ఉన్నాయి ఉదా: టిబెట్, మంగోలియా, ఇరాన్ అనటోలియ పీఠభూమి మొదలైనవి. ఆసియా ఖండంలోని అనేక నదులు ఎత్తైన భాగంనుండి ఉద్భవిస్తాయి.

@KTBS NOT TO BE REPUBLISHED



ఆసియా–నైసర్గిక విభాగాలు

3. **దక్షిణ పీఠభూములు:** ఇది కఠిన మరియు స్ఫటిక శిలలతో నిర్మితమైన పురాతన మైదానాలు. వీటిలో అత్యంత ముఖ్యమైనవి ఏవనగా అరేబియా, దక్ఖన్ (భారతదేశం), యున్నాన్ (చైనా) మరియు శాన్ (మమన్మార్) పీఠభూములు.

అరేబియా పీఠభూమి ఒక ద్వీపకల్పం మరియు ఇది పొడి ప్రదేశం.

దక్ఖన్ పీఠభూమి భారత ద్వీపకల్పంలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉంది. ఇది మధ్య భారతంలోని కొండల వరుసలు, పశ్చిమ కనుములు మరియు తూర్పు కనుమల మధ్య ఉంది. ఇది తూర్పు వైపు వాలుగా ఉండి, దీని ద్వారా అనేక నదులు ప్రవహిస్తాయి.

చైనాకు నైరుతి దిశలో యున్నాన్ పీఠభూమి ఉంది. ఇది ఒక ఉన్నత సున్నపురాయి ప్రదేశం. దీని కొనసాగింపు భాగమే షాన్ పీఠభూమి.

4. **నదీ మైదానాలు:** హిందూ మహాసముద్రం లేదా పసిఫిక్ మహాసముద్రంలో కలిసే ఆసియా నదుల మైదానాలను కలిగి ఉంది. ఇక్కడ ప్రవహించే నదులు ఒండ్రు మట్టి పేరుకుపోవడంతో సారవంతమైన మైదానాలను నిర్మిస్తాయి. ఈ విభాగంలోని ప్రధాన మైదానాలు: సిరియా మరియు ఇరాక్‌లోని టైగ్రిస్–యుప్రటిస్, ఇండియా–పాకిస్తాన్‌లోని సింధు–గంగా మైదానాలు, మమన్మార్ యొక్క ఇరావడి, ఇండోచైనా యొక్క మీనమ్ మరియు మికాంగ్, చైనాలోని చియాంగ్–జియాంగ్ (యాంగ్‌ట్సే), సికియాంగ్ మరియు హొయాంగ్‌హో నది మైదానాలు. ఇవి అతి ఎక్కువ జన సాంద్రతను కలిగి ఉంటాయి.

5. **ద్వీప సమూహం:** ఆసియా ఖండంలోని అగ్నేయా మరియు పసిఫిక్ తీరాలలో అనేక ద్వీపాలు ఉన్నాయి. అవి ఉత్తరంలో కమచట్క నుండి దక్షిణాన ఫిలిప్పైన్స్ మరియు బోర్నియ వరకు ఒక మాలగా ఉన్నాయి. అవి ఐదు సముద్రాలతో కప్పబడి ఉన్నాయి. (ఓఖోటాస్కి సముద్రం, జపాన్ సముద్రం, పసుపు సముద్రం, తూర్పు చైనా సముద్రం మరియు దక్షిణ చైనా సముద్రం)

© SCERT NOT TO BE REPUBLISHED


ప్రముఖ ద్వీప సమూహాలు ఏవనగా: కోరైల్, జపాన్, లాచు, ఫిలిపైన్ మరియు బోర్మియో. వీటిలో ఎక్కువ భాగం అగ్ని పర్వతాలు. వీటితో పాటు సారవంతమైన నేలలు, లోతైన లోయలు మరియు శంఖాకార పర్వతాలను కలిగి ఉన్నాయి.

4. ప్రధాన నదులు మరియు వ్యవసాయం

ఆసియా నదులు: ఆసియాలోగల నదుల పరివాహకలో వైవిధ్యం ఉంది. ఈ ఖండ నదీ వ్యవస్థ పై ప్రకృతి మరియు చుట్టు ప్రక్కల జలశయాల ప్రభావం ఉంటుంది. ఆర్కిటిక్, పసిఫిక్ మరియు హిందూ మహాసముద్రాలు ఆసియా చుట్టూ ఉన్నాయి. ఈ ఖండం అంతటా ప్రవహించే ఈ మహా సముద్రాలలో ఎక్కువ సంఖ్యలో నదులు కలుస్తాయి. ఈ విధంగా మహా సముద్రాలలో నదులు చేరేవాటిని ఆధారంగా చేసుకొని నాలుగు సమూహాలుగా విభజించవచ్చు.

1. **హిందూ మహాసముద్రం యొక్క నదులు:** ఈ సమూహానికి చెందిన ప్రముఖ నదులేవనగా; సిరియా మరియు ఇరాక్‌లోని టైగ్రిస్ మరియు యుఫ్రిటెస్ నదులు, పర్షియా ఖారిని మరియు పాకిస్తాన్ మరియు భారతదేశంలోని సింధు, గంగా మరియు బ్రహ్మపుత్ర నదులు హిమాలయాలలో ఉద్భవించి దక్షిణానికి ప్రవహించి హిందూ మహాసముద్రంలో కలుస్తాయి. మయన్మార్‌లోని సిట్యాంగ్, సాల్విన్ మరియు ఇరవాడి న దులు బంగాళ ఖాతంలో కలుస్తాయి.
2. **పసిఫిక్ మహాసముద్రంలో చేరే నదులు:** ఈ సమూహంలో రష్యాలోని అముర్ చైనాలో హంగ్‌హో చియాంగ్ జీయాంగ్ (యాంగ్‌ట్సె) మరియు సికియాంగ్ నదులు తూర్పు వైపు ప్రవహిస్తూ వరుసగా ఒఖోటస్కి, పసుపు సముద్రం మరియు చైనా సముద్రాలను కలుస్తాయి. ఇండోచైనా లోని మీనమ్ మరియు మికాంగ్ నదులు దక్షిణ చైనా సముద్రంలో కలుస్తాయి.

© SCERT NOT TO BE REPUBLISHED



ఆసియా ఖండంలో నదీ వ్యవస్థ

3. **ఆర్కిటక్ మహాసముద్రంలో కలిసే నదులు:** ఓబ్, యెన్సి మరియు లీన్ అను నదులు ఈ గుంపుకు చేరిన నదులు. ఇవి మధ్య ఎత్తైన భాగాలలో పుట్టి ఉత్తరానికి ప్రవహించి ఆర్కిటక్ మహాసముద్రంలో కలుస్తాయి.
4. **లోపల ప్రాంతపు నదులు:** ఈ గుంపుకు చేరిన నదులు లోపలి ప్రాంతపు సముద్రాలలో కలుస్తాయి. ఉదా: వోల్గా మరియు యూరల్ నదులు క్యాస్పియాన్ సముద్రంలో మరియు సిర్‌దరియా నదులు అరబ్ సముద్రంలో కలుస్తాయి.

ఆసియాలో వ్యవసాయం

ఆసియా ఖండంలో వ్యవసాయం ప్రధానవృత్తి. సుమారు నాల్గింట మూడు భాగాలలో వ్యవసాయంపై ఆధారపడి చేస్తున్నారు. ఆసియా నుండి ఎగుమతి అయ్యే సరుకులలో చాలా భాగం వ్యవసాయ ఉత్పన్నాలే.

ఆసియాలో వ్యవసాయం మరియు నదీ వ్యవస్థల మధ్య నికరమైన సంబంధం వున్నది. సైబిరియా మినహా మిగిలిన ఎక్కువ భాగాలలో నదీ మైదానాలలో వ్యవసాయం చేస్తారు. దీనికి కారణం సారవంతమైన మట్టి మరియు నీటి పారుదల వ్యవస్థ.

NOT TO BE REPUBLISHED @KTBS

ఆసియా ఖండంలోని అనేక దేశాలలో రైతుల వ్యవసాయ పనులకు చేతితో చేసిన ఉపకారణాలు మరియు పశువులను ఉపయోగిస్తారు. ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం పద్ధతిని అనుసరిస్తారు. అందుబాటులోవున్న ఇతర వ్యవసాయ పద్ధతులేవనగా: నీటి పారుదల వ్యవసాయం, మెట్టభూమి వ్యవసాయం, తోటల పెంపకం, మిశ్రమ వ్యవసాయం, స్థలాంతర వ్యవసాయ పద్ధతులువున్నాయి. ఇటీవల ఆధునిక వ్యవసాయ ఉపకరణాలు, రసాయనిక ఎరువులు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఆసియాలోని కొన్ని దేశాలలో అమలులోకి వచ్చాయి. అదే విధంగా మరికొన్ని దేశాలలో చాలా కారణాలవల్ల దిగుబడి తక్కువగా ఉంది.

పంటలు



పంటవరి

ఆసియాలో వివిధ రకాల పంటలు సాగు చేయుచున్నారు. వరి మరియు గోధుమలు ముఖ్యమైన ఆహార పంటలు. చైనా మరియు భారతదేశంలో వరిని పండించే దేశాలు. చైనా మరియు భారత దేశాలలో ప్రపంచంలో 90 శాతం వరి ఉత్పాదన చేస్తారు. జపాన్, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్ మరియు ఆగ్నేయ ఆసియా దేశాలు ఇతర ప్రముఖ వరి ఉత్పాదన దేశాలు. చైనా, భారతదేశం, పాకిస్తాన్ మరియు రష్యా దేశాలు గోధుమలను ఎక్కువగా పండించే దేశాలు.

ప్రపంచంలో సహజ రబ్బరు మరియు తేయాకు ఉత్పాదనలో ఆసియా ముందంజలో వుంది. ఇండోనేషియా, మలేషియా మరియు థాయ్‌లాండ్ దేశాలు సహజరబ్బర్‌ను ఉత్పత్తి చేసే దేశాలు. తేయాకును ఉత్పత్తి చేసే ప్రముఖ దేశాలేవనగా; చైనా, ఇండోనేషియా, మలేషియా, భారతదేశం మరియు థాయ్‌లాండ్ దేశాలు.



తేయాకు



కాఫీతోట

NOT TO BE REPUBLISHED © KTBS


ఆసియాలో పండించే ఇతర ప్రముఖ పంటలు ఏవనగా; పత్తి, జనపనార మరియు చెరకు. చైనా, భారతదేశం, పాకిస్తాన్, టర్కి, టర్క్మెనిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్ ప్రముఖ పత్తిని ఉత్పత్తి చేసే దేశాలు. జనపనారను ఉత్పత్తి చేసే దేశాలు బంగ్లాదేశ, చైనా మరియు భారతదేశం, చెరకు ఎక్కువగా పంటించే ప్రదేశాలు భారతదేశం, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ మరియు బంగ్లాదేశ్. చెరకు ఉత్పాదనలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో వుంది.

కాఫి, కోకో, వివిధరకాల తృణ ధాన్యాలు (కొర్రలు, సజ్జలు, ఆవాలు), ద్విదళ ధాన్యాలు, నూనెగింజలు, సాంబారు పదార్థాలు మొదలైన వాటి ఉత్పత్తిలో ఆసియా ప్రముఖమైనది.

5. శీతోష్ణ స్థితి మరియు సహజ వృక్షజాలం

శీతోష్ణస్థితి: ఇంతకు ముందే తెలిపిన విధంగా ఆసియా విశాలమైన భూ ఖండం. ఇది దక్షిణమున భూమధ్య రేఖనుండి ధ్రువ ప్రదేశాల వరకు విస్తరించింది. అందువలన వేర్వేరు ప్రాంతాలలో వేర్వేరు రకాల శీతోష్ణస్థితివుంది. ఆసియాలోని కొన్ని భాగాలు ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రదేశము మరియు మరికొన్ని భాగాలు అధిక ఉష్ణ ప్రదేశాలు (కేంద్ర మరియు నైఋతి) కలిగివున్నాయి. అదే విధంగా తక్కువ వర్షపాతం మరియు అధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలను చూడవచ్చును. ఆసియాలోని వివిధరకాల శీతోష్ణ స్థితికి అనేక అంశాలు కారణాలయ్యాయి. ఉదా: విస్తీర్ణం, అక్షాంశాల విస్తరణ, స్వాభావిక లక్షణాలు, ఋతు పవనాలు మొదలగునవి.


© KSEEB NOT TO BE REPUBLISHED



వార్షిక ఉష్ణపాతం

ఉష్ణోగ్రత: ఉష్ణోగ్రత సాధారణంగా ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి కాలాకాలాలకు వ్యత్యాసం ఉంది. జనవరి నెలలో దక్షిణ ఆసియా దేశాల కంటే ఉత్తర ఆసియా దేశాలలో అధిక శీతలమైవుంటాయి. సైబీరియాలోని వర్ఖోయాన్స్కి అత్యంత శీతల ప్రదేశం. సైబిరియాలో ఉత్తర భాగం మరియు మధ్య ఆసియా ఎత్తైన పర్వతాలు మరియు పీఠభూములు మినహాయించి, ఆసియా ఎక్కువ భాగాలలో ఉష్ణోగ్రత ఎక్కువ. కొన్ని ప్రాంతాలలో ఉష్ణోగ్రత 40° సెల్సియాస్ కంటే ఎక్కువగా వుంటుంది.

వర్షపాతం: ఆసియా ఖండంలో నైబుతి ఋతు పవనాల నుండి వేసవి కాలంలో అధిక వర్షంపాతం నమోదవుతుంది. అయితే నైబుతి ఋతుపవనాలు మధ్య ఆసియాలోకి ప్రవేశించవు. ఈ ప్రాంతం సంవత్సరమంతా శుష్క (పొడి వాతవరణం) స్థితి కల్గి ఉంటుంది. పశ్చిమ ఆసియా దేశాలు చలికాలంలో పశ్చిమ పవనాల నుండి మరియు చైనా తూర్పుభాగం, ఫిలిప్పైన్స్, మలేషియా మొదలగు దేశాలు ఉష్ణవలయపు ఆవర్తన పవనాలనుండి (తుఫాన్ల) వర్షం కురుస్తుంది.



వార్షిక వర్షపాతం

© TBS NOT TO BE REPUBLISHED

చలికాలం: ఆసియాలో ఎక్కువ ప్రాంతాలలో అక్టోబర్ నుండి మార్చి వరకు చలికాలం వుంటుంది. ఆసియాలో చాలా భాగాలు ఉత్తరార్ధ గోళంలో వున్నాయి. ఈ కాలంలో ఉత్తరార్ధ గోళంలో సూర్యకిరణాలు ఏటవాలుగా పడతాయి. అధిక ప్రాంతాలలో తక్కువ ఉష్ణోగ్రత వుండి అతి శీతలమైన శీతోష్ణస్థితి వుంటుంది.


మధ్య ఆసియాలో శీతష్ణస్థితి ఒత్తిడి అధికం మరియు హిందూ మహాసముద్రాలలో శీతష్ణ స్థితి ఒత్తిడి తక్కువగావుంటుంది. అందువలన పవనాలు భూభాగం నుండి సముద్రం వైపు వీస్తాయి. అవి పొడిగాలులు వర్షాన్ని తీసుకొనిరాలేవు. చలి కాలంలో వర్షం చాలా తక్కువ.

వేసవికాలం: చలికాలానికి విరుద్ధమైన పరిస్థితి వుంటుంది. ఇది ఏప్రిల్‌లో ప్రారంభమై మరియు సెప్టెంబర్‌లో అంత్యమౌతాయి. ఉత్తరార్ధ గోళంలో సూర్యకిరణాలు నేరుగా పడతాయి. అందువల్ల ఆసియాలో చాలా ప్రాంతాలలో ఉష్ణోగ్రత ఎక్కువ మరియు మధ్య ఆసియాలో ఒత్తిడి తక్కువగా వుంటుంది. పవనాలు సముద్రం నుండి భూభాగం వైపువీస్తాయి. సుమారు ఖండమాంతా ఎక్కువ తక్కువగా వర్షం కురుస్తుంది.

- ❖ జనవరిలో సైబిరియాలోని వర్ఖోయాన్స్‌లో –51° సెల్సియస్ మరియు ఓమియాక్ని –71° సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదౌతుంది.
- ❖ భారత దేశంలోని మేఘలయ రాష్ట్రంలోని మాసిన్‌రాం వద్ద ప్రపంచంలోనే చాలా ఎక్కువ వర్షం కురుస్తుంది. (1187) సెం.మీ.

సహజ వృక్ష జాలం: ఆసియా ఖండంలో సహజ వృక్ష జాలం మరియు శీతోష్ణస్థితికి పరస్పర సంబంధం వుంది. భూమి స్వరూపం, మట్టి మరియు మానవ ప్రదేశాలు కూడా సహజ వృక్ష జాలం రకాలు మరియు పంపకం పై ప్రభావం చూపుతాయి. ఆసియా వృక్ష జాలం వైవిద్యంతో కూడినది. వీటిని అవి ఏడు భాగాలుగా విభజించవచ్చు.

© DTBS NOT TO BE REPUBLISHED



సహజ వృక్ష జాలం

1. **టండ్రా వృక్షజాలం:** ఈ వృక్షజాలం ఆర్కిటిక్ తీరం పొడవునా ఇరుకైనా ప్రదేశాలలో కనబడుతాయి. ఈ భాగం ఎక్కువగా మంచుగడ్డలు మరియు హిమంతో ఆవరించి వుంటుంది. అందువలన వృక్షాల పెరుగుదలకు పాచి మరియు శిలావల్కాలకు పరిమితమైనది.



టైగా అడవులు

2. **శంఖాకార వృక్షారణ్యాలు (కోనిఫెరస్):** టండ్రాప్రదేశాలలో కనబడుతాయి. వీటిని 'టైగా అరణ్యాలు' అని కూడా పిలుస్తారు. ఫర్, స్ప్రూస్, లార్చ్ మరియు పైన్ వృక్షాలు ముఖ్యమైనవి. అవి మృదువుగా వుంటాయి.
3. **సమశీతోష్ణ మండల పచ్చిక బయళ్ళు (స్టెప్పీలు):** మధ్య ఆసియా ఎడారులు మరియు పాక్షిక ఎడారులు అంచులలో పెరుగుతాయి. తక్కువ వర్షపాతం కావడం వలన తక్కువ ఎత్తుగల గడ్డి పెరుగుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

4. **ఎడారి వృక్షాలు:** ఆసియాలోని ఉష్ణవలయాలు, సమశీతోష్ణ వలయాల ఎడారి భూములలో కనబడుతాయి. ఉదా: అరేబియా, ఇరాన్, థార్ ఎడారి మొదలుగనవి. ఇక్కడ ముళ్ళపొదలు, చిన్నవిగా పెరిగే చెట్లు మరియు గడ్డి మాత్రం పెరుగుతుంది. ఒయాసిస్‌ల వద్ద ఖర్జూరం మరియు తాటి జాతి వృక్షాలు పెరుగుతాయి.

5. **మాన్సూన్ అడవులు:** దక్షిణ, నైబుతి మరియు తూర్పు ఆసియా భాగాలలో కనిపిస్తుంది. ఇక్కడ ఎక్కువ వేడి మరియు వర్షం ఎక్కువ వుండటం వలన అడవులు పెరుగుతున్నాయి. టేకు, సాల్, మర్రి, వెదురు, శ్రీగంధం మరియు కొన్నిరకాలైన దృఢమైన వృక్షాలు ఇక్కడ పెరుగుతాయి. ఇవి శరత్‌కాల ఋతువులో ఆకులు రాలుతాయి.

6. **భూ మధ్యరేఖా ప్రదేశపు అడవులు:** ఇవి ఎక్కువుగా తూర్పు ఇండియా మరియు అధిక వర్షపాతం కురిసే మాన్సూన్ ప్రదేశాలలో కనబడుతాయి. ఇవి సతతహరితారణ్యంమరియు ఎత్తుగా పెరిగే వృక్షాలచే కూడి వుంటాయి. మహోగని, ఎబోని, రబ్బరు, వెదురు, బీట మొదలైనవి ఇక్కడ పెరిగే ప్రముఖ వృక్షాలు.



మాన్సూన్ అడవులు

7. **మెడటరేనియన్ వృక్ష సంపద:** ఆసియా నైబుతి ప్రాంతాలలో కనిపిస్తాయి. ఇక్కడ ఆలీవ్, ఫిగ్, ఓక్ చెట్లు మరియు చిన్నచెట్లు పెరుగుతాయి. వృక్షాలు తక్కువ ఎత్తు మాత్రమే పెరుగుతాయి.


© KBS NOT TO BE REPUBLISHED

6. ప్రముఖ ఖనిజాలు

ముడి ఇనుము: ఇది ఇనుము మరియు ఉక్కు తయారిలో ఉపయోగపడే ముడివస్తువు. ఆసియాలలోఅపారమైన ఇనుప నిక్షేపాలు కలిగివుంది మరియు ప్రపంచంలోనే 30 శాతం ముడి ఇనుము ఈ ఖండంలోనే కలవు. చైనా అధికంగా ముడి ఇనుమును ఉత్పత్తి చేసే దేశం. భారతదేశం, టర్కి, ఫిలప్పైన్స్, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా, మయన్మార్, వియత్నాం, ఖజకిస్తాన్ మరియు పాకిస్తాన్ మొదలైనవి ఇనుమును ఉత్పత్తిచేసే ఇతరదేశాలు. కొరియా, తైవాన్, శ్రీలంక, జపాన్ మరియు నైబుతి ఆసియా దేశాలలో అల్పప్రమాణంలో ఇనుప ఖనిజాలున్నాయి.



భూ మధ్య రేఖా ప్రాంతపు అరణ్యాలు



ప్రముఖ ఖనిజాలు

మ్యాంగనీస్: ఇది ప్రముఖ మిశ్రమ లోహం. ఉత్తమ (నాణ్యమైన) ఉక్కుతయారికి ఇది అవసరం. ఆసియా ఖండంలో అధిక ప్రమాణంలో మ్యాంగనీస్ నిక్షేపాలున్నాయి. అవి ట్రాన్స్ కకాకస్, మధ్య ఆసియా, సైబీరియ, చైనా మరియు భారతదేశాలలో ఎక్కువుగా విస్తరించింది. ఉత్పత్తిలో చైనా అగ్రస్థానంలో ఉంది.

బాక్సైట్: ఆసియా అపారమైన బాక్సైట్ నిక్షేపాలు గల ఖండం. అది ఎక్కువుగా ఖజకిస్తాన్ మరియు దక్షిణమధ్య సైబీరియాలలో లభిస్తుంది. అంతేగాక భారతదేశం, ఇండోనేషియా, టర్కీ, మలేషియా మరియు చైనా దేశాలలోను అవసరమైన బాక్సైట్ లభిస్తుంది.

నేలబొగ్గు: ఇది శిలాజ ఇందన ఖనిజం. ఒక ప్రముఖమైన శక్తివనరు. ఆసియాలో అపారమైన నేలబొగ్గు నిక్షేపాలున్నాయి. అయితే అన్నిప్రదేశాలలో ఒకే విధంగా విస్తరించలేదు. అధిక

©KTES NOT TO BE REPUBLISHED

ప్రమాణాలలో గల నేలబొగ్గు నిక్షేపాలు చైనా, భారతదేశం, ఇండోనేసియా, సైబీరియా మరియు మధ్య ఆసియాలలోని దేశాలలో లభిస్తుంది.

ప్రపంచంలో అతి ఎక్కువ నేలబొగ్గు నిక్షేపాలు మరియు ఉత్పత్తిలో రెండింటిలోను చైనాదేశం మొదటి స్థానంలోవుంది. చైనాలోని అన్ని ప్రాంతాలలోను నేలబొగ్గు నిక్షేపాలున్నాయి. భారతదేశం ఆసియాలో నేలబొగ్గును అధికంగా ఉత్పత్తిచేసే రెండవ దేశం. ఈ మధ్యకాలంలో సైబీరియాలో గల కుజనెట్ బయలు ప్రాంతం ఎక్కువుగా నేలబొగ్గును ఉత్పత్తి చేసే ప్రాంతం అయినది. తక్కువ ప్రమాణం గల నేలబొగ్గు నిక్షేపాలు ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్, తజకిస్తాన్, పాకిస్తాన్ మరియు జపాన్ దేశాలలో లభిస్తుంది.

పెట్రోలియం: ఇది ఒక తైల ఇందనం. స్వయం చాలిత వాహనాలు, రైలు, పడవులు, ఓడలు మరియు విమానాలకు కావలసిన శక్తిసాధనం. నైఋతి ఆసియాలో అపారమైన పెట్రోలియం నిక్షేపాలున్నాయి. ఇది ఎక్కువుగా సౌది అరేబియా, ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్, ఖతార్ మరియు సంయుక్త అరబ్ (UAE) దేశాలలో లభిస్తుంది. ఇవి ప్రపంచంలో మొత్తం పెట్రోల్ నిక్షేపాలలో అర్ధభాగాన్ని కలిగివుంది మరియు ప్రపంచంలో 25 శాతం భాగం పెట్రోల్‌ను ఉత్పత్తి చేస్తాయి.

తూర్పు మరియు ఆగ్నేయ ఆసియాలోని కొన్ని దేశాలలో పెట్రోలియం నిక్షేపాలు లభిస్తాయి. ఉదా: ఇండోనేషియా, మలేషియా, చైనా, తైవాన్, మయన్మార్, సార్వాక్, భారతదేశం, వియత్నా మొదలైనవి.

ఇటీవల సైబీరియా ప్రాంతంలో పెట్రోలియం ఉత్పాదన అధికమైంది.

- పెట్రోలియం (Petroleum) అనేపదం Petra అనగా 'రాయి' మరియు Oleum అనగా 'తైలం' అనే రెండు ల్యాటిన్ పదాలనుండి వచ్చింది.
- సౌది అరేబియా ప్రపంచంలోనే అతి ఎక్కువ పెట్రోల్‌ను ఉత్పత్తి చేసే దేశం.

మధ్య ఆసియాలోని టర్క్‌మెనిస్తాన్ (Turkmenistan), ఖజకిస్తాన్ మొదలైన భాగాలలో కూడా అవసరమైన పెట్రోల్ లభించును.

ప్రముఖ పారిశ్రామిక దేశాలు

ఆసియా ఖండం విశాలమైన ప్రదేశం. సమృద్ధమైన ఖనిజాలు మరియు వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నప్పటికి యూరోప్‌తో సమానంగా పారిశ్రామీకీకరణం జరగలేదు. దీనికి ముఖ్యకారణ లేవనగా సాంకేతికత, పెట్టుబడుల కొరత, సంప్రదాయ స్వభావాలు మరియు

@KTBS NOT TO BE REPUBLISHED

అధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడటం.

ప్రముఖ పరిశ్రమలు మరియు పారిశ్రామిక కార్యచరణాలు గల ప్రదేశాన్ని 'ప్రారిశ్రామిక ప్రదేశం' అంటారు. ఇవీ పరిశ్రమలకు అనుకూలమైన కొన్ని ప్రాంతాలలోనే కనిపిస్తాయి. ఆసియాలో ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు కింది విధంగా ఉన్నాయి.

జపాన్: ఈ దేశంలో నాలుగు ప్రముఖమైన పారిశ్రామిక ప్రదేశాలు కలవు.

1. **కిహిన్ ప్రదేశంలో** టోక్యో, కవాసాకి మరియు యొకహామా నగరాలను కలిగిన అతిపెద్ద పారిశ్రామిక ప్రదేశం. ఇక్కడ జౌళి, ఇంజనీరింగ్, ఓడలు నిర్మించడం, కాగితం మరియు సిమెంట్ పరిశ్రమలు ముఖ్యమైనవి.
2. **హన్మిన్ ప్రాంతంలో** ఒసాక, కోబె మరియు క్యోటో మహానగరాలు కలవు. ఇక్కడ జౌళి పారిశ్రామిక పరిశ్రమలు అధికం.
3. **ఐసే ఖాతం ప్రదేశంలో** నగోయ నగరము చుట్టు ప్రక్కల విస్తరించినది. ఇక్కడ జౌళి మరియు ఇంజనీరింగ్ పరిశ్రమలు ముఖ్యమైనవి.
4. **కిటా కియూశు ప్రాంతంలో** యవాట, మోజి మరియు కొకుర నగరాలలో కూడిన ఉక్కు, ఓడలు, యంత్రోపకరణాలు మరియు జౌళి పరిశ్రమలకు ప్రసిద్ధి చెందాయి.

చైనా: వ్యవసాయం ప్రధానం మరియు పారిశ్రామికాభివృద్ధి కొనసాగించినదేశం. కమ్యునిస్ట్‌లు ప్రభుత్వం ఏర్పడిన తరువాత పారిశ్రామికరణను ప్రోత్సహించారు. ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలేవనగా

1. **మంచూరియా ప్రదేశం:** ఇక్కడ ఉక్కు, ఇంజనీరింగ్ మరియు రసాయనిక పరిశ్రమలు ముఖ్యమైనవి.
2. **బీజింగ్ ప్రదేశం:** ఇంజనీరింగ్, ఓడల నిర్మాణం, జౌళి మరియు రసాయనిక పరిశ్రమలు ముఖ్యమైనవి.
3. **శాన్సి-బావటోవ్:** ఇనుము, ఉక్కు మరియు వ్యవసాయ ఉపకరణాలు
4. **చాంగ్ జియాంగ్:** ఈ ప్రదేశంలో జౌళి పరిశ్రమలు, ఓడల నిర్మాణం మరియు ఉక్కు తయారీ పరిశ్రమలు కనబడుతాయి.
5. **వ్యూహన్ ప్రదేశం:** లోహల తయారికి, బృహత్ పారిశ్రామిక మరియు ఉపకరణాలు తయారి.

NOT TO BE REPUBLISHED @KTRS

భారత దేశంలోగల ప్రముఖ పారిశ్రామిక ప్రాంతాలు:

1. హుగ్లీ – కలకత్తా ప్రదేశం
2. ముంబాయి – పూనా ప్రదేశం
3. అహ్మదాబాద్ – వడోదరప్రదేశం
4. మధురై – కోయంబత్తూర్–బెంగళూర్ ప్రదేశం
5. చోటానాగపూర్ ప్రదేశం
6. ఢిల్లీ – మీరట్
7. విశాఖపట్నం మరియు గుంటూరు
8. కొల్లం – తిరువనంతపురం ప్రదేశం

దక్షిణ కొరియా, హంకాంగ్, సింగపూర్ మరియు మలేషియా మొదలగునవి ఆసియాలో గల ఇతర పారిశ్రామిక ప్రదేశాలు.

7. ఆసియా జనాభా

జనాభా పెరుగుదల: ఆసియా ఖండంలో సుమారు 476 కోట్ల జనాభావుంది. ఇది ప్రపంచ జనాభాలో 60 శాతం కలదు. ఇప్పటి (నేటి) జనాభా గత మూడు శతాబ్దాల కంటే ఐదురెట్లు పెరిగినది. 1950లో ఆసియా జనాభా 140 కోట్ల మాత్రమే. ఇటీవల వరకూ జనాభా పెరుగుదల రేటు పెరుగుతు వచ్చింది. ఆయితే ఇప్పడది తక్కువైంది.

జనాభా విస్తరణ మరియు జనసాంద్రత: ఆసియా ఖండంలో జనాభా పరిమాణం ఒకే విధంగా లేదు. ఆసియాలో ఎక్కువ భాగాలలో తక్కువ జనాభా మరియు తక్కువ భాగాలలో అధిక జనాభా వుండటం గమనించవచ్చు.

ఆసియా ఖండపు సరాసరి జనసాంద్రత ప్రతి చదరపు కి.మీ. కు 153 మంది. అత్యంత శీతలమైన ఉత్తర మరియు తూర్పు సైబీరియా, ఎడారులుగల అరేబియా, ఇరాన్ మరియు థార్ (భారతదేశం) ప్రదేశాలు మరియు అత్యంత ఎత్తైన మధ్య ఆసియా ప్రాంతాలు మొదలైనవి ఆసియా ఖండంలో తక్కువ జనాభాగల ప్రాంతాలు.

ఆసియాలో అత్యంత జనాభా గల ప్రాంతాలలో భారతదేశ మహామైదానాలు, బంగ్లాదేశ్, చైనా, జపాన్, కొరియా మరియు జావాద్వీపం (ఇండోనేషియా)లు ప్రముఖమైనది. వీటిలో ఎక్కువ భాగాలు సారవంతమైన, సమతల మైదానాల మరియు నదీ లోయలుగల ప్రాంతాలు. మయన్మార్, థాయ్‌లాండ్, ఇరాక్, శ్రీలంక వియత్నాం, మలేషియా మరియు కాంబోడియాలలోను జనసాంద్రత ఎక్కువ.

© KTRS NOT TO BE REPUBLISHED



ఆసియా జనసాంద్రత

© KTBS NOT TO BE REPUBLISHED

కొత్తపదాలు: శరత్‌కాలం, బిలియన్, శంఖాకార చెట్లు గల అరణ్యం (శంఖాకార అరణ్యం), శిలాజా ఇందనాలు, ముడుత పర్వతాలు, జలసంధి, సున్నపురాయి, పాచి, శిలావల్కం, ఒయాసిస్, ముడిపదార్థాలు, టైగా, టండ్రా.

ఇది మీకు తెలుసుండనీ

- ఆసియా ఖండంలో అత్యంత ఎత్తైన ప్రదేశం మౌంట్ ఎవరెస్ట్ (8848మీ)
- ఆసియాలో అత్యంత తగ్గుప్రదేశం మృత్యుసముద్రం
- ప్రపంచంలోనే అతి ఎక్కువ సంఖ్యలో హిమానీ నదులు కారకోరం పర్వతశ్రేణులలో కలవు.
- టిబెట్ ప్రపంచంలోని అతి ఎత్తైన పీఠభూమి. దీనిని ప్రపంచపైకప్పు అని పిలుస్తారు.
- కాస్పియన్ సముద్రం ప్రపంచంలోని అత్యంత విశాలమైన అంతర్భాగ జలరాశి.
- దక్షిణ సైబీరియాలో గల బైకాల్ సరస్సు ప్రపంచంలోనే అత్యంత లోతైనది.
- విస్తీర్ణం మరియు జనాభా రెండింటిలోను ఆసియాలోగల చిన్నదేశం మాల్దీవులు.

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. ఆసియా ఖండం _____ గోళార్ధంలో కలదు.
2. ఆసియాలో అతి ఎత్తైన పర్వతం _____ .
3. రబ్బరు ఉత్పత్తిలో ఆసియా ఖండంలో గల ప్రముఖ దేశం _____ .
4. సమశీతోష్ణ వలయపు గడ్డి భూములను _____ అని పిలుస్తారు.

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

5. 'ఆసియా వైపరీత్యాల ఖండం' అని పిలుస్తారు ఎందుకు?
6. ఆసియా ఖండంలోగల భౌగోళిక స్వరూపాలను తెలపండి.
7. ఆసియాలో గల నైసర్గిక స్వరూపా లేవి?
8. ఆసియాలో గల ఏ ఋతువులలో ఎక్కువ వర్షం కురుస్తుంది?
9. ఆసియాలో పండే ప్రముఖ ఆహారపు పంటలేవి?
10. ఆసియాలో లభించే ఇందనాలను పేర్కొనండి?
11. ఆసియా ఖండంలో ఏఏ భాగాలలో తక్కువ జనాభావుంది? ఎందుకు?



కార్యాచరణలు:

- మీ అట్లాస్ పుస్తక సహాయంతో ఆసియా భూపటాన్ని అధ్యయనం చేసి, పర్వతాలు, పీఠభూమి, మైదానాలు మరియు నదులను గుర్తించి మరియు జాబితాను తయారు చేయండి. వాటిని భూపటంలో గుర్తించండి.
- ఆసియా ఖండం ప్రముఖనదులు మరియు వాటి ఉపనదుల వివరాలైన ఉద్భవస్థానం, పొడవు, ఉపనదులు, డెల్టా ప్రాంతం, ఆనకట్టల వివరాలను మరియు చిత్రాలను సేకరించండి.
- మీరు నివసిస్తున్న చుట్టు ప్రక్కలగల ప్రాంతాలను వీక్షించండి. అక్కడి పంట, వృక్షసంపద మరియు జలాశయాలను పట్టీ చేయండి.

NOT TO BE REPUBLISHED @KTBS

అధ్యాయం-23	యూరోప్ ఖండం

N3F2X8

పాఠం పరిచయం

ఈ పాఠంలో యూరోప్ ఖండం ఉనికి, విస్తీర్ణం, మరియు భౌగోళిక స్వరూపాలు, నైసర్గిక మరియు శీతోష్ణస్థితి విధానాలు, సహజ వృక్ష సంపద, వ్యవసాయం, పాడిపరిశ్రమ మత్స్య పరిశ్రమ, ఖనిజాలు, మరియు పరిశ్రమలు, జనాభా పెరుగుదల మరియు జనసాంద్రతలను పరిచయం చేయడమైనది.

సామర్థ్యాలు

1] యూరోప్ ఉనికి, పరిమాణం మరియు భౌగోళిక సన్నివేశాలను తెలుసుకోవడం.
2] యూరోప్ నైసర్గిక మరియు శీతోష్ణస్థితి విభాగాలను తెలుసుకుంటారు.
3] సహజవృక్ష సంపద పై శీతోష్ణస్థితి ప్రదేశాల ప్రభావాన్ని సమీకరించగలరు.
4] యూర్ప్‌లోని పరిశ్రమలను ఖనిజాలతో నిర్ధారమయ్యే వాటి గురించి తెలుసుకోవడం.
5] యూరోప్‌లోగల అసమాన జానాభా పెరుగుదల, జనసాంద్రత మరియు వలసలను నియత్రించే అంశాల గురించి తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED


పీఠిక: ప్రపంచంలో ఎక్కువ జనసాంద్రత మరియు నగరీకరణం చెందిన భూ ఖండాలలో యూరోప్ కూడా ఒకటి. అంతేగాక సమృద్ధమైన మరియు పారిశ్రామీకీ కరణం చెందిన భూ ఖండం. ఇది విస్తీర్ణంలో ఆరవస్థానంలోవుంది. ఇది సంకీర్ణమైన మరియు వైవిధ్యమైన భౌగోళిక స్వరూపాన్ని, సామాజిక – సాంస్కృతిక, రాజకీయ వ్యవస్థ కల్గి వుంటుంది. ఇది అనేక పెద్ద మరియు చిన్న దేశాలను కలిగి వుంది. మొత్తం 56 దేశాలువున్నాయి.

1. ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక సన్నివేశాలు

ఉనికి: యూరోప్ ఖండం 10° పశ్చిమం నుండి 60° తూర్పు రేఖాంశాలు మరియు 36° ఉత్తరం నుండి 72° ఉత్తర అక్షాంశాల మధ్య వున్నది.

విస్తీర్ణం: యూరోప్ ఖండం ప్రపంచంలో రెండవ అతిచిన్న భూఖండం. దీని మొత్తం విస్తీర్ణం 10.4 మిలియన్ చ.కి.మీ. ఇది భారత దేశ విస్తీర్ణానికి 3 రెట్లు వుంటుంది. ఈ ఖండం మొత్తం భూమి విస్తీర్ణంలో 7 శాతంవుంది. అయితే ప్రపంచ జనాభాలో 1/4 వంతు కలిగింది.


భౌగోళిక స్వరూపం: యూరోప్ ఆసియా ఖండం యొక్క పర్యాయ ద్వీపం. ఈ ఖండంకు మూడువైపులా నీటితో ఆవరించివుంది. ఉత్తరంలో బేరెంట్ సముద్రం, పశ్చిమాన అట్లాంటిక్ సముద్రం మరియు దక్షిణంలో మెడిటేరియన్ సముద్రాలు ఆవరించివున్నాయి.



ప్రపంచలో యూరోప్ ఖండం – ఉనికి

యూరోప్ తూర్పు భాగంలో ఆసియా ఖండం వుండి, దీనిని యూరల్ పర్వతాలు, కకాసస్ పర్వతాలు మరియు కాస్పియన్ సముద్రాలు యూరోప్ నుండి వేరుచేస్తున్నాయి. దక్షిణ భాగంలో ఆఫ్రిక ఖండం కలదు.

@TBS NOT TO BE REPUBLISHED



ఉనికి – విస్తీర్ణం మరియు భౌగోళిక స్వరూపం

అయితే పైన తెల్పిన భౌతిక స్వరూపాలేవి కూడా యూరోప్ మరియు ఆసియా ఖండాల మధ్య సురక్షితమైన సరిహద్దులు కావు. అందువల్ల ఇది 'యూరేసియా' అని ఒకే పేరుతో పిలువబడుతుంది.

2. నైసర్గిక స్వరూపాలు (లక్షణాలు)



ఎల్‌బ్రస్ పర్వత శిఖరం

యూరోప్ ఖండం విశిష్టమైన నైసర్గిక లక్షణాలతో కూడినది. ఈ ఖండం పశ్చిమ మరియు దక్షిణ భాగాలలో హిమంతో కూడిన శిఖరాలు గల పర్వతాలు, గుహలు, లోయలు మరియు చిన్న మైదానాలు కలవు. అయితే ఈ ఖండం తూర్పు భాగాన ఎక్కువ భాగం స్థిరమైన పీఠభూమితో ఆవరించినది. అక్కడక్కడ కొద్దిగా మార్పులు కనబడుతాయి.

యూరప్ ఖండంలో అతి ఎత్తైన ప్రాంతం కకాసస్ పర్వత శ్రేణులలో గల మౌంట్ ఎల్‌బ్రస్ శిఖరం (5633 మీ.)అత్యంత లోతట్టు ప్రాంతం కాస్పియన్ సముద్రం. ఇది సముద్రమట్టానికి 28 మీ. తగ్గులో వుంటుంది.

వాస్తవానికి ఆసియా భూఖండంలో యూరోప్ ఒక పర్యాయ ద్వీపం. ఈ ఖండంలో చాలా ద్వీపాలు వున్నాయి. ఉదా: స్కాండినేవియా, ఐబీరియా, జట్‌ల్యాండ్, బాల్కన్ మొదలైనవి. అందువల్ల యూరోపును 'పర్యాయ ద్వీపాల పర్యాయ ద్వీపం' అని పిలువబడుతుంది.

యూరప్‌లో 80,500 కి.మీ పొడవుగల లోపలికి చొచ్చుకొని పోయిన విస్తారమైన సముద్ర తీరంవుంది. అది ఆసియా ఖండపు తీరానికంటే పొడమైనది. ఈ ఖండం తీరం పొడవునా వేలాది ద్వీపకల్పాలున్నాయి. వాటిలో బ్రిటన్ మరియు ఐర్లాండ్ పెద్దవి. శాట్‌లాండ్, ఫైరోస్, ఓర్కెని, సిసిలి, సార్డినియా, కోర్సిక, క్రేట్ మరియు చానల్ ద్వీపం మొదలైన ఇతర ద్వీపాలు కలవు.


నైసర్గిక భూ స్వరూపాలు:

భౌతిక లక్షణాల ఆధారంగా యూరోప్‌ను సామాన్యంగా నాలుగు భూ స్వరూపాలుగా విభజించబడింది.

1. వాయువ్య ఎత్తైన ప్రదేశాలు
2. ఉత్తర యూరోప్ మైదాన ప్రాంతాలు
3. కేంద్ర ఎత్తైన ప్రాంతాలు
4. దక్షిణ పర్వతాలు

NOT TO BE REPUBLISHED © KTBS

1 **వాయువ్య ఎత్తైన పర్వతాలు:** ఈ నైసర్గిక భూస్వరూపంలో అత్యంత పురాతనమైన పర్వత శ్రేణులు గల ఫిన్‌ల్యాండ్, స్వీడన్, నార్వేలతో కూడి వుండి, ఐస్‌ల్యాండ్ మరియు బ్రిటన్ వరకు విస్తరించి వుంది. ఇవి అవశేష పర్వతాలు. హిమ నదులు కరగడం వలన తక్కువ ఎత్తును కలిగివుంటాయి. ఇవి పురాతన శిలల చే నిర్మాణమయ్యాయి స్కాండినేవియాలో వీటి సాధారణ ఎత్తు 2000 మీ. మరియు స్కాట్లాండ్లలలో 600 మీ. మాత్రమే. ఈ నైసర్గిక విభాగంలో అత్యంత ఎత్తైన శిఖరం నార్వే గల గోల్డ్ ఫిగెన్ (2469 మీ.). స్కాట్లాండ్లో గల బెన్‌వీస్ (1343 మీ.) మరియు వేల్స్ వున్న స్నాడన్ (1085 మీ.) ఇతర శిఖరాలు. ఈ స్వరూపం ఉత్తరం వైపు ఏటవాలుగా వుంటుంది. అందువలన అనేక నదులు ప్రవహిస్తాయి.



యూరప్ నైసర్గిక స్వరూపాలు

2. **ఉత్తర యూరోప్ మైదానాలు:** వీటిని 'కేంద్ర తగ్గు ప్రాంతాలు' అని కూడా పిలుస్తారు. ఇవి తూర్పున యూరల్ పర్వతాల నుండి పశ్చిమాన అట్లాంటిక్ మహా సముద్ర తీరం వరకు విస్తరించాయి. యూరప్ లోని చాలా ప్రాంతాలు ఈ స్వరూపంలో ఉన్నాయి. వీటిలో యురేపియన్ రష్యా, పోలెండ్, ఉత్తర జర్మని, నెదర్లాండ్ (హలెండ్), డెన్మార్క్, బెల్జియం, ఉత్తర ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండ్ తూర్పు ప్రదేశాలు కలవు.

NOT TO BE REPUBLISHED

ఈ ప్రాంతం తూర్పు భాగం వెడల్పుగా ఉంటుంది. పశ్చిమాన వెడల్పు తగ్గుతూ పోతుంది. నెదర్లాండ్ మరియు బెల్జియం దేశాల కొన్ని మైదానాలు సముద్ర మట్టం కంటే కూడా తగ్గులోవున్నాయి. ఈ మైదానాలు ఇక్కడ ప్రవహించే నదుల చలనాల వలన ఏర్పడతాయి.

ఇవి భారత దేశంలో గల సింధు – గంగా మైదానాల మాదరిగా సమతలంగా వుండవు. కొన్ని భాగాలలో ఈ మైదానాలు సాధారణ ఏటవాలుగా వుంటే, మరికొన్ని చోట్ల పర్వతాలు, కొండల వరుసతో ప్రత్యేకంగా వుంటాయి. ఇక్కడ ప్రపంచంలోనే సారవంతమైన వ్యవసాయ భూములు వున్నాయి.

3. **కేంద్ర మధ్య ఎత్తైన ప్రాంతాలు:** ఇవి పురాతన శిలలతో నిర్మితమై అనేక పురాతన పర్వతాలు, కొండలు మరియు పీఠభూములతో కూడివున్నాయి. వీటి సరాసరి ఎత్తు సముద్రమట్టం కంటే 600 మీ ఎత్తు వుండవు.

ఈ ప్రాంతపు పశ్చిమంలో ఐర్లాండ్ నుండి తూర్పున రష్యావరకు విస్తరించింది. ఇందులో స్పెయిన్ మరియు పోర్చ్‌గల్‌లో గల మెసెటా, ఫ్రాన్స్‌లో గల మరియు మధ్య మాసిఫ్ మరియు వోస్టేజ్, జర్మనిలోని బ్లాక్ ఫారెస్ట్ మరియు చెక్ మరియు స్లోవేకియ గణతంత్ర రాజ్యాలలో తక్కువ ఎత్తుగల అనేక పర్వతశ్రేణులు కలవు.

ఈ ప్రాంతంలో కొన్ని భాగాలు అడవులతో ఆవరించ బడివున్నాయి. చాలా ప్రదేశాలు రాతిబండలతో కూడివున్నాయి. ఐక్కడి మట్టి వ్యవసాయానికి సారవంతంగా లేదు. అయితే నదిలోయలు ఉత్తమ వ్యవసాయ భూమిని కలిగివున్నాయి.

4. **దక్షిణ పర్వతాలు:** ఈ విభాగంలో గల ప్రాంతాన్ని 'ఆల్పైన్ పర్వతాల ప్రాంతం' అని కూడా పిలువబడింది. ఇందులో అనేక పర్వత శ్రేణులు కలవు. అవి సియెర్ర మోరిన్ (స్పెయిన్), ఫ్రాన్స్ మరియు స్పెయిన్ మధ్యలో సరిహద్దులుగా గల పిరనీస్ పర్వతాలు. ఇవి పశ్చిమ అట్లాంటిక్ మహాసముద్ర తీరం నుండి తూర్పులో గల కాస్పియన్ సముద్రం వరకూ ఒకదానికొకటి సమాంతర శ్రేణులుగా వ్యాపించాయి. ఇవి హిమాలయాలు లాగా ముడుత పర్వతాలు.

© KTBS NOT TO BE REPUBLISHED

ఈ భాగంలో ఆల్ప్స్ పర్వతాలు ముఖ్యమైనవి. ఇందులో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ బ్లాంక్ (4807 మీ) ఆల్ప్స్ పర్వతాలు ఫ్రాన్స్ ఆగ్నేయభాగం, ఇటలీ ఉత్తరభాగం, స్విట్జర్లాండ్‌లోని చాలా భాగాలు, జర్మని, ఆస్ట్రియా మరియు స్లావేసియా భాగాలలో వ్యాపించాయి. ఇటలీలోని చాలా భాగాలలో అపనైస్ పర్వతాలు, క్రోసియా, బోస్నియా మరియు యుగోస్లోపియాలలో డినారిక్ ఆల్ప్స్, బల్గెరియాలోని బాల్కన్ మరియు ఉత్తర స్లోవేనియాలో కార్పేధియాస్ పర్వతాలు కలవు.



బ్లాంక్ శిఖరం

3. శీతోష్ణస్థితి ప్రదేశాలు మరియు సహజవక్షసంపద

యూరోప్ శీతోష్ణస్థితి ప్రదేశాలను గురించి చర్చించడానికి ముందు వాటి సామాన్య శీతోష్ణ స్థితుల పరిస్థితిని తెలుసుకుందాం. ఈ ఖండం యొక్క ఎక్కువభాగం 'సమశీతోష్ణవలయపు శీతోష్ణస్థితి'ని కలిగి వుంది. దీనిని 'అనుకూల శీతోష్ణస్థితి'' అని కూడా పిలుస్తారు. ఇవి ప్రముఖ శీతోష్ణస్థితి నియంత్రణ అంశాల పరస్పర ప్రక్రియల ఫలితంగా ఏర్పడినది. అవి ఏవనగా శీతోష్ణస్థితి అక్షాంశాలు, ఉపరితల లక్షణాలు, పవనాలు మరియు ఉనికి. అయిననూ ఖండమంతటా ప్రచలితమైన అట్లాంటిక్ మహాసముద్రంనుండి వీచే పవనాలు ఈ ఖండం చాలా వరకు శీతోష్ణస్థితిపై ప్రభావం చూపుతాయి. దీనికి ముఖ్య కారణాలు గల్ఫ్ స్ట్రీమ్ ఉష్ణ సాగర ప్రవాహం మరియు బలమైన పశ్చిమపవనాలు.

NOT TO BE REPUBLISHED © KSBSE


సాధారణంగా దక్షిణ యూరోప్ యొక్క చల్లటి అల్పావధి వేసవి కంటే ఉత్తర భాగంలో చలికాలం ఎక్కువుగావుండి చల్లగా వుంటుంది. అంతేగాకుండా పశ్చిమ యూరోప్ కన్న తూర్పు భాగంలో చలికాలం ఎక్కువ మరియు చల్లగావుండి వేసవి అల్పావధి మరియు ఉష్ణం (వేడి)గా ఉంటుంది.

శీతోష్ణస్థితి ప్రదేశాలు


యూరోప్‌ను నాలుగు ప్రముఖ శీతోష్ణస్థితి వలయాలుగా విభజించవచ్చు.

1. **వాయువ్య యూరోప్ సముద్ర శీతోష్ణ స్థితి ప్రదేశం:** ఈ ప్రదేశం నార్వే సముద్ర తీరం నుండి స్పెయిన్ ఉత్తర మరియు మధ్య యూరోప్ లోపలి ప్రాంతాల వరకు విస్తరించింది. అనుకూలమైన చలికాలం, చల్లటి వేసవి కాలం మరియు

అవసరమైనంత వర్షం, కప్పుకొన్న మేఘాలు మరియు సురక్షితమైన పగలు అనునవి ఈ శీతోష్ణస్థితి గుణలక్షణాలు చలికాలం మరియు వేసవి కాలాలలోను సాధారణ ఉష్ణోగ్రత (10° సెంటిగ్రేడ్ మరియు 18° సెంటిగేడ్) మరియు వర్షపాతం ఉత్తమంగా ఉంటుంది. (75 సెం.మీ).



యూరోప్ – వార్షిక ఉష్ణోగ్రత – ప్రమాణం



యూరప్–వార్షిక వర్షపాతం

© KSEEB NOT TO BE REPUBLISHED

2. **ఖండాంతర శీతోష్ణస్థితి ప్రదేశం:** ఇది ఎక్కువుగా పోలేండ్, స్లోవేకియా, చెక్‌రిపబ్లిక్, హంగేరి, రుమేనియ మరియు బల్గేయాలలో కనబడుతుంది. ఈ శీతోష్ణస్థితి లక్షణాలేవనగా శీతలంతో కూడిన చలికాలం, వెచ్చటి వేసవి కాలం (–12° సె మరియు 10° సె) వార్షిక సరాసరి వర్షపాతం 50సెం. మీ. వేసవి ప్రారంభంలో చాలా ఎక్కువుగా భారీ వర్షాలు కురుస్తాయి.

3. **మెడిటరేనియన్ శీతోష్ణస్థితి ప్రదేశం:** ఎక్కువ ఉష్ణోగ్రత, పొడి మరియు వేడితో కూడిన వేసవి, అలాగే కొద్దిపాటి వర్షం కురిసే అహ్లాదకరమైన చలిగాలులు ఈ శీతోష్ణస్థితి యొక్క ప్రముఖ అంశాలు (లక్షణాలు). వర్షపాతం సమానంగా ఉండదు. చలికాలంలో సరాసరి ఉష్ణోగ్రత: 8 డిగ్రి సెల్సయస్ మరియు అది వేసవికాలంలో 22° సెల్సియస్‌గా వుంటుంది. వార్షిక సరాసరి వర్షపాతం 75 నుండి 100 సెం.మీ. ఇలాంటి శీతోష్ణస్థితి విశేషంగా మెడిటరేనియన్ ప్రదేశాలు గల దక్షిణ యూరోప్‌లో కనిపిస్తుంది.

4. **పర్వత శీతోష్ణస్థితి ప్రదేశం:** ఇలాంటి శీతోష్ణస్థితి ఆల్ప్స్ మరియు కకాసస్ పర్వత భాగాలలో కనబడుతుంది. ఇది ఎత్తైన సూర్య కిరణాలు మరియు పవనాల నుండి నియంత్రించబడుతుంది. చలికాలంలో ఉష్ణోగ్రత – 4° సె మరియు వేసవికాలం ఉష్ణోగ్రత 16 సె. వార్షిక సరాసరి వర్షపాతం పర్వతాల గాలికి వ్యతిరేఖ భాగాలలో 50 సెం.మీ. మరియు గాలికి అభిముఖ భాగాలలో 200 సెం.మీ, అత్యంత ఎత్తైన భాగాలలో ఉష్ణోగ్రత నీరు గడ్డ కట్టినట్టు బిందువు కంటే తక్కువగావుంటుంది.

NOT TO BE REPUBLISHED © KSEEB

సహజ వృక్ష సంపద

యూరోప్‌లో చాలా పురాతన కాలం నుండి మానవులు నివసిస్తున్నారు మరియు అధిక జనసాంద్రతలను కలిగివుంది. అందువల్ల, సహజ వృక్షజాలం సంపూర్ణంగా నాశనమైంది. జన వసతికి ప్రతికూలమై మరియు ఎత్తైన ప్రదేశాలలో మాత్రం కనబడుతుంది. యూరప్‌లో కింది తెలిపిన విధంగా ఆరు రకాల వృక్ష సంపద ఉంటుంది.

1. **టండ్రా వృక్ష జాలం:** శిలా వల్కం మరియు పాచితో (Lichens and Mossess) కూడుకొని వుంటుంది. ఇది ఉత్తరనార్వే, స్వీడన్, ఫిన్లాల్యాండ్ లతో కూడిన చిన్న ప్రదేశాలలో టండ్రా వృక్షజాలం కనబడుతుంది. ఇలాంటి వృక్షజాలమే ఆల్ప్స్ మరియు ఉత్తర యూరల్ పర్వతాలలోని ఎత్తైన ప్రదేశాలలో కనబడుతుంది.

2. **టైగా అరణ్యాలు:** నార్వే, స్వీడన్ మరియు ఫిన్లాండ్ లతో కూడిన ధ్రువప్రాంతాలలో కనిపిస్తుంది. వీటిని **'శంఖాకార వృక్షారణ్యాలు'** అని పిలుస్తారు. ఇక్కడ కొన్ని జాతుల వృక్షాలు పెరుగుతాయి. ఉదా: స్కాట్స్‌పైన్, స్ప్రూస్ మరియు లార్చ్. ఇవి సూది మొనలాంటి ఆకులు కలిగి శంఖువు ఆకారంలో వుంటాయి.

3. **మిశ్రమ అరణ్యాలు** దక్షిణ మధ్య ప్రాంతాలలో కన్పిస్తాయి. వీటిలో ఆకులు రాల్చే మరియు శంఖువాకార వృక్షాలు పెరుగుతాయి. వాటిలో ఓక్, ఆశ్, ఎల్మ్, పాప్లర్, విల్లో, బీచ్ మొదలైనవి ప్రముఖమైన వృక్షాలు.

4. **మెడిటరేనియన్ వృక్షజాలం:** సాధారణంగా సముద్ర తీరం పొడవునా కనబడతాయి. ఇవి వెడల్పుగల ఆకులుండి, ఎల్లప్పుడు హరితారణ్యంగల వృక్షజాలం. ఎందుకనగా శరదృతువులో వృక్షాలు తమ ఆకులను రాల్చవు. కార్క్, ఓక్, ఆలీవ్ లారెల్ మొదలైన వృక్షాలు ఇక్కడ పెరుగుతాయి.

5. **పచ్చిక బయళ్ళు:** దక్షిణ భాగంలోని ఆకులు రాల్చు అరణ్యాలలో కనబడుతాయి ఉదా: హంగేరి, బల్గేరియా, రుమేనియా మరియు యురోపియన్ రష్యా. ఇవి అరుదైన చెట్లు మరియు పచ్చిక బయళ్ళు గల స్టెప్పీల వృక్షజాలంను పొంది వుంటాయి.

6. **ఆల్పైన్ వృక్షజాలం:** ఇవి యూరోప్ దక్షిణ భాగంలో గల ఎత్తైన పర్వత భాగాలలో వ్యాపించాయి. ఉదా: ఆల్ప్స్, పిరనీస్, బాల్కన్, కార్పేథియన్ మరియు డినారిక్ పర్వతాలు.



యూరప్-స్వాభావిక వృక్షజాలం

© SCERT NOT TO BE REPUBLISHED

4. వ్యవసాయం, పాడి పరిశ్రమ మరియు మత్స్య పరిశ్రమ

వ్యవసాయం: యూరప్ లో పారిశ్రామికీకరణ తరువాత కూడా వ్యవసాయం ముఖ్య వృత్తిగా రక్షించబడు తోంది. ఈ ఖండం విశాలమైన, సమతలమైన, సారవంతమైన భూమి మరియు ఉత్తమ నీటి పారుదల సౌకర్యాలు కలిపుండడంలో అదృష్టవంతులు. ఇక్కడి శీతోష్ణస్థితి కూడా వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది.

స్కాండినేవియన్ దేశాలు మినహాయించి, యూరప్‌లోని చాలా దేశాలు వాటి విస్తీర్ణం లో 50 శాతం కంటే ఎక్కువ భాగం వ్యవసాయనికి అనుకూలం. యూరోప్ సరాసరి వ్యవసాయం పరిమాణం 10 హెక్టార్లు.

పశ్చిమ యూరోప్ దేశాలలో మిశ్రమ వ్యవసాయం అమలులో వుంది. ఇది పంటల సాగుబడి మరియు పశువుల పెంపకం రెండింటిని కూడా కలిగి వుంటుంది. ఐక్కడి వ్యవసాయ భూమిని పశువుల మేతకు పంటలు పండించడానికి, కోళ్ళపెంపకం, పందుల పెంపకం మరియు వివిధ రకాల పండ్ల మరియు కూరగాయలు పండించడానికి ఉపయోగిస్తారు.

మెడిటరేనియన్ శీతోష్ణస్థితి గల దక్షిణ యూరోప్ వ్యవసాయమే వేరుగావుంటుంది. అది ఏకదళధాన్యాలు, పండ్లు, కూరగాయల సాగు మరియు పశువుల పెంపకం సంయోజనతో కూడివుంటుంది.

విశాలమైన మార్కెట్టును అవలంభించిన ప్రత్యేక వ్యవసాయం అభివృద్ధి చెందింది. అధిక జనసాంద్రతగల నగర ప్రదేశాలకు సమీప భాగాలలో వాణిజ్యం మరియు ఉత్తమ మాదరి వ్యవసాయం కనబడుతుంది. మొత్తానికి యూరప్ ప్రజలలో 10 శాతం కంటే తక్కువభాగం వ్యవసాయ వృత్తిలో పనిచేస్తున్నారు.

ఉపరితల లక్షణాలు, మట్టి శీతోష్ణస్థితి మార్కెట్ మరియు వ్యవసాయ కూలీలు లభించడం ఆధారంగా యూరోప్‌లోని వేర్వేరు భాగాలలో వివిధ రకాల పంటలు పండిస్తున్నారు.

గోధుమలు: యూరోప్ ప్రజల ప్రముఖ ఆహార పంట. ప్యారీస్ మెద్దానం, యూరప్ మహా మైదానం, హంగేరి మైదానం, తగ్గు మైదాన దేశాలు మరియు ఇటలీలోని ఫో నదీమైదానాలు యూరప్ యొక్క ప్రముఖ గోధుమలు ఉత్పత్తి చేయు ప్రదేశాలు.

NOT TO BE REPUBLISHED © KTBS

మొక్కజొన్న: యూరోప్ ప్రజల రెండవ అతిముఖ్యమైన ఏకదళ దాన్యపు పంట. ఫ్రాన్స్, ఇటలీ హంగేరి, జర్మని మరియు స్పేయిన్‌లు మొక్కజొన్నను పండించే ప్రముఖ దేశాలు. రై మరొక ఆహారపంట. దీనిని ఎక్కువుగా బ్రెడ్ మరియు మద్యపాన తయారరీలో ఉపయోగిస్తారు. పోలాండ్, జర్మనీ, చెక్ రిపబ్లిక్ మరియు స్లోవేకియ రిపబ్లిక్ దేశాలు రై పంటను ఉత్పత్తి చేయుదేశాలు. బార్లీ ఉత్పాదనలో కూడా యూరోప్ ప్రముఖమైనది. దీనిని ఆహార దాన్యంగా, పశువుల ఆహారంగా మరియు మద్యం తయారీలో ఉపయోగిస్తారు. కొన్ని చోట్ల ఓట్స్ కూడా పండిస్తారు. అల్ప ప్రమాణంలో వరిని పండిస్తారు. ఇది వేసవి పంట.


చక్కెర గడ్డెలు మరియు బంగాళదుంపలు ఇవి యూరోప్‌లో రెండు ప్రముఖ గెడ్డ పంటలు. చక్కెర గడ్డను చక్కెర తయారిలో మరియు పశువుల ఆహారంగా ఉపయోగిస్తారు.

బంగాళాదుంపలను ఎక్కువుగా కేంద్ర (మధ్య) మరియు తూర్పుమైదానాలలో పండిస్తారు. యూరోప్ ప్రపంచంలోనే ఎక్కువ బంగాళ దుంపలను ఉత్పత్తి చేస్తున్నది. జనపనార (Flax) యూరోప్ లోని ప్రముఖ నార పంట.

యూరోప్ కొండల ఏటవాలు ప్రదేశంలో ద్రాక్ష, ఆపిల్, అంజూర, కమలా, నిమ్మ, ద్వీప ద్రాక్షి (ప్లమ్), దానిమ్మ మొదలైన పండ్ల వ్యవసాయం కనబడుతుంది. బల్గేరియా గులాబిపూలు కూరగాయలు మరియు తోటల పెంపకం కు ప్రసిద్ధిచెందినది.

పాడిపరిశ్రమ: ఇది యూరప్‌లోని మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో అత్యుత్తమ వ్యవస్థతమైన పరిశ్రమ చల్లటి తేమతో కూడిన శీతోష్ణస్థితి, అధిక జనసాంద్రత గల నగరాలు, సువ్యవస్థతమైన రహదారులు మరియు రైలు మార్గాల సౌకర్యాలు, అత్యుత్తమ జైవిక్ – సాంకేతిక జ్ఞానాభివృద్ధి, శీతలీకరణం, వాణిజ్య మాదరి పాడి పరిశ్రమలతో యాంత్రికరణం మరియు యధేచ్ఛగా మేత పశుగ్రాసం కోసం యూరప్ పాడి పరిశ్రమ అభివృద్ధి ఉత్తేజితంగా ఉన్నాయి.

© SCERT
NOT TO BE REPUBLISHED




పాడి పరిశ్రమ

డెన్మార్క్, నెదర్లాండ్, స్విట్జరాండ్, జర్మనీ మరియు బ్రిటన్‌లలో పాడిపరిశ్రమ ఎక్కువ అభివృద్ధి చెందింది. అయితే డెన్మార్క్ అత్యంత ముఖ్యమైనది. యూరోప్‌లోని దేశాల తమ పాడి పరిశ్రమకు చెందిన వస్తువులను ఎగుమతి చేస్తాయి. ఉదా: వెన్న, జున్ను, శీతలీకరించిన పాలు, చాక్లెట్లు మొదలైనవి.

మత్స్య పరిశ్రమ: ప్రాచీన కాలంనుండి యూరోప్ మత్స్యపరిశ్రమను తన ఆహారపు ఆర్థికాభివృద్ధికి అలవాటు చేసుకొని వచ్చింది. తక్కువలోతు గల సముద్ర తీర భాగాలలో చేపలు పెంపకం జరుగుతుంది. ప్రముఖ మత్స్య పరిశ్రమ ప్రదేశాలువాయువ్య యూరప్‌లో వుంటాయి. వాటిలో నార్వే, బ్రిటన్, డెన్మార్క్, స్వీడన్ మరియు జర్మనీ దేశాలువున్నాయి. డాగర్ బ్యాంక్ మరియు గ్రేట్ ఫిషర్ బ్యాంక్ ప్రదేశాలు ఉత్తర సముద్రపు రెండు ప్రసిద్ధ మత్స్య పరిశ్రమ కేంద్రాలయ్యాయి. నార్వే ప్రజలు చేపల పెంపకంలో పరిణితి చెందారు.

ధ్రువ ప్రాంతాలలో సీల్ మరియు తిమింగళాలను వేటాడుతారు. నార్వే అతి ఎక్కువ చేపలను ఉత్పత్తి చేసే మరియు ఎగుమతి చేసే దేశం.

NOT TO BE REPUBLISHED @KTBS



యూరోప్ చేపల పెంపక వలయం


వ్యయసాయ భూమి మరియు ఆహార ధాన్యాల కొరత వల్ల చేపల పెంపకం అభివృద్ధి చెందింది.

5. ఖనిజాలు

ఖనిజాలు: యూరోప్ లో వివిధరకాలైన ఖనిజాలు మరియు శక్తివనరులు లభిస్తున్నాయి.

ఈ ఖండంలో కావలసినంత ప్రమాణంలో ముడి ఇనుము ఉత్పత్తి అవుతుంది. యూరోప్ లోని చాలా దేశాలలో ముడి ఇనుము విస్తరించినది. ప్రపంచంలో 5 శాతం ముడి ఇనుము నిక్షేపాలు ఈ ఖండంలో కలవు. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ మరియు స్వీడన్ దేశాలు ముడి ఇనుమును ఉత్పాదనా చేయు దేశాలు.

బల్గేరియా మరియు పోలాండ్ దేశాలు రాగిని ఉత్పత్తి చేసే ప్రముఖదేశాలు. యూరోప్‌లో పెట్రోలియం మరియు సహజవాయువు నిక్షేపాలు తక్కువ. ఫ్రాన్స్, ఉత్తర సముద్రం, ఇటలీ, నెదర్లాండ్స్ మరియు జర్మనీ మొదలైన దేశాలు ప్రముఖ పెట్రోలియంను ఉత్పత్తి చేసే దేశాలు.



యూరప్‌లోని ఖనిజాలు

నేలబొగ్గు యూరోప్ ఖండంలో ప్రముఖ విద్యుచ్ఛక్తి వనరు. స్కాండినేవియా మరియు మెడటరేనియన్ దేశాలు మినహా మిగిలిన ఖండమంతా నేలబొగ్గు నిక్షేపాలు కలవు. ఉత్తమ శ్రేణి బిటుమినస్ నేలబొగ్గు యూరోపియన్ రష్యా, జర్మనీ, బ్రిటన్ దేశాలలో విస్తరించివుంది. కొన్ని చోట్లా బాక్సైట్ మరియు పొటాష్‌లు కూడా దొరుకుతాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రముఖ పరిశ్రమలు

ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ: ఆధునిక యుగం ఇనుము మరియు ఉక్కు యుగం. భారీ పరిశ్రమలైవుండి అనేక ఉపపరిశ్రమలకు అవసరమైన ఇనుము మరియు ఉక్కులను యూరోప్ ఉత్పత్తి చేస్తున్నది. యూరోప్‌లో గల ప్రముఖ ఇనుము మరియు ఉత్పత్తి చేయుదేశాలు ఏవనగా; (1) జర్మనీలోని రూర్, సార్, వెసర్ నదీ మైదానాలు మరియు బర్లిన్ ప్రదేశం, (2) బ్రిటన్ బ్లాక్ కంట్రి, శెఫీల్డ్, ఈశాన్య తీరం మరియు వేల్స్ ప్రదేశాలు, (3) ఫ్రాన్స్ లోరైన్, వాయువ్య మరియు తూర్పు సరిహద్దు ప్రదేశాలు, పోలాండ్ సైలిసియా, ఇటలీ లోని పోనదీలోయలు మరియు లంబార్డి మైదానం.

నూలు దుస్తుల పరిశ్రమ: యూరోప్‌లో కూడా అనేక వ్యవసాయధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వాటిలో నూలు వస్త్రాల పరిశ్రమ కూడా ఒకటి. యూరోప్ ఖండమంతా నూలు మిల్లులున్నాయి. ముడి పత్తిని విదేశాల నుండి దిగుమతి చేసుకుంటారు. బ్రిటన్ ఆధునిక నూలు పరిశ్రమల ఉద్భవ స్థళం. ఇక్కడ గల లంకాషైర్, చేషైర్ మరియు డర్బి షైర్ల్ ప్రముఖ పత్తి ఉత్పత్తి కేంద్రాలు. ఫ్రాన్స్ మరియు జర్మని ఇతర ప్రముఖమైన జౌళి వస్తువులను ఉత్పత్తి చేయు దేశాలు.

ఉత్తమ శ్రేణి పట్టుబట్టలు, ఉన్ని దుస్తులు మరియు కృత్రిమ నార దుస్తులకు బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, మరియు ఇటలీ దేశాలు ప్రసిద్ధి చెందాయి.

ఓడల తయారీ పరిశ్రమ: ఇదొక భారీ ప్రమాణపు ఇంజనీరింగ్ మరియు విశేషంగా సంయుక్త పరిశ్రమ. సాంకేతిక జ్ఞానాభివృద్ధి, ఉత్తమ రేవుల సౌకర్యం, పారిశ్రామికాభివృద్ధి మొదలైనవి ఈ పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం ఇస్తాయి. యూరోప్‌లోని జర్మనీ ప్రముఖ ఓడల తయారీ దేశం. స్వీడన్, బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లు యూరప్‌లోని ఇతర ఓడల తయారు చేయు దేశాలు.

స్వయం చాలక వాహనాల పరిశ్రమ: ఇది కార్లు, ట్రక్కులు, బస్సులు, స్కూటర్లు మొదలైనవి మరియు మోటార్ ఇంజిన్ సహాయంతో చలించు ఏదైనా ఇతర వాహనాలను తయారు చేయు పరిశ్రమ. ఇది ఒక సంయుక్త పరిశ్రమ. అత్యుత్తమ సాంకేతిక మరియు ఖర్చుతో కూడుకొన్న పరిశ్రమ. జర్మని, ఫ్రాన్స్, ఇటలీ మరియు బ్రిటన్ మొదలైనవి యురోప్‌లో గల ప్రముఖమైన స్వయం చాలక వాహనాల పరిశ్రమలు గల దేశాలు.

NOT TO BE REPUBLISHED @KTBS

6. యూరప్‌లో గల ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు.

యూరోప్‌లో గల ప్రముఖమైన పారిశ్రామిక పరిశ్రమలు మరియు పారిశ్రామిక కేంద్రాలు ఒక విధమైన త్రికోణ రూపంలో కేంద్రీ కృతం చెందాయి. దీనిని యూరప్ యొక్క పారిశ్రామిక హృదయం అంటారు. ఈ త్రికోణం ఉత్తర సముద్రం నుండి పోలాండ్ మధ్య భాగం వరకు మరియు దక్షిణ 'పో' నదీలోయల నుండి ఉత్తర స్వీడన్ వరకూ వ్యాపించాయి.

యూరోప్ లోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలు కింది విధంగా వున్నాయి:

1. బ్రిటన్ పారిశ్రామిక వలయం.
2. పశ్చిమ త్రిభుజాకార పారిశ్రామిక వలయం.
3. ప్యారిస్ పారిశ్రామిక వలయం; దీనిని 'ఫ్రాన్స్ పారిశ్రామిక హృదయం' అంటారు.
4. లోరైన్ – సార్ పారిశ్రామిక వలయం.
5. రైన్ నది యొక్క ఉపరితల వలయం.
6. సైలేసియ యొక్క ఉపరితల వలయం.
7. దక్షిణ స్కాండినేవియా వలయం స్టాక్‌హోం ను కల్గి వుంది.
8. తూర్పు జర్మనీ నుండి ఈ శాన్య చెక్ మరియు స్లోవేకియా వలయం.
9. ఉత్తర ఇటలీ పారిశ్రామిక వలయంలో పో నదీ మైదానం.

7. జనాభా

యూరోప్ యొక్క భౌగోళిక ప్రదేశాలను పోల్చి చూసినపుడు వాటి జనాభా ఎక్కువుగావుంటుంది. యూరోపియన్ రష్యాను మినహాయించి ప్రపంచంలోని 11 శాతం భూభాగం కల్గివుంది. అయితే ప్రపంచంలో ఐదింట ఒక వంతు జనాభాను మాత్రమేవుంది. యూరోప్ మొత్తం జనాభా 742 మిలియన్లు (2023) ఇందులో నగర జనాభా భాగం ఎక్కువ.

విస్తరణ: యూరోప్‌లో జనాభా సమానంగా విస్తరించలేదు. జర్మని, బ్రిటన్, మరియు ఫ్రాన్స్ దేశాలు యూరోప్ ఎక్కువ జనాభా గల దేశాలు. వాయువ్య యూరోప్‌లో జన సాంద్రత తక్కువ. ఆల్ప్స్, కకాసన్, పొడి ప్రదేశం గల ప్రదేశాలు మొదలైనవి తక్కువ జనసాంద్రతను కల్గిన దేశాలు.


యూరోప్ ఖండంలో అత్యధిక జన సాంద్రత గల దేశాలేవనగా; బెల్జియం, లక్సంబర్గ్, నెదర్లాండ్ మొదలైనవి. దీనికి ప్రముఖ కారణం పారిశ్రామికీకరణం, రవాణా సౌకర్యాలు, భౌగోళిక స్వరూపాలు మరియు సాంకేతిక ప్రగతి.

@KVBS NOT TO BE REPUBLISHED

జనాభా అభివృద్ధి: యూరోప్‌లోని అనేక దేశాలు తక్కువ మరియు దిగజారుతున్న జనాభా వృద్ధి లక్షణాలను కలిగివుంది. జనాభా అభివృద్ధి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మారుతూ వుంటుంది.

వలసలు: గడిచిన 200 సంవత్సరాలలో యూరోపియన్‌లు అనేకదేశాలకు వలస వెళ్ళారు మరియు అనేక కారణాలతో ఇతర దేశాల ప్రజల యూరోపియన్‌కు వలసవచ్చి స్థిర పడిపోయారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వివిధ ఖండాలు మరియు దేశాల నుండి ప్రజలు బ్రిటన్‌కు వలస వచ్చారు. వారిలో ఎక్కువుగా ఇటలీ వారున్నారు.



యూరప్ జనసాంద్రత

రెండవ ప్రపంచ యుద్ధం కంటే ముందు జర్మన్లు వేర్వేరు దేశాలకు వలస వెళ్ళారు. పోలాండ్, రుమేనియా, హంగేరి, చెక్, స్లోవేకియా మరియు యుగోస్లోవియాలలో జర్మన్లు అల్ప సంఖ్యాకులుగా కనిపిస్తారు.

NOT TO BE @KVBS PUBLISHED

జనసాంద్రత: యూరోపియన్ లో జనసాంద్రత వైవిధ్యంగా ఉంటుంది. ఎక్కువ అభివృద్ధి చెందిన నెదర్లాండ్లో ప్రతి చదరపు కి.మీ 950 మంది నివసిస్తే ఐస్ల్యాండ్ లో ప్రతి చదరపు కి.మీ.కు 3 మాత్రమే వున్నారు. ఉత్తర యూరోపియన్ తగ్గు ప్రదేశం అతి ఎక్కువ జనసాంద్రతను కల్గి ఉంటుంది.

యూరోప్లో అతి ఎక్కువ జన సాంద్రతను కలిగిన ప్రదేశాలు ఏవనగా పారిశ్రామిక జిల్లాలు, బెల్జియం మరియు జర్మనీలో గల నేలబొగ్గు ప్రదేశాలు, గ్రేటర్ లండన్, నెదర్లాండ్ రైన్ నదీలోయలు, ఉత్తర ఇటలీ మరియు స్పెయిన్ తీర ప్రాంతాలు మొదలైనవి.

అతి తక్కువ జన సాంద్రత గల ప్రదేశాలు ఏవనగా మధ్య ఫ్రాన్స్, పర్వతమయ ప్రదేశాలు, బాల్ఖన్ వలయం మరియు స్కాట్లాండ్లోని ఉన్నత భాగాలు.

కొత్తపదాలు: ఆల్పైన్, ఆల్ప్స్, స్వయం చాలిత వాహన ఉత్పాదనా, జనపనార, కాపలా, ముడుత పర్వతాలు, సముద్ర తీర శీతోష్ణస్థితి, మాసిఫ్, మసెట్ట, వలస, ద్వీపకల్పం, టైగా, జొళీ పరిశ్రమ, రై.

మీకిది తెలిసండనీ

- స్కాండి నేవియా ఉత్తర యూరోప్లో భాగమై నార్వే, స్వీడన్ మరియు ఫినాల్యండ్ దేశాలను కలిగివుంది.
- బ్రిటన్ లేదా గ్రేట్ బ్రిటన్ యూరోప్ లో అతి పెద్ద ద్వీపమై, ఇంగ్లాండ్, స్కాట్లాండ్ మరియు వేల్స్లను కలిగి వుంటుంది. ఉత్తర ఐర్లాండును కలిపితే సంయుక్త దేశం (యు.కె) అయింది.
- సుమారు 500 సంవత్సరాల కన్న ఎక్కువ కాలం యూరోప్ను ప్రపంచ హృదయ భాగం అని పిలిచెవారు.
- బ్లాక్ఫారెస్ట్ అనేది అడవి కాదు. అది ఒక పర్వత ప్రదేశం. దక్షిణ జర్మనీలో వుంటుంది. దీని లోపలి భాగం దట్టమైన అరణ్యాలతో చీకటిగా వుండటం వలన ఈ పేరు వచ్చింది.

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. యురోపియన్ ఆసియా యొక్క _____ ద్వీపం అంటారు.
2. యూరోప్లో గల ప్రముఖ పర్వతాలు _____ .

@KTRS NOT TO BE REPUBLISHED

3. యూరోపియన్ వాతావరణం పై ప్రభావం చూపే ప్రవాహం _____ .

4. యూరోప్ యొక్క ప్రముఖ పంట _____ .

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

5. యూరోప్ ఖండం నైసర్గిక ఉనికిని తెల్పండి?

6. యూరోప్ నైసర్గిక స్వరూపాలను తెల్పండి?

7. యూరోప్‌లో గల ప్రముఖ శీతోష్ణస్థితి ప్రదేశాలు ఏవి?

8. యూరప్‌లో గల ప్రముఖ సహజ వృక్షసంపద రకాలను పేర్కొనండి?

9. యూరోప్‌లో గల ప్రసిద్ధమైన పాడిపరిశ్రమల దేశాలను పేర్కొనండి?

10. యూరోప్‌లో గల ప్రముఖ ఆహార పంటలేవి?

11. యూరోప్‌లో గల మత్స్యపరిశ్రమ వలయాల గురించి రాయండి?

12. యూరోప్‌లో గల ప్రముఖ ఖనిజాలేవి?



కార్యాచరణలు:

- భూ పటంలో యూరోపియన్ నైసర్గిక భాగాలను గుర్తించండి.
- మీ ఉపాధ్యాయుల సహాయంతో యూరోప్‌లోని ప్రముఖ పర్వతాలను మరియు శిఖరాలను గుర్తించండి.
- మీరు నివసిస్తున్న ఇంటి చుట్టు ప్రక్కల గల పరిసరాలను గమనించి, అక్కడ గల భూ స్వరూపాలు, సహజవృక్షసంపద మరియు పంటల జాబితాను తయారు చేయండి.
- యూరోప్ చిత్ర పటంలో దేశాల రాజధానులు, పర్యాటక ప్రాంతాలు మరియు పరిశ్రమల పేర్లను గుర్తించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-24	ఆఫ్రికా ఖండం

W7N6Q1

పాఠం పరిచయం

ఈ పాఠంలో మీరు ఆఫ్రికా నైసర్గిక లక్షణాలైన ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక స్వరూపాలు, నైసర్గిక లక్షణాలు, నదీ వ్యవస్థ, శీతోష్ణస్థితి మరియు సహజవృక్ష సంపద మరియు వన్యప్రాణి సంపద, వ్యవసాయం, పరిశ్రమలు, విలువైన ఖనిజాలు, జనాభా పెరుగుదల విస్తరణ మరియు సాంద్రతలను గురించి తెలుసుకోగలరు.

సామర్థ్యాలు

1] ఆఫ్రికా ఖండం యొక్క ఉనికి, విస్తీర్ణం, భౌగోళిక స్వరూపాలు మరియు నైసర్గిక లక్షణాలను తెలుసుకోవడం.

2] ఆఫ్రికాలో గల ప్రముఖ నదీ వ్యవస్థ, శీతోష్ణస్థితి మరియు శీతోష్ణస్థితి ప్రదేశాలు, సహజవృక్ష సంపద మరియు వన్యప్రాణి సంపదలను గూర్చి తెలుసుకోవడం.

3] వ్యవసాయం, పరిశ్రమలు మరియు విలువైన ఖనిజాల గురించి తెలుసుకోవడం.

4] ఆఫ్రికా జనాభా – పెరుగుదల – విస్తరణ మరియు జనసాంద్రత గురించి తెలుసుకోవడం.


NOT TO BE REPUBLISHED @KTBS

పీఠిక: ఆఫ్రికా ఖండం ఆసియా తరువాత రెండవ అతిపెద్ద ఖండం. ఇది జనాభాలో రెండవ స్థానంలో కలదు. ఇటీవల కాలం వరకు ఆఫ్రికా ఖండాన్ని 'చీకటి ఖండంగా' పిలిచేవారు. దీనికి కారణం ఈ ఖండంలో ప్రధానంగా నల్లజాతీయులువున్నారని కాదు; ఇందులో పీఠభూములు, సముద్ర తీరం వరకు విస్తరించివుండటం మరియు ఉత్తర భాగంలో సహారా ఎడారి ఉండి; బయట ప్రపంచానికి చాలా కాలం వరకు పరిశోధనలకు లోనుకాకుండా ఉంది. ఆఫ్రికా ఖండంలో 54 దేశాలు కలవు.

1. ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక స్వరూపాలు

ఉనికి: ఆఫ్రికా ఖండం 37° డిగ్రీ ఉత్తర అక్షాంశాలు మరియు 35° దక్షిణ అక్షాంశాల వరకు మరియు 17° పశ్చిమ మరియు 50° తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించింది. దక్షిణ ఆఫ్రిక పశ్చిమ భాగంలో గ్రీనిచ్ రేఖాంశం ఉత్తర దక్షిణంగా పోతుంది. ప్రత్యేక విషయం ఏమనగా ఈ ఖండంలో కర్కాటకరేఖ మరియు మకర రేఖ రెండూ పోతాయి. భూమధ్యరేఖ దాదాపుగా మధ్య భాగంలో పోతుండటం వలన దీనిని ''కేంద్రీయ ఖండం'' అని అందురు.


విస్తీర్ణం: ఆఫ్రికా మొత్తం విస్తీర్ణం 30.4 మిలియన్ చ.కి.మీ. ఇది దక్షిణ ఉత్తరంగా 8000 కి.మీ. పొడవు మరియు తూర్పు-పడమరగా 7400 కి.మీ వెడల్పువుంది. ఆల్-ఘిరమ్ (టునిషియా) ఆఫ్రికా ఖండం ఉత్తరభాగంలోవున్న చివరి తుది కాగా అగుల్హాస్ (దక్షిణ ఆఫ్రిక) దక్షిణ భాగపు చివరి తుదిగా వుంది.



ప్రపంచంలో ఆఫ్రికా ఉనికి

@KTBS NOT TO BE REPUBLISHED

భౌతిక స్వరూపాలు: ఆఫ్రికాలోని చాలా భూభాగం ఏదో ఒక సముద్రం లేదా మహా సముద్రాల తో చుట్టు ఆవరించి వుంది. ఉత్తర భాగంలో మెడిటేరియన్ సముద్రం, పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్రం, తూర్పున ఎర్ర సముద్రం మరియు హిందూ మహాసముద్రాలు కలవు. పూర్వం ఈ ఖండం యొక్క ఈశాన్య భాగం సనాయ్ అనే ద్వీపకల్పంచే ఆసియాతో కలపబడి వుండేది, ఇపుడు అది సూయజ్ కాలువచే వేరు చేయబడివుంది. జీబ్రాల్టర్ జలసంధిచే యూరప్ ఖండం మరియు ఎర్ర సముద్రం నుండి అరేబియా ద్వీపకల్ప ఆఫ్రికానుండి వేరుచేస్తున్నాయి. ఆఫ్రికా ఖండం యొక్క సముద్ర తీరం 30500 కి.మీ పొడవు కలదు.




ఆఫ్రికా ఖండం ఉనికి మరియు భౌగోళిక స్వరూపాలు

2. నైసర్గిక లక్షణాలు

ఆఫ్రికా ఖండం నైసర్గిక లక్షణాలు దాని అంతర భూ ప్రతిబింబాలయ్యాయి. మొత్తం భూఖండాన్నే విశాలమైన పీఠభూమిగా పరిగణించబడుతుంది. అది పురాతన స్ఫటిక శిలలచే నిర్మాణమైంది. అది ఇరుకైన సన్నటి సముద్రపు అంచులలో తక్కువ ఎత్తుగావున్న పీఠభూమి. అందువల్ల ఈ ప్రాంతంలోకి ప్రవేశించడం కష్టం. ఈ ఖండంలోని పీఠభూమి ఆగ్నేయ భాగంలో ఎత్తుగా వుండి ఈశాన్యంలో మృధువైన ఏటవాలు కలిగివుంది. ఆఫ్రికా ఖండం దాని వైశాల్యంతో పోల్చినపుడు అది ఇతర ఖండాల కంటే తక్కువ ఎత్తుగల పర్వతాలు మరియు తగ్గు మైదానాలను కల్గివుంది.

@KTBS NOT TO BE REPUBLISHED




మహాసీళు లోయ (పగలు లోయ)

ఆఫ్రికా సముద్ర తీరం హెచ్చు తక్కువుగా నేరుగావుంటుంది. అది కొన్ని పెద్ద – తగ్గు మైదానాలు, సహజ ఓడరేవులు మరియు అఖాతాలను కలిగి వుంటుంది. అక్కడ ఎటువంటి అఖాతాలు మరియు అంతర్ జలాలు లేవు, అయినప్పటికి సముద్రతీరం లోపలి భాగాలు లోతుగా కత్తిరించునట్లు వుంటాయి.

పగలులోయ (మహా సీళులోయ): రెండు సాధారణ ఇరుకైన పొరలు లేదా రెండు తగ్గు ప్రదేశాలు కుచించడం వల్ల నిర్మాణమైన సమతలం గల లోయను 'పగలులోయ (సీళులోయ)' అని అంటారు. ఆఫ్రికాలో పగలులోయ చాలా పొడవైనది (6900 కి. మీ.). అందువలన దీనిని 'మహా పగలు లోయ' అని పిలుస్తారు.

NOT TO BE REPUBLISHED




ఆఫ్రికా నైసర్గిక లక్షణాలు

ఆంగ్ల అక్షరంలోగల Y ఆకారంలో చాలా పెద్ద పగలులోయ ఆఫ్రికా ఖండం లేచి నిలబడినట్లు కనిపించే బహు స్పష్టమైన నైసర్గిక లక్షణంగావుంటుంది. ఇది దక్షిణ మొజాంబిక్‌నుండి ప్రారంభమై మలావి, టాంజానియా, కెన్యా మరియు ఇథియోపియాల ద్వారా సాగి ఎర్ర సముద్రం వరకు వ్యాపించింది. అక్కడి నుండి అక్యుబా గల్ఫ్, మృత్యుసముద్రం మరియు గెలిలియే సముద్రం నుండి కొనసాగి జోర్డాన్‌లోని సిరియాలోయలో అంత్యమవుతుంది.

ఆఫ్రికా తగ్గు ప్రదేశాలు: ఆఫ్రికా ఖండంలో ఐదు ప్రముఖ తగ్గు ప్రదేశాలు కలవు. వాటి వివరాలు కింది విధంగావున్నాయి.

© SCERT NOT TO BE REPUBLISHED

1. **సుడాన్ తగ్గు ప్రదేశం** తెలుపు మరియు నీలం నైలు నదులు ప్రవహించే ప్రదేశం. ప్రపంచంలోనే అతి విశాలమైన ఈ చవుడు భూమిని సడ్ (sudd) అని పిలుస్తారు.
2. **చాద్ తగ్గు ప్రదేశం** చాద్ సరోవరం (సరస్సు)చే ఆవరించిబడివుంది. ఇది కూడా చవుడు భూమి ప్రదేశమై సహారా ఎడారిచే ఆక్రమించబడినది.
3. **జోఫ్ (Djouf) తగ్గు ప్రదేశం** ఇది సహారా ఎడారి పశ్చిమ భాగాలతో కూడు కొని వుండి మారిటానియా – మాలి సరిహద్దు పొడవుగా విస్తరించింది. దీని ద్వారా నైజర్ నది ప్రవహిస్తుంది.
4. **కాంగో(జైరే) తగ్గు ప్రదేశం:** ఇది ఒక నిర్మాణాత్మకమైన భూ స్వరూపమైవుండి చుట్టూ పీఠభూమితో ఆవరించి బడివుంది. ఇది ఒక అరణ్య ప్రదేశం.
5. **కలహరి తగ్గు ప్రదేశం:** ఇది చాలా వరకు ఎడారి మరియు స్వెప్పీస్ పచ్చిక మైదాన ప్రాంతం. దీని చుట్టూ పీఠభూములతో ఆవరించివుంది.



ఆఫ్రికా తగ్గు ప్రదేశాలు

@KTBS NOT TO BE REPUBLISHED

సరస్సులు (సరోవరాలు): ఆఫ్రికా ఖండం ఆర్థిక సామర్థ్యాన్ని పెంచే అనేక సరోవరాలను కల్గివుంది. ఇందులో ఎనిమిది ప్రముఖమైనవి. తూర్పు ఆఫ్రికాలో అతి పెద్ద మరియు లోతైన సరోవరాలు కలవు. అవన్ని పగలు లోయలతో సంబంధాన్ని కల్గివున్నాయి. పగలులోయలు పశ్చిమాన ఆల్బర్ట్, ఎడ్వర్డ్, కివు, టాంగనిక మరియు న్యాస సరోవరాలు కలవు. అవే కాకుండా పగలులోయ తూర్పున రుడాల్ఫ్ (టుర్కానా) నట్రూన్ మరియు ఇయాసి సరోవరాలువున్నాయి.



కిలిమంజారో పర్వతం

టాంజెనియా సరోవరం ప్రపంచంలోని అతి లోతైన రెండవ సరోవరం. ఇది సుమారు 1436మీ లలోతులోవుంది. పగలులోయ రెండు వరుసల మధ్యగల విక్టోరియా సరోవరం ఆఫ్రికాలోని అతి పెద్ద సరోవరం. ఇది సుమారు 69,481 చ.కి.మీ విస్తీర్ణం వుంటుంది. ఐక్కడి నుండే నైలునది ఉద్భవిస్తుంది.

పర్వతాలు: ఆఫ్రికా ఖండం అనేక పర్వతాలను కలిగి వుంది. ఆఫ్రికా సమతల మైదానాలలో అవిరోధమైన అక్కడక్కడ కొన్ని చిన్న చిన్న కొండ శ్రేణులువున్నాయి. వాటిలో అట్లాస్ పర్వతశ్రేణి, డ్రాకన్ బర్గ్ పర్వతాలు మరియు కిలిమంజారో పర్వతాలు ముఖ్యమైనవి.

అట్లాస్ పర్వతశ్రేణులు: ఇవి మన భారతదేశంలోని హిమాలయ పర్వతాలు లాగా ముడుత పర్వతాలు. ఇవి దక్షిణ యూరోప్ పర్వతాల కొనసాగింపు పర్వతాలు. మౌంట్ టబ్కాల్ ఎత్తైన శిఖరం. అల్జీరియా, మొరాకో మరియు ట్యునీషియా లలో అట్లాస్ పర్వతశ్రేణులు విస్తరించివున్నాయి.

డ్రాకన్ బర్గ్ పర్వతాలు: ఆఫ్రికా ఖండం ఆగ్నేయ సముద్ర తీరం పాడవునా విస్తరించి ఉన్నాయి. ఇవి పేరుకు మాత్రమే పర్వతాలు. పీఠభూముల ఏటవాలు అంచులుగా కలవు.

కిలిమంజారో పర్వతాలు: ఈ పర్వత శ్రేణులు ఆఫ్రికా తూర్పు భాగంలో కలవు, ఇది ఆఫ్రికా ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖారాన్ని కల్గివుంది. దీని ఎత్తు 5,895 మీటర్లు. ఇది భూమధ్యరేఖకు సమీపంలో ఉన్నప్పటికి ఇది ఎల్లప్పుడూ హిమంతో కూడి వుంటుంది. అందుకు కారణం దాని ఎత్తు.

NOT TO BE REPUBLISHED @KTRS

పైన పేర్కొన్నవే కాకుండా ఆహగ్గార్, టిబెస్టీ, రివెంజోరి, కేప్ శ్రేణులు మరియు తూర్పు ఆఫ్రికా శ్రేణులు ఆఫ్రికాలోగల ఇతర పర్వతాలు.

ఆఫ్రికాలో అత్యంత ఎత్తైన శిఖరం కిలిమంజారో మరియు అత్యంత లోతైన ప్రదేశం ఆసల్ (జిబోటీ) సరోవరం.


సూయజ్ భూకంఠ (సంధి): రెండు విశాలమైన భూభాగాలను కలిపే మరియు రెండు జలరాశులను వేరు చేసే ఇరుకైన భూభాగాన్ని 'భూసంధి' (భూకంఠం) అంటారు. సూయజ్ భూకంఠం ప్రముఖమైనది.

సూయాజ్ భూసంధి మెడిటరేనియన్ సముద్రం మరియు ఎర్ర సముద్రాల మధ్యగల ఇరుకైన భూ భాగం. ఆఫ్రికా మరియు ఆసియా ఖండాలను కలుపుతుంది. ఇది ఆఫ్రికా ఖండంలోని దేశాలలోని ఒకటైనా ఈజిప్ట్ దేశంలో వుంది మరియు ఆఫ్రికా ఈశాన్య భాగంలోవుంది. అది సూయజ్ కాలువ నిర్మించడానికి అనుకూలమైంది. ఈ కాలువే మానవ నిర్మితమైన అతి పెద్ద కాలువ మరియు ఇది మెడిటరేనియన్ సముద్రం మరియు ఎర్ర సముద్రాలను కలుపుతుంది. ఇది ప్రపంచంలోనే అతి ఎక్కువ ఓడలు ప్రయాణించే ప్రముఖమైన మహా సముద్ర మార్గమేగాక యూరోప్ మరియు ఆసియాల మధ్య అతి తక్కువ దూరంతో కలుపుతుంది.

@KSEBS NOT TO BE REPUBLISHED



ఆఫ్రికా సూయెజ్ భూకంఠం



ఆఫ్రికా సూయెజ్ కాలువ

3. జలవనరులు

ఆఫ్రికాలో గల నదులు: ఆఫ్రికాలోని నదీ వ్యవస్థ తమదే అయిన వైవిధ్యాలను కలిగినవి. చాలా నదులు తమలోయలతో యోగ్యమైన, లోతైన గుహలతో నిర్మితమయ్యాయి. వేగవంతమైన సెలయేర్లు (Rapide), జలపాతాలను కల్గివున్నాయి.ఋతువుల పరిణామం వలన వర్షాలు తాత్కాలికంగా మాత్రమే కురుస్తాయి. ప్రముఖమైన నౌకాయానానికి అనుకూలంగావుండవు. జీవనదులు తక్కువ. సముద్ర తీరానికి దూరంగా వుండే నదులే ఎక్కువు.

ఆఫ్రికా ఖండం నాలుగు ప్రముఖమైన నదులను కలిగివుంది. అవి ఏవనగా–నైలు, కాంగో (జైరె), నైజర్ మరియు జాంబేజి నదులు.

సెనగల్, ఆరంజ్ మరియు లంపాపా మొదలైనవి ఇతర ప్రముఖ నదులు.

నైలు నది: నైలునది ప్రపంచంలోని అతిపొడవైన నది. ఇది 6650 కి.మీ దూరం ప్రవహిస్తుంది. విక్టోరియా జలపాతం లో నైలునది ఉద్భవించి సహారా ఎడారికి ఉత్తరాభిముఖంగా ప్రవహించి మెడటరేనియన్ సముద్రంలో కలుస్తుంది. నైలునది బయట ప్రదేశం అత్యంత సారవంతమైనది. అనేక వేల మంది ప్రజల జీవనానికి అనుకూలమై, ఆ నీటిని ప్రజలు నీటిపారుదలగా ఉపయోగిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అల్‌గజల్ అనేది ఎడమగట్టు ఉపనది. మరియు సూబల్, నీలినైలు మరియు అట్బార అనునవి కుడి గట్టు ఉపనదులు.

నీలి నైలునది థానా సరోవరం (ఇథియోఫియ) లో ఉధ్భయించి, కార్టూమ్ అనే ప్రదేశంలో తెలుపు నైలు నదిలో కలుస్తుంది. నైలునది ప్రపంచంలో ప్రసిద్ధమైన సారవంతమైన భూములను ఏర్పరచినది. ఈ నదికి నిర్మించిన ఆనకట్టలలో ఆస్వాన్ ఆనకట్ట అతిపెద్దది.

కాంగోనది: కాంగో లేదా జైరే నది ఆఫ్రికాలో రెండవ అతిపెద్ద పొడవైన నది. ఆఫ్రికా ప్రజలు ఈ నదిని అనేక పేర్లతో పిలుస్తారు. దీని ఉద్భవస్థానంలో ఈ నదిని లూ ఆపులా అని మరియు మిగిలిన చోట్ల లుఆలాబ అని పిలుస్తారు.

కాంగో నది భూమధ్యరేఖకు సమీపంలో ఉధ్భవించి మొదట ఉత్తరం వైపు, తరువాత నైఋతివైపు 4640 కి. మీ దూరం కి.మీ ప్రవహిస్తూ అట్లాంటిక్ మహా సముద్రంలో కలుస్తుంది. ఇది ఆఫ్రికా మధ్య భాగంలోని భూమధ్యరేఖ అడవుల మధ్య ప్రవహిస్తుంది. ఇందులో లివింగ్ స్టన్. జలపాతాన్ని నిర్మించును. అయితే నది ముఖ ప్రాంతం లేదు.

© TRS NOT TO BE REPUBLISHED



ఆఫ్రికాలోని నదులు

నైజర్ నది: ఆఫ్రికాలో మూడవ అతి పొడవైన నది. ఇది పశ్చిమ తీరంలోనే ఎత్తైన భాగంలో ఉద్భవిస్తుంది. ఇది కూడా అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది సంవత్సరం పొడవునా ప్రవహించే జీవనదికాదు. ఈ నది పొడవు 4000 కి.మీ.

@KTBS NOT TO BE REPUBLISHED

జాంబేజి నదీ: ఇది ఆఫ్రికా ఖండంలోని నాల్గవ ప్రముఖ నది. ఇది ఆఫ్రికాలోని దక్షిణ భాగంలో గల గొప్ప నది. ఇది మధ్య ఆఫ్రికాలోని దక్షిణ భాగంలో ప్రముఖనది. ఇది మధ్య ఆఫ్రికా ప్రదేశంలో పుట్టి ఆగ్నేయం వైపుకు ప్రవహిస్తూ హిందూ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది తన ప్రవాహ ప్రాంతం పొడవునా కావలిసిన ప్రవాహం మరియు జలపాతాలను ఏర్పరచుతుంది. ఈ నది చాలా లోతైన గుహల ద్వారా ప్రవహిస్తుంది. వాటిలో 'కరిబ గుహ' ప్రసిద్ధమైనది. ఈ నది పొడవు 3500కి మీ.



జాంబేజి నదీ

సెనెగల్ నది: ఇది గినియా లోని ఫౌటా జాల్లోన్ పీఠభూమిలో ఉద్భవిస్తుంది. తరువాత వాయువ్యంగా 1640 కి.మీ ప్రవహించి చివరగా అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది మారిటానియా మరియు సెనెగల్ ప్రాంతాల మధ్య సరిహద్దుగా ప్రవహిస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

4. శీతోష్ణస్థితి, సహజ వృక్ష సంపద, జంతుసంపద

శీతోష్ణస్థితి: అత్యంత పొడవు మరియు వెడల్పుగల ఆఫ్రికా ఖండం ఉత్తరార్ధగోళం మరియు దక్షిణార్ధగోళంలోనూ విస్తరించివుంది. అందువలన దీనిని కేంద్రీయ భూఖండంగా పిలువ బడుతుంది. ఖండం మధ్యభాగంలో భూమధ్య రేఖసాగిపోవడం వలన సూర్య కిరణాలు నిటారుగా ప్రసరిస్తాయి. అందువల ఈ ఖండంలో ఉష్ణవలయ శీతోష్ణస్థితి ఉంటుంది. దీనికి తోడు మరికొన్ని అంశాలు ఆఫ్రికా శీతోష్ణస్థితి పై ప్రభావం చూపుతాయి. ఉదా: ఎత్తైన పర్వతాలవుండడం, ప్రవాహాలు, తూర్పు మరియు పడమరల మధ్య ఎక్కువ విస్తరణ మరియు స్వరూపాలు, సహారా పశ్చిమ అంచు పొడవునా ప్రవహించు (కెనరి ప్రవాహం), కలహరి యొక్క పశ్చిమ కోస్తాకు పొందు కొనునట్లు ప్రవహించు శీత సాగరం (బెంగ్వల ప్రవాహం) ప్రవాహాలు కోస్తా తీర తగ్గు ప్రదేశాలను కలిసివున్న భాగాలు ఉష్ణోగ్రతలను తక్కువ చేస్తాయి. ఈ రెండు శీతల ప్రవాహాలు ఉండటం వలన అవి ఎక్కువ తేమాంశం తీసుకురాలేవు. అయితే ఆగ్నేయ కోస్తాకు దగ్గరగా ప్రవహించే మొసాంబిక్ ఉష్ణసాగర ప్రవాహం ఎక్కువ తేమాంశంతో కూడిన వర్షాలు కురుపిస్తాయి.

ఎత్తైన పర్వతాలు లేకుండుట మరియు శీతోష్ణస్థితి యొక్క ఇతర ప్రదేశాల కొరత కూడా ఐక్కడి ఉష్ణవలయ వాయువుల ధారళమైన చలనాలకు అనుకూలం చేస్తాయి. అందువలన శీతస్థితిలోని మార్పులు నిధానంగా సాగుతాయి.

ఆఫ్రికా శీతోష్ణస్థితిపై వర్షపాతం కూడా మహోన్నతమైన పాత్ర పోషిస్తుంది. భూమధ్య రేఖ దగ్గర వర్షపాతం ఎక్కువుగా ఉంటుంది. ఈ ప్రదేశాలలో వార్షిక వర్షపాతం 200 సెం. మీ. కురుస్తుంది మరియు భూమధ్యరేఖ నుండి దూరం వెళ్ళే కొద్ది వర్షపాతం తక్కువ అవుతుంది. సహారా, కలహరి, మరియు నమీ బియా లాంటి ప్రదేశాలలో వర్షపాతం కేవలం 15 సెం.మీ కురుస్తుంది. అదేవిధం గా క్యామెరున్ ఆఫ్రికాలో అత్యంత తేమ ప్రదేశమై వుండి, సరాసరి వార్షిక వర్షపాతం 1016 సెంమీ లను కలిగివుంటుంది.


శీతోష్ణస్థితి పరిస్థితుల ఆధారంగా ఆఫ్రికా ఖండాన్ని ఎనిమిది వలయాలుగా విభజిం చారు. అవి కింది విధంగా ఉన్నాయి.

1. భూమధ్యరేఖ తేమ ప్రదేశం
2. సవన్నా మాదరి శీతోష్ణ స్థిత ప్రదేశం
3. ఉష్ణవలయ ఎడారి ప్రదేశం
4. మెడిటరేనియన్ ప్రదేశం
5. సమశీతోష్ణ గడ్డిభూముల ప్రదేశం
6. ఎత్తైన తోష్ణస్థితి ఆ ప్రదేశం
7. ఆర్ద్ర ఉప ఉష్ణమండలం
8. శుష్క చలికాలపు ఉప ఉష్ణ మండలం

1. **భూమధ్యరేఖ తేమ ప్రదేశం:** ఇది భూమధ్యరేఖకు రెండు వైపుల విస్తరించిన తగ్గు ప్రదేశం మరియు కాంగో మైదానం నుండి గిని ప్రదేశం వరకు విస్తరించినది. ఐక్కడి శీతోష్ణస్థితి సంవత్సరం పొడవునా ఎక్కువ వేడిమి మరియు వర్షాన్ని కలిగి వుంటుంది. ఇక్కడ ప్రతినిత్యం మధ్యాహ్న సమయాలలో జడి వాన (down pour) కురుస్తుంది. ఇది సంప్రదాయ రకమైన వర్షం, అతి వేడి మరియు తేమతో కూడిన పరిస్థితులు కల్గిన ఈ శీతోష్ణస్థితి అనుకూలం కావు.

@KTBS NOT TO BE REPUBLISHED

2. **సవన్నా మాదరి శీ తోష్ణస్థితి ప్రదేశం:** ఇది సోమాలియా, ఇథియోపియా, సూడాన్, చాడ్ మరియు నైజర్ ప్రాంతాల భాగాలను కల్గివుంటుంది. ఈ మాదరి శీతోష్ణ స్థితి సూడాన్‌లో కనిపిస్తుంది. అందువల్ల దీనిని సూడాన్ మాదరి శీతోష్ణస్థితి అని పిలుస్తారు. ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువ. అది తగ్గు ప్రదేశాల కంటే తూర్పు భాగంలోని ఎత్తైన ప్రదేశాలలో తక్కువుగా వుంటూ వేసవి కాలంలో ఎక్కువ వర్షపాతం వుంటుంది.



ఆఫ్రికా శీతోష్ణస్థితి ప్రదేశాలు

©KSBS NOT TO BE REPUBLISHED

3. **ఉష్ణ వలయ ఎడారి ప్రదేశం:** ఆఫ్రికాఖండం ఉత్తర భాగం మరియు దక్షిణ భాగం రెండింటిలోను ఎడారులున్నాయి. ఈ ప్రదేశంలో వేసవికాలం ఎక్కువ వేడిగా వుండి, చాలాకాలం చల్లగా ఉంటుంది. వేసవిలో చలికాలం కంటే పగలు మరియు రాత్రుల ఉష్ణోగ్రతలలో వ్యత్యాసం వుంటుంది. అతి తక్కువ వర్షం. ఆకాశంలో మేఘాలు ఏర్పడటం చాలా అపురూపం.

4. **మెడిటరేనియన్ శీతోష్ణస్థితి ప్రదేశం:** ఆఫ్రికా ఖండంలోని ఉత్తర కోస్తా తీర ప్రాంతం మరియు దక్షిణ భాగంలోని చివరి భాగాలలో ఇలాంటి శీతోష్ణస్థితి కనబడుతుంది. ఈ ప్రదేశంలో మొరాకో, ఉత్తర అల్జీరియా మరియు కేప్ ప్రాంతాలు చేరినవి. అతి ఉష్ణం మరియు పొడి వేసవి అలాగే చల్లటి మరియు వర్షం కురిసే చలిగాలులు ఈ శీతోష్ణస్థితి యొక్క ముఖ్య లక్షణాలు. ఇదొక్కటే చలికాలంలో వర్షం కురిసే శీతోష్ణస్థితి ప్రదేశం.

5. **సమశీతోష్ణస్థితి గడ్డి భూముల ప్రదేశం:** దీనిని ఉన్నతమైన వెల్డ్ ప్రదేశమని కూడా పిలుస్తారు. డచ్ భాషలో వెల్డ్ (Velds) అనగా 'క్షేత్రం' అని అర్థం. ఈ శీతోష్ణస్థితి ప్రదేశం దక్షిణా ఆఫ్రికా లోని లోపలి ప్రదేశంలో కనబడుతుంది. ఇది సముద్ర తీరం నుండి దూరంగా ఉంటుంది. దీనివల్ల చలికాలం మరియు వేసవి కాలాల ఉష్ణోగ్రత ప్రమాణం లో ఎక్కువ వ్యత్యాసం ఉంటుంది. వేసవి కాలంలో వేడిమి ఎక్కువగాను, చలికాలంలో చల్లగాను ఉంటుంది. ఈ రెండు కాలాలలో వర్షపాత ప్రమాణం తక్కువుగా ఉంటుంది.

6. **ఎత్తైన శీతోష్ణస్థితి ప్రదేశం**: ఇది ఇథియోపియాలోని ఎత్తైన భాగాలు మరియు తూర్పు ఆఫ్రికాలోని భాగాలతో కూడి ఉంటుంది. సముద్ర మట్టం కంటే ఎక్కువ ఎత్తులో వున్న ఈ ప్రదేశం చల్లటి శీతో స్థస్థితి ఉంటుంది. తక్కువ వర్షపాతం, అది వేసవిలో మాత్రం కురుస్తుంది.


7. **ఆర్ద్ర – ఉప ఉష్ణమండలపు శీతోష్ణస్థితి ప్రదేశం:** ఈ ప్రదేశం డ్రాకెన్స్ బర్గ్ పర్వత భాగాలు మరియు మడగాస్కర్ ద్వీపాన్ని కలుపుకొని, తూర్పు కోస్తా వరకు వ్యాపించింది. ఐక్కడి శీతోష్ణస్థితి వేసవి కాలంలో అతి ఎక్కువ ఉష్ణోగ్రత వుండి వర్షాలు కురుస్తాయి మరియు చలికాలంలో చల్లగావుండి పొడిగా వుంటుంది.

8. **శుష్క చలికాలపు ఉప– ఉష్ణమండలం:** ఇది ఆఫ్రికాలోని ఆగ్నేయ భాగాలతో కూడి ఉంది. అతి ఎక్కువ ఉష్ణోగ్రత మరియు వర్షాలు కురిసే వేసవి మరియు ఆహ్లాదకరమైన పొడి వాతావరణం గల చలిగాలులు ఈ శీతోష్ణస్థితి ముఖ్య లక్షణాలు. భూమధ్య రేఖప్రాంతపు తేమ శీతోష్ణస్థితి మాదరిగల వర్షపాతం ఇక్కడ కూడా కనబడుతుంది. ఎత్తైన మరియు దట్టమైన మంచు వలన ఉష్ణోగ్రతలో మార్పులు కనిపిస్తాయి.

© TSRTC NOT TO BE REPUBLISHED

సహజ వృక్ష సంపద

ఆఫ్రికాలోని సహజ వృక్ష సంపదలో వైవిధ్యత ఉంటుంది. ఎందుకనగా వృక్షజాలం, ప్రాణుల మధ్య శీతోష్ణస్థితి, మట్టి, భౌతిక లక్షణాలు మరియు మానవుని ప్రవేశాల పరస్పరం పూరక ప్రభావం నేరుగా కనబడుతుంది. ఈ ఖండం లోని చాలా భాగాలలో వృక్ష సంపద స్వరూపం మానవుని కార్యకలాపాల వలన మారిపోయాయి. చాలా అరణ్యాలు, వలన అంతరించి పోతున్నాయి, మరియు దహించు పోతున్నాయి. అందువల్ల ఆఫ్రికా ఖండం లోని ప్రస్తుత వృక్షజాలంలోగలవన్ని 'స్వాభావికం కావు'.



సహజ వృక్షసంపద

భూమధ్యరేఖ వద్దగల అధిక ఉష్ణోగ్రత మరియు ఆర్ద్ర భరితమైన శీతోష్ణస్థితి వలన అక్కడ దట్టమైన అడవులు పెరుగునట్లు చేస్తాయి. వృక్షాలు ఎత్తుగా పెరుగుతాయి. భూమధ్యరేఖయొక్క సతత హరితారణ్యాల ముఖ్య లక్షణం ఏమనగా వెడల్పైన ఆకులు కల్గివుండే గుణాన్ని పొంది ఉంటాయి మరియు అధిసస్యం లక్షణాన్ని కల్గివున్నాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

విశేష లక్షణాలు గల జాతి వృక్షాలు ఇక్కడ అపురూపంగా కనిపిస్తాయి. అదేవిధంగా ఉష్ణమండలంలో పెరిగే దృఢమైన వృక్షాలైన రబ్బరు, రోస్‌వుడ్, ఎబోని, సింకోనా, తేగ, ఆయిల్ ఫా, మహాగని, ఖర్సూరం లాంటి వృక్షాలు పెరుగుతాయి. మ్యాంగ్రోవ్ వృక్షాలు కూడా సముద్ర తీరాలలోని చవుడు ప్రాంతాలలో పెరుగుతాయి.



బెయోబాబ్ వృక్షం

@KTBS NOT TO BE REPUBLISHED

సతత హరితారణ్యం గల భూమధ్యరేఖ అడవులలో నుండి ఉత్తర మరియు దక్షిణ భాగాలలో తుమ్మ మరియు బెయోబాబ్ (ఏనుగు చింతపండు) (baobab) వృక్షాల కూడిన సవన్నా అడవులు కలవు అతితక్కువ వర్షపాతం గల ప్రాంతాలలో సవన్నా అడవుల ముళ్ళపొదలు మరియు గడ్డి భూములకు దారి కల్పిస్తుంటాయి. ముళ్ళపొదలు మరియు పైన్, జునిఫర్, కార్క్, సిడార్, ఫిగ్ మరియు ఆలీవ్ వృక్షాలు మెడట రేనియన్ శీతోష్ణస్థితుల గల ప్రదేశాలు కనిపిస్తాయి.

పీఠభూముల ఎత్తైన ప్రాంతాలలో పర్వత వృక్షజాలం మరియు సహారా, కలహరి ఎడారి ప్రాంతాలలో ఎడారి వృక్షజాలం కలదు. దక్షిణ ఆఫ్రికాలోని కరూ ప్రాంతంలో ప్రసిద్ధమైన పొట్టివృక్షజాలం, నైలునది మైదానాలలో 'సడ్' అనే విశేష వృక్ష జాలం కలదు.

వన్యప్రాణి సంపద

ఆఫ్రికా ఖండంలోని వన్యప్రాణి సంపదలో చాలా వైవిధ్యం ఉంటుంది. ఇక్కడ గల శీతోష్ణస్థితి పరిస్థితి, భౌతిక లక్షణాలు, అరణ్యాలు, మట్టి విధానాలు మరియు ఆసియా మరియు యూరోప్ ఖండాల అను సంధానం మొదలైనవన్ని ప్రాణుల వైవిద్యానికి కారణం అవుతాయి. వర్షం కురిసే ప్రాంతాలో అనేక రకాల ప్రాణులకు స్థావరాలయ్యాయి. చింపాంజి, వివిధ రకాలైన కోతులు, గొరిల్లా, అడవి గేదెలు, చిరుత మరియు ఇతర గొట్టెలు గల ప్రాణుల ఇక్కడ కనిపిస్తాయి.

మొసళ్ళు మరియు నీటి ఏనుగులు నదులు మరియు జలావృతమైన తడి ప్రదేశాలలో కనబడుతాయి, ఆకర్షణీయమైన వివిధరంగుల పక్షులు ఇక్కడ సర్వసాధారణం. ఉదా: ఉష్ట పక్షి, గరుడపక్షి, మిణుగురు పురుగులు మొదలైనవి.



వన్య ప్రాణి సంపద

కంచెర గాడిద, అడవి పిల్లి, జిరాఫీ, ఖడ్గమృగం, ఏనుగు, కృష్ణజింక, చిరుత మరియు ఆఫ్రికా సింహాలు ఉష్ణవలయంలోని గడ్డి భూములు మరియు సవన్నా ప్రాంతాలలో కనబడుతాయి.

ఎడారి ప్రాంతాలలో తేళ్ళు, ఒంటెలు, బల్లి, ఎడారి నక్క, వివిధ రకాలైన కీటకాలు కన్పిస్తాయి. వీటితోపాటు జింక జాతికి చెందిన సుందరమైన ప్రాణులు, గాడిద, గుర్రం మరియు అడాక్షలు (Addax) కన్పిస్తాయి. ఒంటె అతిముఖ్యమైన మరియు అందరికి తెలిసిన ఎడారి ప్రాణి. దీనిని 'ఎడారి ఓడ' అని కూడా పిలుస్తారు.





ఇంపాల మరియు అడాక్షాలు

ఉష్ట్రపక్షి: ఇది ఆఫ్రికా ఖండం మూలవాసి అయి కలహరి ఎడారి మరియు ఆఫ్రికాలోని దక్షిణ మైదానాలలో. కన్పిస్తుంది. ఇది ప్రపంచంలోని జీవం గల అతి పెద్ద పక్షి. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రమాణంలో గుడ్లను ఎ పెడుతుంది. ఇది ఎగరలేదు అయితే వేగంగా పరుగెత్తే పక్షి మరియు తన కాళ్ళకు రెండు వ్రేళ్ళను కల్గిన ప్రపంచంలోని ఏకైక పక్షి.



ఉష్ట్ర పక్షి

@KTES NOT TO BE REPUBLISHED

5. వ్యవసాయం మరియు పరిశ్రమలు

ఆఫ్రికా ఖండంలో గల చాలా దేశాలలో ఆర్థిక కార్యకలాపాలకు వ్యవసాయం మహోత్తరమైనది. దాదాపు గా 75శాతం కంటే ఎక్కువ ప్రజలు వ్యవసాయ వృత్తిలో వున్నారు.

భూమధ్యరేఖ ప్రాంతం మినహా మిగిలిన ఆఫ్రిక మొత్తం చాలా దేశాలలో వ్యవసాయం ముఖ్యమైన జీవనాధారం. ఆధునిక రసాయన పద్ధతులైన ఎరువులు మరియు క్రిమి సంహారాలు వాడకం చాలా తక్కువ. చాలా ప్రదేశాలలో వ్యవసాయం మానవ శ్రమతో జరుగుతుంది. ప్రతి హెక్టార్ పంట దిగుబడి కూడా తక్కువ.

చాలా వ్యవసాయ ప్రదేశాలలో ఆహార ధాన్యాలు మహోన్నత స్థానాన్ని పొందాయి. మొక్క జొన్న, వరి, చిరుదాన్యాలు, బంగాళ దుంపలు, గెణసు గడ్డలు, వేరుశనగ, బటాణి మరియు గోధుమలు ఐక్కడి ప్రధాన పంటలు. భూమధ్యరేఖ వలయ శీతోష్ణస్థితి గల ప్రదేశాలలో

పండ్ల తోటల వ్యవసాయం ముఖ్యమైనది. బురుండి ప్రదేశం ఎగుమతుల కోసం కాఫీ, కోకో పంటలు, కొటె-డి-వొరే మరియు ఘనా దేశాల లోనూ, బఠాణి లాంటి పప్పుదాన్యాలు గ్యాంబియా (జాంబియా) దేశాలలో పండించబడుతుంది. ఆఫ్రికాలో పండే ఇతర పంటలేవనగా చెరకు, అరటి, తేయాకు, నూనెగింజలు మరియు నిమ్మజాతి పండ్లు మొదలైనవన్నీ పెద్ద పెద్ద ఎస్టేట్లలో మరియు నీటి పారుదల గల ప్రాంతాలలో పండిస్తారు.

సెనెగల్, మారిటానియా, మాలి, నైజర్, చాడ్, ఉత్తర సూడాన్, ఇథియోపియా మరియు సోమాలియా దేశాలు కరువుకు లోనవుతుంటాయి. దీనితో ప్రజలు ఆకలితో అలమటిస్తారు.

ఆఫ్రికా ఖండం వివిధ రకాల పండ్ల జాతులకు ప్రసిద్ధిచెందింది. మెడిటరేనియన్ ప్రదేశంలో నిమ్మజాతికి చెందిన ఆలిన్, కమల, ద్రాక్ష మొదలైన పండ్లు సాధారణంగా వుంటాయి. తూర్పు ఆఫ్రికాలో జీడిపప్పు పండిస్తారు. జాంజిబార్ ద్వీపం మరియు టాంజానియాలు లవంగాల పంటకు ప్రసిద్ధి చెందాయి.

ఇక్కడ మొక్కజొన్న పంట గొప్ప పంట. స్వల్ప ప్రదేశాలలో వరి, చెరకు పంటలు పండిస్తారు. వాణిజ్య పంటలైన కాఫీ, నూగింజలు వేరుశనగలను మధ్య, తూర్పు మరియు ఆఫ్రికాలోని ఇతర భాగాలలో పండిస్తారు. ఇథియోపియాలో వేల సంవత్సరాల నుండికాఫీ పంటను పండిస్తున్నారు. ఈజిప్ట్ దేశం పత్తి పంటకు ప్రసిద్ధి చెందినది.

యూరోపియన్లు స్థిరపడిన కెన్యా, దక్షిణాఫ్రికా మరియు జింబాబ్వేలలో పశువుల పెంపకం ముఖ్య వృత్తి ప్రపంచంలోని 15 శాతం పశువులు ఆఫ్రికా ఖండంలోనే ఉన్నాయి.

వ్యవసాయం వెనుకబడటానికి కారణాలు: ఆఫ్రికాలో వ్యవసాయం వెనుకబడటానికి కారణం అక్కడ ఉపయోగిస్తున్న పాత వ్యవసాయ పద్ధతులు, జీవనోపాధి వ్యవసాయ విధానం, పాత వ్యవసాయ పనిముట్లు ఉపయోగించడం, నిరక్షరాస్యత, బుడకట్టు విధానం, పెట్టుబడి మరియు విదేశీ పెట్టుబడుల కొరత మొదలైనవి.

పరిశ్రమల మందగమనాభివృద్ధికి కారణాలు:

- ఆఫ్రికాలోని అనేక దేశాలు నీరు, అరణ్యం మరియు ఖనిజ వనరులతో శ్రీమంతులయ్యాయి. ఈ భౌగోళిక సంపద పరిమాణం ఖండమంతటా సమానంగా లేదు. అనేక దేశాలు ఆర్థికంగా వ్యవసాయ గుణలక్షణాలను కలిగి వున్నాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

- గత శతాబ్దం మధ్యకాలం వరకు ఆఫ్రికాలోని నైసర్గిక సంపదంతా యూరోపియన్లచే దోపిడి అయింది. ఇది అక్కడి పారిశ్రామీకీకరణం జరగటానికి ప్రధాన కారణం అయ్యాయి. దీనితోపాటు పారిశ్రామీకీ కరణకు పెట్టుబడి, సాంకేతిక జానం కొరత, నిపుణులైన కార్మికుల కొరత, తక్కువ ప్రమాణాల శక్తి మరియు రాజకీయ కారణాలు ఆఫ్రికా దేశాలలో పారిశ్రామికాభివృద్ధి జరగక పోవడానికి ముఖ్య కారణాలు.
- గత కొన్ని దశాబ్దాలలో పారిశ్రామిక అభివృద్ధి చెందిన దేశాలు ఏవనగా జింబాబ్వే, నైజీరియా, ఈజిప్ట్ అల్జీరియా మరియు దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యం పొందిన తరువాత చాలా దేశాలు లఘు పరిశ్రమల అభివృద్ధితో ముందుకు వెళ్తున్నాయి. జౌళి పరిశ్రమ, ఔషదాలు మరియు ఆహార సంస్కరణ మరియు పానీయ పరిశ్రమలు అమలులోకి వచ్చాయి.
- భారీ పరిశ్రమలైన ఇనుము, ఉక్కు, రబ్బరు, సిమెంట్ మరియు పెట్రో రసాయన తయారీ కేంద్రాలు దక్షిణాఫ్రికాలో కేంక్రీకరణ చెందుతున్నాయి. అల్జీరియా, టునిషియా, ఈజిప్ట్ మరియు జంబాబ్వే దేశాలలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు వ్యాపించాయి. విద్యుత్ యంత్రాలు, రవాణా ఉపకరణాలు, ట్రాక్టర్ల తయారీ మరియు యుద్ధాలకు ఉపయోగించే విమాన పరికరాలు మొదలైనవి ఆఫ్రికా ఖండంలో గల ఇతర పరిశ్రమలు.


6. విలువైన ఖనిజాలు

వజ్రాలు మరియు బంగారం

ఆఫ్రికా ఖండం అపారమైన ఖనిజ సంపదను కల్గివుంది. అయితే విలువైన ఖనిజాలైన వజ్రాలు, బంగారం, మరియు ప్లాటినంలను ఎక్కువుగా ఉత్పత్తి చేస్తుంది.

వజ్రాలు: ప్రపంచంలోని మొత్తం వజ్రాల నిక్షేపాలలో 80 శాతం ఆఫ్రికాలలోనే నిక్షిప్తమయ్యాయి. బోట్స్‌వానా, జైరె మరియు దక్షిణ ఆఫ్రికాలు అతి ఎక్కువ వజ్రాలను ఉత్పత్తి చేసేదేశాలు. అంగోలా, నమీబియ మరియు ఘనా మొదలైన దేశాలు వజ్రాలను ఉత్పత్తి చేసే ఇతర దేశాలు. వజ్రాలను శ్రేష్టమైనవి మరియు పరిశ్రమ వజ్రాలుగా విభజించమైనది. పారిశ్రామిక వజ్రాలను ముఖ్యంగా కాగితం మరియు గాజు ఉపకరణాల తయారీలో ఉపయోగిస్తారు.

© KTES NOT TO BE REPUBLISHED



@KTBS NOT TO BE REPUBLISHED

ఆఫ్రికా ప్రముఖ ఖనిజాలు

బంగారం: ప్రపంచంలోని సగం బంగారు నిక్షేపాలు ఒక దక్షిణాఫ్రికా లోనే కన్పిస్తాయి. బంగారు నిక్షేపాలు గలప్రాంతాలేనగా విట్ వాటర్స్‌ల్యాండ్ (ట్రాన్స్‌వాల్) మరియు ఆరంజ్ ఫ్రీస్టేట్ ప్రాంతాలు. ఈ ఖండం మొత్తం బంగారం ఉత్పాదనలో 50 శాతం కంటే ఎక్కువ భాగం దక్షిణాఫ్రికా, జింబాబ్వే మరియు కాంగో (జైరె) గణతంత్ర దేశాలనుండి సరఫరా అవుతుంది.

7. జనాభా

పెరుగుదల, విస్తరణ మరియు జనసాంద్రత

ప్రపంచంలోనే మొట్టమొదట మనిషి ఆనవాలు కనిపించది మరియు ఉపకరణాలను ఉపయోగించడం నేర్చుకొన్నది ఆఫ్రికాలోనే అని పరిగణించడమైంది. మానవ శాస్త్రజ్ఞులు మరియు విజ్ఞానుల అభిప్రాయం ప్రకారం హోమోసెఫియన్‌లు ఆఫ్రికాలోని కెన్యా మరియు ఇథియోఫియా లోని తూర్పు సరోవరం దగ్గర కనిపించినట్లు తెలుస్తుంది.


ప్రధానంగా నీగ్రో మరియు వారి మూల నివాసాల సమూహాలతో కూడి వుంది. ప్రస్తుతం ఆఫ్రికా వివిధ రకాల ప్రజలు మరియు కులాలను కల్గివున్నది. ఈ ఖండంలో వివిధ రకాల ప్రజలు, భాషలు మరియు సంస్కృతులు మిలితమైనాయి.

సుమారు 1051 మిలియన్ల జనాభా ఆఫ్రికా ఖండంలో నివసిస్తున్నారు. నైజీరియా, ఈజిప్ట్, ఇథియోపియ, జైరె మరియు దక్షిణాఫ్రికాలు అతి ఎక్కువ జనసాంత గల దేశాలు. గడిచిన మూడు దశాబ్దాలలో ఆఫ్రికా ఖండంలోని కొన్నిదేశాలలో మరణ ప్రమాణం తగ్గింది. దానికి కారణం ఎక్కువ ఆహార ఉత్పాదన, ఔషధాల సరఫరా మరియు పరిశుభ్రత విధానాలు మొదలైనవి. అయితే జనన ప్రమాణం పెరిగి అధిక జన సాంద్రతకు కారణమైంది. ఆఫ్రికా ఖండపు జనాభివృద్ధిరేటు ప్రపంచ సరాసరి కంటే ఎక్కువగావుంది.

సోమాలియా, ఇథియోపియా, చాద్, నైజీరియా, మాలి వంటి దేశాల ప్రజల జీవితావధి చాలా తక్కువ. కేవలం 50 సంవత్సరాలు మాత్రమే.

ప్రత్యేకమైన విషయం ఏమనగా జనాభా విస్తరణ అసమానంగా వుంది, అతి ఎక్కువ జన సాంద్రతను ఆఫ్రికాలోని గిని కోస్తా తీర ప్రాంతం, నైలు నది లోయ ప్రాంతం, తూర్పు ఆఫ్రికా ఎత్తైన ప్రదేశం మడగాస్కర్ మరియు ఉత్తర తీరప్రాంతం దక్షిణాఫ్రిక, జింబాబ్వే మరియు జైరెలోని నగరాలు మరియు గనుల ప్రదేశాలలో వుంటుంది.

© KSEEB NOT TO BE REPUBLISHED



@KTES NOT TO BE REPUBLISHED

ఆఫ్రికా జనాభా విస్తరణ

తక్కువ జనసాంద్రత ఎడారి భూములు, పర్వత ప్రదేశాలు, మరియు భూమధ్యరేఖా అభయారణ్య ప్రాంతాలలో కనిపిస్తుంది. లిబియో లోని సహరా మరియు అల్జీరియాలలో తక్కువ జన సాంద్రతను కల్గివుంది. ఇక్కడ జనసాంద్రత ప్రతి చ.కి.మీ. కు 15 మంది మాత్రమే.

ఆఫ్రికా ఖండంలోని ప్రజలను నాలుగు సమూహాలుగా విభజివవచ్చు.

1. పిగ్మీలు, బుష్‌మెన్ మరియు మసాయి. వీరు సహారా ఎడారి దక్షిణ భాగాలలో నివసిస్తారు.
2. అరబ్బులు ఉత్తర ఆఫ్రికాలో నివసిస్తున్నారు.
3. ఇండియన్స్ దక్షిణ మరియు తూర్పు ఆఫ్రికాలో నివసిస్తారు.
4. యూరోపియన్లు దక్షిణాఫ్రికాలో మరియు ఇతర సారవంతమైన నదీ ప్రదేశంలలో నివసిస్తారు.

కొత్తపదాలు

@KTBS NOT TO BE REPUBLISHED

ద్వీపకల్పం, అఖాతం, ఎడారి, వగలు లోయ, సరోవరం, జీవితావధి, జనసాంద్రత, ప్రధానరేఖాంశం (గ్రీనిచ్) రేఖాంశం, భూసంధి, కర్కాటకరేఖ, మకర రేఖ, సవన్నా ప్రాంతాలు.

మీకిది తెలుసుండనీ

- నైలునది ఎక్కువ భాగం సహారా ఎడారిలో సాగుతుంది. అయిన అది ఎప్పుడూ ఎండిపోదు. దీనికి కారణం నైలు నది జలాశయ ప్రాంతాలలో అధిక వర్షాలు కురవడమే ప్రధాన కారణం.
- ఉత్తరభాగంలో ఆవరించి వున్న సహారా ఎడారి ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారి ప్రాంతం.
- లిబియాలో గల ఇల్ అజీజియా ప్రాంతంలో ప్రపంచంలోనే అతి ఎక్కువ ఉష్ణోగ్రత 58° సెల్సియస్ నమోదైంది.
- అడాక్స్ అనేప్రాణి పొడవైన, తిరిగిన కొమ్ములు శిఖరాలుగా గల జింక. ఇది నీటిని త్రాగదు. దీనికి బదులుగా తనకు కావలసిన నీటిని తాను మేయు గడ్డి మరియు మొక్కలనుండి స్వీకరిస్తుంది.

- ఆఫ్రికా ఖండంలో బెయోబాబ్ అనే వృక్షం కలదు. ఇది బాటిల్ ఆకారంలో వుండి దీని కాండం నీటిని నిల్వ చేసుకోవడానికి ఉబ్బుకొని ఉంటుంది. ఇది 1000 నుండి 12000 లీటర్ల నీటిని నిల్వ చేసుకుంటుంది. నీరు కావలసిన ప్రయాణికులు కొన్నిసార్లు ఈ నీటిని ఉపయోగిస్తారు.
- ప్రపంచంలోని 24శాతం కాఫీ ఉత్పత్తి ఆఫ్రికా ఖండంలో ఉత్పత్తి అవుతుంది.
- ప్రపంచంలో 50 శాతం కంటే ఎక్కువుగా కోకా ను ఒక ఆఫ్రికా ఖండమే ఉత్తత్తి చేస్తుంది.
- పిగ్మీలు ప్రపంచంలోని అతి పొట్టిప్రజలు. వారు కాంగో లోయలలో నివసిస్తారు.
- ఆఫ్రికా ప్రజలు అత్యంత ఆరోగ్యవంతమైన ప్రజలు. అయితే వారి. నిరీక్షించిన జీవితకాలం తక్కువ.
- ఆఫ్రికా ఖండంలో సుమారు 800 కంటె ఎక్కువ భాషలు మాట్లాడుతారు.
- ఆఫ్రికాలో గ్రామీణ జనాభా ఎక్కువ. ఇది అతి తక్కువ నగరీకరణ చెందిన ఖండం.

©RTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీ స్థళాలను సరైన పదాలతో పూర్తి చేయండి.

1. ఆఫ్రిక ఖండాన్ని _____ ఖండం అని పిలుస్తారు.
2. ఆఫ్రికాలో పొడలైన నది _____ .
3. ఆఫ్రికాలో అత్యంత ఎత్తైన పర్వతం _____ .
4. ఆఫ్రికాలో అతిపెద్ద పక్షి _____ .
5. సవన్న మాదరి వాతావరణ ప్రదేశాలను _____ మాదరి వాతావరణ శీతోష్ణస్థితి.

II. కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి.

6. ఆఫ్రికాను కేంద్రీయ భూ ఖండం అని ఎందుకు పిలుస్తారు?
7. భూసంధి అనగానేమి? ఆఫ్రికాలోగల భూసంధి ఏది?
8. ఆఫ్రికాలోని తగ్గుప్రదేశాలను పేర్కొనండి?

9. ఆఫ్రికా ఖండంలో గల వివిధ రకాల వృక్షసంపదను తెలపండి.

10. ఆఫ్రికా ఖండంలో గల ఆహార పంటలు ఏవి?

11. ఆఫ్రికా ఖండంలో వజ్రాలను ఉత్పత్తి చేసే దేశాలు ఏవి?



కార్యాచరణలు:

- ఆఫ్రికా ఖండంలోని పగలు లోయలో వచ్చే ప్రముఖమైన సరోవరాలను భూ పటంలో గుర్తించండి.
- భూపటంలోగల ఆఫ్రికా లోని ప్రముఖ నదులు మరియు పర్వతాలను గుర్తించండి.
- కర్ణాటకలోగల బెయోబాబ్ (బాటిల్ ఆకారం) వృక్ష చిత్రాన్ని సంగ్రహించండి.
- ఆఫ్రికాలోని అడాక్ష మరియు మన భారతదేశంలోని తోడేలుతో పోల్చి, రాయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧